ఉపనిషత్తులు

# కఠోపనిషదార్య భాష్యము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!



మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓం. ఖం. బ్రహ్మ

( యజుస్ )

# కఠోపనిషదార్య భాష్యము

( పదానుక్రమణిక, మంత్రానుక్రమణిక, పదవిభాగ, పాఠాంతర, ప్రతిపదార్థ తాత్పర్య, ప్రశ్నోత్తర, విశిష్టపరిష్కారములతో సమలంకృతమైన వైదిక భాష్యము )

8-46

-: భాష్యకర్త - ప్రకాశకుడు :-

అన్నె కేశవార్య శాస్త్రి

ముదునూరు పి. ఓ. కృష్ణాజిల్లా.

సృష్టిశకము. 197, 29, 49,0 56.

దయానందాబ్దము 132.

[illegible] తొలికూర్పు 1000

సినారా!



-: జననము :-

స్వభాను ఆశ్వయుజ శు 3 మంగళవారం
1883 అక్టోబరు,

1893 మార్చి 30
(ఫోటో 1912)

ఓం


★

# పి
# తృ
# ఋ
# విముక్తి
# కై

★

శమ్

ఓం సచ్చిదానంద స్వరూపాయ నమః



# పితృ పాదారవిందములకు

జననీ జనకులారా!

మీరు వేదాంతము పేర అద్వైతమతానుయాయులగుటచే పుత్రులొనర్చు శ్రాద్ధకర్మాదుల వలన సద్గతి పొందవలయునను ఆశ పెట్టుకొనువారు కాకపోవుటయేగాక నేనును పితృయజ్ఞము పఠించియున్న పితరులకేగాని మృతపితరులకు కాదను వేదవాదమును విశ్వసించువాడనగుటచేతను, మీ పరలోకగమనానంతరము మీ పేరుతో నేనేమి చేసినను, పుస్తకము వ్రాసినను దానివలన మీకు లభించునదేమియు నుండదని గ్రహించుటచేతను, మీ ఋణము తీర్చునదెట్లా యని నాకొక సమస్య ఏర్పడినది.

కర్మనిలయమగు మానవ శరీరము మీ వలన నాకు లభించినది. నన్ను కని పెంచుటయేగాక, నా జీవనయాత్రకై తగినంత సంపత్తిని నాకు లభింపజేసిరి. మీరును మా సేవలతో—ఆర్జనతో అసక్తిప్రసక్తములు తొలగగనే స్వజీవితమును గడుపుకొను ఆర్థిక శారీరక సమర్థతలను పొందియుండిరి.

ఆంధ్రవిశ్వకళాపరిషత్తు వారి భాషాప్రవీణ పాఠ్యగ్రంథముల పాఠము చెప్పి నాకు విద్యాదానమొసర్చి యుండుటచే గురుశబ్ద సార్థకత్వమును వ్యక్తపరచుకొంటిరి.

ఈ మీ ఋణములన్నిటినుండి విముక్తుడ నగునదెట్టుల? ఋణత్రయములో మొదటిదియగు పితౄణము నుండి విముక్తి పొందుటకై నే జేయవలసినదేమిటి?

పితౄణ విముక్తికై గృహాశ్రమస్థుడగుట, సంతానముగనుట అవసరమను జనసామాన్యము భావించు స్మృత్యాదేశమొండుగలదు. అదియు నాయంద నిష్ఫలముగనే ప్రతీతమగుచున్నది. పుత్రవాత్సల్యముచే మీరు నన్ను విముక్తుడవేయని దీవించవచ్చును. ఇంతమాత్రముచే న్యాయకారియగు పరమాత్ముని వ్యవస్థనుండి నాకు తప్పుకొన వశమా? ఇక మీ ఋణము తీర్చుకొను నుపాయమెద్ది?

మిమ్ములననేక పర్యాయములు అవైదికములగు గురు బోధల నుండి మరల్చుటకు ప్రయత్నించితిని. మీరును నామాటను కొంత వరకైనను ఆదరించిరి. కాని చివరకు పరిసర వాతావరణము వలన ప్రభావితులై గురుకూటములలో సమ్మిళితులు కాసాగిరి గదా! కావున మిమ్ముల నేవిధముగానైనా వైదిక మార్గమునకు గొనివచ్చుటయే నాధర్మము-ఇదియే నేజేయవలసిన పితృయజ్ఞమని నిర్ణయించుకొంటిని.

విచార నిమగ్నుడనైన నామదికి నచికేతసుని నిష్కళంక మార్గము నచ్చినది. అతడు పితౄణ విముక్తికై వివాహితుడై సంతానమును గనకపోయినను జనకునికి కలుగు అనర్థముల నూహించి, వాని నుండి జనకుని రక్షణార్థమై ఆత్మ సమర్పణ మొనగియుండెను. యముడిచ్చిన ప్రప్రథమ సదవకాశమును పితృశాంతికై—పితృసంతృప్తికై వినియోగించెను. చివరకు పితరులే కాదు మానవ మాత్రుడెవడైనను "శ్రావయేద్ బ్రహ్మసంసది, ప్రయతః శ్రాద్ధకాలేవా తదానన్త్యాయ కల్పతే, తదానన్త్యాయ కల్పతే ఇతి (1-3-17) అని చెప్పుకోదగిన విజ్ఞానమును సంపాదించెను.

ఆ విజ్ఞానమును తేట తెలుగులో విశదీకరించి మీ కరకమలము లందుంచి మిమ్ములను—మీ ఆత్మబంధువులను శుద్ధవైదిక మార్గమున ప్రవేశపెట్టుట కుపక్రమించుటయే మీ ఋణము నుండి విముక్తుడనగు

టకు సాధనముగ భావించితిని.

పరమదయాళువగు పరమాత్ముని కృపావిశేషము వలన నాకీ జ్ఞానోదయము కలుగునప్పటికి మీరిరువురు జీవించి యుండుట నా అహోభాగ్యము. మీరు సృష్టాప్యములో "ప్రియతః శ్రాద్ధకాలే వా" వాక్య వచనము గ్రహించెదరని వినయపూర్వకముగ వేడుకొనుచున్నాను.

మీ ఋణమును తీర్చుకొనుటకై, వంశదీపకమగు నీగ్రంథమును ప్రకాశించుటకై తగిన ధనమును ఇతరుల నుండి దయా దానధర్మముల పేర పొందవలసిన అవసరము లేకుండ స్వార్జితము నుండి మిగిల్చి సమకూర్చుటకై పూర్తిగ తపమాచరించి నా సత్సంకల్పమును కార్యరూపము దాల్చింపజేసి మీ కోడలు అనసూయయు నా సహధర్మచారిణీ నామమును సార్థక మొనర్చుకొన్నది.

స్వస్తి మాత్ర ఉత పిత్రే నో అస్తు (అథ 1.31.4.)

మా పితరులకు స్వస్తి చేకూరుగాక !

శమిత్యోం.

ఇట్లు

దుర్ముఖి యుగాది.

దయానందాబ్దము 132.

పితృయజ్ఞ దీక్షాపరుడు.

కేశవార్య శాస్త్రి

ఓం తత్ సత్ బ్రహ్మ

# సత్సంకల్పము

1928 (క్రీ. శ.) ప్రాంతమున నాకార్యసమాజపు గాలి సోకినది. ఆ తర్వాత వైదిక వాఙ్మయ పఠనార్థము కాశీ వెళ్లియుంటిని. అచ్చట ప్రాచీన వ్యాకరణ శాస్త్రి పరీక్షయందును, ప్రయాగవారి (హిందీ) సాహిత్య విశారద యందలి ధర్మవిషయమునందు, ఆర్యప్రతినిధి సభవారిచే నడిపింపబడు వైదికధర్మవిశారద — సిద్ధాంత శాస్త్రి యను పరీక్షలయందును కఠోపనిషత్తు పాఠ్యగ్రంథముగ చదువ నవకాశము లభించినది. అచ్చటనే ఒకరిద్దరి యిండ్లవద్ద అంత్యేష్టి సంస్కారానంతరము కఠోపనిషత్కథ జెప్పుటయు తటస్థించినది. అప్పటి నుండియు దీనిని తెనిగించవలయుననే ధారణ యేర్పడియుండెను. నేడది కార్యరూపము దాల్చి లోకము ఎదుటకు వచ్చుచున్నందుకు ధన్యుడనైతి.

1944 (క్రీ.శ.) ప్రాంతములో ఒంగోలు తాలూక గంగవరములోని కృష్ణమ్మ వేదవిద్యాలయము నందధ్యాపకునిగా నున్న దినములలో తెనాలిలో నుండు శ్రీ పూజ్య జగద్గురు బ్రహ్మానందగిరి స్వాముల వారు కఠోపనిషత్తులోని యముని గురించి ఆర్యసమాజికముగ మీ భావమేమని ప్రశ్నించి యుండిరి. దానికి—మరికొన్ని విషయముల కును ఒకటే కార్డులో జవాబు వ్రాసియుంటిని. ఒక కార్డులో అంత విషయము పొందుపరచి వ్రాసినందులకు వారు సంతసించిరని తర్వాత తెలియవచ్చినది కాని యముని గురించి నాభావములతో వారెంత వరకేకీభవించిరో తెలియదు. ఆంధ్ర లోకమున కాభావములు అందజేయుట అవసరమని తలచుచుండేవాడను.

ఇది యిట్లుండ నా మిత్రులైన శ్రీ ముమ్మనేన్ని లక్ష్మీనారాయణ గారు ఈశ కేనోపనిషత్తులను ఆర్యసామాజిక దృష్టితో తెనిగించి

యుండిరి. తర్వాత క్రిమము తప్పించి మాండూక్యమును ప్రకటించిరి. ఆర్యసమాజ సాహిత్యసృష్టికర్తలలో నింకొకరైన శ్రీ పం. కావ్యూరు గోపదేవ్ గారు దర్శనములను తెనిగించసాగిరి కాని ఉపనిషత్తులను ముట్టకుండిరి. ఇక ఈకార్యము నాద్వారానే పూర్తి యగుట భగవదిచ్ఛగా భావించి నేనీకార్యమును చేపట్టితిని.

సుమారిరువది రెండు సంవత్సరాలనుండి క్రమక్రమముగా వృద్ధి పొందిన నాసంకల్పమిటులు పరుల దానదయాసహాకారములమీద నాధారపడకుండ ప్రకటించు శక్తి నేటికి పరమకారుణికుడగు పరమాత్మ నాకొసగినందుల కెంతయో మోదమందుచున్నాను.

భౌతిక వాదముపై మోజుగా ఉన్న ఈ యుగములో ఈ గ్రంథ ప్రకాశనము చాలమందికి అరుచికరముగ నుండవచ్చును కాని నచికేతసుని:-

> అపి సర్వంజీవిత మల్పమేవ, తవైవ వాహాస్తవ నృత్యగీతే॥ ౧.౧.౨౬॥
> అభిధ్యాయన్ వర్ణరతి ప్రమోదాన్ అతిదీర్ఘే జీవితే కో రమేత॥ ౧.౧.౨౮॥
> న విత్తేన తర్పణీయో మనుష్యః॥ ౧.౧.౨౭॥

వాక్యములు నేటి లోకానికి కనువిప్పులు కాగలవను ఆశతోను, మృత్యు రహస్య జ్ఞానము పొంది మృగ మరీచికగా నున్న భౌతిక వాదమునుండి మరలి వారును శాశ్వత శాంతిని పొందగలరను దృఢ విశ్వాసముతో నేనీకార్యమునకు దొడంగితిని.

హిందీభాషయందు ఆర్యసమాజికులు పలువురు భాష్యమొనర్చి యుండిరి. వాని యన్నిటి సారాంశమును యథాశక్తి - యథామతి నిందుదహరించి యుంటిని. అందులకై స్వర్గీయ దర్శనానంద మహాత్మ నారాయణ స్వామ్యాదులకు, శ్రీ పూజ్యపాద వేదానందాదులకు కృతజ్ఞుడను.

ఈ గ్రంథము నా పితరులకేగాక, జిజ్ఞాసువులకు-ముముక్షువులకు తోడుపడునని యాశించుచున్నాను.

ఒక పండితులేగాక సామాన్య శిక్షితులును దీనినధ్యయన మొనర్చి సత్యజ్ఞాన ప్రాప్తి పొందగలరనే ఆశతో సరళమును స్వాభావికమును అగు భాషనే ప్రయోగించితిని. అక్కడక్కడ భావము సువ్యక్తమగుటకును, ఉభయపక్షార్థములు స్ఫురించునటులుగను రెండు మూడర్థముల వ్రాసియుంటిని. జిజ్ఞాసువులు వానిని గమనించి ఆఖ్యానాలంకార పక్షములను గ్రహించెదరుగాక !

ఇందలి శైలితోను-భావములతోను-అర్థములతోను ఏకీభవించజాలని ఆధ్యాత్మవాదులు-పండిత ప్రకాండులు శ్రమయనుకొనక తప్పక తమభావములను నాకందజేయుదురని మిక్కిలి ప్రార్థించుచున్నాను. అటులందజేసి సత్యాసత్యనిర్ణయము-సమన్వయము ఒనర్చుకొనగలుగుటకు నాకు తోడ్పడెదరని యాశించుచున్నాను. ద్వితీయ ముద్రణమందు వారి భావముల ననుసరించి తగిన మార్పులు చేసుకొనే సంకల్పముతోనే వారి సహకారమును ఆపేక్షించుచున్నాను.

పాఠకులు దీనిని ఆదరించి "ప్రశ్నోపనిషదార్య భాష్యము" నకై ఎదురుచూచెదరని భావించుచున్నాను.

అచ్చుపొరపాటులు చాల దొర్లినవి పాఠకులు సందర్భానుసారమ్ముగ-సరిదిద్దుకొని నన్నుమన్నించుదురు గాక !

| | |
|---|---|
| దుర్ముఖ యుగాది. | ఇట్లు |
| నారాయణగూడ. | వైదిక మతానుయాయి |
| భాగ్యనగరము. | కేశవార్య శాస్త్రి |

ఓం

# వైదిక కర్మల ప్రాముఖ్యత

వైదిక కర్మల ప్రాముఖ్యత కఠమునందు గోచరించును. త్యాగభావముతో వాజశ్రవసుడు సర్వజిద్యజ్ఞమాచరించెను. కుమారుని యందు మమతయుంచక నే మృత్యువునకిచ్చెను. పితృవాక్య పరిపాలకుడైన కుమారుడును యమనిలయమునకేగగా నాచార్యుడు గృహము నందుండక పోవుటచే, తండ్రి పనుపును దృష్టియందిడుకొని యమదర్శనాభిలాషియై మూడురాత్రులు అన్నపానీయములు ముట్టక నిష్ఠగా నిరీక్షించెను. యముడతని జితేంద్రియత్వమునకు సంతుష్టుడై ముందే తాను నమస్కార మొనర్చి తన యింటిలో నతిథి నిరాహారుడైయున్న దోషమును పరిహరించుకొనుటకై మూడు వరములు కోరుమని ప్రేరేపించి అతిథి యజ్ఞమహిమను ప్రతిష్ఠించెను.

నచికేతసుడు మొదటి వరమందు పితృభక్తిని-ప్రేమను ప్రదర్శించుచు జనకుని హితమును గోరెను. ఆకలి దప్పులు, జరామరణములు లేనిది స్వర్గము. స్వర్గలోకస్థులు అమృతత్వమును భజింతురు. కావున అటువంటి స్వర్గప్రాప్తికి కారణమగు నగ్నిహోత్ర విధానమును తెలియబరచుమని ద్వితీయ వరముచే వరించెను. యముడు హవన విధానము-వేదిరచనను చక్కగా బోధించెను. నచికేతసుడతిశ్రద్ధతో నాలకించి తన ఏకసంతగ్రాహిత్వమును వెల్లడించెను యముడింకను ప్రసన్నుడై యతని పేరనే ఆవిద్యను ప్రసిద్ధపరచెను. నాటినుండి నచికేతుని పేరుతో నాచికేతమని స్వర్గ్యమైన ఆహవనాగ్ని పేరుగన్నది. నేటి వైజ్ఞానికుల పేర వారు కనుగొనిన సిద్ధాంతములు ప్రచలితములగుచున్నవి గదా!

మరణించిన తర్వాత ఏముండును? అని మూడవ వరముగా ప్రశ్నాంకము వదలెను. యముడు నివ్వెరపోయి ఆశరాఘాతము నుండి తప్పించుకొనుటకై ముందుగా దేవతలు కూడ ఎరుగని ఈవిషయములో నాకు గతి యేమియు లేదని తప్పించుకొన చూచెను. నచికేతసుడు దృఢముగా నుండుటగాంచి రాజ్యమును, బంగారమును, ఏనుగులను, గుఱ్ఱములను, భౌతిక సంపత్తిని నిచ్చెదననెను. ఆధ్యాత్మిక జ్ఞానము భౌతిక సుఖములకంటె మిన్నయని యముని ప్రలోభముల ద్వారాను, నచికేతుని ముముక్షుత్వబుద్ధిచేతను ఋజువైనది. నచికేతసుడు తొణకడు. చివరకు యముడు నచికేతసుని ధీరత్వమును గాంచి బోధించసాగును. ప్రకృతి-జీవ-పరమాత్మలను గురించి చెప్పును. చివరకు జీవాత్మ చేసుకొన్న కర్మలను బట్టి పొందిన జ్ఞానమును బట్టి మరణించిన వెంటనే వేరొక జన్మను పొందునని జ్ఞానోపదేశము గరపును.

ఈ విజ్ఞానము విపులముగా స్పష్టపరచి దీనినే యోగవిధియనును. దీ
నభ్యసించి యోగి మరణ సమయమున ఆత్మను సుషుమ్న నాడి ద్వారా ఉత్క్ర
మణ మొనర్చి పరమపదమును పొందునని పదేపదే యుపదేశించును.

పితృదేవోభవ అను ఉపదేశము నచికేతసుడు ఆచరించిచూపెను. పితృ
ణము నుండి విముక్తి పొందుట మానవుని ప్రథమ కర్తవ్యము. అందులకై గృహ
స్థాశ్రమమొక సాధనము. వైరాగ్యము కలిగినవాడు బ్రహ్మచర్యమునుండియే
సంన్యాసములో ప్రవేశించవచ్చును. అతను కూడ పితౄణము నుండి ముక్తి పొంద
వలసినదే గదా! తండ్రి క్రుద్ధుడై మృత్యువుదగ్గరకు పంపినను పితృ సంతృప్తికై
నచికేతసుడు మొదటి వరమునే వినియోగించెను. దేవుడు—స్వర్గము కావలయు
నని కోరువారికి పితృపూజ—భక్తి ఎంత అవసరమో దీనిని బట్టి గ్రహించవచ్చును.
మహాభారతములో పితృసేవాతత్పరులలో ధర్మవ్యాధుడు కీర్తించబడెను. కాని
యతని మాంస విక్రయవృత్తి వేదసమ్మతము గాని—స్మృతి సమ్మతము గాని కాదు.
అయినను మహాభారత రచయిత దానిని సమర్థించెను. కఠోపనిషత్తులో నచికేత
సుని పాత్ర సాత్విక గుణప్రధానమైనదిగ, ధీరునిగ చిత్రించబడినది. రెండవ
వరములో ఇహలోకమునకు భిన్నము కాకుండగను పరలోక—స్వర్గలోక ప్రాప్తి
కై యగ్ని విధానము వరించి దేవఋణ విముక్తుడగుటకు ముందడుగువేసెను. తృతీ
య వరములో ఋషిఋణ విముక్తికై విజ్ఞానమును వాంఛించెను. శ్రుతులను మథించి
సారమును గ్రహించ సంకల్పించెను. ఇటుల వేదాంత విజ్ఞానము పొంది పరమ
పదమును పొందుటకు యోగ్యుడయ్యెను.

కథారూపములో ఆధ్యాత్మిక విషయమును గ్రహించుటయే గాక మానవా
దర్శము—పురుషుని కర్తవ్యము గూడ గ్రహించగలుగుచున్నాము. ఆధ్యాత్మికానం
దము లౌకికసుఖము లన్నింటికంటె శ్రేష్ఠమైనది. అయినను యముని అతిథిసత్కా
రము, నచికేతసుని పితృభక్తి, హవనవిధాన జిజ్ఞాస, బ్రహ్మవిజ్ఞాన వాంఛ—
స్వాధ్యాయము, ఇవన్నియు ఎంతముఖ్యములో నిరూపితములగుచున్నవి. ప్రతి
ముముక్షువు పంచమహాయజ్ఞము లాచరించనిచో తాను సాధించగలుగున దేమియు
నుండదని దీనివలన తెలుసుకొనవలయును. స్వస్త్యస్తు.

---

* వలయువారు నాచేసమకూర్చబడిన పంచమహాయజ్ఞములను గ్రంథ
మును ప్రభాకర ప్రెస్, జనరలు బజారు, సికింద్రాబాదు నుండి పొందగలరు.

వెల 0—2—0

# అథ కఠోపనిషదః పదానుక్రమణికా.

కఠోపనిషత్తులో రెండధ్యాయాలున్నై. ప్రతిదాంట్లో మూడేసి వల్లీలున్నాయి. ప్రతివల్లీలో మంత్రాలకు అంకెలు వేరుగా ఉంటాయి. కాని నేనటుల చేయక మొదటి నుండి చివరివరకు ఒకే క్రమసంఖ్యను వేసి ఈ అనుక్రమణికలో ఉదహరించాను. వల్లీలప్రకారం మొదటి దాంట్లో 29, రెండవదాంట్లో 25 మూడవదాంట్లో 17, నాల్గవదాంట్లో 15, అయిదవదాంట్లో 15, ఆరవదాంట్లో 18, మొత్తం 119 మంత్రాలున్నాయి. నేనిచ్చిన అంకెలను బట్టి రెండవది 30 వ మంత్రముతోను, మూడవది 55 తోను నాల్గవది 72 తోను, అయిదవది 87 తోను ఆరవది 102 వ తోను ఆరంభమగును. పాఠకులీవిషయమును గ్రహించుదురు గాక!


అంగుష్ఠమాత్రః; 83, 84, 118;
అంతక 26
అంతరాత్మన్ 72
అంతరాత్మా 118
అంతరిక్షసద్ 88
అంతరే 34
అయుక్తేన 59
అంతికాత్ 76
అంధాః 34
అంధేన 34
అక్రతుః 49
అక్షరమ్ 45(3), 56
అగంధవత్ 69
అగ్నిమ్ 13, 14, 19
అగ్నిః 16,19,39,79,95,101,104
అగ్ర్యయా 66
అజః 47
అజస్య 87
అజాయత 77
అజీర్యతామ్ 28
అణీయాన్ 37, 49
అణుః 21
అణుం 42
అణుప్రమాణాత్ 37
అణోః 49
అతర్క్యం 37
అతిథిః 7,9,88
అతి దీర్ఘే 28
అత్యంతం 17
అత్యస్రాక్షీః 32, 40
అత్యేతి 80, 94, 102
అత్ర 21, 22, 37, 74, 90, 115
అథ 15,73, 115, 116, 119
అథో 14
అదితిః 78
అదృశ్యః 77

అద్య 5, 16, 84
అద్రాక్ష్మ 27
అద్రిజాః 88
అధర్మాత్ 43
అధి 108
అధిగచ్ఛతి 61
అధూమకః 84
అధ్యాత్మయోగాధికేన 41
అధ్యాత్మమ్ 119
అధ్యేషి 13
అధ్రువేషు 73
అధ్రువైః 39
అధ్వనః 63
అనంతం 69
అనంతలోకాప్తిం 14
అనంత్యం 40
అనందాః 3
అనన్యప్రోక్తే 37
అనవస్థేషు 51
అనశ్నన్ 8,9
అనాది 69
అనిత్యం 39
అనిత్యైః 39
అనిర్దేశ్యం 100
అను 81
అనుపశ్య 6
అనుపశ్యంతి 98, 99
అనుపశ్యతి 75
అనుప్రతిష్ఠం 41
అనుప్రవిష్టః 29
అనుప్రాక్షీః 25
అనుభాతి 101
అనుయంతి 73
అనువిధావతి 85
అనుశాసనమ్ 116
అనుశిష్టః 20
అనుష్ఠానాయ 87
అనుసంయంతి 93
అనేకరూపాః 16
అన్యం 21, 29
అన్యః 22(2); 50, 119
అన్యత్ 30(2)
అన్యత్ర 43(4), 113
అన్యాః 117
అన్యే 93(2)
అన్యేన 38
అపానమ్ 89
అపానేన 91
అపి 15,21,22,26,36(2),53,119
అప్రమత్తః 112
అప్సు 106
అబ్జాః 88
అబ్రవీత్ 16
అభయమ్ 56
అభయస్య 40
అభి 31
అభిక్లిప్తః 110
అభిధ్యాయన్ 28, 32
అభినిఃసృతా 117
అభిమృత్యో 10

అభివరేత్ 10
అభూత్ 119
అమనస్కః 61
అమన్యత 2
అముత్ర 81(2)
అమృతం 94, 115, 118(2)
అమృతః 102, 115, 116
అమృతత్వం 13, 72, 73, 109, 117
అమృతాః 103, 110
అమృతానాం 28
అయమ్ 16,20,29,35,47(2),48, 52,101
అరణ్యోః 79
అరసం 69
అరూపం 69
అర్థాత్ 30
అర్థాః 64
అర్థేభ్యః 64
అర్పితాః 80
అర్హతి 50
అలింగః 109
అల్పమ్ 26
అల్పమేధసః 8
అవక్రచేతసః 87
అవతిష్ఠంతే 111
అవరేణ 37
అవశ్యాని 59
అవస్థితమ్ 51
అవాక్యాఖః 102
అవాప్తిః 9
అవాప్తః 32
అవిజ్ఞానవాన్ 59, 61
అవిద్యామ్ 34
అవిద్యా 33
అవిరతః 53
అవృణీథాః 19
అవ్యక్తం 65, 108
అవ్యక్తాత్ 65, 109
అవ్యయమ్ 69
అశకమ్ 105
అశనాయా+,12
అశబ్దం 69
అశరీరం 51
అశాంతః 53
అశాంతమనసః 53
అశుచిః 61
అశ్వత్థః 102
అశ్వాన్ 23
అసమాహితః 53
అసి 38
అస్తం 80
అస్తి 12,20(2)35,37,82,113,114(2)
అస్తు 9(2)
అస్పర్శం 69
అస్మాత్ 43
అస్మి 39
అస్య 15,22,36,49,90,104,110,115
అస్యతి 89
అహమ్ 20, 39
అజాయతే 6
అత్థ 22

ఆత్మనః 49
ఆత్మని 67(3), 83, 106
ఆత్మస్థం 98, 99
ఆత్మా 49, 52(2), 64, 86, 92, 108
ఆత్మానం 51, 57, 75, 76
ఆత్మేంద్రియమనోయుక్తం 58
ఆదర్శే 106
ఆదదానస్య 30
ఆనంత్యాయ 71(2)
ఆపః 38
ఆపద్యతే 35
ఆపనేయా 38
ఆప్తవ్యం 82
ఆప్తిః 40
ఆప్నుయాత్ 53
ఆప్నోతి 61, 62, 63, 81
ఆప్య 42
ఆభిః 25
ఆమనన్తి 44
ఆయతనమ్ 23
అయన్ 117
ఆరుణిః 11
ఆలంబనం 46(3)
ఆవివేశ 2
ఆవృత్తచక్షుః 72
ఆశాప్రతీక్షే 8
ఆశ్చర్యః 36(2)
ఆస 1
ఆసీనం 50, 89
ఆసిక్తం 86
ఆహ 51
ఆహుః 58(2), 111
ఇంద్రః 104
ఇంద్రియధారణామ్ 112
ఇంద్రియాణాం 107
ఇంద్రియాణి 58, 59, 60
ఇంద్రియేభ్యః 64, 108
ఇచ్ఛన్ 72
ఇచ్ఛంతః 44
ఇచ్ఛతి 45
ఇచ్ఛసి 23
ఇతరేణ 91
ఇతరేషాం 98, 99
ఇతి 4(2), 20(2), 21, 33, 35, 39, 44, 58
71, 100, 113, 114(2), 118
ఇత్థా 54
ఇదం 29(2), 82, 92, 101, 103
ఇమం 71, 76
ఇమామ్ 16, 17
ఇమాః 25, 101
ఇయమ్ 20
ఇవ 6(2), 59, 60, 79, 81, 82, 84, 106(2),
118
ఇక్షీకాం 118
ఇష్టకాః 15
ఇష్టాపూర్తే 8
ఇహ 16, 73, 81(3), 82(2), 105, 116
ఈజానానాం 56
ఈద్యమ్ 17
ఈద్యః 79

ఈదృశాః 25
ఈశానాం 76
ఈశానః 83, 84
ఈశిష్యసి 27
ఉ 14, 30, 80, 84, 94, 100, 102
ఉక్త్వా 70
ఉచ్యతే 94, 102
ఉత 30
ఉత్క్రమణే 117
ఉత్తమమ్ 108(2)
ఉత్తిష్ఠత 68
ఉత్పద్యమానానాం 107
ఉదకమ్ 7, 85, 86
ఉదయాస్తమయౌ 107
ఉదేతి 80
ఉద్యతమ్ 103
ఉన్నయతి 89
ఉపరోత్సీః 21
ఉపలబ్ధవ్యః 114
ఉపలబ్ధస్య 114
ఉపలభ్యతే 113
ఉపసేచనమ్ 54
ఉపాఖ్యానం 70
ఉపాశ్రితః 91
ఉపాసతే 89
ఉపేత్య 28
ఉభయోః 114
ఉభే 12, 30, 54
ఉభౌ 48, 75
ఉరుగాయం 40
ఉవాచ 4(2), 15
ఉశన్ 1
ఊర్ధ్వం 89, 117
ఊర్ధ్వమూలః 102
ఋతం 55, 88
ఋతజాః 88
ఋతసత్ 88
ఏకం 98
ఏకః 95(2), 96(2), 97, 98, 99
ఏకా 117(2)
ఏకాదశద్వారం 87
ఏకే 20 (2)
ఏజతి 103
ఏతం 19, 42
ఏతత్ (ద్) 8(2),10,13,14,18,20,24, 26,42,44,45(3);46(4),74, 76,77,78,79,80,83,84,87, 90,94,100,102,103,110
ఏతః 31
ఏతస్య 22
ఏతాగ్ం 7
ఏతాం 32, 119
ఏతావత్ 116
ఏతి 17, 117
ఏతే 33
ఏతేన 74
ఏతౌ 91
ఏత్య 17
ఏధి 24
ఏనమ్ 21, 53, 110

ఏమి 5(2)
ఏవ 15,16,19,26(2),27,30,34,38, 45(3),57(2),74,81,82,84,85,86 94(2),101,102(2),113,114(2),
ఏవమ్ 18, 85, 86, 119
ఏషః 19,20,21,37,52(2),66,94,102
ఏషా 38
ఐక్షత్ 72
ఓదనః 54
ఓమ్ 44
ఔద్దాలకిః 11
కః 28, 50, 54
కథమ్ 100, 113
కరిష్యతి 5
కరోతి 95
కరోమి 24
కర్తవ్యమ్ 5
కల్పతే 71(2), 105
కశ్చన 80, 91, 94, 102, 110
కశ్చిత్ 22, 47, 72
కస్మై 4
కవయః 68
కామంకామం 94
కామభాజం 24
కామాః 25, 33, 115
కామాన్ 25, 32, 73, 99
కామానాం 24
కామస్య 40
కాష్ఠా 65
కిం 74, 90, 100, 103
కిగ్ంస్విత్ 5
కించన 12, 82
కించిత్ 65
కిల 22
కుతః 101
కుతశ్చిత్ 47
కుమారగ్ం 2
కుర్వన్తి 7
కుశలః 36
కుశలానుశిష్టః 36
కృత్స్నం 119
కృతాకృతాత్ 43
క్రతోః 40
క్వధఃస్థః 28
క్షత్రమ్ 54
క్షురస్య 68
ఖాని 72
గంధం 74
గంధర్వలోకే 106
గచ్ఛతి 3, 80, 82, 109
గతిః 37
గతిమ్ 111
గర్భః 79
గర్భిణీభిః 79
గహ్వరేష్ఠం 41
గుహాం 55, 77, 78
గుహాయామ్ 14, 49
గుహాహితం 41
గుహ్యం 71, 92
గూఢం 29, 41

గూఢాత్మా 66
గృహాణ 16
గృహాన్ 7
గృహే 8,9
గోచరాన్ 58
గోజాః 88
గౌతమః 10
గౌతమ 86, 92
గ్రంథయః 116
చ. 8(2),15,16,20,22(3),23,24,31(2),32,33,43(4),44,54(2),55,57,61,64,69,70,74,75(2),80(2),87,92,95,96,103,104(2),109(2),111,114,117(2),119
చంద్రతారకమ్ 101
చక్షుః 97
చక్షుషా 110, 113
చరంతి 44
చాక్షుషైః 97
చిన్త్యమానః 37
చితః 39
చినుతే 18
చిరజీవికాం 24
చేత్ 27, 48(2), 105
చేతనః 99
చేతనానామ్ 99
ఛందతః 25
ఛాయాతపయోః 106
ఛాయాతపౌ 55
జంతుః 109
జంతోః 49
జగత్ 103
జగతః 40
జగ్ధతృణాః 3
జనాసః 19
జనానాం 118
జన్మమృత్యూ 17
జరయంతి 26
జరయా 12
జహాతి 41
జాగరితాంతం 75
జాగర్తి 94
జాగృవద్భిః 79
జాగ్రత 68
జాతం 77
జాతవేదాః 79
జానామి 39
జాయతే 47, 62
జీర్యన్ 28
జీవ 23
జీవం 76
జీవంతి 91
జీవతి 91
జీవితమ్ 26
జీవితే 28
జీవిష్యామః 27
జ్ఞాతా 33, 36
జ్ఞాతుం 50
జ్ఞాత్వా 45, 46, 109
జ్ఞానం 67

జ్ఞానాని 111
జ్ఞానే 67
జ్యోతిః 84,
తం 2,13,15,16,41,49,50,69,80,98, 99,101,118(3)
తత్ (ద్) 14,15,29,39,43(2),44,45, 63,67(2),68,69,71(2),74, 76,77,78,79,80(2),81(2), 83,84,87,90,94(5),100(2), 102(5),103,113
తత 4
తతః 39, 76, 83, 105
తత్ర 12, 101
తత్పదం 61, 62
తత్త్వభావః 114
తత్త్వభావేన 114
తథా 6, 69, 95, 96, 97, 106(3)
తదా 112
తనూమ్ 52
తపతి 104(2)
తపసః 77
తపాంసి 44
తయా 117
తయోః 30
తరతి 17
తర్కేణ 38
తర్పణీయః 27.
తవ 16(2), 19, 26(2)
తస్మాత్ 9, 29, 72
తస్మిన్ 94, 102
తస్మై 15
తస్య 1, 7, 45, 52, 59, 60, 101
తాం 111, 112
తాః 3
తాదృక్ 38, 86
తాన్ 3, 85
తాసాం 117
తితీర్షతాం 56
తిష్ఠంతం 77, 78
తిష్ఠతి 83, 110
తిస్రః 9
తీర్త్వా 12
తు 27,57(2), 59,60,61,62(2),63,64, 66, 91, 109
తుల్యమ్ 24
తుల్యః 22
తుష్టః 15
తృతీయం 4,19
తృతీయః 20
తే 3.14,19,30,44,73,92,103,110
తేజః 26
తేన 52
తేషాం 98, 99
తేషు 58
తౌ 31, 48
త్రయమ్ 18
త్రయాణామ్ 10
త్రికర్మకృత్ 17
త్రిణాచికేతః 17, 18, 55
త్రిభిః 17

త్రీన్ 9
త్వమ్ 12,13,14,22,24,27,32,38
త్వత్ 10
త్వయా 20
త్వా 4, 24, 27, 33
త్వామ్ 11
త్వాదృగ్ 22
దంద్రమ్యమాణాః 34
దక్షిణాసు 2
దదత్ 3
దదామి 4, 16
దదృశివాన్ 11
దదృశే 106
దదౌ 1
దాస్యసి 4
దివే 79(2)
దుగ్ధదోహాః 3
దురత్యయా 68
దురోణసత్ 88
దుర్గం 68
దుర్గే 85
దుర్దర్శం 41
దుర్లభాః 25
దుశ్చరితాత్ 53
దుష్టాశ్వాః 59
దూరం 33, 50
దృశ్యతే 66
దృష్ట్వా 40
దేవం 17, 41, 50
దేవతామయీ 78
దేవాః 80, 89
దేవైః 21, 22
దేహాత్ 90
దేహినః 90, 93
ద్రవ్యైః 39
ద్వితీయం 4
ద్వితీయేన 13, 19
ధర్మః 21
ధర్మాన్ 85
ధర్మాత్ 43
ధర్మ్యమ్ 42
ధాతుప్రసాదాత్ 49
ధారా 68
ధావతి 104
ధీరః 31(2),40,41,51,72,75,107
ధీరాః 34, 73, 98, 99
ధృత్వా 40
ధ్రువమ్ 39, 69, 73
ధైర్యేణ 118
న 12(3),20,21,22(3),27,29,32,33,
35(2),36(2),37(2),38,39,47(4),
48(3),51,52(3),53(4),61,62,65,
66,72,73,75,76,80,82,83,87,91(2)
,97(3),98,99,101(3),102,107,
110(2),111,113(3),94
నః 29
నచికేతః 14,19(2),21,24,25,32,38,40
నచికేతాః 1, 29
నచికేతసం 33, 42
నాచికేతం 18, 56, 70

నాచికేతః 39
నమస్తే 9
నమస్యః 9
నరః 63
నరేణ 37
నాద్యః 117
నానా 81, 82(2)
నానార్థే 30
నామ 1, 3,
నామ్నా 16
నిచాయ్య 17, 69
నిత్యమ్ 39, 69
నిత్యః 47, 99
నిత్యానాం 99
నిబోధ 14
నిబోధత 68
నిరింద్రియాః 3
నిర్మిమాణః 94
నియచ్ఛేత్ 67
నిశితా 68
నిఃసృతమ్ 103
నిహితమ్ 14
నిహితః 49, 79
నీయమానాః 34
నీయమానాసు 2
ను 100
నృత్తగీతాః 26
నృషద్ 88
నో 38
పంచ 111
పంచమః 104
పంచాగ్నయః 55
పండితమ్మన్యమానాః 34
పచ్యతే 6
పథః 68
పదమ్ 63, 64
పరమ్ 45,46,56,64,65(2),69,108
పరః 35, 64, 65, 109
పరమం 63, 71, 100
పరమాం 111
పరమే 55
పరాః 64
పరా 64
పరాగతిః 65
పరాఙ్ 72
పరాంచి 72
పరాచః 73
పరార్థే 55
పరి 106
పరిచారయస్వ 25
పరియంతి 34
పరిశిష్యతే 74, 90
పరే 6
పర్వతేషు 85
పశూన్ 23
పశ్యతి 47, 72, 81, 82, 110
పశ్యన్ 85
పశ్యసి 43
పారమ్ 40, 56, 63
పాశమ్ 73

పితరం 4
పితృలోకే 106
పిపాసే 12
పిబంతౌ 55
పీతోదకాః 3
పుత్రః 1
పుత్రపశూన్ 8
పుత్రపౌత్రాన్ 23
పునః 6, 15, 35(2)
పురం 87
పురతః 18
పురస్తాత్ 11
పురా 21
పురాణమ్ 41
పురాణః 47
పురుషః 65, 83, 84, 94, 109, 118
పురుషం 30
పురుషస్య 8
పురుషాత్ 65
పూర్వమ్ 77(2)
పృథక్ 85, 107(2)
ప్ర 14
ప్రకాశతే 66
ప్రగ్రహం 57
ప్రగ్రహవాన్ 63
ప్రజానన్ 14, 28
ప్రజ్ఞానేన 53
ప్రణోద్య 18
ప్రతి 9
ప్రతిపశ్య 6
ప్రతిభాతి 35
ప్రతిరూపః 95(2), 96(3)
ప్రతిష్ఠామ్ 40(2), 14
ప్రతీతః 10, 11
ప్రత్యగ్ 89
ప్రత్యగాత్మానమ్ 72, 89
ప్రత్యవదత్ 15
ప్రథమః 5
ప్రథమం 10
ప్రపద్యంతే 93
ప్రబ్రూహి 13
ప్రభవాప్యయౌ 112
ప్రభిద్యంతే 116
ప్రమాద్యంతం 35
ప్రముక్తస్ 11
ప్రముచ్యతే 69
ప్రముచ్యంతే 115
ప్రయతః 71
ప్రవత్స్యంతి 19
ప్రవక్ష్యామి 92
ప్రవచనేన 52
ప్రవిశతి 7
ప్రవిశ్య 77, 78
ప్రవిష్టః 95, 96
ప్రవిష్టౌ 55
ప్రవృహేత్ 118
ప్రవృహ్య 42
ప్రష్టా 38
ప్రసీదతి 114
ప్రసృష్టం 10

ప్రాక్ 105
ప్రాజ్ఞః 67
ప్రాణం 89
ప్రాణే 103
ప్రాణేన 78, 91
ప్రాప్తవాన్ 39
ప్రాప్తుం 113
ప్రాప్య 68, 92
ప్రాప్యతే 39
ప్రార్థయంతే 73
ప్రార్థయస్వ 25
ప్రియరూపాన్ 32
ప్రియాన్ 32
ప్రీయమాణః 16
ప్రేతే 20
ప్రేయః 31(2), 30(2)
ప్రేయసః 31
ప్రేష్ఠ 38
ప్రోక్తః 37(2)
ప్రోక్తా 38
బత 38
బభూవ 47, 95, 96
బహిః 95, 96
బహవః 32, 33, 36
బహుధా 37, 98
బహుసా 52
బహుభిః 36
బహూన్ 23
బహూనాం 5(2), 99
బాలం 35
బాలాః 73
బాహ్యాః 97
బాహ్యదోషైః 97
బిభేతి 12;
బుద్ధిం 57
బుద్ధిః 64,111
బుద్ధేః 64
బుద్ధ్యా 66
బృహత్ 88
బోద్ధుం 105
బ్రవీమి 14,44
బ్రహ్మ 45,54,56,92,94,102, 115
బ్రహ్మచర్యమ్ 44
బ్రహ్మజజ్ఞమ్ 17
బ్రహ్మణః 7
బ్రహ్మన్ 9(2)
బ్రహ్మప్రాప్తః 119
బ్రహ్మలోకే 46,70,106
బ్రహ్మవిదః 55
బ్రహ్మసంసది 71
బ్రాహ్మణః 7,8
బ్రువతః 113
బ్రూహి 29
భజన్తే 13
భయం 12
భయాత్ 104(3)
భవతః 54,
భవతి 30,59,60, 61,62,86(2),92,112, 115, 116
భవంతి 103, 110, 117

భవితా 11, 16
భవ్యేత్ 43
భాంతం 101
భాంతి 101
భాతి 100, 101
భావమ్ 107
భాసా 101
భువనం 95, 96
భూతభవ్యస్య 76, 83, 84
భూతాత్ 43
భూతేభిః 77, 78
భూతేషు 66
భూమేః 23
భూయః 16, 62
భూయాత్ 38
భోక్త్వా 58
మందః 31
మజ్జంతి 32
మత్ 50
మత్ప్రసృష్టః 11
మతిః 38
మత్ప్రవృత్తాభిః 25
మత్వా 41, 51, 75, 107
మదామదం 50
మధ్యమః 5
మధ్యే 83, 89
మధ్వదం 76
మనః 57, 63, 64, 108
మనసః 64, 108
మనసా 59, 60, 82; 110, 111, 113
మనసి 67
మనీషా 110
మనీషిణః 58
మనుష్యః 27
మనుష్యమ్ 31, 37
మనుష్యాః 32
మనుష్యేభిః 79
మనుష్యే 20
మనుష్యైః 25
మన్యంతే 100, 112
మన్యతే 48(2)
మన్యసే 24
మన్యే 33, 42
మయా 5, 39
మరణం 25, 92
మర్త్యః 6, 28, 42, 91, 115, 116
మర్త్యలోకే 25
మర్త్యస్య 26
మహత్ 23, 40
మహతః 49, 65, 69, 108
మహతి 29, 67
మహద్భయమ్ 103
మహాన్ 64, 108
మహాత్మా 16
మహాన్తమ్ 51, 75
మహాభూనా 24
మహిమానం 49
మహీయతే 46, 70
మహీయాన్ 49
మహ్యమ్ 13

మా 10(2), 21(3), 25
మాం 4
మానీ 35
ముంజాన్ 118
ముచ్యతే 109
మునేః 86
మూఢమ్ 35
మూఢాః 34
మూర్ధానం 117
మృత్యవే 4
మృత్యుః 15, 54, 73, 104
మృత్యుం 81, 82
మృత్యుపాశాన్ 18
మృత్యుప్రోక్తం 70
మృత్యుప్రోక్తాం 119
మృత్యుముఖాత్ 1, 11, 69
మృత్యోః 81, 82
మృత్యోః 13, 22, 29
మే 9(2), 14, 27, 35
మేధయా 52
మేధావి 70
మైథునాన్ 74
మోదతే 12, 18, 42
మోదనీయః 42
మ్రియతే 47
యమ్ 19, 36, 52, 109
యచ్ఛేత్ 67(3)
యత్ (న్) 5,9,22,26,29,43,44(2),
56,69,81(2),103,107
యః 18,29,30,36,45,56,59,60,61,
62,63,71,76,77(2),81,82,94,98,
99,119
యంతి 73
యతః 80
యత్పదమ్ 44
యత్ర 54, 80
యథా 6,10,11,15,34,85,86,92,95,
96,97,106(3)
యథాకర్మ 93
యథాపూర్వే 6
యథాశ్రుతమ్ 93
యథోక్తమ్ 15
యదా 111, 115, 116
యది 24
యమస్య 5
యస్మాత్ 62
యస్మిన్ 29, 91
యస్య 8, 54(2)
యస్యామ్ 32
యా 20, 23, 78(2)
యాం 38
యాః 15
యాతి 50
యావత్ 23, 27
యావతీః 15
యుక్తేన 60
యే 25(2),55,98,99,103,110,115
యేన 74, 75
యోగం 112
యోగః 112

యోగక్షేమా 31
యోగవిధిం 119
యోగాధిగమేన 41
యోనిం 93
రాతిః 11
రాత్రీః 9
రథం 57
రథినమ్ 57
రమేత 28
రసం 74
రామాః 25
రూపం 74, 95(4), 96(4), 98, 110
లంభనీయాః 25
లప్స్యమహే 27
లబ్ధా 36
లబ్ధ్వా 42, 119
లభ్యః 22, 36, 52(2)
లిప్యతే 97(2)
లోకః 35
లోకాః 94
లోకదుఃఖేన 87
లోకాః 3, 102
లోకాదిమ్ 15
లోకే 12, 55
లోకేషు 105
లోలుపంత 33
వక్తా 22, 36
వజ్రం 103
వద 43
వదన్తి 44, 55, 68
వరం 10, 16, 19, 21, 24
వరః 20, 22, 27, 29
వరణీయః 27
వరసద్ 88
వరాణామ్ 20
వరాన్ 9, 68
వరేణ 13, 19
వర్ణరతిప్రమోదాన్ 28
వర్తమానాః 34
వశమ్ 35
వశీ 98
వశ్యాని 60
వసతి 8
వసుః 88
వా 15(2), 47, 53, 71, 100
వాక్ 67
వాచా 113
వాజశ్రవసః 1
వామనమ్ 89
వాయుః 96, 104
వాహాః 26
విచికిత్సన్తి 29
విచికిత్సా 20
విచికిత్సితమ్ 21, 22
విచేష్టతి 111
విజానతః 86
విజానాతి 74
విజానీతః 48
విజానీయాం 100
విజుగుప్సతే 76, 83

విజ్ఞానవాన్ 60, 62
విజ్ఞానసారథిః 63
విత్ 119
వితతస్య 73
విత్తమ్ 24, 27
విత్తమయీం 32
విత్తమోహేన 35
విత్తేన 27
విదధాతి 99
విదిత్వా 17, 18, 73
విదుః 103, 110
విద్ధి 14, 57[2]
విద్యాం 20, 119
విద్యా 33
విద్యాత్ 118[2]
విద్యాభీప్సితం 33
విద్యుః 36
విద్యుతః 101
విద్వాన్ 18
విధావతి 85
ిపరీతే 33
ిపశ్చిత్ 47
ిభాతి 100, 101
ిభుం 51, 75
ిముక్తః 87
ిముచ్యతే 87
ిముచ్యమానస్య 90
ిమృత్యుః 119
ిరజః 119
ివినక్తి 31
వివృణుతే 52
వివృతమ్ 42
విశ్వే 89
విషయాన్ 58
విస్రంసమానస్య 90
విస్రసః 105
విషూచీ 33
విష్ణోః 63
విష్వఙ్ 117
వీతమన్యుః 10, 11
వీతశోకం 49
వృక్షే 8
వృణీతే 29, 30, 31[2]
వృణీష్వ 9, 19, 21, 23[2], 24
వృణుతే 52
వృణే 10, 13
వృష్టం 85
వేద 54, 76
వేదాః 44
వేదిషద్ 88
వై 1,74,76,77,78,79,80,83,84,8
94,102
వైవస్వత 7
వైశ్వానరః 7
వ్యజాయత 78
వ్యతృణత్ 72
వ్యపశ్యత 77
వ్యాపకః 109
వ్యోమసద్ 88
వృజతి 50

శక్నుహి 56
శక్యః 113
శతం 117
శతాయుషః 23
శబ్దాన్ 74
శయానః 50
శయితా 11
శరదః 23
శరీరమ్ 57
శరీరత్వాయ 93, 105
శరీరస్థస్య 90
శరీరస్య 105
శరీరాత్ 118
శరీరే 47
శరీరేషు 51
శాంతసంకల్పః 10
శాంతిమ్ 7, 17
శాంతిః 99
శాంతే 67
శాశ్వతం 98
శాశ్వతీ 99
శుక్రమ్ 94, 102, 108[2]
శుచిః 62
శుచివత్ 88
శుద్ధం 86
శుద్ధే 86
శృణ్వన్తః 36
శేవధిః 39
శోకాతిగః 12, 18
శోచతి 51, 75, 87, 107
శ్రద్దధానాయ 13
శ్రద్ధా 2
శ్రవణాయ 36
శ్రాద్ధకాలే 71
శ్రావయేత్ 71
శ్రితాః 94, 102, 105
శ్రుతేన 52
శ్రుత్వా 42, 70
శ్రోత్రియః 30[2], 31[2]
శ్రేష్ఠమ్ 46
శ్వః 84
శ్వోభావాః 26
సంగతిగ్ం 8
సంగ్రహేణ 44
సంతం 2
సందృశే 110
సంధిం 17[2]
సంనివిష్టః 118
సంపరిగృహ్య 42
సంపరీత్య 31
సంభవతి 78
సంసారం 61
సః 2,3,4,8,13,15,18,27,32,42,54,
61,62,63,81,82,84
సతూర్యాః 25
సత్యధృతిః 38
సత్త్వమ్ 108
సత్త్వాత్ 108
సదృశాః 60
సదా 59, 60, 61, 62, 118

సద్మ 42
సనాతనం 70, 92
సనాతనః 102
సన్ధిం 17
సమనస్కాః 62
సమశ్నుతే 115
సరథాః 25
సర్గేషు 105
సర్వం 26, 101(2), 103
సర్వతః 50
సర్వభూతాంతరాత్మ 95, 96, 97, 98
సర్వలోకస్య 97
సర్వవేదసం 1
సర్వాణి 44
సర్వాన్ 8, 25
సర్వే 44, 80, 94, 102, 115, 116
సర్వేంద్రియాణామ్ 26
సర్వేషు 66
సస్యం 6(2)
సహ 111
సాంపరాయః 35
సాంపరాయే 29
సా 65(2)
సాధు 30
సారథిం 57
సారథేః 59, 60
సినీతః 30
సుకృతస్య 55
సుఖం 11, 98, 100
సుజ్ఞానాయ 38
సుప్తేషు 94
సుభృతః 79
సుమనాః 10
సువిజ్ఞేయః 21, 22, 37
సూక్ష్మదర్శిభిః 66
సూక్ష్మయా 66
సూనృతామ్ 8
సూర్యః 80, 97, 101, 104
సృంకాం 16, 32
సృజ 21
సేతుః 56
స్తోమమహత్ 40
స్థాణుం 93
స్థిరాం 112
స్పర్శాన్ 74
స్వప్నాంతం 75
స్వప్నే 106
స్వయమ్ 23, 34
స్వయంభూః 72
స్వర్గలోకాః 13
స్వర్గలోకే 12, 18
స్వర్గే 12
స్వర్గ్యం 13, 14
స్వర్గ్యః 19
స్వస్తి 9
స్యాత్ 10
స్యామ్ 52
స్యాత్ 118
హ 1(2), 2, 4
హంత 92

హన్తా 48
హన్తి 48
హన్తుం 48
హంసః 88
హతమ్ 48
హతః 48
హన్యతే 47, 48
హన్యమానే 47
హయాన్ 58
హర 7
హర్షశోకాః 41
హవిష్మద్భిః 79
హస్తిహిరణ్యం 23
హి 21,31,37,39(2),42,45(3),64, 112, 116
హీయతే 30
హృదయస్య 116, 117
హృదయే 118
హృదా 110
హృది 115
హోతా 88

ఇతి కఠోపనిషదః పదానుక్రమణికా.

శీర్షిక "అథ కఠోప నిషదః పదాను క్రమణికా."
అని సరి చేసుకొన వలెను.

| పుట | తప్పు | ఒప్పు |
|---|---|---|
| 3 | అభివరేత్ | -అభివదేత్ |
| 4 | ఆసీనం | -ఆసీనః |
| 5 | ఈశానాం | -ఈశానం |
| 11 | పుథక్ | -పృథక్ |
| 15 | రాతిః | -రాత్రిః |
| 16 | విద్యాభీప్సితం | -విద్యాభీప్సినం |
| 16 | వృజతి | -వ్రజతి |
| 2 | అధ్యాత్మ యోగాధికేన | -అధ్యాత్మయోగాధిగమేన. |

ఓం

# కఠోపనిషదో మంత్రానుక్రమణికా.

ఈ పుస్తకమునందు మొదటి నుండి చివర వరకు మంత్రారంభమున ఒకక్రమ సంఖ్య ఇవ్వబడినది. అదియే ఈఅనుక్రమణికయందు ముందుగా ఇవ్వబడ్డ సంఖ్య. చివర ఇచ్చినమూడు అంకెలలో మొదటిది అధ్యాయసంఖ్య, రెండవది వల్లీ సంఖ్య, మూడవది మంత్రసంఖ్య అయి యున్నవి. (కేశవార్య.)


83 అంగుష్ఠమాత్రః పురుషః 2-1-12
84 అంగుష్ఠమాత్రః పురుషః 2-1-13
118 అంగుష్ఠమాత్రః పురుషః 2-3-17
95 అగ్నిర్యథైకో భువనమ్ 2-2-9
28 అజీర్యతామమృతానామ్ 1-1-28
49 అణోరణీయాన్మహతః 1-2-20
6 అనుపశ్యయథాపూర్వే 1-1-6
30 అన్యచ్ఛ్రేయోఽన్యత్ 1-2-1
43 అన్యత్ర ధర్మాదన్యత్ర 1-2-14
79 అరణ్యోర్నిహితో 2-1-8
34 అవిద్యాయామంతరే 1-2-5
109 అవ్యక్తాత్తుపరః పురుషో 2-3-8
69 అశబ్దమస్పర్శ మరూప 1-3-15
51 అశరీరగ్ం శరీరేషు 1-2-22
114 అస్తీత్యేవోపలబ్ధవ్య 2-3-13
90 అస్యవిస్రంస మానస్య 2-2-4
57 ఆత్మానం రథినం విద్ధి 1-3-3
8 ఆశాప్రతీక్షే సంగతమ్ 1-1-8
50 ఆసీనో దూరం వ్రజతి 1-2-21
107 ఇంద్రియాణాం పృథగ్భావ 2-3-6
58 ఇంద్రియాణిహయానాహుః 1-3-4
108 ఇంద్రియేభ్యః పరం మనో 2-3-7
64 ఇంద్రియేభ్యః పరాహ్యర్థా 1-3-10
105 ఇహచేదశకద్ బోద్ధుం 2-3-4
68 ఉత్తిష్ఠత జాగ్రత 1-3-14
1 ఉశన్ హవై 1-1-1
89 ఊర్ధ్వం ప్రాణమున్నయతి 2-2-3
102 ఊర్ధ్వమూలోఽవాక్శాఖః 2-3-1
55 ఋతం పిబంతౌ సుకృతస్య 1-3-1
98 ఏకోవశీ సర్వభూతాంత 2-2-12
42 ఏతచ్ఛ్రుత్వాసమ్పరిగృహ్య 1-2-13
24 ఏతత్తుల్యం యది మన్యసే 1-1-24
46 ఏతదాలంబనం శ్రేష్ఠమ్ 1-2-17
45 ఏతద్ధ్యేవాక్షరం బ్రహ్మ 1-2-16
19 ఏష తేఽగ్నిర్నచికేతః 1-1-19
66 ఏష సర్వేషు భూతేషు 1-3-12
40 కామస్యాప్తిం జగతః 1-2-11
39 జానామ్యహం శేవధిః 1-2-10
2 తగ్ం కుమారగ్ం సన్తమ్ 1-1-2
41 తందుర్దర్శం గూఢమ్ 1-2-12
100 తదేతదితి మన్యన్తే 2-2-14
16 తమబ్రవీత్ ప్రీయమాణః 1-1-16
112 తాం యోగమితి మన్యన్తే 2-3-11
9 తిస్రోరాత్రీర్యదవాత్సీః 1-1-9
18 త్రిణాచికేతస్త్రయమ్ 1-1-18
17 త్రిణాచికేతస్త్రిభిః 1-1-17

33 దూరమేతే విపరీతే 1.2. 4
21 దేవైరత్రాపి విచికిత్సితమ్ 1.1.21
22 దేవైరత్రాపి విచికిత్సితమ్ 1.1.22
47 న జాయతే మ్రియతే వా 1.2.18
101 న తత్ర సూర్యో భాతి 2.2.15
37 న నరేణా వరేణ 1.2. 8
91 న ప్రాణేన నాపానేన 2.2. 5
27 న విత్తేన తర్పణీయః 1.1.27
10 న సందృశే తిష్ఠతి 2.3. 9
35 న సాంపరాయః ప్రతిభాతి 1.2. 6
70 నాచికేత ముపాఖ్యానమ్ 1.3.16
52 నాయమాత్మా ప్రవచనేన 1.2.23
53 నావిరతో దుశ్చరితాత్ 1.2.24
99 నిత్యో నిత్యానామ్ 2.2.13
113 నైవ వాచా న మనసా 2.3.12
38 నైషా తర్కేణ మతిః 1.2. 9
73 పరాచః కామాననుయన్తి 2.1. 2
72 పరాఞ్చి ఖాని వ్యతృణత్ 2.1. 1
3 పీతోదకా జగ్ధతృణాః 1.1. 3
87 పురమేకాదశ ద్వారమ్ 2.2. 1
14 ప్రతే బ్రవీమి తదు 1.1.14
5 బహూనామేమి ప్రథమః 1.1. 5
104 భయాదస్యాగ్నిస్తపతి 2.3. 3
82 మనసైవేద మాప్తవ్యం 2.1.11
65 మహతః పరమవ్యక్తం 1.3.11
119 మృత్యుప్రోక్తాంనచికేతో 2.3.18
71 య ఇమం పరమం గుహ్యం 1.3.17
76 య ఇమం మధ్వదం వేద 2.1. 5
94 య ఏష సుప్తేషు జాగర్తి 2.2. 8
67 యచ్ఛేద్వాఙ్మనసీప్రాజ్ఞ 1.3.13
80 యతశ్చోదేతిసూర్యోఽస్తం 2.1. 9
106 యథాఽఽదర్శే తథాత్మని 2.3. 5
11 యథా పురస్తాద్భవితా 1.1.11
85 యథోదకం దుర్గే వృష్టం 2.1.14
86 యథోదకం శుద్ధే శుద్ధ 2.1.15
111 యదా పంచావతిష్ఠంతే 2.3.10
116 యదా సర్వే ప్రభిద్యన్తే 2.3.15
115 యథాసర్వే ప్రముచ్యంతే 2.3.14
103 యదిదం కించ జగత్సర్వం 2.3. 2
81 యదేవేహ తదముత్ర 2.1.10
60 యస్తు విజ్ఞానవాన్ 1.3. 6
62 యస్తు విజ్ఞానవాన్ 1.3. 8
59 యస్త్వ విజ్ఞానవాన్ 1.3. 5
61 యస్త్వ విజ్ఞానవాన్ 1.3. 7
29 యస్మిన్నిదం విచికిత్సన్తి 1.1.29
54 యస్య బ్రహ్మ చ క్షత్రంచ 1.2.25
77 యః పూర్వం తపసః 2.1. 6
56 యః సేతురీజానానామ్ 1.3. 2
78 యా ప్రాణేన సంభవతి 2.1. 7
74 యేన రూపం రసమ్ 2.1. 3
20 యేయం ప్రేతే విచికిత్సా 1.1.20
25 యే యే కామాః దుర్లభాః 1.1.25
93 యోనిమన్యే ప్రపద్యన్తే 2.2. 7
15 లోకాది మగ్నిమ్ 1.1.15
96 వాయుర్యథైకో భువనమ్ 2.2.10
63 విజ్ఞాన సారథి ర్యస్తు 1.3. 9
7 వైశ్వానరః ప్రవిశతి 1.1. 7
117 శతంచైకా చ హృదయస్య 2.3.16
23 శతాయుషఃపుత్రపౌత్రాన్ 1.1. 2
10 శాన్తసంకల్పః సుమనాః 1.1.10

36 శ్రవణాయాపి బహుభిః 1-2- 7
31 శ్రేయశ్చ ప్రేయశ్చ 1-2- 2
26 శ్వోభావా మర్త్యస్య 1-1-26
32 స త్వం ప్రియాన్ప్రియరూపాగ్ంశ్చ 1-2- 3
13 స త్వమగ్నిగ్ం స్వర్గ్యమ్ 1-1-13
44 సర్వే వేదా యత్పదమ్ 1-2-15
4 స హోవాచ పితరమ్ 1-1- 4
97 సూర్యో యథా సర్వలోక 2-2-11
75 స్వప్నాంతం జాగరితాంత 2-1- 4
12 స్వర్గే లోకే న భయమ్ 1 1-12
88 హగ్ంసః శుచిషద్వసుః 2-2- 2
92 హన్త త ఇదం ప్రవక్ష్యామి 2-2- 6
48 హన్తాచేన్మన్యతే 1-2-19


ఇతి కఠోపనిషదో మన్త్రానుక్రమణికా

ఈ ఉపనిషత్తు (శుక్ల) యజుర్వేదాంతర్గతము. ఇందులకొక ప్రమాణము:-

మం॥ హగ్ంసః శుచిషద్వసు రన్తరిక్ష స
ద్ధోతా వేదిషదతిథి ర్దురోణసత్ ।
నృషద్ వరసదృతసద్ వ్యోమసద్
అబ్జా గోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్॥

(యజుః 10-24; 12-14 కఠ-2·2.2)

అథ

# శాన్తిపాఠము

ఓం సహ నావవతు
సహ నౌ భునక్తు
సహ వీర్యం కరవావహై
తేజస్వి నావధీతమస్తు
మా విద్విషావహై
ఓం శాంతిః శాంతిః శాంతిః

గురుశిష్యులగు మాయిద్దరిని పరమాత్మ రక్షించుగాక!
మేమిద్దరము కలిసి విద్యాఫలమును, లౌకిక భోగముల ననుభవించెదము గాక!
వీర్యవంతులమయ్యెదము గాక! మాయిరువురి యధీతము తేజస్వి అగు గాక!
మేము భయుల మొకరినొకరము ద్వేషింపకుందుముగాక!

---

ఆధ్యాత్మికాధిభౌతికాధిదైవికములగు సంభావిత త్రివిధ దుఃఖము
యొపశాంతికై మూడు సారులు శాంతి శబ్దముచ్చరించ బడినది.

ఓం

# —:అథ కఠోపనిషదార్య భాష్యము:-

## —:ప్రథమాధ్యాయే ప్రథమావల్లీ:-

"కథా హేతు కథనము

1 ఉశన్(1)హ వై వాజశ్రవసః సర్వవేదసం, దదౌ। తస్య హ నచికేతా నామ పుత్ర ఆస॥ ౧.౧.౧॥

పదవిభాగము:- ఉశన్, హ, వై, వాజశ్రవసః, సర్వవేదసం, దదౌ, తస్య, హ, నచికేతాః, నామ, పుత్రః, ఆస ॥౧॥ (పాఠాంతరము:- (1) ఓం ఉషన్)

౧. ఉశన్-సాంసారిక సుఖదుఃఖములను విడువ కోరిక కలవాడై; వాజశ్రవసః-వాజశ్రవుని కుమారుడగుటచే వాజశ్రవసుడను నామముగల ఋషి, హవై-ఒకానొకప్పుడు, సర్వవేదసం-సంన్యాసాశ్రమమునకు ముందు చేయబడు విశ్వజిత్తను నామాంతరము గల సర్వమేధమను యజ్ఞమునందు సర్వసంపత్తిని, దదౌ-దానమొనర్చెను. హ-ఆసమయమున, తస్య-అతనికి, నచికేతా-నచికేతసుడను, నామ-పేరుగల, పుత్రః-పుత్రుడు, ఆస-ఉండెను.

వాజమనగా అన్నము, దానిని దానమొనర్చుచుండుటచే గలిగిన శ్రవస్సు-యశస్సు కలవాడు వాజశ్రవుడనబడును. శ్రవశబ్దమునకు ధనమని నిరుక్తము. అన్నమే ధనముగా గలవాడును వాజశ్రవుడే. ఇటుల అన్వర్థ నామముగలవాని కుమారుడు వాజశ్రవసుడు. ఉద్దాలకుడనియపర నామముండెను. అతను సంన్యాసాశ్రమము గ్రహించుటకు ముందు సర్వసంపత్తిని-ముసలివై చావ సిద్ధముగా నున్న గోసంపత్తిని గూడ వితరణమొనర్చెను. నాదియని-మమతపుట్టించు పదార్థముల వేనిని ఉంచుకొనలేదు. అతనికి నచికేతసుడను కుమారుడు గలడు. (౧)

"తండ్రిచేయు దక్షిణలను చూచిన నచికేతసునికి కలిగిన భావమును తెలుపుచున్నాడు."

2 తగ్ం హ కుమారగ్ం(1)సంతం దక్షిణాసు నీయమానాసు శ్రద్ధాఽఽవివేశ సోఽమన్యత॥ ౧.౧.౨॥

పదవి॥ తగ్ం, హ, కుమారగ్ం, సంతం, దక్షిణాసు, నీయమానాసు, శ్రద్ధా, అవివేశ, సః, అమన్యత॥౨॥ (పా॥ (1) కుమారగ్ం హ)

౨. హ-ఆసమయమున, తం కుమారం సన్తమ్-కుమారిరువది సం॥ల వయస్సు గల సజ్జనుడైన ఆ కుమారునికి-కుమారావస్థలో నున్న అతనికి; నీయమానాసు-ఋత్విక్కుల కిచ్చుటకై తీసుక రాబడుచున్న, దక్షిణాసు-దానదక్షిణలయందు, శ్రద్ధా-అస్తిక్యబుద్ధియగు శ్రద్ధ, అవివేశ-కలిగినది, సః-అతడు, అమన్యత-ఇటు లాలోచించెను.

నచికేతసుడు పసిబాలుడు కాడు. సదసద్వివేకముగల కుమారుడు. కావున పనికిరాని గోవులను - వస్తువులను దానమిచ్చుచున్న తండ్రిని చూచి ఆస్తిక్యబుద్ధి గలవాడై ఇటుల ఆలోచించెను. (౨)

---

" నచికేతసుడు తండ్రియిచ్చు దక్షిణల గురించి యోచించు చున్నాడు. "

పీతోదకా జగ్ధతృణా దుగ్ధదోహా నిరింద్రియాః । అనన్దా నామ తే లోకా స్తాన్ స గచ్ఛతి తా దదత్॥౧-౧-3॥

పదవి॥ పీతోదకాః, జగ్ధతృణాః, దుగ్ధదోహాః, నిరింద్రియాః, అనన్దాః, నామ, తే, లోకాః, తాన్, సః, గచ్ఛతి, తాః, దదత్॥3॥

3. పీతోదకాః-పూర్వము నీరు త్రాగినవి, (ఇప్పుడవి త్రాగుటకు శక్తి లేనివి.), జగ్ధతృణాః-గడ్డిమేసినవి (ఇప్పుడా గడ్డియు మేయుశక్తి లేనివి.), దుగ్ధదోహాః-పాలు పిండివేయబడినవి, (ఇప్పుడాపాలుకూడ ఇవ్వజాలనివి.), నిరింద్రియాః - శిథిలములగు నింద్రియములు గలవగుటచే జననమొనర్చుశక్తి లేనివి; తాః-అటువంటి గోవులను, దదత్-దానమొనర్చువాడు, అనందాః-నందరహితములును-సుఖభోగహీనములును అగుటచే దుఃఖమయములని, తే-ప్రసిద్ధి కెక్కియున్న నికృష్టములైన, లోకాః-లోకములు-శరీరములు-జన్మలు ఏవికలవో, తాన్-వానిని, సః-ఆదానకర్త, గచ్ఛతి- పొందుచున్నాడు.

నిరుపయోగములగు గోవులను దానమొనర్చు దాత స్వర్గమును బొంద జాలడు. నాతండ్రి యిటులెందుకు చేయుచున్నాడో? అనిఆలోచించ సాగెను. (3)

---

" తండ్రిని సమీపించి తనభావాన్ని వినుపించు చు

4 స హోవాచ పితరం తత(1)కస్మై మాం దా
తృతీయం(2) హోవాచ మృత్యవే త్వా దదా

పదవి॥ సః, హ, ఉవాచ, పితరం, తత, కస్మై, మాం, దాస్య
తృతీయం, హ, ఉవాచ, మృత్యవే, త్వా, దదామి, ఇ
(2) తగ్ం హోవాచ,

౪. హ-వెంటనే అప్పుడు; సః-ఆనచికేతసుడు, పి
ఓతండ్రీ!, మాం-నన్ను, కస్మై-ఏఋత్విజునకు దక్షిణగా,
ఇతి-అని అడిగెను. ద్వితీయం, తృతీయం-రెండుసారులు,
గట్టిగా, ఉవాచ-అడిగెను. దానికి తండ్రి కుపితుడై, మృ
త్వా-నిన్ను, దదామి-ఇప్పుడే ఇచ్చివేయుచున్నాను, ఇతి-అని

నావంటి పుత్రుడుండగా తండ్రి ఇటువంటి అన్
మును చేయుటయా? ఏమైనా సరే! ఆత్మ ప్రదానమొనర్చి
కలిగించ వలయునని ప్రేరితుడై తండ్రిని సమీపించి నాయనా
దానమొనర్చితివి. ఇక నేనున్నాను. నన్నెవరికి దానమిచ్చెద
ప్రశ్నించెను. కార్యబాహుళ్యములో నిమగ్నుడై యున్న తం
కొనుచు నిన్ను మృత్యువున కిచ్చెద ననెను. (౪)

---

" తండ్రిమాటలు విని నచికేతసు డిటుల వితర్కించు కొన

5 బహూనామేమి ప్రథమో బహూనామేమి మధ్య
యమస్య కర్తవ్యం, యన్మయాద్య కరిష్యతి॥ ౫.

పదవి॥ బహూనామ్, ఏమి, ప్రథమః, బహూనాం, ఏమి, మధ్యమ
యమస్య, కర్తవ్యం, యత్, మయా, అద్య, కరిష్యతి॥

౫. బహూనాం-అనేకులలోను-శిష్యవర్గములోను, ప్రథ
మును పొందెదను. బహూనాం-ఇంకా అనేకులలో, మధ్యమః-
వచ్చెదను, యమస్య-ఇక యమునికి, మయా-నాతో, కిగ్ంస్విద్
పని? యత్ మయా-నావలన, అద్య-నేడు (తండ్రి లేక యా
చేయించును? లేదా చేయును?

(వాజశ్రవసుని మాట ప్రకారము వెంటనే నచికేతసుడు మృత్యువైన యముని ఇంటికి వెళ్లుచు నిటుల వితర్కించుకొనుచున్నాడని కొందరు, మృత్యువు అను ఆచార్యుని ఇంటికి వెళ్లుచు ఇటుల వితర్కించుకొనెనని కొందరు వ్యాఖ్యానించిరి. కొందరక్కడనే అతను ఇటులను కొనెనని వ్రాసిరి. తండ్రి కోపములో అటుల అనెను కాని తర్వాత పశ్చాత్తాప పడసాగెననియు అందువలన తండ్రిని ఓదార్చ ప్రయత్నించుచు నిటుల భావించెననియు కొందరిమతము.)

మృత్యువు పేర తండ్రి వైరాగ్యము నుపదేశించ దలచి యిటులనుటయు సంభవము. మృత్యు విద్యాభ్యాసమునకై ఆచార్యుని దగ్గరకు పంపెదనను భావముచే తండ్రి మృత్యవే త్వా దదామి అని అనియుండవచ్చును. నచికేతసుడు గట్టిగాపట్టు పట్టిన యంతిమ ప్రశ్న మృత్యువును గురించి అయియుండెను.

భావార్థము:- తండ్రీ! మృత్యువువాతబడు వారిలో చాలామందికంటె ముందుగా నేనే మృత్యువునకు బలి యయ్యెదను. అనేకమంది నాతర్వాత అయ్యెదరు. మృత్యువునుండి తప్పించుకొనే వారెవరూ లేరు. కనుక మృత్యునామము విని నేనేమియు దిగులు పడను. అయినను మృత్యువునకు నాతోనేమి పని వచ్చినది? నీవు మృత్యువునకు నన్నిచ్చి పొందగోరు ఫలమేమిటి? నాతో యమునికేమి యవసరము కలదు? ఋత్విక్కుల కివ్వబడిన దక్షిణలు సఫలములు. అటులనే మృత్యువునన్ను దక్షిణగా గొని పొందు ఫలమేమిటి?” అని అనెను, తలచెను, వితర్కించుకొనెను. నేనందరికంటె హీనుడనుకాను చాలామందికంటె ప్రథముడను, నాకంటె చాలామంది ప్రథములను గలరు. నేనేమి తప్పు చేసితిని? నాతండ్రి నన్ను యమునికెందులకిచ్చుచున్నాడు? అనియు అతని భావమును ప్రకటించవచ్చును. (౫)

---

“ మృత్యుభావముతో పరితపించుచున్న తండ్రికి
వైరాగ్యోపదేశ మొనర్చ బడుచున్నది. ”

అనుపశ్య యథా పూర్వే ప్రతిపశ్య(1)తథాపరే। సస్యమివ మర్త్యః
పచ్యతే సస్యమివా(2)జాయతే పునః॥౧.౧.౬॥

వి॥ అనుపశ్య, యథా, పూర్వే, ప్రతిపశ్య, తథా, పరే, సస్యమ్, ఇవ, మర్త్యః, పచ్యతే, సస్యమ్, ఇవ, ఆజాయతే, పునః॥౬॥ (పా॥ (1) యథాపరే లేక తథాఽపరే; (2) మివజాయతే)

౬. యథాపూర్వే-ప్రపితామహాది పూర్వులు ముందేమి ఆచరించియుండిరో, పూర్వమేమి జరిగినదో, నీవు ముందేమి అని యెంచుంటివో; అనుపశ్య-గుర్తుకు తెచ్చుకొనుము. తథా పరే-అదే విధముగా నేటి ధర్మాత్ములను గూడ స్మరించి తర్వాత పని జరుపుటకు, ప్రతిపశ్య-కృతనిశ్చయుడవు కమ్ము, ఏలయనగా మర్త్యః-మర్త్యుడైతే మరణ ధర్మము గలవాడు. కావున, సస్యమ్‌ఇవ-పైరువలె, పచ్యతే-పండు చున్నాడు-జీర్ణమై నశించు చున్నాడు. పునః-మరల, సస్యమ్ ఇవ-పైరువలె, ఆజాయతే-ఆవిర్భవించుచూ ఉండును. ఇక ఖేదపడుటెందులకు?

నీవు శోకించవలదు. జన్మించిన తర్వాత మరణము తప్పని సరియే. మరణించి మరల జన్మించెదరు. తనువు శాశ్వతము గాదు. పైరులిందుకుపమానములు. కావున సత్యవాక్య పరిపాలకుడవై సంతోషముతో మృత్యువు దగ్గరకు నన్ను పంపవలసినది. అని తండ్రిని నచికేతసుడు ప్రార్థించుచు మనపూర్వుల సత్యవాక్య పరిపాలనము గమనించి నాకనుజ్ఞ ఇమ్మని కోరెను. తండ్రి మాటకు అసత్యత్వమా పాదింప గూడదని నచికేతసుని సంకల్పము. కనుక బ్రహ్మజ్ఞానియు, వేదాంత విద్య యందాచార్యుడును, విద్వాంసుడును, అగు మృత్యువను నామాంతరముగల యమా చార్యుని దగ్గరకు వెళ్లి తండ్రివాక్యమునకు సత్యత్వ మాపాదించెను. (౬)

"నచికేతసుడు యమగృహమునకు వెళ్లిన తర్వాత అక్కడ జరిగినది."

7 వైశ్వానరః ప్రవిశత్యతిథిర్బ్రాహ్మణో గృహాన్ । తస్యైతాగ్ం శాన్తిం కుర్వన్తి హర వైవస్వతోదకమ్॥౧.౧.౭॥

పదవి॥ వైశ్వానరః, ప్రవిశతి, అతిథిః, బ్రాహ్మణః, గృహాన్, తస్య, ఏతాగ్ం, శాన్తిం, కుర్వన్తి, హర, వైవస్వత, ఉదకమ్॥౭॥

౭. వైశ్వానరః-అగ్నివలె బ్రహ్మతేజోధారియు, అతిథిః-రాకపోకలకు తిథి నిర్ణయము లేని సత్కారార్హుడగు పండితుడును అగు, బ్రాహ్మణః-బ్రాహ్మణుడు, గృహాన్-ఇండ్లలో, ప్రవిశతి-ప్రవేశించిన, తస్య-అతనికి, ఏతాం-ఈ, శాంతిం-సత్కారపూర్వకమైన శాంతిని-ఉపశమన కార్యాన్ని-ప్రసన్నతను కలుగ జేయుదురు. కావున, వైవస్వత-ఓవివస్వంతుని కుమారుడా! వైవస్వతా! ఉదకం-అర్ఘ్య పాద్యాదులకై నీటిని, హర-కొనిపొమ్ము.

నచికేతసుడు తండ్రి పనుపున యమగృహమున కరిగెను. కాని యము డింటివద్ద లేడు. యముని పత్ని, మంత్రులు మొ॥ వారు ఆతిథ్యమొనర్చ ప్రయ

ఫలము, భూతకాలపు ఐశ్వర్యములు; చ-మరియు, సూనృతామ్-ఉత్తమవాణి, విద్య; ఇష్టాపూర్తే-పరోపకార కరములగు యజ్ఞాదులు ఇష్టకర్మలు; వాపీ కూప తటాకోద్యాన స్థాపనాది ధర్మకార్యములు ఆపూర్తములు; చ-మరియు, పుత్ర పశూన్-పుత్రులు పశువులు; సర్వాన్-సమస్తము, వీనియన్నిటిని; ఏతత్-ఈ అతిథితిరస్కారము, వృఙ్క్తే-(పైన జెప్పిన వస్తువులనన్నిటిని)నశింపజేయుచున్నది.

అతిథిని సత్కరించవలయును. అటుల సత్కరించబడక తిరస్కరించబడినచో ఆయతిథి తోపాటు ఆగృహస్థునిసమస్త పుణ్యములు-కీర్తినిగ్రక్రమించును. ప్రాచీనార్యులు అతిథిని నిరాశునిగా పంపువారు కారు. సర్వజిత్తు యజ్ఞమొనర్చి రాజలాంఛనములతో మిగిలియున్న రఘుమహారాజు దగ్గరకు వరతంతుశిష్యుడగు కౌత్సుడు రాగా అతనిని నిరాశునిగ చేయజాలడు. తనవంశమపకీర్తి పాలగునని భయపడును. కాళిదాసీ ఘట్టమును రఘువంశమందు చక్కగా చిత్రించెను. (౮)

---

"యముడు నచికేతసుని వరములు కోరకొనుమనుట."

9 తిస్రో రాత్రీ ర్యదవాత్సీ ర్గృహే మేఽనశ్నన్ బ్రహ్మన్నతిథి ర్నమస్యః । నమస్తేఽస్తు బ్రహ్మన్ స్వస్తి మేఽస్తు తస్మాత్ప్రతి త్రీన్వరా న్వృణీష్వ॥౧.౧.౯॥

పదవి॥ తిస్రః, రాత్రీః, యత్, అవాత్సీః, గృహే, మే, అనశ్నన్, బ్రహ్మన్, అతిథిః, నమస్యః, నమస్తే, అస్తు, బ్రహ్మన్, స్వస్తి, మే, అస్తు, తస్మాత్, ప్రతి, త్రీన్, వరాన్, వృణీష్వ॥౯॥

౯. బ్రహ్మన్-బ్రాహ్మణోత్తమా! తిస్రః రాత్రీః-మూడు రాత్రుల్లు, మేగృహే-నాయింటిలో, అనశ్నన్-అన్నాహారాలు లేకుండ, యత్ అవాత్సీః-ఉండియుంటివి. అతిథిః-అతిథివైన నీవు, నమస్యః-సత్కారము పొందయోగ్యుడవు. బ్రహ్మన్-వేదవిత్తమా! నమస్తే అస్తు-నమస్కారము, మే స్వస్తి అస్తు-నాకు స్వస్తి అగుగాక! తస్మాత్-కనుక దానికి బదులుగా, ప్రతి-ఒక్కొక్క రాత్రికి ఒక్కొక్కటి చొప్పున, త్రీన్ వరాన్-మూడువరములను, వృణీష్వ-వరించుము.

ఇంతవరకున్న శ్లోకములలో కథాసందర్భమును తెలియజేయు వాక్యములుగాని శబ్దములుగాని లేవు. అయినను కథను సరిపెట్టుటకై ప్రసంగానుసారము కొన్ని ఘట్టములు అధ్యాహార మొనర్చబడినవి. పౌరాణికులు తలచినటుల యముడు దేవతావిశేషముగుచో మూన్నాళ్లింటివద్ద లేడనుట అసంగతము. అలంకారికముగా

ఆధ్యాత్మ విద్యను బోధించుటకై కల్పించబడిన ఆఖ్యానమని పలువురి మంతవ్యము. యమయతి వ్యవస్థాపయతి ధర్మాధర్మం యః సః యమః అని యౌగికార్థము. ధర్మాధర్మముల వ్యవస్థ చేయువాడు, నియంత్రణ మందుంచువాడు యముడన బడును. పరమాత్మయు యముడు కావచ్చును. గురువు-ఆచార్యుడు కూడ యమ నామార్హులు కావచ్చును. కావున శిష్యభావముతో నాచార్యుని వద్దకు నచికేతసుడు వచ్చెనని భావించవచ్చును. మహర్షి దయానందులు చిన్నలు పెద్దలు; పాలకులు పాలితులు, గురువు-శిష్యులు; స్త్రీపురుషులు అందరు భేదభావము లేకుండ నమస్తే చేయవలెనని నిర్దేశించి యుండెను. ఇచ్చట శిష్యునకు గురువు 'నమస్తేఽస్తు' అనెను.

నచికేతుడు మూడు దినములుపవసించెను కావున తత్పాప పరిహారార్థము యముడు మూడు వరములను కోరుకొనుమనెను. (౯)

---

“ నచికేతసుడు కోరిన మొదటి వరము ”

10 శాన్త సంకల్పః సుమనా యథా స్యాద్వీత మన్యు ర్గౌతమో(1)
మాభిమృత్యో । త్వత్ప్రసృష్టం మాభివదేత్ ప్రతీత ఏతత్త్ర
యాణాం ప్రథమం వరం వృణే॥౧.౧.౧౦॥

పద॥ శాన్తసంకల్పః, సుమనాః, యథా, స్యాత్, వీతమన్యుః, గౌతమః, మా, అభి, మృత్యో, త్వత్ప్రసృష్టం, మా, అభి, వదేత్, ప్రతీతః, ఏతత్, త్రయాణాం, ప్రథమం, వరం: వృణే; ॥౧౦॥ (పా॥ (1) ర్గోతమో)

౧౦. మృత్యో-ఓ మృత్యువా! మా అభి-నన్ను గురించి, గౌతమః-గోతమ వంశీయుడగుటచే గౌతముడనబడు నాతండ్రి, శాంత సంకల్పః-శాంతమగు సంకల్పము కలవాడుగను, వీతమన్యుః-కోపరహితుడుగను, సుమనాః-చూచుటకు కూడ సౌమనస్యుడుగను, యథా-ఏవిధముగా, స్యాత్-కాగలడో, ఆవిధముగ సందేశాదుల ద్వారా నొనర్చుము. త్వత్ప్రసృష్టం-నీచే విడుదలపొంది పంపబడిన, మాం-అభి నన్ను చూచి, ప్రతీతః వదేత్-యముని దగ్గరకుపంపిన నాకుమారుడే ఇతడని గుర్తించి తుష్టుడై పలుకరించవలెను. త్రయాణాం-మూటిలో, ఏతత్-దీనిని, ప్రథమం-మొదటి, వరం-వరముగా, వృణే-వరించుచున్నాను.

నాతండ్రికి నామీదనున్న కోపము పోవలయును. నీదగ్గరనుండి తిరిగి వెళ్లినప్పుడు ప్రసన్నుడై నన్నాదరించ వలయును. నన్నన్యునిగా భావించక నేను

కటి కుమారునిగనే భావించునటుల వరము ప్రసాదించుము. నాతండ్రి నన్నుంగని కోపముతో మౌనము వహించక ప్రేమతో నన్ను కుశలప్రశ్నల నడుగ వలయును.

ఒకేవరములో ననేక విషయములం చొప్పించి యడుగుటచే నచికేతసుని బుద్ధి సూక్ష్మత వ్యక్తమగు చున్నది (౧౦).

"యముడిచ్చిన ప్రథమ వరము"

11 యథాపురస్తాద్భవితా ప్రతీత ఔద్దాలకి రారుణిర్మత్ప్రసృష్టః।
సుఖగ్ం రాత్రీః శయితా వీతమన్యుస్త్వాం దదృశి వాన్మృత్యు
ముఖాత్ప్రముక్తమ్॥౧.౧.౧౧॥

పదవి॥ యథా, పురస్తాద్, భవితా, ప్రతీతః, ఔద్దాలకిః, అరుణిః, మత్, ప్రసృష్టః, సుఖం రాత్రీః, శయితా, వీతమన్యుః, త్వాం, దదృశివాన్, మృత్యుముఖాత్, ప్రముక్తమ్॥౧౧॥

౧౧. ఆరుణిః-అరుణుని కుమారుడగు నీతండ్రి, ఔద్దాలకిః-ఉద్దాలకుడు (స్వార్థమున తద్ధిత ప్రత్యయము), మత్ప్రసృష్టః-నాచే అనుజ్ఞాతుడై తెలుపబడిన వాడై యథాపురస్తాత్-పూర్వమువలెనే, ప్రతీతః-నిన్ను విశ్వసించిన వాడై-ఎరిగిన వాడై శాంతుడు, భవితా-అగును. మృత్యుముఖాత్-మృత్యుముఖము నుండి, ప్రముక్తం-విడువ బడిన, త్వాం-నిన్ను, దదృశివాన్-చూచినవాడై, వీతమన్యు-కోపము పోయినవాడై, సుఖం - సుఖముగ, రాత్రీః-మిగిలిన రాత్రుల్లు, శయితా-నిద్రించ గలడు.

నచికేతసా! నీవుకోరినటులనే నీతండ్రి శాంతచిత్తుడై నాచే పంపబడిన నిన్ను తనకుమారునిగా భావించి ప్రసన్నముఖుడగును. సుఖముగా రాత్రిల్లు నిద్రించును.

దేశాంతర గతుడైన పుత్రుడు మరల ఎప్పుడు కనబడును? ఏమై యుండును? అని తండ్రి వ్యాకులచిత్తుడుగా ఉండు చుండును. మరల అతను ఇంటికి చేరినచో అతను మృత్యువు వాత నుండి తప్పించుకొని వచ్చెను గదా! అన్నట్లు సంతోషపడును. వాజశ్రవసుని కుమారుడు సత్యవ్రతుడు, పితృవాక్య పరిపాలకుడు. దశరథుడు కైకేయి కిచ్చిన వాగ్దానము అసత్యము కానివ్వ గూడదనే తలపుతో రాముడు తండ్రి నోటినుండి విషయము తెలుసుకొన కుండగనే

వనములకు వెళ్లియుండెను. భీష్ముడు తండ్రి విచారమును గ్రహించిన వాడై స్వయముగా దాశరాజును సమీపించి ఆజన్మ బ్రహ్మచారిగా నుండుటకై భీష్మప్రతిజ్ఞ చేసి సత్యవతిని తీసుక వచ్చి తండ్రిని సంతోషపెట్టెను. ఇటుల ఆర్య సభ్యతలో పెరిగిన సంతానము పితృసేవకై జీవితమును అర్పించుచుండెడిది. అటులనే నచికేతసుడు నిజముగా తనమాట ప్రకారము చనిపోయి యుండవచ్చుననే భావముతో గాని, లేదా దేశాంతర గతుడయ్యెననే భావముతో గాని శోకాతిశయ, ముచే నుద్దాలకునికి నిద్రపట్టకుండ ఉండవచ్చును. కనుక నచికేతసు డటుల కోరుట, యముడు తదనుసారముగ తెగిన ప్రబంధము లొనర్చుట జరిగెను. (౧౧)

"రెండవ వరమునకు భూమికగా స్వర్గమును ప్రశంసించుచున్నాడు."

12 స్వర్గే లోకే న భయం కించనాస్తి, న తత్ర త్వం న జరయా బిభేతి ।
ఉభే తీర్త్వాఽశనాయా పిపాసే శోకాతిగో మోదతే స్వర్గలోకే ॥౧,౧.౧౨॥

పద వి॥ స్వర్గే, లోకే, న, భయం, కించన, అస్తి, న, తత్ర, త్వం, న, జరయా, బిభేతి, ఉభే, తీర్త్వా, అశనాయా, పిపాసే, శోకాతిగః, మోదతే, స్వర్గలోకే॥౧౨॥

౧౨ నచికేతసుడు రెండవవరమును గోరదలచినవాడై, 'మృత్యో' ఓమృత్యువా! 'స్వర్గే లోకే' స్వర్గలోకమందు, 'భయం' భయము, 'కించన' ఏమాత్రమున్నూ, 'నఅస్తి' లేదు. 'తత్ర' అచ్చట, 'త్వం' నీవు, 'న' లేవు, 'జరయా' ముసలితనముచేత, 'న బిభేతి' భయపడడు, 'అశనాయా-పిపాసే ఉభే' ఆకలిదప్పుల రెంటిని, 'తీర్త్వా' తరించి, దాటి, 'స్వర్గేలోకే' స్వర్గలోకమందు-సుఖాదులను అనుభవించదగు శరీరాదులందు, 'శోకాతిగః' శోకాలన్నిటిని అతిక్రమించిన వాడై, 'మోదతే' ఆనందించును.

స్వర్గమనగా పౌరాణికులు తలచునటుల లోకవిశేషము గాదు. సుఖమును అనుభవించు విశేషావస్థయే స్వర్గలోకము. అందు రోగముగాని, ముసలితనము గాని బాధించ జాలవు. ఉపచారముగా ముసలితనము రాదని చెప్పబడినది కాని నిజమునకు మాత్రము కాదు. ఆ అవస్థలో నెటువంటి దుఃఖము లుండవు. అప్పుడే స్వర్గనామము సార్థకమగును. మహర్షి దయానంద సరస్వతి స్వర్గనరకములను గూర్చి వైదిక సాహిత్యమును ప్రమాణముగా భావించుచు తన మంతవ్యమును ఇటుల ప్రకటించి యుండెను.

౪౨. సుఖవిశేష భోగమును, తత్సామగ్రియొక్క ప్రాప్తిని స్వర్గమని యందురు.

౪౩. దుఃఖవిశేష భోగమును, తత్సామగ్రి యొక్క ప్రాప్తిని నరకమ యందురు. (స్వమంతవ్యా మంతవ్య ప్రకాశము

నరకః కస్మాత్ ? న్యరాగమనం నీచైర్వా అని నిరుక్తము అధః పతనము లేకధర్మవిరుద్ధ మార్గమును నరకమని నిర్వచించి యుండెను. (౧౨)

---

"స్వర్గసాధన భూతమగు అగ్నిని గురించి ప్రశ్నించుచున్నాడు."

13 స త్వమగ్నిగ్ం స్వర్గ్య మధ్యేషి మృత్యో ప్రబ్రూహి తగ్ం శ్రద్ధధానాయ మహ్యమ్। స్వర్గలోకా అమృతత్వం భజన్త ఏతద్ద్వితీయేన వృణే వరేణ ॥౧.౧౩॥

పదవి॥ సః, త్వమ్, అగ్నిగ్ం, స్వర్గ్యం, అధ్యేషి, మృత్యో, ప్రబ్రూహి, తగ్ం శ్రద్ధధానాయ, మహ్యం, స్వర్గలోకాః, అమృతత్వం, భజన్త, ఏతద్ ద్వితీయేన, వృణే, వరేణ॥౧౩॥

౧౩ 'సః త్వమ్' ప్రఖ్యాతి జెందిన నీవు, 'స్వర్గ్యం' స్వర్గప్రాప్తికి సాధనమును, స్వర్గమును లభింప జేయునదియు నగు, 'అగ్నిం' అగ్నిని, 'అధ్యేషి' ఎరుగుచున్నావు, 'తం' దానిని, 'శ్రద్ధధానాయ' శ్రద్ధాళువునగు, 'మహ్యం' నాకు, 'ప్రబ్రూహి' ప్రవచించుము, ప్రకాశపరచుము. దానివలన, 'స్వర్గలోకాః' స్వర్గలోకమును పొందినవారు, 'అమృతత్వం' అమృతభావాన్ని, దీర్ఘకాలపు సుఖ జీవితమును, 'భజంతే' సేవించుచున్నారు-భోగించుచున్నారు. 'ఏతత్' దీనిని, ద్వితీయేన 'వరేణ' రెండవ వరముచే, 'వృణే' వరించుచున్నాను.

సర్వోత్తమమగు స్వర్గము పొందుటకు నేను అధికారిని. కావున స్వర్గప్రాప్తికి సాధనమగు నగ్నిని తెలుసుకొన గోరుచున్నాను. శ్రద్ధాళువునగు నాకు దానిని బోధించుము. ఇదియే నేను కోరు రెండవవరము. అమృతత్వమనగా పూర్తిగ చావు లేకుండుట అనికాదు, దీర్ఘకాల సుఖజీవన మని గ్రహించవలయును.

అగ్నియనగా జ్ఞానాగ్ని యని అలంకారికుల మతము. కాని ముందు ఇటు కలు మొదలైన శబ్దములు వాడబడినవి, ఆత్మను గురించియు ప్రశ్నించబడినది. కనుక భౌతికాగ్నియనియే అర్థమొనర్చుట యోగ్యమని ఆఖ్యానకారుల మంతవ్యము. అదియు గార్హపత్య-ఆవహావనీయ-దక్షిణాగ్నుల మూటికి బదులుగా "అగ్ని" యను నామమొక్కటియే వాడబడినదని వారిభావము. ఈశ్రే

తాగ్నుల వలననే వైదిక కర్మ లాచరించ బడును. వైదిక కర్మలను కర్తవ్యములని యెరుగుటయే ఈ ప్రశ్నయొక్క ఆశయము.

మర్త్యలోకములో సర్వశ్రేష్ఠకర్మ పితృసేవ. పరలోకములో-జన్మాంతరములో స్వర్గప్రాప్తి శ్రేష్ఠము. కనుక నచికేతసుడు జ్ఞానియగుటచే ఇహపరలోక సంబంధములైన శ్రేష్ఠవిషయములనే క్రమముగ నుపపాదించెను. (౧౩)

---

"యముడు వైదికకర్మలకు అగ్ని మూలభూతమని చెప్పుచున్నాడు."

14 ప్ర తే బ్రవీమి తదు మే నిబోధ స్వర్గ్యమగ్నిం నచికేతః ప్రజానన్।
అనంత లోకాప్తి మథో ప్రతిష్ఠాం విద్ధి త్వమే తన్ని(1) హితం గుహాయామ్ ॥౧.౧.౧౪

పద వి॥ ప్ర, తే, బ్రవీమి, తత్, ఉ, మే, నిబోధ, స్వర్గ్యం, అగ్నిం, నచికేతః, ప్రజానన్, అనంతలోకాప్తిమ్, అథో, ప్రతిష్ఠాం, విద్ధి, త్వమ్, ఏతత్, నిహితం, గుహాయామ్॥౧౪॥ (ప్రా॥ (I) ఏతం నిహితం)

౧౪. 'నచికేతః' ఓ నచికేతా! 'స్వర్గ్యమ్' స్వర్గప్రాప్తికి సాధనమును-హితకరమును నగు, 'అగ్నిం' అగ్నిని. 'ప్రజానన్' ఎరుగుచున్నవాడనై, 'తే' నీకు, 'తత్' అజ్ఞానమును 'బ్రవీమి' చెప్పుచున్నాను, 'మే' నాయొక్క, 'తత్ ఉ' ఆ వచనమును, 'నిబోధ' గ్రహించుము, 'అనంతలోకాప్తిం' అనంతములగు లౌకిక కామనలయొక్క పూర్తి స్థానములను, 'అథో' ఇంతియుగాక, 'ప్రతిష్ఠాం' ప్రతిష్ఠారూపములగు వైదికకర్మల కాధారమును, సూర్యాదిరూపమున సర్వజగత్తుకు-జఠరాదిరూపమున సర్వప్రాణులకు స్థితిసాధనమును అయియున్నదానిని, 'గుహాయామ్' బుద్ధియను గుహయందు, 'నిహితమ్-ఏతమ్' స్థితమైయున్నదీనిని ఈజ్ఞానమును, 'త్వం విద్ధి' నీవు గ్రహించుము.

స్వర్గప్రాప్తికి సాధనభూతమగు అగ్నిని ఉపదేశించుచున్నాను. అగ్ని అనంత సుఖములకు సాధనము. బ్రహ్మచర్యాది నాలుగుఆశ్రమములవారు అగ్నిని సేవించవలయును. గర్భాధానము మొదలు అంత్యేష్టివరకు అన్ని సంస్కారములు అగ్ని ద్వారానే సంపాదితములు. కనుకనే అగ్నిని "ప్రతిష్ఠా" అని అనెను.

కొందరు 'అనంతలోకాప్తిమ్' వినాశరహితలోకములను ప్రాపింపజేయునది (ప్రతిష్ఠా) దానికి ఆధారరూపమును అగు అగ్నియని అర్థమొనర్చెదరు. (౧౪)

"అగ్నిచయనము వర్ణింపబడుచున్నది."

15 లోకాదిమగ్నిం తమువాచ తస్మై యా ఇష్టకా యావతీర్వా
యథావా। స చాపి తత్ప్రత్య వదద్యథోక్తమథాస్య మృత్యుః పున
రేవాహ తుష్టః ॥౧.౧.౧౫॥

పదవి॥ లోకాదిమ్, అగ్నిమ్, తమ్, ఉవాచ, తస్మై, యాః, ఇష్టకాః, యావతీః, వా, యథా, వా, సః, చ, అపి, తత్, ప్రత్యవదత్, యథోక్తమ్, అథ, అస్య, మృత్యుః, పునః, ఏవ, ఆహ, తుష్టః ॥౧౫॥

౧౫. 'తస్మై' ఆ నచికేతసునికి, లోకాదిమ్ - లోకమునకాదిభూతమును, ఆలోకమునకాదికారణమును, అంత్యేష్టి సంస్కారమువరకు లోకమునకాధారభూతమును అగు, 'తం అగ్నిం' ఆ అగ్నిని, 'యాః యావతీఃవా' అందు ఎన్ని లేక ఏపరిమాణముగలవి, 'యథావా' ఏవిధముగా లేక ఏతీరున 'ఇష్టకాః' వేదిక నందిటుకలు పేర్చవలసినది ? లేక ఏషణలు - వాసనలు - వృత్తులు ఎన్నియున్నవో వాని లక్షణాదులను సమస్తము మృత్యువు అతనికి బోధించెను. 'సః చ అపి' ఆ నచికేతుడు గూడ, 'తం యథోక్తం' ఆ చెప్పినదానిని చెప్పినట్లుగా, వినినది వినినట్లుగా, 'ప్రత్యవదత్' తిరిగి వినిపించెను. 'అథ' అటుపిమ్మట, 'మృత్యుః' మృత్యువు, 'తుష్టః' ప్రసన్నుడై, 'పునః' మరల 'ఏవ ఆహ' ఎక్కువగా పలికెను.

అగ్నిని విపులముగా వ్యాఖ్యానించెను. హవనకుండ మెటుల నిర్మించ వలయునో, ఎటుల చయన మొనర్చవలయునో మొదలగు విషయములన్నీ స్పష్టముగా చెప్పగా నచికేతసుడు శ్రద్ధగావిని ఉన్నదున్నట్లు గ్రహించి తిరిగి వినిపించెను. లోకమునకు కారణము అగ్ని. లోకము - ప్రకాశము సమస్తవస్తువుల రూపమును చూపించును. ప్రకాశము లేనిదే దియు లోకము కాజాలదు. తేజస్సంయోగముచే పృథ్వికి రూపమేర్పడి లోకమైనది, ఇతర సూర్యాది గ్రహముల స్థితియు నింతే. కనుక అగ్ని లోకాది యని చెప్పబడినది. (౧౫)

"ప్రసన్నుడైన యముడింకొక వరమును ప్రసాదించుచున్నాడు."

6 తమ బ్రవీత్ప్రీయమాణో మహాత్మా వరం తవేహాద్య దదామి
భూయః। తవైవ నామ్నా భవితాయ మగ్నిః సృంకాంచేమా మనేక
రూపాం గృహాణ ॥౧.౧.౧౬॥

పదవి॥ తమ్, అబ్రవీత్, ప్రీయమాణః, మహాత్మా, వరం, తవ, ఇహ, అద్య, దదామి, భూయః, తవ, ఏవ, నామ్నా, భవితా, అయమ్, అగ్నిః, సృంకాం, చ, ఇమాం, అనేకరూపాం, గృహాణ॥౧౬॥

౧౬. 'ప్రీయమాణః' ప్రసన్నుడైన, 'మహాత్మా' మహాత్ముడు, 'తం అబ్రవీత్' ఆనచికేతసునితోఁ బలికెను. 'అద్య' ఈనాటినుండి, 'ఇహ' ఈ కోరిన వరముయొక్క విషయమునందు, 'తవ' నీకు, 'వరమ్' వరాన్ని, దదామి-ఇచ్చుచున్నాను. 'అయం అగ్నిః' ఈ అగ్ని, 'తవ ఏవ నామ్నా' నీ పేరుతోనే (నాచికేతము అని) 'భవితా' ప్రసిద్ధిజెందును. 'చ' మరియు; 'ఇమామ్' ఈ ... 'సృంకాం' పూర్వపరంపరగా వచ్చుచున్న - శృంఖలా రూపమున నున్న ... పద్ధతిని, బ్రహ్మవిద్యా ప్రతిపాదకమగు శబ్దరూప హారమును, సభాదులందు సమ్మానద్యోతకమును అగు పుష్పమాలను, 'గృహాణ' గ్రహింపుము.

యముడు శిష్యుని యోగ్యతకు మెచ్చుకొని తనంతతాను మరొక వరమిచ్చెను. యముడు చెప్పిన అగ్నిచయనము నచికేతసుని పేర నాచికేతమని ఇకమీదట పిలువబడుననియు, బ్రహ్మవిద్యను ప్రతిపాదించు శబ్దమాలను గ్రహించుమనియు దానికి ప్రతీకముగ వివిధవర్ణములతో కూడిన ఒక దండను అతనికిచ్చెను. (౧౬)

"నాచికేతాగ్నిని సేవించువాడు పొందుఫలమును విశదీకరించుచున్నాడు."

17 త్రిణాచికేత స్త్రిభిరేత్య సన్ధిం త్రికర్మ కృత్తరతి జన్మమృత్యూ।
బ్రహ్మజజ్ఞం (1) దేవమీడ్యం విదిత్వా నిచాయ్యేమాం శాంతి
మత్యంత మేతి ॥౧.౧.౧౭॥

పదవి॥ త్రిణాచికేతః, త్రిభిః, ఏత్య, సన్ధిం, త్రికర్మకృత్, తరతి, జన్మమృత్యూ, బ్రహ్మజజ్ఞం, దేవమ్, ఈడ్యం, విదిత్వా, నిచాయ్య, ఇమామ్, శాంతిం, అత్యంతం, ఏతి॥౧౭॥ (పాఠా॥ (1) బ్రహ్మయజ్ఞం.)

౧౭. 'త్రిణాచికేతః' బ్రహ్మచర్యాదులందు ఆహవనీయాది నాచికేతాగ్నుల మూటిని క్రమముగ అనుష్ఠించినవాడు - సంపాదనమొనర్చినవాడును, 'త్రిభిఃసన్ధిమ్ ఏత్య' మాత పిత ఆచార్యులద్వారా స్థూల సూక్ష్మ కారణ శరీరములను మూడు సంధానాలను గురించిన శిక్షనుపొంది వారితో సత్సంగ మొనర్చి, బ్రహ్మచర్యాద్యాశ్రమముల మధ్య నున్న మూడు సంధులను

క్రమముగ గడిపినవాడు, 'త్రికర్మకృత్' యజన - అధ్యయన-దానములన్న ధర్మ స్కంధ త్రయమును ఆచరించినవాడు, మనోవాక్కాయములచే సత్యము నొనరించు వాడు, 'జన్మమృత్యూ' జననమరణములను, 'తరతి' తరించుచున్నాడు. 'బ్రహ్మ జజ్ఞం' బ్రహ్మ-వేదమునందు- వేదముద్వారా, 'జ' ప్రసిద్ధమైన సర్వమును, 'జ్ఞం' ఎఱిగినవాడును, 'బ్రహ్మ' వేదము 'జ' ఎవనినుండి ఉద్భవించునో అతడు బ్రహ్మ జుడు, అటువంటి జ్ఞమ్-సర్వజ్ఞుడును, 'ఈడ్యమ్' స్తవనీయుడును అగు, 'దేవం' పరమాత్మను, 'విదిత్వా' తెలుసుకొని, 'నిచాయ్య' సంయమన మొనర్చి, నిశ్చయ మొనర్చి 'ఇమాం శాంతిం' ఈశాంతిని, 'అత్యంతం' -తప్పక, 'ఏతి' పొందు చున్నాడు.

నాచికేతాగ్నిని మూడు ఆశ్రమములందు క్రమముగసేవించి తల్లి తండ్రి, ఆచార్యులద్వారా సుశిక్షను పొంది ధర్మస్కంధములనబడు యజనా ధ్యయన దానకర్మల నొనర్చువాడు సర్వజ్ఞుడైన పరమాత్మను తెలుసుకొని శాంతిని పొందును.

రెండు సమిధల సంధివలననే యజ్ఞాగ్ని ఉద్భవించును. నాలుగు ఆశ్రమములకు మధ్య మూడు సంధులు గలవు కనుక అగ్నియు త్రిసంధి యన బడదగును. ఆ మూడు సంధులను దాటి, ఆ యా అగ్నిహోత్రములను క్రమ ముగ సేవించిన తర్వాత సన్యాసాశ్రమమున కర్హుడగును. గృహస్థవానప్రస్థుల గ్నిహోత్రము, బ్రహ్మచారుల కధ్యయనము; సంన్యాసులకు సర్వస్వదా నము ఇవి త్రికర్మలు. ౧౭

"చెప్పిన విషయమునే మరొక విధముగా చెప్పుచున్నాడు."

18 త్రిణాచికేత స్త్రయ మేతద్విదిత్వా య ఏవం విద్వాంశ్చినుతే నాచికేతమ్। స మృత్యుపాశాన్పురతః ప్రణోద్య శోకాతిగో మోదతే స్వర్గలోకే ॥౧.౧.౧౮॥

పదవి॥ త్రిణాచికేతః, త్రయమ్, ఏతద్, విదిత్వా, యః, ఏవం, విద్వాన్, చినుతే నాచికేతమ్, సః, మృత్యుపాశాన్, పురతః, ప్రణోద్య, శోకాతిగః, మోదతే స్వర్గలోకే॥౧౮॥

౧౮. 'త్రిణాచికేతః' నాచికేతమను అగ్నిని బ్రహ్మచర్య గృహ వానప్రస్థములందు చయనమొనర్చిన వాడును; 'ఏవం' ఈవిధముగానే 'య

'విద్వాన్' ఏవిద్వాంసుడు, 'ఏతత్ త్రయమ్' ఈ మూడింటిని, 'విదిత్వా' ఎఱిగినవాడై, 'నాచికేతం' నచికేత నామాగ్నిని, 'చినుతే' చయనమొనరించునో, 'సః' ఆ విద్వాంసుడును, 'మృత్యు పాశాన్' మృత్యుపాశములనబడు రాగద్వేషాది అధర్మములను, 'పురతః' శరీరత్యాగమునకు పూర్వమే, 'ప్రణోద్య' భిన్న భిన్నమొనర్చి, 'శోకాతిగః' శోకాన్ని అతిక్రమణ మొనర్చినవాడై, 'స్వర్గలోకే' స్వర్గలోకములో, 'మోదతే' ఆమోదానందములను పొందుచున్నాడు.

త్రిణాచికేతుడు అధ్యాత్మతత్వమును గ్రహించి మృత్యుభయము లేనివాడై జీవించియుండగనే స్వర్గలోకమున ఆనందమనుభవించును. జీవన్ముక్తుడగును.

పురతః శబ్దప్రయోగముచే స్వర్గమనునది మరణాంతరము లభించు లోకవిశేషము కాదని తెలియుచున్నది. అది ఈ శరీరములోనే సుఖమనుభవించు అవస్థావిశేషమని తెలియుచున్నది. కనుక ' మోదతే స్వర్గలోకే ' అని చెప్పబడినది. చనిపోయిన తర్వాత యగుచో ' పురతః మృత్యుపాశాన్ ప్రణోద్య' అనుపాఠము నిరర్థక మగునుకదా ! ౧౮

---

" రెండవవరము ఉపసంహార మొనర్చబడుచున్నది "

19 ఏష తేఽగ్నిర్నచికేతః, స్వర్గ్యో యమవృణీథా ద్వితీయేన వరేణ।
ఏతమగ్నిం తవైవ ప్రవక్ష్యంతి జనాస స్తృతీయం వరం నచికేతో
వృణీష్వ॥౧.౧.౧౯॥

పదవి॥ ఏషః, తే, అగ్నిః, నచికేతః, స్వర్గ్యః, యమ్, అవృణీథాః, ద్వితీయేన, వరేణ, ఏతమ్, అగ్నిం, తవ, ఏవ, ప్రవక్ష్యంతి, జనాసః, తృతీయం, వరం, నచికేతః, వృణీష్వ॥౧౯॥

౧౯. 'నచికేతః' ఓనచికేతా ! 'స్వర్గ్యః' స్వర్గప్రాప్తికి సాధనమగు, 'ఏషః అగ్నిః' ఈఅగ్ని, 'తే' నీకై యుపదేశింపబడినది. నీపేరుతో ప్రసిద్ధికెక్కినది. 'యమ్' దేనినైతే, 'ద్వితీయేన వరేణ' రెండవ వరము ద్వారా, 'అవృణీథాః' నీవు కోరియుంటివో, 'ఏతమ్-అగ్నిమ్' ఆయీఅగ్నిని, 'తవ ఏవ' నీదియే అని 'జనాసః' జనులు, 'ప్రవక్ష్యంతి' పలుకుదురు. 'నచికేతః' ఓనచికేతసా ! ఇక 'తృతీయంవరం' - మూడవవరానిని, ' వృణీష్వ ' కోరుము.

పెద్దలు పెట్టిందే పేరు కావున యముడా యగ్నికి నాచికేతమను పేరుపెట్టాడు. నాచికేత శబ్దమిటుల అగ్నికి పర్యాయవాచకమైనది. నచికేతసుని ప్రోత్సహించుచు సంతోషాతిరేకమున నాచికేతమను పేరు సార్థకమగునని యముని దీవన.

నీకుపదేశించిన స్వర్గప్రాప్తికి సాధకమగు ఈ యగ్నిని జనులు నీపేరుతోనే పిలిచెదరు. రెండవ వరము అయి పోయినది, మూడవ వరము కోరుమని యముడనెను. ౧౯

"అధ్యాత్మిక విషయమగు మూడవ వరమును వరించుచున్నాడు."

20 యేయం ప్రేతే విచికిత్సా మనుష్యేఽస్తీ త్యేకే నాయమస్తీతి చైకే
ఏతద్విద్యా మనుశిష్టస్త్వయాఽహం వరాణామేష వరస్తృతీయః
॥౧.౧.౨౦॥

పదవి॥ యా, ఇయం, ప్రేతే, విచికిత్సా, మనుష్యే, అస్తి, ఇతి, ఏకే, న అయం, అస్తి, ఇతి, ఏకే, ఏతద్, విద్యాం, అనుశిష్టః, త్వయా, అహం, వరాణాం, ఏషః, వరః, తృతీయః॥౨౦॥

౨౦. 'మనుష్యే' మనుష్యుని, 'ప్రేతే' మరణానంతరము, 'అయమ్' శరీరస్థమైన ఈ జీవాత్మ-లేక పరమాత్మ ఏదైనా నిత్యముగా, 'అస్తి ఇతి' ఉన్నదని, 'ఏకే' కొందరు, 'న అస్తి ఇతి చ' లేదని, 'ఏకే' కొందరు అనుచున్నారు - భావించుచున్నారు. 'యా ఇయం విచికిత్సా' ఏదైతే ఇటువంటి సందేహమున్నదో (మనుష్యుని హృదయములో), 'త్వయా' నీద్వారా, 'అనుశిష్టః' అనుశాసింప బడినవాడనై -ఉపదేశము పొందినవాడనై, 'అహం' నేను, 'ఏతత్' దీనిని, 'విద్యామ్' తెలుసు కొందును గాక! 'వరాణాం' వరములలో, 'ఏషః' ఇది, 'తృతీయః వరః' -మూడవ వరము.

ఓ యమాచార్యా! చనిపోయినతర్వాత ఏముండును? కొందరు ఏమియు ఉండదందురు. నిజానికి ఈ శరీరము నశించిన తర్వాత ఉండేతత్త్వమేమిటి? ఏదైనా ఉండునా? ఉండదా? ఇదియే నీవద్ద నేను తెలుసుకొనవలసిన విషయము. కావున దీనినే మూడవ వరముగ గోరుచున్నాను.

(ప్రేతే) ప్రాణులు మరణించిన పిమ్మట, (మనుష్యే) మనుష్యుని హృదయములో విచికిత్స కలుగునని కొందరు అన్వయించిరి.

నచికేతుడడిగిన ఈప్రశ్నలలో ఎన్నియో భావములు - ప్రశ్నలు ఇమిడియున్నవి. ఆత్మ నిత్యత్వాదులు, గుణ స్వరూపాలు, ఆత్మ పరమాత్మల అస్తిత్వము-వాని సాధర్మ్య వైధర్మ్యములు, పునర్జన్మ మొదలగు విషయములకు సంబంధించిన ప్రశ్నలెన్నియో ఇందిమిడి యున్నవి. తీగె లాగిన డొంకంత కదులు నన్నటుల ఒకే ప్రశ్నవలన ఇవన్నియు సమాధేయములే యగును. మరణానంతరము ఆత్మయుండునా? ఉండిన శరీరముకంటె భిన్నమైనదా? అయితే మరణ సమయమున శరీరాత్మల వియోగ మొనర్చు శక్తి ఏది ఇత్యాది ప్రశ్నపరంపర ఆరంభమగును. ఇదియే ఈప్రశ్నయందలి గురుత్వము. వ్యాప్య వ్యాపక సంబంధముతో నాత్మ పరమాత్మలు రెండును సదా కలిసియే యుండును. నచికేతసుడు మొదట మర్త్యలోక సంబంధమును, తర్వాత స్వర్గలోక సంబంధమును అగు వరముల గోరి మూడవ వరముగా ఆత్మజ్ఞానముచే మోక్షమునుగోరెను. ౨౦

"యముడు నచికేతసుని పరీక్షించుటకై ప్రసంగించుచున్నాడు."

21 దేవైరత్రాపి విచికిత్సితం పురా నహి సువిజ్ఞేయ మణు రేషధర్మః।
అన్యం వరం నచికేతో వృణీష్వ మా మోపరోత్సీరితి (1) మాసృజైనమ్ ॥౧.౧.౨౧॥

పద వి॥ దేవైః, అత్ర, అపి, విచికిత్సితం, పురా, న, హి, సువిజ్ఞేయం, అణుః, ఏషః, ధర్మః, అన్యం, వరం, నచికేతః, వృణీష్వ, మా, మా, ఉపరోత్సీః, ఇతి, మా, సృజ, ఏనమ్॥౨౧॥ (పా॥ (1) రోత్సీరతి.)

౨౧. (నచికేతః) ఓ నచికేతసా! (అత్ర) నీవడిగిన ఈవిషయమునందు, (దేవైః అపి) దేవతలు కూడ, (పురా విచికిత్సితం) పూర్వము సందేహపడి యుండిరి. (ఏషః ధర్మః) ఈధర్మము-విషయము, (అణుః)సూక్ష్మమైనది. ఆకారణముచే (సువిజ్ఞేయమ్) ఇది సుకరముగ తెలుసుకోదగినది, (నహి) కానే కాదు. కావున, (అన్యం వరం వృణీష్వ) ఇంకొక వరమును కోరుము. (మా) నన్ను, (మా ఉపరోత్సీః)బలవంత పెట్టవద్దు, వత్తిడి చేయవలదు. (ఏనం) ఈ ప్రశ్నబాణమును, (మాసృజ) నామీద విడువకుము. ఇంకొకటి వరించుము.

అతి(మా)సృజైనమ్అనుపాఠాంతరమునకు(మా)నావిషయమున,(అతిసృజ) వదలిపెట్టుము అని అర్థము.

దేవతలు-విద్వాంసులు ఈ విషయములో సందేహించిరి. ఇది చాలా సూక్ష్మ విషయము. కనుక సులభముగ తెలుసుకోదగినది కాదు, కావున నన్నీ విష యములో బలవంతముచేయక ఇంకొక వరమును కోరుకొనుము. అని యముడు నచి కేతసుని జిజ్ఞాసను పరీక్షించుటకై పలికెను ౨౧.

" నచికేతసుడు తన దృఢభావమును ప్రకటించుచున్నాడు. "

22 దేవైరత్రాపి విచికిత్సితం కిల త్వం చ మృత్యో యన్న సువిజ్ఞేయ మాత్థ। వక్తా చాస్య త్వాదృగన్యో న లభ్యో నాన్యో వరస్తుల్య ఏతస్య కశ్చిత్ ॥౧.౧.౨౨॥

పద వి॥ దేవైః, అత్ర, అపి, విచికిత్సితం, కిల, త్వం, చ, మృత్యో, యత్, న, సువిజ్ఞేయమ్, ఆత్థ, వక్తా, చ, అస్య, త్వాదృగ్, అన్యః. న, లభ్యః, న,అన్యః, వరః, తుల్యః, ఏతస్య, కశ్చిత్॥౨౨॥

౨౨. 'మత్యో' ఓమృత్యువా ! 'అత్ర' ఈ విషయమునందు 'దేవైః' దేవ తలు-విద్వాంసులు, 'అపి' కూడ, 'విచికిత్సితం' సందేహించియుండిరి. 'త్వం చ కిల' నీవును, 'యత్' దేనినైతే, 'సువిజ్ఞేయమ్' సువిజ్ఞేయము, 'న' కాదని, 'ఆత్థ' పలుకుచు న్నావో. అటువంటి, 'అస్యత్వాదృక్ వక్తా' దీనినిగురించి నీవలె చెప్పువాడు, 'అన్యః' ఇంకొకడు 'నలభ్యః' లభించజాలడు, 'ఏతస్యతుల్యః' దీనికి సమానమైనది, 'అన్యః వరః' రెండవ వరము, 'న' లేనే లేదు.

దేవతలు ఈవిషయములో వెనుకంజ వేసారు. మీరును నన్నీ విషయ ములో ప్రశ్నించ వలదనుచున్నారు. కాని మీవంటి వక్త ఇతరుడెవ్వడు లేడు. ఈ వరము వదలిపెట్టతగినది కాదు. ఈ సమస్యను మీరే తీర్చనిచో నింకెవ్వరుతీర్చ దరు? ఉపాదేయము లందిది శ్రేష్ఠమైనది. నేను దీనిని తప్ప మరొకటి వరించను. అని నచికేతసుడు దృఢముగా పలికెను. ౨౨

"ఈ ప్రశ్నమండి నచికేతసుని మరలించుటకై మూడు మంత్రములందు ప్రలోభనముల జూపుచున్నాడు "

23 శతాయుషః పుత్రపౌత్రాన్ వృణీష్వ బహూన్పశూన్హస్తి హిరణ్య మశ్వాన్। భూమేర్మహదాయతనం వృణీష్వ స్వయం చజీవ శరదో యావదిచ్ఛసి ॥౧.౧.౨౩॥

పద వి॥ శతాయుషః, పుత్రపౌత్రాన్, వృణీష్వ, బహూన్, పశూన్, హస్తి, హిరణ్యం, అశ్వాన్, భూమేః, మహత్, ఆయతనం, వృణీష్వ, స్వయం, చ, జీవ, శరదః, యావత్, ఇచ్ఛసి॥౨౩॥

౨౩. 'శతాయుషః' శతవర్షముల ఆయుస్సుగల, 'పుత్రపౌత్రాన్' కొడుకులను, 'బహూన్ పశూన్' చాలా పశువులను, 'హస్తిహిరణ్యం' ఏనుగులను, బంగారమును, 'అశ్వాన్' గుఱ్ఱములను, 'వృణీష్వ' వరించుము. 'భూమేః' భూమియొక్క, 'మహత్ ఆయతనమ్' గొప్పదైన శాల్యమును-మాండలిక రాజ్యమును, 'వృణీష్వ' వరించుము. 'స్వయం చ' స్వయముగ, 'యావత్ శరదః' ఎన్ని శరద్వత్సరములు, 'ఇచ్ఛసి' జీవించ కోరుచున్నావో, 'జీవ' జీవించుము.

నూరు వత్సరముల జీవనమును గోరుము. పుత్రపౌత్రి లాభమును గోరుము. పశువులను, ఏనుగులను, గుఱ్ఱములను, బంగారమును, భూఖండాన్ని-రాజ్యాన్ని కోరుము. వీనినన్నిటిని ననుభవించుటకు ఇష్టము వచ్చినంత జీవితమును కోరుము. కాని మృత్యువు తర్వాత యేమి జరుగునో ప్రశ్నించవలదు. ఈవిధముగ బ్రహ్మజ్ఞానప్రాప్తికి బాధకములగు కామనలు-ప్రలోభనములు ఏవి యున్నవో వానిని గూడ యముడుపదేశించ సమకట్టెను. ప్రలోభనముల జూపించి నచికేతసుని పరీక్షించుటయు యముని లక్ష్యమై యుండెను.

భోగానుసార మెవరికేది లభించవలయునో పరమాత్మ లభింపజేయుచునే యుండును. అధ్యాత్మవాది భోగములకై చింతిల్లడు. రామచంద్రుడు పట్టాభిషేక వార్త విని హర్షించలేదు. ఆ మరుక్షణమే వనవాసాజ్ఞ విని శోకించ లేదు. జనక మహారాజుకూడ హర్షశోక రహితుడుగా నుండేవాడు, కనుక సార్థకమగు విదేహ నామమును ధరించెను. కావున భోగ్యవస్తువుల ప్రలోభనము చూపించి నచికేతసుని మనోధైర్యమును-ఈవిద్యను పొందుటకై అతనికున్న యోగ్యతను పరీక్షించ దలచెను. ౨౩

24 ఏతత్తుల్యం యది మన్యసే వరం వృణీష్వ విత్తం చిరజీవికాం చ మహాభూమౌ నచికేతస్త్వమేధి కామానాంత్వా కామభాజం కరోమి ॥౧.౧.౨౪॥

పద విII ఏతత్, తుల్యం, యది, మన్యసే, వరం, వృణీష్వ, విత్తం, చిరజీవికాం చ, మహాభూమౌ, నచికేతః, త్వమ్, ఏధి, కామానాం, త్వా, కామభాజం, కరోమిII౨౪II

౨౪. 'నచికేతః' ఓనచికేతసా! 'యది' ఒకవేళ, 'ఏతత్తుల్యం' దీనితో సమానమైన సుఖభోగసాధనముగ, 'మన్యసే' భావించుచున్నచో, 'వరం వణీష్వ' ఇంకా ఈ వరములను అడుగుము. 'విత్తం' ధనమును, 'చిరజీవికాం చ' చిరజీవికను కోరుము. 'మహాభూమౌ' భూమండలమునందు ప్రతాపవంతుడగు రాజుగా, 'త్వమ్ ఏధి' నీవు (అధికర్తగా) అగుము. 'త్వాం' నిన్ను, 'కామానాం' సమస్త కామములను, 'కామభాజం' ఇష్టసుఖములను అనుభవించువానిగా, 'కరోమి' చేయుచున్నాను. లౌకిక సుఖాదులన్నిటినీ సమకూర్చెదను, అనుభవింపుము. ౨౪

---

**25** యే యే కామా దుర్లభా మర్త్యలోకే సర్వాన్కామాంశ్ఛందతః ప్రార్థయస్వ। ఇమా రామాః సరథాః సతూర్యాః నహీదృశా లంభనీయా మనుష్యైః అభిర్మ త్ప్రత్తాభిః పరిచారయస్వ నచికేతో మరణం మానుప్రాక్షీః ॥౧.౧.౨౫॥

ప విII యే, యే, కామాః, దుర్లభాః, మర్త్యలోకే, సర్వాన్, కామాన్, ఛందతః, ప్రార్థయస్వ, ఇమాః రామాః, సరథాః, సతూర్యాః, నహి, ఈదృశాః, లంభనీయాః, మనుష్యైః, అభిః, మత్ప్రత్తాభిః, పరిచారయస్వ, నచికేతః, మరణం, మా, అనుప్రాక్షీఃII.౨౫II

౨౫. 'మర్త్యలోకే' మర్త్యలోకమునందు (మనుష్యులకు), 'యేయే కామాః' - యేయే కామములు - కోరికలు, 'దుర్లభాః' దుర్లభములో, 'కామాన్ సర్వాన్' ఆ కామములన్నిటిని, 'ఛందతః' స్వేచ్ఛగా, 'ప్రార్థయస్వ' కోరుము. 'సరథాః' సుఖకరయానములతో సహా, 'సతూర్యాః' వాద్యధ్వనులతో సహా, 'ఇమాః రామాః' ఈసుందరీమణులు సిద్ధముగానున్నారు. వీరిని వరించుము. 'ఈదృశాః' ఇటువంటి సుందరయువతులు, 'మనుష్యైః' మనుష్యులకు, 'నహి లంభనీయాః' లభింపనే లభించజాలరు. మత్ప్రభిః అభిః' నాచేనొసగబడిన వీరిచే, 'పరిచారయస్వ' చవాశుశ్రూషలు చేయించుకొనుము. కాని 'నచికేతః' నచికేతసా! 'మరణం' మరణసంబంధమైన ఆత్మజ్ఞానమును, 'మా అనుప్రాక్షీః' ప్రశ్నించ వలదు సుమా!

మంచిస్త్రీలను-ధనమును, దుర్లభమైన కామములు కోరుము మరణ ప్రశ్నను మానుకొనుము. ఇటుల యముడు తన వాక్చాతుర్యము ద్వారా నచికేత మని ప్రశ్నయొక్క యాధిక్యమునే సూచించెను. ఆత్మజ్ఞానమువలన కలుగు సుఖము లౌకిక సుఖాలన్నిటికంటె శ్రేష్ఠమైనదని యముని ప్రలోభములవలననే నిరూపిత మగుచున్నది.

నచికేతుడు ప్రేతాధిపతియని తలచబడు యమునివద్దకే వెళ్ళియున్నచో యముడిటుల అనడు. నచికేతుడు బాలుడైనను ఈ ప్రసంగము జరిగియుండదు. దుర్లభాః మర్త్యలోకే యనుశబ్దమునకు స్వర్గలోక భోగములని కొందఱు భావింతురు. వారిదృష్టిలో అప్పుడు నచికేతుడు యమునిదగ్గర స్వర్గలోకములోనే యుండెను గదా! అతనికక్కడ అవి దుర్లభములు కావుగదా! కనుక యముడు పౌరాణికులు తలచు దేవతకాడనియే తోచుచున్నది. ౨౫

"నచికేతసుడు ఆశలకు లొంగక జవాబిచ్చుచున్నాడు."

26 శ్వోభావా మర్త్యస్య యదంత కైతత్స ర్వేంద్రియాణాం జరయంతి తేజః। అపి సర్వం జీవిత మల్పమేవ తవైవ వాహా స్తవ (1)నృత్య గీతే ॥౧.౧.౨౬॥

పద వి॥ శ్వోభావాః, మర్త్యస్య, యద్, అంతక, ఏతత్, సర్వేంద్రియాణాం, జరయంతి, తేజః, అపి, సర్వం, జీవితమ్, అల్పమ్, ఏవ, తవ, ఏవ, వాహాః, తవ, నృత్యగీతే॥౨౬॥(పాఠా (1) నృత్తగీతే)

౨౬. 'అంతకః' అజ్ఞానాంధకారమును అంతమొనర్చు యమాచార్యా! యత్ 'ఏమనగా, 'శ్వోభావాః' రేపటివరకే అస్తిత్వముకలవి, రేపటివరకుండునో ఉండవో అను సందేహభావముగల అనిత్యములగు భోగపదార్థములు. 'మర్త్యస్య' మనుష్యుని, 'సర్వేంద్రియాణాం' సమస్తేంద్రియముల తేజస్సును-బలప్రతాపములను జరయంతి' జీర్ణశీర్ణ మొనరించుచున్నవి. 'సర్వం అపి జీవితం' సమస్త జీవితమును, అల్పం ఏవ' అత్యల్పమే సుమా! ఆతర్వాత, 'వాహాః తవఏవ' వాహనాదులునీవే, నృత్యగీతే' నృత్యగీతాలు-ఆమోదప్రమోదాలు అన్నీ,'తవఏవ' నీవియే. చనిపోయిన ర్వాత అనుభవించేదెవరు?

భోగములశాశ్వతములు, భోగములవలన ఇంద్రియములు శిథిలములగును వితము బుద్బుదప్రాయము. కావున ఇవన్నియు కోరదగినవి కావు. వీనివలన

ధర్మము, యశస్సు, ప్రజ్ఞ, తేజస్సు సమస్తము నశించును. "నజాతుకామః కామానా ముపభోగేన శామ్యతి" కామము ఉపభోగమువలన శమించదు. ఇంకా వృద్ధిచెందును. అందు ఆత్మశాంతి లభించదు. జీవితమును ఎంతకోరినను ప్రళయాంతమువరకే గదా కోరగలుగునది. సృష్టి 432 కోట్ల సంవత్సరము లుండును. అటువంటివి షుమారు7 లక్షల 20 వేల సృష్టికాలములు గతించినగాని ఒక మోక్షానకాజాలదు. కావున మోక్షము ఎదుట యముడు చూపిన ప్రలోభనమెంత? కనుకనే నచికేతసుడు మోక్షప్రాప్తికి సాధనమగు ఆత్మజ్ఞానమునే వరించెను. ౨౬

"భోగములు తుచ్ఛములనియే నచికేతసుని వాదము."

27 న విత్తేన తర్పణీయో మనుష్యో లప్స్యామహే విత్తమద్రాక్ష్మ
చేత్త్వా। జీవిష్యామో యావదీశిష్యసి త్వంవరస్తు మే వరణీయః స
ఏవ ॥౧.౧.౨౭॥

పద వి॥ న, విత్తేన, తర్పణీయః, మనుష్యః, లప్స్యామహే విత్తం,అద్రాక్ష్మ,చేత్, త్వా, జీవిష్యామః, యావద్, ఈశిష్యసి, త్వం, వరః, తు, మే, వరణీయః, సః, ఏవ॥౨౭॥

౨౭. 'విత్తేన' ఐశ్వర్యముచే, 'మనుష్యః' మనుష్యుడు, 'తర్పణీయః' తృప్తిపొందతగినవాడు, 'న' కాడు. 'త్వా అద్రాక్ష్మ', నిన్ను చూచితిని. నీతో పరిచయమేర్పడినది. 'చేత్' కోరిక కలిగినటులయితే నీదయచే, 'విత్తమ్' విత్తాదులను, 'లప్స్యామహే' ఎప్పుడైనను పొందగలము. కాని 'యావత్' ఎంతవరకు, 'త్వం ఈశిష్యసి' నీవుకోరెదవో-రక్షకునిగా నుందువో అంతవరకే. 'జీవిష్యామః' జీవించెదము. కావున 'మే' నాకు, 'వరణీయః' వరించదగిన, 'వరః తు' వరమైతే, 'సః ఏవ' అదియే.

ధనముచే నేమనుష్యుడూ సుఖపడడు. నీతో నాకు పరిచయమేర్పడినది. ఎప్పుడైనా అవసరముకలిగిన కావలసినపదార్థములను పొంద ప్రయత్నించెదను. జీవితమున కధిపతివి నీవు. నీవు దయచూపినంతవరకే మాజీవితములు. కావున కోరవలసిన వరమే ఇది. దీనిని విడువను. ధనతృష్ణకు మితియెక్కడిది? కోట్లధిపతియు ఇంకా ధనముకావలయుననియే కోరునుగదా! పొట్టనిండిన తర్వాత ఆకలి కానంతవరకు అన్నమువిూద కోరిక యుండకపోవచ్చును. కాని ధనమెంతయున్నను ఇంకాకావలయుననియే వాంఛ యుండును. కావున ఇవన్నియు హేయములే

గాని ఉపాదేయములుకావు. కావలసినదొక్కటే బ్రహ్మ నము అని నచికేతసుడు తన దృఢభావమును వెలిబుచ్చెను. ౨౭

"నచికేతసుడింకా హేతువుల నుదహరించుచున్నాడు."

28 అజీర్యతా మమృతానా ముపేత్య జీర్యన్ మర్త్యః క్వధఃస్థః ప్రజానన్। అభిధ్యాయ న్వర్ణ రతి ప్రమోదా నతిదీర్ఘే జీవితే కో రమేత॥౧.౧.౨౮॥

౨౮. అజీర్యతామ్, అమృతానామ్, ఉపేత్య జీర్యన్, మర్త్యః, క్వధ్వఃస్థః, ప్రజానన్, అభిధ్యాయన్, వర్ణరతి ప్రమోదాన్, అతిదీర్ఘే, జీవితే, కః, రమేత॥

౨౮. 'అజీర్యతాం' వృద్ధత్వమును పొందని (లేని) వారును 'అమృతానాం' అమృతపదవిని పొందిన జీవన్ముక్తులైనవారి సత్సంగమును, 'ఉపేత్య' పొందినవాడును, (అజీర్యతాం, జీర్ణత్వము లేనిదియు, 'అమృతాం' వృద్ధిహాసులు లేనిదియు, మృత్యువుగాని నాశనముగాని పొందనిదియు నగు స్థితిని, 'ఉపేత్య' పొందినపిమ్మట, తద్వ్యతిరేకముగా అని పాఠాంతరపు అర్థము.) 'వర్ణ' నానాప్రకారములగు రంగులుగలిగి అందముగానున్న స్త్రీలయందును, 'రతి' సంభోగాది విషయభోగములందును, 'ప్రమోదాన్' కలుగు ప్రమోదములను, 'అభిధ్యాయన్' (దుఃఖమూలములని) బాగుగా ధ్యానముతో గమనించినవాడును, 'క్వధఃస్థః' భూమిమీద నికృష్టదశలో నున్నానని భావించువాడును, 'మర్త్యః' మరణధర్మము గలవాడును, 'జీర్యన్' శరీరము జీర్ణము చెందుచున్నదని గ్రహించినవాడును, అయిన 'ప్రజానన్ కః' బుద్ధిమంతు డెవడు, 'అతిదీర్ఘే జీవితే' చాలా దీర్ఘమైన జీవితమునందు, 'రమేత' రమించును?

జీవన్ముక్తుడగు మహాత్ముని పొంది ఆధ్యాత్మికవిషయములను తెలుసుకొనని మానవుడెవడుండును? శరీరమా జీర్ణించిపోవును. రాగ క్రీడాదులవలన కలుగు ఆనందమా క్షణికము. ఈసత్యమును గుర్తించిన వాడెవడు ఎక్కువకాలము బ్రతుకుటకై ఆతురపడును? మీవంటివారి సత్సంగమును పొంది కోరవలసిన విషయమిదియే గాని వేరొండులేదు. ౨౮

"అడుగవలసిన ముఖ్యప్రశ్ననే నచికేతసుడు నొక్కివక్కాణించుచున్నాడు"

29 యస్మిన్నిదం విచికిత్సంతి మృత్యో యత్సాంపరాయే మహతి
బ్రూహి నస్తత్। యోఽయం వరో గూఢ మను ప్రవిష్టో నాన్యం
తస్మాన్నచికేతా వృణీతే॥౧ ౧.౨౯॥

౨౯. యస్మిన్, ఇదం, విచికిత్సంతి, మృత్యో, యత్, సాంపరాయే, మహతి, బ్రూహి, నః, తత్, యః, అయం, వరః, గూఢం, అనుప్రవిష్టః, న, అన్యం తస్మాత్, నచికేతాః, వృణీతే॥

౨౯. 'మృత్యో' ఓ మృత్యువా! 'యస్మిన్' దేనివిషయమున, 'ఇదమ్' ఈఆత్మ ఉన్నదా? లేదా? ఉండినచో మరణించిన తర్వాత ఏమగును? అని, 'విచికిత్సంతి' సందేహించుచున్నారో, మరియు 'మహతి సాంపరాయే' గొప్పదగు మోక్షదశకుసంబంధించిన, 'యత్' ఏజ్ఞానమున్నదో ('యస్మిన్ సాంపరాయే' ఏమోక్షస్థితియందు, 'యదిదం విచికిత్సంతి' ఇదియదియని సందేహించుచున్నారో అనియు అన్వయము చేయవచ్చును.) 'తత్' ఆజ్ఞానమునంతయు, 'నః' మాకు, 'బ్రూహి' పలుకుము. 'అయం వరః' ఈవరము, 'గూఢమ్' గూఢమైనది. 'అనుప్రవిష్టః' నామనస్సులో చక్కగా చొచ్చినది, అనుసంబంధించినది అయియున్నది. 'తస్మాత్' దానికంటె, 'అన్యమ్' వేరే వరము, 'నచికేతః' నచికేతసుడు, 'న వృణీతే' వరించజాలడు.

పరమాత్మ ఉన్నాడా? లేడా? ఉండిన ఎక్కడ ఉన్నాడు? అతనిని కనుగొనేది ఎటుల? లేడనినచో లోకమంతా అతనిని ఒప్పుకొనుచున్నదే? అతడెటులుండును? అతను సంయోగజన్యుడా? పరిచ్ఛిన్నుడా? అపరిచ్ఛిన్నుడా? ఇచ్ఛాపూర్వకముగజేయు కర్తయా? స్వభావముచే చేయు కర్తయా? మొదలైన ఆత్మవిషయకములైన సందేహములెన్నియో ఉన్నవి. మరణించినతర్వాత ఆత్మ ఉండునది లేనిది నీవే నాకు బోధించాలి. ఈవరము గాఢమైనది. అయినను నామనసునకు నచ్చినది, పట్టినది ఇదే. కావున నేనిక వేరువరమును కోరను.

—: ఇతి ప్రథమాధ్యాయే ప్రథమావల్లీ. :—

కృష్ణామండలాంతర్గత ముదునూరు నికాయులైన శ్రీ అన్నె పున్నమ్మ
నాగయ్య దంపతుల జ్యేష్ఠ కుమారుడగు కేశవార్య శాస్త్రిచే వ్రాయబడిన
కఠోపనిషదార్యభాష్యములో ప్రథమ వల్లి సమాప్తము.

## —: అథ ప్రథమాధ్యాయే ద్వితీయా వల్లీ :—

"నచికేతసుని బ్రహ్మజ్ఞానాధికారిగా భావించి యముడు శ్రేయః ప్రేయో మార్గముల బోధించసాగెను."

30 అన్యచ్ఛ్రేయోఽన్యదుతైవ ప్రేయ స్తే ఉభే నానార్థే పురుషగ్ం సినీతః। తయోః శ్రేయ ఆదదానస్య సాధు భవతి హీయతేఽర్థాద్య ఉ ప్రేయో వృణీతే॥౧-౨-౧॥

30. అన్యత్, శ్రేయః అన్యత్, ఉత, ఏవ, ప్రేయః తే, ఉభే, నానార్థే, పురుషగ్ం, సినీతః, తయోః, శ్రేయః, ఆదదానస్య, సాధు, భవతి, హీయతే, అర్థాత్, యః, ఉ, ప్రేయః, వృణీతే॥

30. 'శ్రేయః' కళ్యాణకరమగు మోక్షసాధనకర్మ, 'అన్యః' వేరు దానికంటె, 'ప్రేయః' సాంసారిక సుఖముల లభింపజేయు ప్రియకర్మ, 'అన్యత్ ఏవ' భిన్నమే. 'తే ఉభే' ఆరెండును, 'నానార్థే' భిన్న భిన్న ప్రయోజనములు గలవై, 'పురుషం' పురుషున్ని, 'సినీతః' బంధించుచున్నవి. 'తయోః' ఆరెంటిలో, 'శ్రేయః' శ్రేయోమార్గమును, 'ఆదదానస్య' గ్రహించువానికి, 'సాధు' శుభము, 'భవతి' అగుచున్నది. 'యః ఉ' ఎవడైతే, 'ప్రేయః' ప్రేయోమార్గమును, 'వృణీతే' వరించునో వాడు, 'అర్థాత్' అర్థమునుండి-పురుషార్థము నుండి- ఉద్దేశ్యమునుండి, 'హీయతే' భ్రష్టుడగుచున్నాడు.

లోకములో మనుష్యుని సమ్ముఖమునందు రెండు లక్ష్యములున్నవి. ఒకటి శ్రేయస్సు (విద్య). రెండవది ప్రేయస్సు (అవిద్య) శ్రేయోమార్గ మవలంభించిన మానవునకు కళ్యాణముసమకూరును. ప్రేయోమార్గము ముందు ఆకర్షించును, రమణీయముగా నుండును. కాని చివరకు దుఃఖము కలిగించును. కావున మనుష్యుడు ఆరంభమున కష్టములనుభవించ వలసి వచ్చినను శ్రేయోమార్గమునే వరించవలయును. 30

"ప్రేయస్సుని ఆశించని ధీరుని వర్ణించుచున్నాడు."

31 శ్రేయశ్చ ప్రేయశ్చ మనుష్య మేతస్తౌ సంపరీత్య వివినక్తి ధీరః। శ్రేయో హి ధీరోఽభిప్రేయసో వృణీతే ప్రేయో మందో యోగక్షేమాద్ వృణీతే॥౧-౨-౨॥

పద వి॥ శ్రేయః, చ, ప్రేయః, చ, మనుష్యమ్, ఏతః, సంపరీత్య, వివినక్తి, ధీర
శ్రేయః, హి, ధీరః, అభిప్రేయసః, వృణీతే, ప్రేయః, మందః, యో
క్షేమాత్, వృణీతే॥ ౩౧

౩౧. 'శ్రేయః' శ్రేయోమార్గము, 'ప్రేయః' మనస్సునకు ప్రియముగా తోచే ప్రేయోమార్గము, 'చ' రెండును, 'మనుష్యమ్' మనుష్యుని, 'ఏతః' సమీపించును. కాని 'ధీరః' ధీరుడు, 'తౌ సంపరీత్య' ఆ రెంటిని పరిశీలించి, 'వివినక్తి' వివేకముతో వేరువేరుగ గ్రహించును. 'ధీరః' ధీరుడు, 'ప్రేయసః' ప్రేయోమార్గము-ప్రవృత్తి మార్గముకంటె, 'శ్రేయః హి' శ్రేయస్సునే, 'అభివృణీతే' వాంఛించును. 'మందః' మందబుద్ధివాడు, 'యోగక్షేమాత్' యోగక్షేమభావముచే-ధనోపార్జన రక్షణ భావములచే వశీభూతుడై, 'ప్రేయః' ప్రేయోమార్గమును, 'వృణీతే' వరించును.

శ్రేయము ప్రేయము రెండును మనుష్యుని ఎల్లప్పుడు వెన్నంటియే యుండును. అవివేకి అప్రాప్తమును పొందాలి - సంపాదించవలయును. ప్రాప్తించినదానిని రక్షించాలి అనే ఆలోచనలోపడి ప్రేయస్సును వరించును. కాని ధీరుడటులగాక ప్రేయమును వదలి హితకరమగు శ్రేయమునే చేపట్టును. ౩౧

"నచికేతుని మనోనియమనమును స్తుతించుచున్నాడు."

32. స త్వం ప్రియాన్ ప్రియరూపాంశ్చ కామానభిధ్యాయన్నచి
కేతోఽత్యస్రాక్షీః। నైతాం సృఙ్కాం విత్తమయీమవాప్తో
యస్యాం మజ్జన్తి బహవో మనుష్యాః ॥ 1. 2 3 ॥

౩౨. సః, త్వమ్, ప్రియాన్, ప్రియరూపాన్, చ, కామాన్, అభిధ్యాయన్, నచికేతః, అత్యస్రాక్షీః, న, ఏతాం, సృంకాం, విత్తమయీం, అవాప్తః, యస్యాం, మజ్జన్తి, బహవః, మనుష్యాః॥

౩౨. 'నచికేతః' నచికేతసా! 'సః త్వమ్' నేనెంత ప్రలోభింప జేసినను లొంగక శ్రేయోమార్గమును గ్రహించనున్న నీవు, 'ప్రియాన్' ప్రియమైన పుత్ర పౌత్రాదులను, 'ప్రియరూపాన్' ప్రియరూపములగు కళత్రాదులను, 'కామాన్' కామభోగములను, 'అభిధ్యాయన్' చక్కగా విచారించి-గమనించి, 'అత్యస్రాక్షీః' త్యజించితివి. 'యస్యాం' ఏ సంకెలలో, 'బహవః' చాలా

మంది 'మనుష్యాః' మానవులు, 'మజ్జన్తి' చిక్కుపడి మునకలు వేయుచు నున్నారై యుందురో అటువంటి, 'ఏతాం విత్తమయీం స్రుంకాం' విత్తమయమగు ఈసంకెలను, 'న అవాప్తః' పొందని వాడవైతివి. ఈబంధనములో చిక్కుపడక పోతివి.

నచికేతసా ! నీవు లోకులవంటి వాడవు కావు. లోకము భార్య-బిడ్డలు-ధనము మొ॥ కామములో మునిగి మునకలు వేయుచున్నది. కాని నీవు వాని నన్నిటిని బాగుగా ఆలోచించి-తృణప్రాయములుగ భావించి త్యజించితివి. వాని జోలికి పోకుంటివి. నీ మనోజయము పొగడదగినది. నీవు ఆత్మజ్ఞానము పొందుట కథ కోరివి. 3_౨

33. దూరమేతే విపరీతే విషూచీ అవిద్యా యా చ విద్యేతి జ్ఞాతా
విద్యాభీప్సినం నచికేతసం మన్యే న త్వా కామా బహవో।
లోలుపంత ॥ 1. 2. 4 ॥

33. దూరం, ఏతే, విపరీతే, విషూచీ, అవిద్యా, యా, చ, విద్యా ఇతి, జ్ఞాతా, విద్యాభీప్సినం, నచికేతసం, మన్యే, న, త్వా, కామాః, బహవః, లోలుపంత॥ పా॥ (1) (బహవో-లోలుపంత).

33. 'ఏతే' పైజెప్పిన శ్రేయః ప్రేయోమార్గములు రెండు, 'విషూచీ' విరుద్ధ ప్రయోజనములను-భావాలను సూచించునవియు, 'దూరం' పరస్పరము అత్యంత దూరమును, 'విపరీతే' పగలు రాత్రివలె పరస్పర విరుద్ధములును అయి యున్నవి. 'యా' ఏది, 'అవిద్యా' అవిద్య, 'చ' మరియు, 'విద్యా' ఏది విద్య 'ఇతి' అని, 'జ్ఞాతా' విద్వాంసులచే నిశ్చయింప బడినదో ఆ సర్వమును నీవు గ్రహించితివి. కావున, 'నచికేతసం' నిన్ను నచికేతసుని, 'విద్యాభీప్సినం' విద్యను అభిలషించు వానినిగా, 'మన్యే' భావించుచున్నాను. ఏలయన, 'త్వా' నిన్ను, 'బహవః కామాః' వివిధ కామవాసనలు, 'న లోలుపంత' లోబరచుకొన జాలక పోయినవి.

శ్రేయము ప్రేయము ఒకదానితో నొకటి కలియని విరుద్ధ విషయములు. ఒకదానికొకటి మిక్కిలి దూరము. ఒకటి విద్య రెండవది అవిద్య అని జ్ఞానులు నిరూపించిరి. నీవు అవిద్యకు సంబంధించిన ప్రలోభనముల నన్నిటిని పరిత్యజించితివి. నీవు విద్యానురాగివి. నిన్ను కామములెవ్వియు మోహపరచ జాలక పోయినవి.

అవిద్య యన మాయ యని కొందరి మతము. కాని యోగశాస్త్రమునందు "అనిత్యాశుచి దుఃఖానాత్మసు నిత్యశుచి సుఖాత్మ ఖ్యాతి రవిద్యా" యో.సూ. అనిత్యమును నిత్యమనియు, అశుచిని శుచియనియు; దుఃఖమును సుఖమనియు, అనాత్మను ఆత్మయనియు భావించు విపరీత జ్ఞానమే అవిద్యయని నిర్వచించబడినది. అశుభోదర్కమును ఆరంభమున మనోహరమును అగు ప్రేయోమార్గమే అవిద్య. విద్య శుభోదర్కమైనది. 33

"అవిద్య యందుండు పురుషుల గతిని వివరించుచున్నాడు."

**34. అవిద్యాయా మంతరే వర్తమానాః స్వయం ధీరాః పండితమ్మన్యమానాః। దంద్రమ్యమాణాః పరియన్తి మూఢా అంధే నైవ నీయమానా యథాంధాః ॥1. 2. 5॥**

34. అవిద్యాయామ్, అంతరే, వర్తమానాః, స్వయం, ధీరాః, పండితమ్మన్యమానాః, దంద్రమ్యమాణాః, పరియన్తి, మూఢాః, అంధేన, ఏవ, నీయమానాః, యథా, అంధాః ॥ 34 ॥

34. 'అవిద్యాయాం అంతరే' అవిద్యయందు-అంధకారములో, 'వర్తమానాః' స్థితులై, 'స్వయం' తమంతట తాము, 'ధీరాః' శాస్త్రవిచార శీలురమని, 'పండిత మ్మన్యమానాః' తామే పండితులమని భావించువారు, 'మూఢాః' మూఢులై, 'దంద్రమ్య మాణాః' చుట్టుదారిలోపడి తిరుగుచు ఉందురు. 'యథా' ఎటులనగా, 'అంధేన ఏవ' గ్రుడ్డివానిచేతనే, 'నీయమానాః' తీసుకొనిపోబడు, 'అంధాః' గ్రుడ్డివారు, 'పరియంతి' ఎటుల పరిభ్రమించుదురో.

అవిద్యలో మునిగి యుండి అహమ్మన్యులై తామే పండితులమని భావించి విఱ్ఱవీగు మూర్ఖులు గ్రుడ్డివాని నూతగొన్న గ్రుడ్డివానివలె ఎప్పుడును భ్రమలోనే పడి తిరుగుచుందురు. వారికి మార్గము లభించదు. అవిద్య ఎన్నటికి ముక్తి నివ్వనేరదు. అవిద్యలో నున్నవాడు-అంధకారములో మునిగియుండువాడు ఇతరులకు మార్గదర్శి కాజాలడు. 34

"ఇటువంటి పురుషులకు లభించు ఫలములను తెలియజెప్పుచున్నాడు."

**35. న సాంపరాయః ప్రతిభాతి బాలం ప్రమాద్యంతం విత్తమోహేన మూఢమ్। అయం లోకో నాస్తి పర ఇతి మానీ పునః పునర్వశ మాపద్యతే మే ॥ 1. 2. 6 ॥**

౩౫. న, సాంపరాయః, ప్రతిభాతి, బాలం, ప్రమాద్యంతం, విత్త మోహేన, మూఢమ్, అయం, లోకః, న, అస్తి, పరః, ఇతి, మానీ, పునః,పునః, వశమ్, ఆపద్యతే, మే ॥ ౩౫ ॥

౩౫. 'విత్తమోహేన' విత్తాదుల మోహముచే, 'మూఢమ్' మూఢుడును 'ప్రమాదమ్' మదమెక్కి పొరపాటు లొనర్చుచున్నవాడును అగు, 'బాలం' బాలునితో సమానమైన అవివేకికి, 'సాంపరాయః' సర్వశ్రేష్ఠ విషయమగు మోక్షము-పరలోకవిచారణ-పరమార్థ సాధనమును అగు బ్రహ్మచర్యము, ఆస్తికత్వము, యమనియమాదులు; 'న ప్రతిభాతి' మంచిదిగా తోచదు. 'అయమ్-ఈ, లోకః' కనబడుచున్న కాంతాకనకాన్న పానాధికారాది లోకమే లోకమనియు, 'పరః' అన్యలోకము-జన్మమెత్తినియు, 'నాస్తి' లేదనియు, 'ఇతి మానీ' తలచువాడు, 'మే' నాయొక్క, 'వశే' వశమునందు, 'పునః పునః' మాటి మాటికి, 'ఆపద్యతే' చిక్కుకొనుచున్నాడు.

ధనాదుల మోహముచే మదమెక్కి వివేకహీనులుగ ప్రవర్తించు వారికి పరలోకము గుర్తుకురాదు. వారి సంసారమునే అనంతసుఖముల కొటపట్టని భావించి మోక్షము పొందజాలక పోవుటచే మాటిమాటికి జనన మరణములు పొందుచుందురు. అతను పాపములాచరించుటకు వెనుకంజ వేయడు. కావున జనన మరణములలోనే పడి పరమేశ్వరుని దండవిధానమునకు గురి యగుచుండును. ప్రేయములోనే సుఖమున్నదని భావించి చివరకు దుఃఖభాగులైన వారెందరో యున్నారు. శ్రేయమును సర్వశ్రేష్ఠముగ తలచినప్పుడే ప్రేయము ప్రయోజనకారి కాగలదు. అయం లోకఃనాస్తి-జగన్మిథ్య, పరః ఇతి-బ్రహ్మసత్యము అని, మానీ-తలచువాఁ అనియు అర్థాంతర మొనర్చవచ్చును. ౩౫

"నచికేతుడడిగిన దానిని చెప్పుచున్నాడు."

36. శ్రవణాయాపి బహుభిర్యో నలభ్యః శృణ్వన్తోఽపి బహవోయ
నవిద్యుః ।ఆశ్చర్యోఽస్య వక్తా (1) కుశలోఽస్య లబ్ధాఽఽశ్చర్
జ్ఞాతా కుశలాను శిష్టః ॥1. 2· 7॥

౩౬. శ్రవణాయ, అపి, బహుభిః, యః, న, లభ్యః, శృణ్వంతః, అ బహవః, యం, న, విద్యుః, ఆశ్చర్యః, అస్య, వక్తాః, కుశలః, అస్య, లబ్ధా, ఆశ్చర్యః, జ్ఞాతా, కుశలానుశిష్టః ॥ ౩౬ ॥ (పా॥ (1) ఆశ్చర్యో వక్తా)

౩౬. 'బహుభిః' చాలామందికి, 'యః' ఏపరమాత్మ-ఆత్మజ్ఞానము, 'శ్రవణాయ అపి' వినుటకు కూడ, 'న లభ్యః' లభ్యము కాదో, 'శృణ్వంతః' వి

న్నవారయ్యును, 'బహవః' అనేకమంది, 'యమ్' ఎవనిని, 'న, విద్యుః' ఎరుగరో, 'అస్య' అటువంటి ఈ ఆత్మనుగురించి, 'వక్తా' బోధించువాడు, 'ఆశ్చర్యః' నూటికి కోటికి ఒక్కడుగా, అద్భుత స్వరూపవంతుడుగా నుండును. 'అస్య' ఆ పరమేశుని,'లబ్ధా' పొందినవాడు, 'కుశలః' ప్రవీణుడగును, 'కుశలానుశిష్టః' కుశలునిచే శిక్షగరపబడిన, 'జ్ఞాతా' జ్ఞానియు, 'ఆశ్చర్యః' ఎవడో ఒకడుండును, కాని అందరు కాజాలరు.

కొందరు సాంసారిక కార్యములందు నిమగ్నులై యాధ్యాత్మికోపదేశములు వినుటకే వెళ్లజాలరు. శమదమాది షట్కసంపత్తి లేనివారగుటచే ననేకులు బ్రహ్మవిద్యకు అధికారులును గారు. అధికారులైనవారు కూడా వినియు తత్త్వమును గ్రహించజాలరు. ఆధ్యాత్మ విద్యను బోధించువారు అరుదు. ఎరుగవలెనన్నను ఎక్కువమంది గ్రహించ జాలరు. 36

"బ్రహ్మవిద్య యెరుగనివాని యుపదేశము నిష్ఫలమని నిర్దేశించుచున్నాడు."

37. న నరేణావరేణ ప్రోక్త ఏష సువిజ్ఞేయో బహుధా చిన్త్యమానః ।
అనన్యప్రోక్తే గతిరత్ర నాస్త్యణీయాన్ హ్యతర్క్య మణుప్రమాణాత్ ॥ 1. 2. 8॥

38. న, నరేణ, అవరేణ, ప్రోక్తః, ఏషః, సువిజ్ఞేయః, బహుధా, చిన్త్యమానః, అనన్యప్రోక్తే, గతిః, అత్ర, న, అస్తి, అణీయాన్, హి, అతర్క్యం అణుప్రమాణాత్ ॥

38. 'అవరేణ' వర (శ్రేష్ఠ) ము కానటువంటి, పరమార్థి కానటువంటి సాధారణమైన, 'నరేణ' మనుష్యునిద్వారా, 'ప్రోక్తః' ఉపదేశింప బడినదై, 'బహుధా' అనేకసారులు, అన్నివిధముల, 'చింత్యమానః' నిధి ధ్యాసన మొనర్చబడి నప్పటికి, 'ఏషః' ఈఆత్మ, 'సువిజ్ఞేయః' తేలికగా తెలుసుకొనదగినది, 'న' కాజాలదు. 'అత్ర' ఈవిషయములో, 'అనన్య ప్రోక్తే' అల్పదర్శిమైన సామాన్యవ్యక్తి ఉపదేశించినను, 'గతిః' జ్ఞానము, 'నాస్తి' ఉండదు-కలుగదు. 'అణుప్రమాణాత్' అణుప్రమాణము కంటెను, 'అణీయాన్' అతిసూక్ష్మమైనదగుటచే, 'హి' నిశ్చయముగ, 'అతర్క్యమ్' తర్కించ వీలుకానిది.

(అనన్యప్రోక్తే అత్ర-ఈశ్వరునికి అనన్య భక్తుడగు ఆచార్య పురుషుడు ఈవిషయమునందుపదేశించుచో, గతిః- చంచలత్వము-సందేహము, నాస్తి-ఉండ

దని శ్లోకపు అర్థము వ్రా[illegible]. ఈ మంత్రమునందు పేర్కొనబడిన ‘అవరేణ నరేణ’ అవరుడే ‘అనన్యుడు’ అవరునకు అన్యుడు కానివాడు-అతనే ఆ అవరుడే అని మరొకరి యర్థము. అ + అన్య + ప్రోక్తే అని విడదీసి ఇతరజ్ఞానిచే ఉపదేశించబడక పోవుచో ఏమనుష్యునకు నిందు గతి-జ్ఞానము-ప్రవేశము కలుగదని కొందరి ప్రతిపత్తి.)

బ్రహ్మవేత్త కానివాడు ప్రేయోమార్గానుయాయి యగుటచే నెంత విచారించినను బ్రహ్మను పొందజాలడు. బ్రహ్మ సూక్ష్మాతిసూక్ష్ముడును, తర్కింపవీలుకానివాడును అగుటచే నీవిషయమున సామాన్యుల యుపదేశము నిరుపయోగము. ౩౭

“ ఆత్మ తత్వము తర్కమున కగమ్యమని వినిపించుచున్నాడు. ”

38. నైషా తర్కేణ మతిరాపనేయా ప్రోక్తాఽన్యేనైవ సుజ్ఞానాయ
ప్రేష్ఠ। యాం త్వమాపః సత్యధృతి ర్బతాసి త్వాదృఙ్నో భూయా
న్నచికేతః ప్రష్టా॥ 1. 2. 9 ॥

౩౮. న, ఏషా, తర్కేణ, మతిః, ఆపనేయా, ప్రోక్తా, అన్యేన, ఏవ, సుజ్ఞానాయ, ప్రేష్ఠ, యాం, త్వమ్, ఆపః, సత్యధృతిః, బత, అసి, త్వాదృక్, నో, భూయాత్, నచికేతః ॥౩౮॥

౩౮. ‘నచికేతః’ నచికేతసా ! ‘సత్యధృతిః’ సత్యధృతివై, ‘త్వమ్’ నీవు, ‘యామ్’ ఏమతిని, ‘ఆపః’ పొంది యుంటివో, ‘ఏషా మతిః’ ఆయీ మతి-మంతవ్యము-బుద్ధి. ‘తర్కేణ’ తర్క వితర్కములచే, ‘న ఆపనేయా’ పొందతగినది కాదు, (పాఠాంతరము :—న అపనీయా-(బుద్ధి) చెడగొట్టుటకు తగినది కాదు.) ‘ప్రేష్ఠ’ అత్యంత ప్రియమైన శిష్యా ! ‘అన్యేన ఏవ’ ఇతర వేదవేత్తయగు ఆత్మవిదుని ద్వారా, ‘ప్రోక్తా’ ప్రవచింపబడిన మతి, ‘సుజ్ఞానాయ’ ఆత్మజ్ఞానార్థ ముపయోగకరమైనదగును. ‘బత’ (ప్రేమాధిక్యమును సూచించు నవ్యయము.) శిష్యా ! ముద్దుగుఱ్ఱా ! ‘నః’ నాకు, ‘త్వాదృక్ ప్రష్టా’ నీబోటి ప్రశ్నకర్త, ‘భూయాత్’ కలుగునటుల పరమాత్మ యనుగ్రహించుగాత !

నః శబ్దమును ‘నో’ అను అవ్యయముగా భావించినచో నీబోటి ప్రశ్నకర్త ఉండబోజాలడను భావమువచ్చును. న ఆ + అపనేయా అని విభజించి నేనొ

సగిన 'ఏషామతిః' ఈబుద్ధి, తర్కముతో న + ఆ + అపనేయా-వదలిపెట్టతగినది కాదు అనియు అర్థమొనర్చ వచ్చును.

యముడు నచికేతసునితో నిట్లనెను. ఏమి జెప్పను ? బ్రహ్మ విషయపు బుద్ధి తర్కముతో తెలుసుకో దగినదికాదు. వేదవేత్తయగు ఆచార్యుని ఉపదేశము వలననే లభించగలదు. దీనిని అడుగుటకు నీయంతటి ధైర్యముగల జిజ్ఞాసువు మరొకడు లేడు. ౩౮

---

"నచికేతసుని వైరాగ్యము తన వైరాగ్యముకంటె మిన్నయని చెప్పుచున్నాడు"

**39.** జానామ్యహం శేవధి రిత్య నిత్యం న హ్యధ్రువైః ప్రాప్యతే హి ధ్రువం తత్। తతో మయా (1) నాచికేతశ్చితోఽగ్ని రనిత్యైర్ద్రవ్యైః ప్రాప్తవానస్మి నిత్యమ్ ॥ 1. 2. 10॥

౩౯. జానామి, అహమ్, శేవధిః, ఇతి, అనిత్యం, న, హి, అధ్రువైః, ప్రాప్యతే, హి, ధ్రువం, తత్, తతః, మయా, నాచికేతః, చితః, అగ్నిః అనిత్యైః ద్రవ్యైః ప్రాప్తివాన్, అస్మి, నిత్యమ్ ॥౩౯॥ (ప్రా॥(1) నచికేతశ్చితో)

౩౯. (శేవధిః) ధనైశ్వర్యములు-కర్మఫల జన్యనిధులు, (అనిత్యమ్) అనిత్యములు, (ఇతి) అని, (అహం జానామి) నేనెరుగు చున్నాను. (అధ్రువైః) ధ్రువములుకాని ద్రవ్యధనాదులచే, (హి) నిశ్చయముగ, (తత్ ధ్రువమ్) ధ్రువమైన ఆ నిశ్చలపదము-బ్రహ్మ, (నహి ప్రాప్యతే) పొందబడజాలదు. (తతః) అప్పటికిని, (మయా) నాచే, (నాచికేతః అగ్నిః) నచికేతసునికి సంబంధించిన అగ్నియజ్ఞకార్యము, (చితః) నిష్కామ భావముతో నిరంతరము చయనమొనర్చబడినది. దానివలన, (అనిత్యైః ద్రవ్యైః) అనిత్యములగు శరీరేంద్రియ ఘృతాదిద్రవ్యముల ద్వారా, (నిత్యమ్) నిత్యవస్తువును, (ప్రాప్తవాన్) పొందినవాడనై, (అస్మి) ఉన్నాను.

సాకారములగు నింద్రియముల ద్వారా చేయబడు కర్మలు అనంతములు కాజాలవు. వాని ఫలితములును సీమాబద్ధములుగనే ఉండును. అయినను యమాచార్యుడు, నచికేతసునికి బోధించిన అగ్నివిధానమును చయనమొనర్చి నిత్యమగు బ్రహ్మను పొందినానని చెప్పుటచే నచికేతసు డడిగిన రెండవ వరమునకే సమానమైన దగుచున్నది. నచికేతసుడు సాంసారిక భోగములన్నిటిని త్యజించి మూడవ వరము గోరి ఇంకొక యడుగు ముందుకు వేసినాడు.

నచికేతసుడు సాంసారిక పదార్థములను లెక్కగొన లేదు. యముడు కామ్యయజ్ఞము లాచరించి ఆచార్యపదవిని పొందెను. సకామయజ్ఞ మనిత్య ఫల మునిచ్చును. అదియే నిష్కామమగుచో భగవత్ప్రాప్తి సాధనములలో నొకటగును. ధనాదులవలన పరమాత్మ లభించదు. నిష్కామ భావముతో పరోపకారార్థమై యాగాదులందు ధనాదుల నుపయోగించుచో పరేశప్రాప్తి లభించగలదు. ౩౯

"యముడు నచికేతసుని పొగడు చున్నాడు."

40. కామస్యాప్తిం జగతః ప్రతిష్ఠాం క్రతోరనన్త్య మభయస్యపారమ్।
స్తోమ (1) మహదురుగాయం ప్రతిష్ఠాం దృష్ట్వా ధృత్యా ధీరో
నచికేతోఽత్యస్రాక్షీః ॥ 1. 2. 11 ॥

౪౦. కామస్య, ఆప్తిం, జగతః, ప్రతిష్ఠాం, క్రతోః, అనన్త్యం, అభయస్య పారమ్, స్తోమమహత్, ఉరుగాయమ్, ప్రతిష్ఠాం, దృష్ట్వా, ధృత్యా, ధీరః, నచికేతః, అత్యస్రాక్షీః ॥౪౦॥ (ప్రా (1) స్తోమం మహదు)

౪౦. (నచికేతః) నచికేతసా! (ధీరః) ధీరుడైన నీవు, (కామస్య జగతః) కామమయమైన జగత్తుయొక్క, (ప్రతిష్ఠాం) స్థితిగతులను, (ఆప్తిమ్) పొందుట, (అభయస్య) నిర్భయముయొక్క, (పారమ్-అంతును) అవధిని, (క్రతోః) రాజసూయాది క్రతువుల యొక్క, (అనంత్యమ్) అంతులేనిదగు, (స్తోమమహత్) స్తోత్రనీయమగు మహిమను, (ఉరుగాయమ్ ప్రతిష్ఠామ్) మిక్కిలి కీర్తించబడదగు ప్రతిష్ఠను, వీనినన్నిటిని, (ధృత్యా) ధృతితో, (దృష్ట్వా) మంచిచెడులను గమనించి, (అత్యస్రాక్షీః) త్యాజ్యములని- పరిణామ దుఃఖములని భావించి త్యజించితివి.

(కామస్య ఆప్తిం; జగతః ప్రతిష్ఠామ్; అభయస్యక్రతోః అనన్త్యం పారమ్; స్తోమం మహత్ ఉరుగాయం ప్రతిష్ఠాం; అనియు అన్వయము చేయ వచ్చును.)

ధీరుడైన నచికేతసుడు లౌకిక కామములను-ప్రతిష్ఠా మర్యాదలను బాగుగా పరిశీలించి వాని తథ్యమును గ్రహించి శాశ్వత సుఖశాంతులనే అభిలషించిన, వాడై క్షణిక సుఖకరములగు నిహలోక భోగ్యపదార్థములను వదలి శాశ్వతానంద ప్రదమగు పరమాత్మ జ్ఞానమునే వరించెను. ౪౦

"నచికేతసు డడిగిన ఆత్మతత్వమును బోధించసాగెను."

**41.** తం దుర్దర్శం గూఢ మను ప్రవిష్టం గుహాహితం గహ్వరేష్ఠం పురాణమ్ । అధ్యాత్మ యోగాధి గమేన దేవం మత్వా ధీరో హర్ష శోకౌ జహాతి॥ 1. 2.12 ॥

౪౧. తం, దుర్దర్శం, గూఢం, అనుప్రవిష్టం, గుహహితం, గహ్వరేష్ఠం, పురాణమ్, అధ్యాత్మ యోగాధిగమేన, దేవం, మత్వా, ధీరః, హర్షశోకౌ, జహాతి॥౪౧॥

౪౧. (ధీరః) ధీరుడు, (అధ్యాత్మ యోగాధిగమేన) అధ్యాత్మ పరమాత్మ విషయక యోగప్రాప్తిచే, (తమ్ దుర్దర్శమ్) కష్టతరముగ తెలుసుకొనదగినవానిని: (గూఢమ్) ఇంద్రియముల కందక గుప్తముగా నుండువానిని, (అనుప్రవిష్టమ్) అంతఃకరణమందు-జీవాత్మయందు వ్యాప్తమై యున్నవానిని. (గుహాహితమ్) బుద్ధిలోస్థితమై యున్నవానిని, (గహ్వరేష్టమ్) అతిగహనమగు గహ్వరమందు స్థితమైయున్నవానిని, (పురాణం) అతి సనాతనుడైన వానిని, (దేవం) దేవుని-ప్రకాశస్వరూపుని, (మత్వా) గ్రహించి- ఎఱిగి, (హర్ష శోకౌ) హర్ష శోకములను, (జహాతి) త్యజించు చున్నాడు.

ఆత్మ పరమాత్మలు రెండును కష్టముగ దెలుసుకొన దగినవి. సనాతనములైనవి. ఆధ్యాత్మిక విషయముచేతనే గ్రహించదగినవి. వానిని దెలుసుకొనియే ధీరుడు హర్ష శోకములను వదలగలడు. వానిని తెలుసుకొననిదే శాంతి లభించదు. దుఃఖశోకములు వీడవు.

పై విశేషణములతో కూడిన పురుషుని ధీరః, అధ్యాత్మ యోగాధిగమేన, మత్వా, హర్ష శోకౌ, జహాతి అనియు అన్వయించు కొనవచ్చును. ౪౧

"యముడద్దానినే సరళముగా బోధించు చున్నాడు."

**42.** ఏతచ్ఛ్రుత్వా సంపరిగృహ్య మర్త్యః ప్రవృహ్య ధర్మ్య మణుమేత మాప్య । స మోదతే మోదనీయగ్ం హిలబ్ధ్వా వివృతగ్ం సద్మ నచికేతసం మన్యే ॥ 1. 2. 13 ॥

౪౨. ఏతత్, శ్రుత్వా, సంపరిగృహ్య, మర్త్యః, ప్రవృహ్య, ధర్మ్యం, అణుం, ఏతం, ఆప్య, స, మోదతే, మోదనీయం, హి, లబ్ధ్వా, వివృతం, సద్మ, నచికేతసం, మన్యే ॥౪౨॥

ర.అ. (మర్త్యః) మనుష్యుడు, (ఏతత్) దీనిని (చెప్పబోయేదానిని) (శ్రుత్వా) విని, (సంపరిగృహ్య) బాగుగా గ్రహించి, (ధర్మ్యమ్) ధర్మమునకు భిన్నముగాక పోవుటయే గాక ధర్మముచే గ్రహించనగు పరమాత్మను, (ప్రవృహ్య) ఆత్మ యందనుభవమొనర్చుకొని - నిధిధ్యాసన మొనర్చి, (ఏతం అణుం) ఈసూక్ష్మమగు ఆత్మను, (ఆప్య) పొంది, మరియు (మోదనీయమ్) ఆజ్ఞానుసారముగా ప్రవర్తించి ప్రసన్న మొనర్చ దగినవాడును, ప్రసన్న స్వరూపుడును అగు పరమాత్మను, (లబ్ధ్వా) పొంది, (హి) నిశ్చయముగా, (సః మోదతే) అతను ప్రమోదించుచున్నాడు. (నచికేతసం) నచికేతసుని, (వివృతమ్) బ్రహ్మజ్ఞానమునకై తెఱవబడిన-విశాలమైన (సద్మ) ఇల్లు-పాత్రముగ; (మన్యే) భావించుచున్నాను.

(మర్త్యః, ఏతత్, శ్రుత్వా, సంపరిగృహ్య, ప్రవృహ్య, ఏతం, ధర్మ్యం, అణుం, ఆప్య, మోదనీయం, లబ్ధ్వా, హి, సః, మోదతే, అనియు అన్వయించ వచ్చును.)

ఆత్మతత్త్వమును తెలుసుకొనుటకు నచికేతసుడు యోగ్యుడని భావించి తాను చెప్పబోవు బ్రహ్మజ్ఞానము సావధానముగ విని ఆనందము పొందవలసినదని యముడు సూచించెను. ఆత్మ పరమాత్మల రెంటిని తెలిసికొన్నప్పుడే ఆనందము పొందగలడు. ఇందు "ఆత్మ"కు అణుశబ్దముపయోగించబడినది. దాని సూక్ష్మత్వము బోధించుటకు అణువని యనెను. అణువన సూక్ష్మాతిసూక్ష్మమై మరల ఖండింపబడకుండునదని మహర్షి దయానందుల మంతవ్యము. కారణరూపమగు ప్రకృతియు అణురూపములో నుండుననియు, ఆ కారణరూప ప్రకృతియే నిత్యమనియు సిద్ధాంతము. ప్రకృతి కార్యరూపమును పొందుచుండును. ఆత్మమాత్రము ఎన్నడు కార్యరూపము వహించదు. సదా కారణరూపమగు అణువుగానే ఉండునని ఊహించవలయును. ప్రకృతియొక్క అణువు జడము, ఆత్మరూపాణువు చేతనము, ఇదియే ఆ రెంటికి భేదము-వైధర్మ్యము. ర.అ.

"నచికేతసుడు ధర్మాధర్మముల కతీతుడగు పరమాత్ముని గుఱించి మఱల ప్రశ్నించుచున్నాడు."

3. అన్యత్ర ధర్మాదన్యత్రాధర్మాదన్యత్రాస్మాత్కృతాకృతాత్ ।
అన్యత్ర భూతాచ్చ భవ్యాచ్చ యత్తత్పశ్యసి తద్వద ॥ 1. 2.14॥

౪౩. అన్యత్ర, ధర్మాత్, అన్యత్ర, అధర్మాత్, అన్యత్ర, అస్మాత్, కృతా కృతాత్, అన్యత్ర, భూతాత్, చ, భవ్యాత్, చ, యత్, పశ్యసి, తత్, వద ॥౪౩॥

౪౩. నచికేతసుని వాక్యము:- ఓ గురువర్యా! (ధర్మాత్) ధర్మము కంటె, (అన్యత్ర) భిన్నమైనదియు, (అధర్మాత్) ధర్మేతరము కంటెను, (అన్యత్ర) భిన్నమును, (అస్మాత్ కృతాకృతాత్) కార్య కారణరూపములో నున్న ఈ ప్రకృతికంటెను, (అన్యత్ర) భిన్నమైనదియు, (భూతాత్) భూతకాలము, (భవ్యాత్) భవిష్యత్కాలము, (చ) మఱియు వర్తమానకాలము అను వ్యవహారములకంటెను, (అన్యత్ర) భిన్నమైనదియు అని, (యత్) దేనినైతే, (పశ్యసి) చూచుచున్నావో, (తత్) ఆవస్తువును, (వద) చెప్పుము.

ఓ గురువర్యా! ధర్మమునకు, అధర్మమునకు, కార్యకారణములకు భిన్నమై-అతీతమై, కాలత్రయాబాధితమై యున్నదానిని నీ వెరుగుదువు. కావున నాకుపదేశింపుము. అని నచికేతసుడు యమాచార్యుని మరొక పర్యాయము ప్రార్థించెను. ౪౩

"ప్రార్థితుడైన యముడు పరమార్థ వస్తువగు 'ఓం' ను గురించి సంగ్రహముగ ప్రవచించుచున్నాడు."

44. సర్వేవేదా యత్పదమామనన్తి తపాగ్ంసి సర్వాణి చ యద్
వదంతి।యదిచ్ఛంతో బ్రహ్మచర్యంచరంతి తత్తేపదం సంగ్రహేణ
బ్రవీ మ్యోమిత్యేతత్ ॥ 1. 2. 15 ॥

౪౪. సర్వే, వేదాః, యత్పదమ్, ఆమనన్తి, తపాంసి, సర్వాణి, చ, యత్, వదన్తి, యత్, ఇచ్ఛన్తః, బ్రహ్మచర్యం, చరన్తి, తత్, తే, పదం, సంగ్రహేణ, బ్రవీమి, ఓమ్, ఇతి, ఏతత్ ॥౪౪॥

౪౪. యముని ప్రత్యుత్తరము :- (ఓమ్ ఇతి) ఓమ్ అను, (యత్ పదమ్) ఏశబ్దమును-ఏప్రాపణీయ పదమును, (సర్వే వేదాః) సమస్త వేదములు, (ఆమనంతి) మనన (కథన) మొనర్చుచున్నవో; (సర్వాణి తపాంసి చ) అన్నివిధముల తపములు కూడ, (యత్) ఏబ్రహ్మ పదప్రాప్తి విషయమున, (వదంతి) పలుకుచున్నవో, (యత్) దేనిని, (ఇచ్ఛంతః) పొందగోరుచు ముముక్షువులు, (బ్రహ్మచర్యం చరంతి) బ్రహ్మచర్య వ్రతాన్ని అనుష్ఠించుచున్నారో, (తత్ ఏ తత్ పదమ్) ఆవాచ్య

వాచక రూపమగు ఒకేపదమును "ఓమ్ ఇతి", (తే) నీకు, (సంగ్రహేణ) సంక్షేపముగ, (బ్రవీమి) చెప్పుచున్నాను.

వేదములన్నియు ఏపదమును ఉద్ఘోషించుచున్నవో, సమస్తతపము ఎవరి ప్రాప్తికై ఆచరింప బడుచున్నవో; బ్రహ్మచర్యవ్రత మెద్దాని నభిలషించి యనుష్ఠింప బడుచున్నదో, ఆపదము 'ఓం' అని సంగ్రహముగ ఉపదేశించుచున్నాను.

"ఓంకారము సర్వశ్రేష్ఠమని రెండు మంత్రములలో నుపదేశించుచున్నాడు."

45· ఏతద్ధ్యేవాక్షరం బ్రహ్మ (1) ఏ తద్ధ్యేవాక్షరం పరమ్।
ఏతద్ధ్యేవాక్షరం జ్ఞాత్వా యోయదిచ్ఛతి తస్య తత్ ॥ 1. 2. 16 ॥

౪౫. ఏతత్, హి, ఏవ, అక్షరం, బ్రహ్మ, ఏతత్, హి, ఏవ, అక్షరమ్, పరమ్, ఏతత్, హి, ఏవ, అక్షరం, జ్ఞాత్వా, యః, యత్, ఇచ్ఛతి, తస్య, తత్, ॥౪౫॥ (పా॥ (1) హ్యేత దేవాక్షరం, లేక ఏతదేవాక్షరం)

౪౫. 'ఏతత్ హి ఏవ' నిశ్చయముగ ఓంకారమే, 'అక్షరమ్' క్షరము కానటువంటిదియు, అవినాశియు నగు అక్షరమును, 'బ్రహ్మ' బ్రహ్మయును అయి యున్నది. 'ఏతత్ హి ఏవ అక్షరమ్' ఈ ఓంకారమే, 'పరమ్' సర్వోత్తమమైనది. 'ఏతత్ హి ఏవ అక్షరమ్' ఈ అక్షరమునే, 'జ్ఞాత్వా' తెలుసుకొని, 'యః' ఎవడు, 'యత్' దేనిని, 'ఇచ్ఛతి' కోరునో, 'తత్' అది, 'తస్య' అతనిది యగుచున్నది. అతనికది సిద్ధించును..

ఓంకార మనునది అవినాశమైన పరబ్రహ్మము. ఓంకారమును సర్వశ్రేష్ఠమైనదిగా భావించి యుపాసించు నుపాసకుడు కోరు కామములన్నియు సిద్ధించును.

మాయావాదు లీమంత్రార్థమునందు పరశబ్దమునకు తోడుగా నపరశబ్దమును అరువు తీసుకవచ్చి పరమనగా నిర్గుణ బ్రహ్మయనియు, అపరమనగా హిరణ్యగర్భాత్మకమగు సగుణ బ్రహ్మయనియు విచిత్రముగ వ్యాఖ్యానింతురు. వారి వ్యాఖ్యలకు మూలముగాని ఇతర ప్రమాణములు గాని మృగ్యము.

ఓం వాచకము, బ్రహ్మవాచ్యము, శబ్దార్థ సంబంధమువలన గలుగు జ్ఞానము కూడ ఓమ్. శబ్ద-అర్థ-జ్ఞానములకు సంబంధించి ఓం ఒకేరూపముగ నున్నది.

ఈ మాటిని అర్థమే శబ్దమని, శబ్దమునే అర్థమని, ఆ రెంటినే జ్ఞానమని యేకా కారముగ చింతనమొనర్చుట ఇతరేతరాధ్యాస మనబడును. ఇందు 'హి' 'ఏవ' అను రెండు నిశ్చయార్థ కావ్యయ లుచ్చరించబడినవి. దీనివలన ఓం కంటె భిన్న మయిన బ్రహ్మ లేదని రూఢిపరచబడినది. ౪౫

"ఓంకారమే సర్వశ్రేష్ఠమైన ఆలంబనమని నుడువుచున్నాడు."

46. ఏతదాలంబనగ్ం శ్రేష్ఠ మేతదాలంబనం పరమ్ ।
ఏతదాలంబనం జ్ఞాత్వా బ్రహ్మలోకే మహీయతే ॥ 1. 2. 17 ॥

౪౬. ఏతత్, ఆలంబనం, శ్రేష్ఠం, ఏతత్, ఆలంబనం, పరమ్, ఏతత్, ఆలంబనం, జ్ఞాత్వా, బ్రహ్మలోకే, మహీయతే ॥౪౬॥

౪౬. 'ఏతత్' ఇది (ఈ ఉపాసన). 'ఆలంబనమ్' ఊత (సాధనము) 'శ్రేష్ఠమ్' శ్రేష్ఠమయినది- మిక్కిలి ప్రశస్తమయినది. 'ఏతత్ ఆలంబనమ్' ఈ ఆలంబనమే, 'పరమ్' పరమార్థ సుఖమును సాధించుటకు అన్నిటికంటె పరమశ్రేష్ఠ మయినది. 'ఏతత్ ఆలంబనమ్' ఈ సాధనమునే, 'జ్ఞాత్వా' తెలుసుకొని, 'బ్రహ్మలోకే' బ్రాహ్మణులమధ్య-జ్ఞానులగు విద్వాంసుల లోకములో-జ్ఞేయమగు బ్రహ్మ మధ్య, 'మహీయతే' పూజింపబడుచున్నాడు. మహిమను పొందుచున్నాడు. శాంతి సుఖముల పొందుచున్నాడు.

కర్మజ్ఞానోపాసనల యందనేక సాధనములున్నను, ఓం నామముద్వారా ఆధ్యాత్మ చింతనమొనర్చుటయే సర్వోత్తమ మనియు అటువంటివానికి సర్వార్థ సిద్ధి లభించుననియు భావార్థము. ఓంకారమే ఏక మాత్రాలంబనముగా వర్ణించ బడినప్పుడు ప్రతీకోపాసనకు అవకాశ మెక్కడిది? విగ్రహారాధనకు విలువ యేమున్నది? ౪౬

"ఆత్మకు జన్మ మరణాదులు లేవని బోధించుచున్నాడు."

7. నజాయతే మ్రియతే వా విపశ్చిన్నాయం కుతశ్చిన్న బభూవ
కశ్చిత్। అజో నిత్యః శాశ్వతోఽయం పురాణో న హన్యతే
హన్యమానే శరీరే॥ 1. 2. 18 ॥

౧౮. న, జాయతే, మ్రియతే, వా, విపశ్చిత్, న, అయం, కుతశ్చిత్, న, బభూవ, కశ్చిత్, అజః, నిత్యః, శాశ్వతః, అయం, పురాణః, న హన్యతే, హన్యమానే, శరీరే ॥౧౮॥

౧౮. 'అయమ్' ఇది, 'విపశ్చిత్' జ్ఞాన (చేత) న స్వరూపమగు ఆత్మ (జీవాత్మ పరమాత్మలలో నేదైనను) 'న జాయతే' జన్మించునదికాదు, 'వా' లేక, 'న మ్రియతే' మరణించునదియు కాదు. 'కుతశ్చిత్' ఏ ఉపాదాన కారణము నుండియు, 'న బభూవ' ఉత్పన్నము కాలేదు. 'కశ్చిత్' కార్యరూపములోనున్న మరియొద్దియు దీనినుండి. 'న బభూవ' పుట్టి యుండలేదు. 'అయం' లేక 'అజః' జన్మ (ఎత్తు) నిది, 'నిత్యః' నిర్వికారము, నిత్యము. 'శాశ్వతః' అనాది, సనాతనము, 'పురాణః' ప్రాచీన కాలములో గూడ క్రొత్తదై ఏకరసముగ నుండినది. 'శరీరే' శరీరము, 'హన్యమానే' నాశనముసర్చబడినప్పటికి, 'నహన్యతే' నష్టము కానుండును. నశించదు.

నచికేతసుడు మరణించిన పిమ్మట ఏమయినా ఉండునా ఉండదా యని ప్రశ్నద్వారా మూడవ వరమును గోరియుండెను. ఆందాత్మ పరమాత్మలు రెండును అనుబంధించియున్నవి. అటులనే యమాచార్యుడు మూడు మంత్రములచే బ్రహ్మ స్వరూపమును వర్ణించెను. పిదపను ఈ రెండు మంత్రములచే ఆత్మ పరమాత్మల రెంటి స్వరూపమును బోధించుచున్నాడు.

విపశ్చిత్ అనుశబ్దముచే జ్ఞానస్వరూపులగు నిరువురు గ్రహించబడుదురు. శరీరము పుట్టినను గిట్టినను దానితో నిరువురకేమియు సంబంధము లేదు. ఈ రెండు ఏ యుపాదాన కారణము నుండియు జన్మించినవి కావు. జీవాత్మను ఉపాదాన కారణముగ జేసుకొని పుత్రాదులు పుట్టియుండలేదు. పరమాత్మను ఉపాదాన కారణముగ జేసుకొని (మాయా వాదు లీ వాచ్యమును గ్రహించాలి.) జీవ సంసారాదు లుత్పన్నములు కాలేదు. ఇది అజము. అవినాశి. పరిణామ రహితము. నిర్వికారి, శాశ్వతము, పురాణము, శరీరాదులు నశించినను, సృష్ట్యాదులు ప్రళయములో విలీనములై పోయినను వీనికి నాశనములేదు. చనిపోయిన తర్వాత యేముండును? అను నచికేతసుని గంభీరప్రశ్న గమనించబడిన తర్వాత ప్రత్యుత్తరము సరళముగ బోధపడగలదు.

48. హన్తా చేన్మన్యతే హన్తుం హత శ్చేన్మన్యతే హతమ్ ।
ఉభౌ తౌ న విజానీతో నాయం హన్తి న హన్యతే ॥ 1. 2. 19 ॥

౪౮. హన్తా, చేత్, మన్యతే, హన్తుం, హతః, చేత్, మన్యతే, హతమ్, ఉభౌ, తౌ, న, విజానీతః, న, అయం, హన్తి, న, హన్యతే ॥౪౮॥

౪౮. 'హన్తా' చంపువాడెవడైనా, 'హన్తుం' చంపుటకు, 'మన్యతే చేత్' భావించుచున్నచో; 'చ' మరియు, 'హతః' హతమొనర్చబడినవాడెవడైనా, 'హతమ్' (పరమాత్మ చే) చంపబడినవానినిగా, 'మన్యతే చేత్' భావించుచున్నచో, 'ఉభౌ' అటుల భావించు ఆ ఇరువురు, 'న విజానీతః' ఏమియు నెరుగనివారై యున్నారు. ఏలయన, 'అయం' ఈ ఆత్మ; 'న హన్తి' చంపుటలేదు. పూర్వకర్మ నిమిత్తము లేనిదే మరణము సంభవించదు. 'న హన్యతే' ఏ ప్రాణియు కర్మవిపాకము కానిదే చంపబడుటయు లేదు.

చంపువాడు, చనిపోవువాడు ఒకడు లేడని అర్థం చేయుచో హింస పాపమని భావించుట దుర్ఘటము. పూర్వకర్మవిపాకము లేనిదే యెవరును చంపజాలరు, చావరు. కనుక ఈ క్రియలన్నిటిని చేయువాడు పరమాత్మ యనియు భావింపకూడదు. అతనొనర్చునదియు కర్మానుసారమే. జననమరణములు శరీరధర్మములు. ఆత్మవికావు. ఆత్మకు జనన మరణములు లేవు. అది చనిపోవునది కాదు. చంపునదియు కాదు. ఆత్మ పరమాత్మలు రెండును సాధర్మ్యముచే నిందు వర్ణించబడినవి.

ఇందు అజుడని కీర్తించబడుటచే పరమాత్మకు జననమరణము లంటగట్టు అవతారవాదుల మంతవ్యము నిరాదరణీయ మగుచున్నది. జీవాత్మ ఛేదించుటకు భేదించుటకువీలుకానంత సూక్ష్మమైనది. పరమాత్మ అంతకంటెను సూక్ష్మము. ౪౮

"పరమాత్ముని సూక్ష్మత్వము విశదీకరించు చున్నాడు."

49. అణోరణీయాన్ మహతో మహీయా నాత్మాస్య జంతో ర్నిహితో గుహాయాం। తమక్రతుః పశ్యతి వీతశోకో ధాతు (1) ప్రసాదా న్మహిమాన మాత్మనః ॥ 1. 2. 20॥

౪౯. అణోః, అణీయాన్, మహతః, మహీయాన్, ఆత్మా, అస్య, జంతోః, నిహితః, గుహాయాం, తమ్, అక్రతుః పశ్యతి, వీతశోకః, ధాతు ప్రసాదాత్, మహిమానమ్, ఆత్మనః ॥ ౪౯ ॥ ( పా॥ (1) ధాతుః ప్రసా )

॥ ४८. 'అణోః' అణువుకంటె, 'అణీయాన్' ఇంద్రియగోచరము కానంతటి అత్యంత సూక్ష్మమైనవాడును, 'మహతః' ఆకాశాది మహాభూతములకంటె, 'మహీయాన్' చాలా గొప్పవాడును, 'ఆత్మా' వ్యాపకుడును అయిన పరమాత్మ, 'అస్యజంతోః' ఆత్మయను ఈజంతువుయొక్క, 'గుహాయామ్' హృదయము-బుద్ధి అను గుహలో, 'నిహితః' స్థితమై యున్నవాడు. 'తమ్' అతనిని, 'అక్రతుః' నిష్కామకర్త, 'వీతశోకః' శోకాదిరహితుడై, 'ధాతుప్రసాదాత్' సర్వవిషయముల ధారణమొనర్చు బుద్ధ్యాది ధాతువుల ప్రసన్నతవలన-పరమాత్మ ప్రసన్నతవలన, 'ఆత్మనః' ఆత్మయొక్క, 'మహిమానమ్' మహాత్మ్యమును, 'పశ్యతి' కాంచుచున్నాడు.

ధారణార్థక ధా ధాతువునకు ఔణాదిక ప్రత్యయ మగు 'తున్' రాగా 'ధాతు' శబ్దము సిద్ధించుచున్నది. ధీయతే సర్వమస్మిన్ దధాతి సర్వం వేతి ధాతుః సమస్తము అతనిని ఆశ్రయించుక ఉన్నది. సర్వమును అతడు ధరించుచున్నాడు. అని వ్యుత్పత్త్యర్థముండుటచే పరమాత్మయనియు, శరీరస్య ధారణాత్-మన ఆధీని కరణాని ధాతవః అని ఇంద్రియములనియు రెండర్థములు చేయవచ్చును. ధాతుః అను పాఠాంతరమున ఋకారాంత ధాతృ శబ్దపు షష్ఠీ విభక్తి రూపమగుటచే సృష్టికర్తయొక్క అని అర్థమువచ్చును.

ప్రకృతి కంటెను-జీవముకంటెను పరమాత్మ సూక్ష్ముడు. అతనితో సమానుడు, అతనికంటె నధికుడు ఎవడును లేడు. సర్వవ్యాపకుడగుటచే నాత్మలోను వ్యాపించియున్నాడు. కావున జితేంద్రియుడై-అంతర్ముఖియై పవిత్రబుద్ధిచే ధ్యానించువాడు పరమాత్ముని మహిమను గాంచగలుగును. ఇందు కేవలము పరమాత్మనే వర్ణించెను.

అవతారవాదులు ముందుచెప్పబోవు ౫౦, ౫౧ మంత్రములను అర్థము చేసుకొనకుండ అవతారమెత్తినప్పుడు అణువుకంటె నతి సూక్ష్ముడనియు, అవతారమెత్తినప్పుడు 'మహతః మహీయాన్'గా మారుననియు నీమంత్రమున కర్థమొనర్చి పరిహాస పాత్రులగుచున్నారు.

"విరోధాభాసాలంకారమున బరమాత్మను బ్రస్తుతించు చున్నాడు"

50\. ఆసీనో దూరం వ్రజతి శయానో యాతి సర్వతః ।
కస్తం మదా మదం దేవం మదన్యో జ్ఞాతుమర్హతి

౫౦. ఆసీనః, దూరం, వ్రజతి, శయానః, యాతి, సర్వతః కః, తం, మదామదం, దేవం, మత్, అన్యః జ్ఞాతుం, అర్హతి ॥౫౦॥

౫౦. పరమాత్మ సర్వవ్యాపకుడైనందువలన, (ఆసీనః) కూర్చొని యుండినను, (దూరం) అత్యంతదూరము, (వ్రజతి) వెళ్లుచున్నాడు. (శయానః) విభురూపముగ నుండుటచే శయనించి యుండియు, (సర్వతః) అన్నిదిక్కుల, (యాతి) సంచరించుచున్నాడు. (తమ్ దేవమ్) ఆదేవుని-ప్రకాశస్వరూపుని. (మదామదమ్) ఆనందస్వరూపుని, (మదన్యః) నాకంటె నితరుడు, (కః) ఎవరు, (జ్ఞాతుం) తెలుసుకొనుటకు, (అర్హతి) అర్హుడు అగుచున్నాడు ?

ఈశ్వరుడు సర్వవ్యాపకు డగుటచే అచలుడయ్యును దూరమును అధిగమించును. జీవముకూడా శరీరస్థయయ్యు నిద్రించునప్పుడు మనః ప్రేరణచే సంస్కారవశీభూతయై సర్వత్ర భ్రమ్మరుచున్నటుల గోచరించును. అటులనే ఆనందస్వరూపుడగుటచే బరమాత్మ 'మదామదం దేవం' అయియున్నాడు. ఆనందస్వరూపుడగుటచే మదుడును, లౌకికానందమునకు భిన్నుడగుటచే అమదుడును అయియున్నాడు. జీవాత్మయు ఇష్టానిష్ట వస్తుప్రాప్తి సమయములందు హర్షాహర్షముల బొందును. ఐశ్వర్యాదుల మదముచే, అమదమ్-ఉన్మత్తుడు కాని దేవుని అని కొందరర్థ మొనర్చిరి. ఇటుల ఓతప్రోతమై యున్న ఆత్మ పరమాత్మల రెంటిని విభజించి గ్రహించుట దుష్కరమే అయినను యముడు నిర్భయముగా నేను ఎరుగుదునని దృఢముగా చాటించుచున్నాడు.

తన కథనము నందు నచికేతసునికి శ్రద్ధావిశ్వాసములు కల్పించుటకై మదన్యః కః జ్ఞాతుమ్ అర్హతి ? అని యముడాత్మోత్కర్షమును బ్రకటించెను. ౫౦

"పరమాత్ముని నిర్విశేషరూపమును స్పష్టమొనర్చు చున్నాడు."

**51.** అశరీరగ్ం శరీరేష్వ నవస్థే ష్వవస్థితమ్ ।
మహాన్తం విభుమాత్మానం మత్వా ధీరో న శోచతి ॥ 1. 2. 22 ॥

౫౧. అశరీరం, శరీరేషు, అనవస్థేషు, అవస్థితమ్, మహాన్తం, విభుం ఆత్మానం, మత్వా, ధీరః, న, శోచతి ॥౫౧॥

౫౧. (శరీరేషు) శరీరములందు, (అశరీరమ్) స్థూల సూక్ష్మాది శరీరము లేవియు లేకుండ ఉన్నవానిని, (అనవస్థేషు) అస్థిర పదార్థములందు, (అవస్థితమ్)

విశేషణయుగ-ఏకరసముగ-నిర్వికారముగ నున్నవానిని, (మహాంతమ్) అనంతమగు-గొప్పవానిని, (విభుమ్) సర్వవ్యాపకుని, (ఆత్మానమ్) పరమాత్మను, (మత్వా) ఎరిగి, (ధీరః) పండితుడు, (న శోచతి) శోకించడు.

పరమాత్మ శరీరములందుండియు శరీరములు నశించినను నాశనమును జెందడు. శుద్ధమగు అద్దములోనే ప్రతిబింబము కాన్పించును. అశుద్ధ దర్పణములో కాన్పించదు. అట్లనే ధీరుడైన వానికి విభుడగు పరమాత్మ గోచరించును.

అనవస్థేషు శరీరేషు అశరీరమ్ అవస్థితమ్ అని అన్వయించుచో పరమాత్మ జడపదార్థములలో గూడ వ్యాపించియున్నను, అతను లభించునది శరీరములందే యను సూక్ష్మార్థము ప్రతిపాదించ గలదు. సర్వవ్యాపకుడగుటచే నొకచోట యుండును నింకొకచోట యుండడని భావించుటకు తావు లేదు. కావున ఆసీన శయాన శబ్దములు వాడి యితని యచలత్వము-ఏకరసత్వము ప్రకటించబడినది. ౨౧

"పరమాత్మ ప్రాప్తికి ఉపాయము చెప్పుచున్నాడు."

52. నాయమాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా
శ్రుతేన। యమేవైష వృణుతే తేన లభ్యస్తస్యైష ఆత్మా
(1) వివృణుతే తనూగ్ం స్వామ్ ॥ 1. 2. 23.

ప.వి. న, అయం, ఆత్మా, ప్రవచనేన, లభ్యః, న, మేధయా, న, బహునా శ్రుతేన, యం, ఏవ, ఏషః, వృణుతే, తేన, లభ్యః, తస్య, ఏషః, ఆత్మా, వివృణుతే, తనూం, స్వామ్ ॥౨౨॥ (పా॥ (1) ఆత్మా వృణుతే.)

వ.వి. (అయమ్ ఆత్మా) ఈ పరమాత్మ, (ప్రవచనేన) పఠన పాఠన-ఉపదేశాది ప్రవచనములచేత, (నలభ్యః) లభించతగినది కాదు. (మేధయా) శాస్త్రసిద్ధాంతముల నవగాహన మొనర్చగల పవిత్రబుద్ధిచేతను, (న) లభ్యము కాదు. (బహునా) ఎక్కువగా, (శ్రుతేన) శాస్త్రశ్రవణ మొనర్చినను, (న) లభించదు.

(ఏషః) సర్వవ్యాపకుడైన యీ పరమాత్మ, (యమ్ ఏవ) ఎవనిని, (వృణుతే) ఏకాగ్రచిత్తుడై అన్నివిధముల నుపాసించుటచే నెవనిని అధికారి యని, వరించునో-స్వీకరించునో (తేన) ఆమనుష్యునకు-ఆత్మకు, (లభ్యః) లభించ తగినవాడు.

( 'ఏషః' జిజ్ఞాసగల ఈ జనుడు, 'యమ్ ఏవ' ఏ ఆత్మ తత్త్వమును-పర మాత్మను, 'వృణుతే' నిశ్చల భక్తిశ్రద్ధలచే స్వీకరించునో, శ్రవణమనన నిధిధ్యాసాదులచే సేవించునో, 'తేన' ఆ జిజ్ఞాసువు ఆ యాత్మతత్త్వముచే పరమాత్మను, 'లభ్యః' పొందగలడనియు సమన్వయము చేసుకొనవచ్చును. )

'ఏషః' అటుల లభించిన ఈ పరమాత్మ, 'తస్య' (చతుర్థ్యర్థేషష్ఠి) ఆ జిజ్ఞాసువునకు, 'స్వామ్' తన, 'తనూం' శరీరమును-యథార్థస్వరూపమును-ఆత్మతత్త్వమును, 'వివృణుతే' వివరించి గోచరింపజేయును.

వేదాది శాస్త్రమును లెంత జదివినను, ఉపదేశకుశలులైనంత మాత్రముచే తను బరమాత్మను గ్రహించ జాలరు వానిచే లోకఖ్యాతి మాత్రము పొందవచ్చును. ఈశ్వరుని పొందవలయు నన్న అనన్యచిత్తుడై యాతనిని నుపాసించవలయును. అప్పుడే ఆత్మజ్ఞానమువలన కలుగు సుఖమును పొందుట కధికారి యగును. సూర్యుని ప్రకాశము లేకుండినచో నేత్రి మేవస్తువును గాంచజాలదు. అటులనే పరమాత్మ సహాయములేనిదే ఆత్మ పరమాత్మను కనుగొనజాలదని భావార్థము. ౫౨

---

" పరమాత్మ యెవరికి లభింపడో తెలియ పరచుచున్నాడు. "

**53.** నావిరతో దుశ్చరితా న్నాశాన్తో నా సమాహితః ।
నాశాన్త (1) మనసో వాపి ప్రజ్ఞానేనైన మాప్నుయాత్ ॥1 2·24॥

౫౩. న, అవిరతః, దుశ్చరితాత్, న, అశాన్తః, న, అసమాహితః, న, అశాన్త మనసః, వా, అపి, ప్రజ్ఞానేన, ఏనం, అప్నుయాత్ ॥౫౩॥ (పా॥(1) అశాన్త మానసః )

౫౩. (దుశ్చరితాత్) పాపాది దురాచరణముల నుండి, (అవిరతః) విరక్తుడు కానివాడు-తొలగనివాడు. (ఏనమ్) దీనిని, (న) పొందజాలడు, (అశాంతః) శాంతిలేనివాడును, (న) పొందజాలడు. (అసమాహితః) సమాహితుడు కానివాడు-సమాధానము పొందనివాడును-సంశయయుక్తుడును-విక్షిప్త హృదయము గలవాడును, (న) పొందజాలడు. (అశాంతమనసః) అణిమాదుల ఆశచే మనశ్శాంతిలేనివాడు (అపి) కూడ, (ప్రజ్ఞానేన) లౌకిక జ్ఞానముచే- బుద్ధిమాత్రముచే, (ఏనమ్) ఈ ఆత్మను, (న అప్నుయాత్) పొందలేడు. ( 'అశాంతమనసః' ధ్యాననిష్ఠుడై యుండియు దురాశలచే మనశ్శాంతి లేనివాడు, (ఏనమ్) ఈ పరమాత్మను, (అపి) కూడ, (న)

పొందలేడు. (ప్రజ్ఞానేన) మోక్షజ్ఞానము చేతనే; (ఆప్నుయాత్) పొందగలడు అనియు అన్వయించ వచ్చును.)

ఇంద్రియముల చాంచల్య ముండుచో హృదయము శాంతించదు. శాంతమైన మనస్సు లేనప్పుడు సమాహిత చిత్త మెచ్చటిది? అటువంటి వానికి దుష్కర్మవిరమణముగాని, ఆత్మ కౌశిత్వము గాని ఏదియు కుదరదు. అటువంటివానికి యాత్మ తత్వము తెలియదు. ఎటువంటి ఉపదేష్టయైనను వ్యభిచారాది దుష్కర్మల వలన ఇంద్రియాలోలుడై యుండిన పరమాత్మ సాక్షాత్కారము లభించదు. "శయ్యాసన స్థోఽథ పథి వ్రజన్ వా స్వస్థః పరిక్షీణ వితర్కజాలః సంసార బీజ క్షయ మీక్షమాణః స్యాన్నిత్యయుక్తోఽమృతభోగభాగీ." అని యోగదర్శన భాష్యమందు వ్యాసముని పేర్కొనెను. అటులనే సర్వకాల సర్వావస్థలయందు స్వస్థచిత్తుడై పరతత్వధ్యానము నందే లీనుడై యున్నవాడే ఉపాసనాఫలితమును పొందగలడని ఇందును జెప్పబడినది.

"దురాచారికి భయప్రదుడైన పరమాత్మను వర్ణించుచున్నాడు."

54\. యస్య బ్రహ్మ చ క్షత్రం చ ఉభే భవత (1) ఓదనః।
మృత్యుర్యస్యోపసేచనం క ఇత్థా వేద యత్ర సః॥ 1· 2· 25.

౫౪. యస్య, బ్రహ్మ, చ, క్షత్రం, చ, ఉభే, భవతః, ఓదనః, మృత్యుః, యస్య, ఉపసేచనం, కః, ఇత్థా, వేద, యత్ర, సః ॥౫౪॥ (పా॥ (1) ఓదనమ్)

౫౪. (యస్య) ఏ పరమాత్మను, (బ్రహ్మ) జ్ఞానశక్తి ప్రధానుడైన బ్రాహ్మణుడు, (చ) మరియు (క్షత్రం చ) క్షాత్రశక్తి ప్రధానుడైన క్షత్రియుడు, (ఉభే) ఈ ఇద్దరును, (ఓదనమ్) ప్రళయసమయమున భక్ష్యాన్నము వలె ఓదనముగా, (భవతః) అగుచున్నారో, (యస్య) ఎవనికి, (మృత్యుః) మరణశక్తి-మృత్యువు, (ఉపసేచనమ్) నెయ్యి-కూర మొదలగు ఉపసేచనముల వంటిదో, (సః యత్ర) అటువంటి పరమాత్మ ఉన్నచోటు, (ఇత్థా) ఈప్రకారముగ ఉన్నదని నిర్ధారించుటకు, (కః) ఎవడు, (వేద) ఎరుగును?

'కః' శబ్దమునకు దుఃఖశోకాదుల వీడి సుఖస్వరూపుడైన జీవన్ముక్తుడగు ఆత్మ అని యర్థము చేసి, అతడొక్కడే ఆ పరమాత్మను, (వేద) ఎరుగుననియు అన్వయము సరిపవచ్చును.

సమస్త జగత్తు బ్రహ్మయందే ప్రళయకాలమున లీనమగును. కావున అతడు వానిని ఓదనమువలె కబళించుచున్నాడని ఉత్ప్రేక్షించ బడినది. మృత్యువు ప్రళయకాలములో ఎక్కడ ఎటులుండును ? కావున దానిని శాకప్రాయముగ వర్ణించుటయు జరిగినది. శక్తులు జ్ఞాన-క్షాత్ర-వినాశములని త్రివిధములు. భగవంతుడే శక్తులకు లొంగువాడు కాడు. అవియే అతని యాధీనములై యుండును.

మృత్యుసమయమున పరమాత్ముని లీల గోచరించును. ఎంత నాస్తికుడైనను మృత్యు సమయమున పరమాత్ముని భావముల దలచి భయభీతుడు-కంపితుడగును. సర్వత్ర నిండియున్న పరమాత్మ అపరిచ్ఛిన్నుడు. కనుక అతడెక్కడో ఉన్నాడని ఏదో స్థలవిశేషమును భావించుచు అతనిని కనుగొన యత్నించుటయు ఆకాశ కుసుమ సదృశము. ౨౪

ఇతి ప్రథమాధ్యాయే ద్వితీయా వల్లీ.

కృష్ణామండలాంతర్గత ముదునూరు నికాయులైన శ్రీ అన్నే పున్నమ్మ నాగయ్య దంపతుల జ్యేష్ఠ కుమారుడగు కేశవార్య శాస్త్రిచే వ్రాయబడిన కఠోపనిషదార్యభాష్యములో ద్వితీయ వల్లి సమాప్తము.



## —: అథ ప్రథమాధ్యాయే తృతీయా వల్లీ :—

"జీవాత్మ పరమాత్మలకున్న భేదమును వినిపించుచున్నాడు"

15. ఋతం పిబంతౌ సుకృతస్య లోకే గుహాం ప్రవిష్టౌ పరమే పరార్ధే। ఛాయాతపౌ బ్రహ్మవిదో వదన్తి పఞ్చాగ్నయో యే చ త్రిణాచికేతాః ॥ 1. 3. 1 ॥

ప.ప. ఋతం, పిబంతౌ, సుకృతస్య, లోకే, గుహాం, ప్రవిష్టౌ, పరమే, పరార్ధే, ఛాయాతపౌ, బ్రహ్మవిదః, వదన్తి, పంచాగ్నయః, యే, చ, త్రిణాచికేతాః ॥ప.ప.॥

ప్ర.అ. 'పరమే' సర్వోత్తమమగు, 'పరార్ధే' హృదయాకాశమందు, 'గుహాం' గుప్తస్థలమగు బుద్ధిలోను, 'ప్రవిష్టౌ' స్థితులై యున్న (ఆత్మ పరమాత్మలు), 'సుకృతస్య' (పా. స్వకృతస్య) తమ తమ కర్మలవలన లభించిన, 'లోకే' లోకములందు-శరీరాదులందు, 'ఋతం' తత్త్వజ్ఞానమగు సత్యవిచారమును-కర్మ ఫలమును, 'పిబంతౌ' భోగింప జేయువాడును భోగించువాడును, 'ఛాయాతపౌ' ఎండనీడలవలె వేరువేరుగా నున్న ఆత్మ పరమాత్మల రెంటిని గురించి, 'యే' ఎవరైతే, 'బ్రహ్మవిదః' బ్రహ్మవేత్తలును, 'త్రిణాచికేతాః' మూడుసారులు నాచికేతాగ్నిని చయనము నొనర్చిన వారును- మనోబుద్ధిచిత్తములను నిరోధించిన వారును, 'పంచాగ్నయః' పంచాగ్నులమధ్య తపమొనర్చు వారును-పంచమహాయజ్ఞములను చేయువారును-పంచేంద్రియములను జయించినవారును అయి యున్నారో వారు, 'వదంతి' చెప్పుదురు.

ద్యు-పర్జన్య-పృథివి-పురుష-యోషిత్తు లందగ్ని దృష్టికలవాడు పంచాగ్ని యనబడును. మాత, పిత, ఆచార్యుడు, అతిథి, పరమాత్మ అను నైదుగురిని అగ్ని రూపులను, తేజోధాయులను సేవించిన వానప్రస్థియు పంచాగ్నియే.

జీవాత్మ పరమాత్మలలో జీవాత్మ సుఖ దుఃఖములను భోగించును. పరమాత్మ సాక్షిరూపముగ నుండి సుఖ దుఃఖముల భోగింపక జీవాత్మకు కర్మ ఫలమును భోగింపజేయును. జీవాత్మ బ్రహ్మకు భిన్నుడు-స్వతంత్రుడు, నిత్యుడు, అల్పజ్ఞుడు, సుఖ దుఃఖభోగి. బ్రహ్మ అటులగాదు. కావుననే 'ఛాయా తపౌ'

అను శబ్దముచే భేదము నిరూపించ బడినది. మాయావాదు లీ సత్యమును గ్రహించ వలయును. లేనిచో ఉపాస్య-ఉపాసనలందు భేదమే యుండక పోవుచో ఉపాసనా ప్రతిపాదకములగు వేదమంత్రములు నిరర్థకములగును.

నీడలో కూడ వెలుతురుండును. అలాగుననే జీవాత్మలోనున్న అ ( ల్ప) జ్ఞానాదులు పరమాత్ముని ఛాయయే యని మాయావాదులు వాదించ వచ్చును. నిత్య శుద్ధ బుద్ధ ముక్త స్వభావుడగు పరమాత్మునికి బంధనాదులెటుల ప్రాప్తించును ? ప్రాప్తించవు. వృక్షాదుల ఛాయ యందు ప్రకాశము సమ్మిళితమై యున్నది. అటులనే పరమాత్మ సర్వాంతర్యామియై జీవాత్మలోను వ్యాపించి యున్నాడని భావము. జీవ బ్రహ్మలకు దేశకృత కాలకృత దూరములేదు. మనః ప్రవృత్తులను అంతర్ముఖములుగ చేసుకొనిన గుహాయందే గాంచదగును. ౫౫

"కర్మ జ్ఞానముల రెంటిని కలిపి వర్ణించుచున్నాడు."

**56. యః సేతు రీజానానా మక్షరం బ్రహ్మ యత్ పరమ్ ।**
**అభయం తితీర్షతాం పారం నాచికేతగ్ం శకేమహి॥ 1. 3. 2 ॥**

౫౬. యః, సేతుః, ఈజానానాం, అక్షరం, బ్రహ్మ, యత్, పరమ్, అభయం, తితీర్షతాం, పారం, నాచికేతగ్ం, శకేమహి ॥౫౬॥

౫౬. 'యః' ఎవరైతే, 'ఈజానానాం' యజ్ఞాగ్ని ద్వారా యజనమొనర్చు కర్మనిష్ఠులకు, 'సేతుః' సేతువుతో సమానమో, 'నాచికేతమ్' జ్ఞానస్వరూపుడగు ఆ యాత్మను-అనాత్మప్రవృత్తి రహితమైన యాత్మభావమును. ( చికేతం జ్ఞానం, తద్రహితం వస్తు అచికేతం జడమ్, తద్విరుద్ధం నాచికేతం జ్ఞానస్వరూపం జీవాత్మానమ్.) లేక ( 'యః ఈజానానాం సేతుః' ఏ యగ్ని యజ్ఞశీలురకు సేతువో, 'నాచికేతం' ఆ నాచికేతాగ్నిని, ) 'శకేమహి' మేమెరుగగలము. 'యత్' ఏ పరమాత్మ, 'పారమ్' దుఃఖముల కతీతుడో, 'తితీర్షతామ్' తితీర్షువులకు, 'అభయం' నిర్భయ స్వరూపుడు-ప్రియుడో, 'అక్షరమ్' అవినాశియో, 'పరమ్' సర్వోత్తముడో, 'బ్రహ్మ' అనంతముగా నున్నాడో, ఆతనిని- ఆ పరమాత్మను మేమెరుగగలము.

కామక్రోధాదులకు లోనై ఆత్మకు విరుద్ధముగ నాచరించకూడదు. ఆత్మకు బంధువు ఆత్మ. దుఃఖ నాశనమునకై పరమాత్ముని జ్ఞానము పొందవల

మగుచో సరియైన సారథిలేని బండి ప్రమాదములకు గురియైనటుల నీచయోనులందు జన్మ లభించును. మనస్సు కళ్లెము. దీనిని సారథి స్వాధీనము నందుంచనిచో తుర గములు సరిగా నడువజాలవు. ఆత్మను రథికునితోను శరీరము రథముతోను బోల్చి మానవజీవిత లక్ష్యమును- గమ్యస్థానమును చేరుకొనవలయునని ఉద్బోధించెను.

---

"రూపకాలంకారముచే మరల వర్ణించుచున్నాడు."

58· ఇంద్రియాణి హయానాహు ర్విషయాంస్తేషు గోచరాన్ ।
ఆత్మేంద్రియ మనోయుక్తం భోక్తే త్యాహుర్మనీషిణః ॥ 1· 3· 4.॥

ప.చ. ఇంద్రియాణి, హయాన్, ఆహుః, విషయాన్, తేషు, గోచరాన్। ఆత్మేంద్రియ మనోయుక్తం, భోక్తా, ఇతి, ఆహుః, మనీషిణః ॥ప.చ॥

అ.ా. ‹మనీషిణః› మనస్సును వశమొనర్చిన విద్వాంసులు, ‹ఇంద్రియాణి› పంచజ్ఞానేంద్రియములను; పంచకర్మేంద్రియములను, ‹హయాన్ ఆహుః› గుఱ్ఱము లని యందురు. ‹తేషు› వానిలో, ‹విషయాన్› రూపరసాదులగు ఇంద్రియములకు సంబంధించిన విషయములను, ‹గోచరాన్› మార్గములని యనుచున్నారు. ‹ఆత్మేంద్రియ మనోయుక్తం› మనస్సుద్వారా ఇంద్రియములతోగూడి పనిచేయు జీవాత్మను; ‹భోక్తా ఇతి ఆహుః› భోక్త అని చెప్పుదురు.

కామరూప రసాదులను నింద్రియ విషయములం దింద్రియములను గుఱ్ఱములు తిరుగాడుచుండును. జీవాత్మ ఇంద్రియమనోయుక్తమైనప్పుడే సుఖ దుఃఖములను భోగించును. ఈ ఉపమానమును బాగుగ గ్రహించుచో మానవుడు లక్ష్యప్రాప్తికి సమర్థుడగును. సారథి గుఱ్ఱములను బాగుగా మేపి ఆకర్షణీయములుగా నుంచుటకు ప్రయత్నించునటుల బుద్ధియు దంభమును గోరి ఇంద్రియసౌష్ఠవమునే కోరుచో లక్ష్యసిద్ధి కాజాలదు.

బ్రహ్మచర్యాది వ్రతముల నొనర్చి శరీరమును నారోగ్యముగను, అభక్ష్యపదార్థములను త్యజించి బుద్ధిని శుద్ధముగను, సత్యపాలనాదుల ననుష్ఠించి మనస్సును నిర్మలముగను నుంచుచు నింద్రియములను వశమొనర్చుకొన్న ధీరుడే లక్ష్యమును నందుకోగలడని యాశయము. అ.ా

"సంయమరహిత పురుషుని వర్ణించు చున్నాడు."

59. యస్త్వవిజ్ఞానవాన్ భవత్యయుక్తేన మనసా సదా ।
తస్యేంద్రియాణ్యవశ్యాని దుష్టాశ్వా ఇవ సారథేః ॥ 1. 3. 5. ॥

౫౯. యః, తు, అవిజ్ఞానవాన్, భవతి, అయుక్తేన, మనసా, సదా, తస్య, ఇంద్రియాణి, అవశ్యాని, దుష్టాశ్వాః, ఇవ, సారథేః ॥౫౯॥

౫౯. 'యః తు' ఎవడైతే, 'అవిజ్ఞానవాన్' విజ్ఞానరహితుడుగ-బుద్ధిరహితుడుగ-విషయాలంపటుడుగ ఉండునో, మరియు, 'అయుక్తేన' అనిగృహీతము-అసమాహితము-చంచలము అయిన, 'మనసా' మనస్సుతోగూడి, 'సదా' ఎల్లప్పుడు, 'భవతి' ఉండునో, 'తస్య ఇంద్రియాణి' అతని ఇంద్రియములు, 'సారథేః' సారథి యొక్క, 'దుష్టాశ్వాః ఇవ' దుష్టగుఱ్ఱములవలె, 'అవశ్యాని' వశ్యములు గాకుండ నుండును.

మనస్సు నియమము నందుండనిచో నింద్రియములు కూడ క్రమమైనమార్గమున నుండవు. కావున మనస్సును చలింపనీయక నుంచుటకై బుద్ధి పవిత్రముగ నుండవలయును. శమదమాది సంపన్నుడగుట ముఖ్యము. ౫౯

"సంయమ శీలుని స్తుతించు చున్నాడు."

60. యస్తు విజ్ఞానవాన్ భవతి యుక్తేన మనసా సదా ।
తస్యేంద్రియాణి వశ్యాని సదశ్వా ఇవ సారథేః ॥ 1. 3. 6. ॥

౬౦. 'యః, తు, విజ్ఞానవాన్, భవతి, యుక్తేన, మనసా, సదా, తస్య, ఇంద్రియాణి, వశ్యాని, సదశ్వాః, ఇవ, సారథేః ॥౬౦॥

౬౦. 'యః' ఎవడైతే, 'యుక్తేన' యోగాభ్యాసాదులతో- వైరాగ్యముతో కూడిన, 'మనసా' మనస్సుతో, 'సదా' ఎల్లప్పుడు, 'విజ్ఞానవాన్' శమదమాది సంపన్నుడు- విజ్ఞానసంపన్నుడు-వివేకశీలుడు, 'భవతి' అగుచున్నాడో, 'ఇంద్రియాణి' ఇంద్రియములు, 'సారథేః సదశ్వాః ఇవ' సారథికి మంచిగుఱ్ఱములవలె, 'తస్య' అతనికి, 'వశ్యాని' వశ్యములై యుండును.

శిక్షితములు సాధువులు నగు తురంగములు రథమును అనర్థములకు, అపాయములకు గురికానీయకుండ గమ్యస్థానమునకు చేర్చును. అటులనే విజ్ఞాన

వంతుడు ఇంద్రియములను సుశిక్షిత మొనర్చును. అతనికి విజ్ఞానమే-విద్యయే! అంత ర్బాహ్య శత్రువులనుండి రక్షించును. ధనాదులు రక్షించ జాలవు. ఇంద్రియములు వశీభూతములగుటచే ననర్థములు దరికిరావు. ౬౦

"సంయమ రహితునికి సంసారమే గతియని తెలుపుచున్నాడు."

61. యస్త్వ విజ్ఞానవాన్ భవత్య మనస్కః సదాఽశుచిః।
న స తత్పద మాప్నోతి సంసారం చాధి గచ్ఛతి ॥ 1. 3. 7 ॥

౬౧. యః, తు, అవిజ్ఞానవాన్, భవతి, అమనస్కః, సదా, అశుచిః, న, సః, తత్పదమ్, ఆప్నోతి, సంసారం, చ, అధిగచ్ఛతి ॥౬౧॥

౬౧. 'యః తు' ఎవడైతే, 'సదా అశుచిః' ఎల్లప్పుడు ఫలకపటాది, దోషరూప మలములతో కూడినవాడై శుచిరహితుడుగ, 'అమనస్కః' మనస్సు నిలకడ లేనివాడుగ-వ్యాకుల చిత్తుడుగ, 'అవిజ్ఞాన వాన్' విజ్ఞానరహితుడుగ-విద్యాహీనుడుగ, 'భవతి' ఉండుచున్నాడో, 'సః' అతను, 'తత్ పదం' ఆ అవినాశియు' ఓంకారవాచ్యుడు నగు బ్రహ్మను, 'న ఆప్నోతి' పొందలేడు. 'సంసారమ్ చ' జన్మ మరణ ప్రవాహ రూపమగు లోకాన్ని, 'అధిగచ్ఛతి' పొందుచున్నాడు.

మనస్సు వశము నందుండనిచో భావములు మలినములగును. మలినాత్ముడు పరమాత్మను పొందజాలక పోవుటయేగాక సంసార చక్రమున నధిష్ఠితుడై జనన మరణముల బొందుచుండును. ౬౧

"సంయమ శీలునకు కలుగు గతిని వివరించు చున్నాడు."

62. యస్తు విజ్ఞానవాన్ భవతి సమనస్కః సదా శుచిః।
స తు తత్పద మాప్నోతి యస్మాద్ భూయో న జాయతే॥ 1 3.8.॥

౬౨॥ యః, తు, విజ్ఞానవాన్, భవతి, సమనస్కః, సదా, శుచిః, సః, తు, తత్పదం, ఆప్నోతి, యస్మాద్, భూయః న, జాయతే ॥౬౨॥

౬౨. 'యః తు' ఎవడైతే, 'సదా' నిరతము, 'శుచిః' శుచిగా, 'సమనస్కః' మనస్సును నిరోధించి జయించినవాడుగ, 'విజ్ఞానవాన్' వివేక శీలుడుగ, 'భవతి' ఉండుచున్నాడో, 'సః తు' నిశ్చయముగ వాడు, 'యస్మాత్' దేనినుండి,

'భూయః' మరల, 'న జాయతే' అనంతకాలమువరకు మోక్షానందము పొందుచు జన్మించకుండునో-దుఃఖమును పొందకుండునో. అటువంటి, 'తత్ పదమ్' ఆ పరమ పదమును. 'ఆప్నోతి' పొందుచున్నాడు.

మనస్సును వశపరచుకొను శుద్ధభావములు కల వివేకవంతుడు పరమాత్మని పొంది జన్మ మరణములనుండి విముక్తుడై మోక్షావస్థను పొందును.

మాయావాదులు జీవము బ్రహ్మ అయిపోయి మరల జన్మించదని భావించెదరు. కాని వారు సృష్ట్యారంభమున బ్రహ్మ మాయాబద్ధుడై జీవరూపమును వహించినాడని సిద్ధాంతీకరించెదరు. అయితే ముక్తిపొంది బ్రహ్మరూపము జెందిన జీవము మరల ఆగాగునానే ఎందుకు జన్మించదో విచారించి యుండినచో తమ వాదములోని దుర్బలమును గ్రహించి యుండెవారే. ౬౨

---

"జ్ఞానికి బ్రహ్మపదము లభించునని చెప్పుచున్నాడు."

63. విజ్ఞాన సారథిర్యస్తు మనః ప్రగ్రహవాన్ నరః ।
సోఽధ్వనః పారమాప్నోతి తద్విష్ణోః పరమం పదమ్ ॥ 1.3.9 ॥

౬౩. విజ్ఞాన సారథిః, యః, తు, మనః, ప్రగ్రహవాన్, నరః, సః, అధ్వనః, పారం, ఆప్నోతి, తత్, విష్ణోః, పరమం, పదమ్ ॥౬౩॥

౬౩. 'యః తు నరః' ఏమనుష్యుడైతే, 'విజ్ఞాన సారథిః' విజ్ఞానమే-వేదజ్ఞానముచే బరిష్కృతమైన బుద్ధియే సారథిగ గలవాడుగను, 'మనః ప్రగ్రహవాన్' మనస్సు అను కళ్లెమును వశమునందుంచిన వాడుగను ఉండునో, 'సః' వాడు, 'అధ్వనః' రాకపోకల కధకరణమైన జన్మ మరణములను మార్గముయొక్క, 'పారమ్' పారమును-అంతును పొందిన (తరించిన) తర్వాత, 'విష్ణోః' వ్యాపక బ్రహ్మయొక్క, 'పరమమ్' సర్వోత్తమమైన, 'తత్ పదమ్' ఆనందరూప మోక్ష పదమును, 'ఆప్నోతి' పొందుచున్నాడు.

శుద్ధబుద్ధి సారథిగను, శుద్ధమనము కళ్లెముగను గల నరుడు సంసార మార్గమును తరించి పరమాత్మని పరమపదమును పొందగలడు. ౬౩

---

"రెండు మంత్రములచే పరమపదమును వర్ణించుచున్నాడు."

**64.** ఇంద్రియేభ్యః పరాహ్యర్థా అర్థేభ్యశ్చ పరం మనః ।
మనసస్తు(1) పరాబుద్ధి ర్బుద్ధే రాత్మా మహాన్ పరః ॥ 1. 3. 10 ॥

౬౪. ఇంద్రియేభ్యః, పరాః, హి, అర్థాః, అర్థేభ్యః, చ, పరం, మనః మనసః, తు, పరా, బుద్ధిః, బుద్ధేః, ఆత్మా, మహాన్, పరః ॥౬౪॥ (పా॥ (1) మనసశ్చ)

౬౪. 'ఇంద్రియేభ్యః' ఇంద్రియములకంటె, 'హి' నిశ్చయముగ, 'అర్థాః' గంధాదులగు తన్మాత్రలను ఇంద్రియార్థములు, 'పరాః' సూక్ష్మములు, 'అర్థేభ్యః' విషయములకంటె, 'మనః' మనస్సు, 'పరమ్' అతిసూక్ష్మమైనది. 'చ' మరియు, 'మనసః' అంతఃకరణమగు మనస్సుకంటె, 'బుద్ధిః' నిశ్చయాత్మక బుద్ధి, 'పరా' సూక్ష్మమైనది. 'బుద్ధేః' బుద్ధికంటె, 'ఆత్మా' వ్యాపించియున్న, 'మహాన్' మహత్తత్త్వము, (1సమిష్టి జగత్తుయొక్క మనస్సు-2 పిండములో చిత్తము) 'పరః' సూక్ష్మము.

పరశబ్దమునకు శ్రేష్ఠమనియు కొందరన్వయించిరి. ఇందు పంచకోశముల సూక్ష్మత్వము క్రమముగా వర్ణించబడినది.

బ్రహ్మవిద్యోపలబ్ధికై బ్రహ్మను వర్ణించుచు ఆతనివైపుకు మరలుడని నిర్దేశమొనర్చబడినది. స్థూలమైన బాహ్యజగత్తు - కార్యరూపప్రకృతి ఇంద్రియగ్రాహ్యమైయున్నది. ఆ్మలోపల సూక్ష్మబ్రహ్మ వ్యాపించి యున్నాడు. కావున బాహ్యవృత్తులగు ఇంద్రియములనుండి యారంభించి క్రమక్రమముగ సూక్ష్మములను వర్ణించెను. పరంపరముగ పరమాత్మని సూక్ష్మత్వమును గ్రహించుట కొరకిటుల ఉపదేశించెను. ౬౪

---

**65.** మహతః పరమ వ్యక్త మవ్యక్తాత్ పురుషః పరః ।
పురుషాన్న పరం కించిత్సా కాష్ఠా సా పరాగతిః ॥ 1. 3. 11 ॥

౬౫. మహతః, పరం, అవ్యక్తమ్, అవ్యక్తాత్, పురుషః, పరః, పురుషాత్, న, పరం, కించిత్, సా, కాష్ఠా, సా, పరా, గతిః ॥౬౫॥

౬౫. (మహతః) మహత్తత్త్వముకంటె, (అవ్యక్తమ్) ఈరూపముగ నుండునని వ్యక్తపరచుటకు వీలుకాని ప్రకృతి, (పరమ్) సూక్ష్మమైనది. (పిండములో

చిత్తముకంటె అహంకారము సూక్ష్మమైనది.) (అవ్యక్తాత్) ఆ అవ్యక్త ప్రకృతికంటె, (పురుషః) (పురి శరీరే బ్రహ్మాండే వా శేతే పురుషః జీవాత్మయు, బ్రహ్మయు) పురుషుడు, (పరః) సూక్ష్మతముడు. (పిండమునందు అహంకారముకంటె ఆత్మ సూక్ష్మము.) (పురుషాత్) పురుషునికంటె, (పరమ్) సూక్ష్మమైనది, (కించిత్) ఏదియు, (న) లేదు. కాని, (సా) అది, (కాష్ఠా) స్థితికి-మానవలక్ష్యమునకు అంతిమసీమ. (సా) అది, (పరాగతిః) పొందవలసిన అంతిమావధి, అంతకంటె సూక్ష్మమైనది మరొండియు లేదు.

బ్రహ్మయే అన్నిటికి-మానవ పురుషార్థమునకు అంతిమస్థితి-ఆధార మని (సా కాష్ఠా) చెప్పబడినది. బ్రహ్మకంటె సూక్ష్మమును, ప్రాప్యమును మరొండియు లేదు. గతిశబ్దము 'జ్ఞానగమన ప్రాప్తి' అర్థములందున్నది. కావున పరాగతి యనుటచే దానికి మించిన జ్ఞేయము-గంతవ్యము-ప్రాప్యము ఏదియు లేదని గ్రహించవలయును.

ఆత్మకు బ్రహ్మప్రాప్తి కావలయును. కావున ఆత్మాతిరిక్తములగు ద్రవ్యముల సూక్ష్మత్వమును వర్ణించుచు బ్రహ్మవరకు వచ్చెను. జీవాత్మయు ప్రకృతికంటె సూక్ష్మమైనది యను భావమును వెల్లడించుటకే మొదట పురుష శబ్దము వాడబడినది. రెండవసారి వాడబడిన పురుష శబ్దమునకు 'న పరం కించిత్' అనుటచే బ్రహ్మమొక్కడే గ్రహించబడును. ౧౧

"పరమ సూక్ష్ముడగు పరమాత్మను తెలుసుకొను విధానమును చెప్పుచున్నాడు."

66. ఏష సర్వేషు భూతేషు గూఢాత్మా (1) న ప్రకాశతే।
దృశ్యతే త్వగ్ర్యయా బుద్ధ్యాసూక్ష్మయా సూక్ష్మదర్శిభిః॥1.3.12॥

౧౨ ఏషః, సర్వేషు, భూతేషు. గూఢాత్మా, న, ప్రకాశతే, దృశ్యతే, తు, అగ్ర్యయా, బుద్ధ్యా సూక్ష్మయా, సూక్ష్మదర్శిభిః ॥౧౨॥ (పా॥ (1) గూఢోత్మా.)

౧౨. (ఏషః) ఈపరమాత్మ, (సర్వేషు భూతేషు) సమస్త భూతములందు, (గూఢాత్మా) గుప్తముగా-అలభ్యముగా నుండిన సూక్ష్మమగునాత్మ, (న ప్రకాశతే) విషయాసక్తములై ఇంద్రియములకు లోనైన బుద్ధికి ప్రకాశమానుడు కాడు. (తు) కాని, (అగ్ర్యయా) వేదవిషయములందు, కుశాగ్రమువలె తీవ్రమును, (సూక్ష్మయా) పూర్వోక్తక్రమముగ సూక్ష్మములను గ్రహించ గలుగునదియు

నగు, (బుద్ధ్యా) సూక్ష్మబుద్ధి ద్వారా, (సూక్ష్మదర్శిభిః) సూక్ష్మదర్శులగు జనులచే, (దృశ్యతే) చూడబడుచున్నది.

ఈ వల్లి యందలి 10, 11 మంత్రములలో వర్ణించబడిన సూక్ష్మ పురుషుని ఇంద్రియములద్వారా స్థూలపదార్థములందు గాంచజాలదు. సూక్ష్మదర్శియగు జిజ్ఞాసువు అంతర్ముఖ వృత్తిని అలవరచుకొని బుద్ధిని సూక్ష్మముగను, నిర్మలముగను ఒనర్చుకొనినచో బ్రహ్మను సాక్షాత్కరించగలడని ఈమంత్రాశయము. ౬౬

---

" పరమాత్మను దర్శించు నుపాయమును జూపుచున్నాడు. "

67. యచ్ఛేద్ వాఙ్మనసి (1) ప్రాజ్ఞ స్తద్యచ్ఛే జ్జ్ఞాన ఆత్మని
జ్ఞాన మాత్మని మహతి నియచ్ఛే త్తద్యచ్ఛే చ్ఛాన్త ఆత్మని॥1·3·13॥

ప. యచ్ఛేత్, వాక్, మనసి, ప్రాజ్ఞః, తత్ యచ్ఛేత్, జ్ఞానే, ఆత్మని, జ్ఞానమ్ ఆత్మని, మహతి, నియచ్ఛేత్, తత్, యచ్ఛేత్, శాన్తే, ఆత్మని ॥౬౭॥
(పా॥ 1, మనసీ)

ఆ. (ప్రాజ్ఞః) అతిశయ ప్రజ్ఞగల జిజ్ఞాసువు, (మనసి) మనస్సునందు, (వాక్) వాక్కును-ఇంద్రియ వ్యాపారములను, (యచ్ఛేత్) నియమన మొనర్చవలెను. (తత్) ఆమనస్సును, (ఆత్మని) ఆత్మరూపమగు (అతతి సతతం మన ఆదీని ఇంద్రియాణి ప్రాప్నోతి ఇతి ఆత్మ) (జ్ఞానే) బుద్ధియందు, (యచ్ఛేత్) ఉపరమింపజేయవలయును. (ఆత్మని జ్ఞానే వ్యధికరణే సప్తమ్యౌ, ఆత్మని వర్తమానే జ్ఞానే నియచ్ఛేదిత్యర్థః, వ్యధికరణ సప్తమీ విభక్తులుగా భావించి ఆత్మలో వర్తనమగు జ్ఞానమందు బుద్ధిని రమింపజేయవలయునని కొందరర్థమొనర్చిరి.) (జ్ఞానమ్) బుద్ధిని, (మహతి ఆత్మని) మహత్తత్త్వరూపమగు ఆత్మయందు- పరిశుద్ధ మనస్సునందు, (నియచ్ఛేత్) శమియింప జేయవలయును. (తత్) ఆమహత్తత్త్వమును, (శాంతే ఆత్మని) ప్రశాంత స్వరూపుడైన పరమాత్మయందు, (యచ్ఛేత్) నియత మొనర్చవలయును. (మనసీ యను పాఠాంతరమున ఛాందస దీర్ఘము.)

విషయములనుండి మరల్చి కర్మేంద్రియములను జ్ఞానేంద్రియములందు లీన మొనర్చవలయును. జ్ఞానేంద్రియములను అహంకారములో నిరోధించవలయును, అధికార (ప్రాప్త) మునకు మించి యేమియు అభిలషించకూడదు. మనస్సును శాంతస్వరూపుడగు పరమాత్మకు విరుద్ధముగ పోనివ్వకూడదు. ఇటులొనర్చు సూక్ష్మ

దర్శియే పరమాత్మను చూడగలరు. ఇందు ప్రయోగించబడిన ఆత్మ శబ్దమునకు జీవాత్మయని యర్థము కాదు. ఏలయన ఇచ్చట గృహీత, ధ్యాత జీవాత్మయే. అతను కరణములను తనలోనే లీనమొనర్చుకొనుచో పరమాత్మ జ్ఞానమెటుల లభించ గలదు? కనుక ఆత్మశబ్దపు యౌగికార్థమును (బుద్ధిర్వా మన ఆదికరణా న్యా ప్నోతీత్యాత్మా) గ్రహించి విశేషణముగ అన్వయించు కొనవలయును. ౬౭.

---

"పరమాత్మ ప్రాప్తి పురుషార్థ సాధ్యమని హెచ్చరించు చున్నాడు"

68. ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్య వరాన్ని బోధత । క్షురస్య ధారా
నిశితా దురత్యయా దుర్గం పథస్తత్కవయో వదన్తి ॥౧.౩.౧౪॥

ఉ౮. ఉత్తిష్ఠత, జాగ్రత, ప్రాప్య, వరాన్, నిబోధత, క్షురస్య, ధారా నిశితా, దురత్యయా, దుర్గం, పథః, తత్, కవయః, వదన్తి ॥౬౮॥

ఉ౮. ముముక్షువులారా! (ఉత్తిష్ఠత) లెండు, (జాగ్రత) మేలుకొనుడు, (వరాన్ ప్రాప్య) శ్రేష్ఠులతో సంగతమొనర్చి-శ్రేష్ఠభావములను పొంది, (నిబోధత) తత్త్వ (జ్ఞాన) మార్గమును గ్రహించుడు. (క్షురస్య ధారా) కత్తివాయి, (నిశితా) పదునైనది, (దురత్యయా) దాటుటకు-కాలుంచుటకు అశక్యమైనది. ఆలాగుననే, (తత్ పథః) అమార్గమును, (దుర్గమ్) దుర్గమమని-అతికష్టముతో తరించుటకు వీల గునదని, (కవయః) కవులు-విద్వాంసులు-సూక్ష్మదర్శులు, (వదంతి) చెప్పుచున్నారు

అవిద్యా ప్రమాదాలస్యము లను నిద్రనుండి మేలుకొనుడు. అన్వేషించి బ్రహ్మవేత్తయగు గురువును సమీపించుడు. గురువుద్వారా తత్త్వజ్ఞానమును సుకర ముగ గ్రహించవచ్చును. ఈమార్గము తీక్ష్ణమగు కత్తిపదునుకంటె సూక్ష్మమైనది. దీనిమీద నడువజాలరు. బ్రహ్మజ్ఞానులు ఈమార్గమందు కాలిడుట మహాకఠినమని యనుచున్నారు. ౬౮

---

"పరమాత్మ జ్ఞానముచే మృత్యువునుండి నివృత్తి కలుగునని చెప్పుచున్నాడు."

69. అశబ్ద మస్పర్శ మరూప మవ్యయం తథాఽరసం నిత్యమగంధ
వచ్చయత్ । అనాద్యనంతం మహతః పరం ధ్రువం నిచాయ్య
తన్మృత్యు ముఖాత్ ప్రముచ్యతే ॥ ౧. ౩. ౧౫ ॥

౧౫. అశబ్దం, అస్పర్శం, అరూపం, అవ్యయం, తథా, అరసం, నిత్యమ్, అగంధవత్, చ, యత్, అనాది, అనంతం, మహతః, పరం, ధ్రువం, నిచాయ్య, తత్, మృత్యుముఖాత్, ప్రముచ్యతే ॥౧౫॥

౧౫. (యత్) పరమాత్మ, (అశబ్దమ్) శబ్దగుణమైన ఆకాశము కంటె విలక్షణుడైనవాడు, (అస్పర్శమ్) స్పర్శగుణముచే గ్రాహ్యము కానివాడు, (అరూపమ్) రూపగుణమగు అగ్నికి భిన్నుడు. తథా అటులనే, (అరసమ్) జలగుణమగు రసమున కతీతుడు. (అగంధవత్) గంధగుణము లేనివాడు, కనుకనే, (అవ్యయమ్) అవినాశి- వికారరహితుడు, (నిత్యమ్) సదా ఏకరసస్వరూపుడు, (అనాది) ఆది-కారణము లేనివాడు, అనుత్పన్నుడు, (అనంతమ్) అనంతుడు- దేనికిని ఉపాదాన కారణము కానివాడు,(మహతఃపరమ్) మహత్తత్త్వముకంటె అత్యంతసూక్ష్ముడు- గొప్పదానికంటెను గొప్పవాడునునై యున్నాడో (తత్) ఆపరబ్రహ్మను, (నిచాయ్య) ఎరిగి (నవాడు), (మృత్యుముఖాత్) మృత్యుముఖమునుండి, (ప్రముచ్యతే) విడుదల పొందుచున్నాడు.

ఈశ్వరుడు కర్ణేంద్రియమునకు జ్ఞేయమగు శబ్దము కాడు. త్వగ్గ్రాహ్యము కాడు. నేత్రగ్రాహ్యమగు రూపము కాడు. ఉత్పత్తినాశనములు- హాని వృద్ధులు లేనివాడు. రసనేంద్రియము అతనిని కనుగొనజాలదు. అతను అనాది, అనంతుడు. అతనిని ఎరిగిన విద్వాంసులే-జ్ఞానులే మృత్యువు బారిపడరు.

నిర్గుణోపాసన- సగుణోపాసన యని ఉపాసన ద్వివిధము. రూపరసాదులని వ్యవహరించబడు చతుర్వింశతి గుణములలో భగవంతునియందే యే గుణములు లేకున్నవో అవిలేని వాడని యతనిని వర్ణించుచు ధ్యానించుట నిర్గుణోపాసన, ఏయే గుణములున్నవో వానిసహితముగ ధ్యానించుట సగుణోపాసన, వీనినిగురించి ప్రజలలో నున్న భ్రమను తొలగించుచు మహర్షి దయానందుడిటుల వ్యాఖ్యానించెను.

ప్రశ్న:- పరమేశ్వరుడు సగుణుడా నిర్గుణుడా ?

ఉత్తరము:- రెండుప్రకారముల నున్నాడు.

ప్రశ్న:- ఒకయొఱలో రెండుకత్తు లెన్నడేని యుండగలుగునా ? ఒకటే పదార్థమందు సగుణనిర్గుణత్వము లెట్లుండగలుగును ?

ఉత్తరము:- ఎట్లు జడమందు రూపాది గుణములుండి జ్ఞానాది చేతన గుణములుండవో అట్లే చేతనమందు ఇచ్ఛాది గుణములుండి రూపాదిజడ గుణము

"రెండు శ్లోకములచే ఉపాఖ్యాన ఫలశ్రుతి కథనముతో బాటు అధ్యాయము ఉపసంహరించబడు చున్నది."

**70.** నాచికేత ముపాఖ్యానం మృత్యుప్రోక్తం సనాతనమ్ । ఉక్త్వా శ్రుత్వా చ మేధావీ బ్రహ్మలోకే మహీయతే ॥ ౧. 3. ౧౬ ॥

౭౦. నాచికేతం, ఉపాఖ్యానం, మృత్యుప్రోక్తం, సనాతనం, ఉక్త్వా, శ్రుత్వా, చ, మేధావీ, బ్రహ్మలోకే, మహీయతే ॥౭౦॥

౭౦. (నాచికేతమ్) నచికేతునికి సంబంధించినదియు, నచికేతుని ద్వారా పొందబడినదియు, (మృత్యుప్రోక్తమ్) మృత్యువను ఆచార్యునిచే చెప్పబడినదియు, (సనాతనమ్) సనాతనమును- పురాతనకాలమునుండి యున్న, (ఉపాఖ్యానమ్) గురుశిష్యసంబంధమగు నీకథను, (ఉక్త్వా) శిష్యులకు వినిపించియు, చెప్పియు, (శ్రుత్వా) ఆచార్యుని ద్వారా వినియు, (మేధావీ) బుద్ధిగలవాడు విద్వాంసుడు జ్ఞాని (బ్రహ్మలోకే) విద్వాంసుల యందును- జ్ఞాననిష్ఠులగు వారియందును బ్రహ్మయందును, (బ్రహ్మైవ లోకో లోక్యతేస్మిన్ బ్రహ్మలోకః), (మహీయతే) సంతుష్టి సత్కారములచే మహిమను పొందు చున్నాడు. మహిమాన్వితుడు- ప్రతిష్ఠితుడు అగు చున్నాడు.

గురుశిష్య సంవాద రూపమగు నీ కథ బుద్ధిమంతుల సంపదను బట్టి సనాతనమై యున్నది. బుద్ధిమంతుడెవ్వడైనా దీనిని వినిన బ్రహ్మజ్ఞానమును పొందగలడు.— ౭౦.

**71.** య ఇమం పరమం గుహ్యం శ్రావయేద్ బ్రహ్మసంసది ।
ప్రయతః శ్రాద్ధకాలే వా తదానన్త్యాయ కల్పతే,
తదానన్త్యాయకల్పత ఇతి ॥ ౧. 3. ౧౭ ॥

౭౧. యః, ఇమమ్, పరమమ్, గుహ్యమ్, శ్రావయేత్, బ్రహ్మసంసది, ప్రయతః, శ్రాద్ధకాలే, వా, తత్, ఆనన్త్యాయ, కల్పతే, తత్, ఆనన్త్యాయ, కల్పతే ఇతి ॥౭౧॥

౭౧. (యః) ఎవడు, (ప్రయతః) శుద్ధశాంతేంద్రియమనములు గలవాడు, (ఇమమ్ పరమమ్ గుహ్యమ్) అత్యంతగుహ్యమగు నీ బ్రహ్మజ్ఞానమును, (బ్రహ్మసంసది) బ్రహ్మవేత్తల సభలో- వైదికసమాజములో, (వా) లేక, (శ్రాద్ధకాలే) శ్రద్ధాపూర్వక

## —: అథ ద్వితీయాధ్యాయే ప్రథమా వల్లీ :—

“ ఇంద్రియములు బహిర్ముఖములని ప్రకారాంతరముగ బోధించుచున్నాడు. ”

72. పరాఞ్చి ఖాని వ్యతృణత్ స్వయంభూ స్తస్మాత్ పరాఙ్ పశ్యతి
నాన్తరాత్మన్ । కశ్చిద్ధీరః ప్రత్యగాత్మాన మైక్షదావృత్త చక్షు
రమృతత్వ మిచ్ఛన్ ॥ ౨-౧-౧ ॥

౭౨. పరాఞ్చి, ఖాని, వ్యతృణత్, స్వయంభూః, తస్మాత్, పరాఙ్, పశ్యతి, న, అన్తరాత్మన్, కశ్చిత్, ధీరః, ప్రత్యగాత్మానం, ఐక్షత్, ఆవృత్తచక్షుః, అమృతత్వమ్, ఇచ్ఛన్, ॥ ౭౨ ॥

౭౨. (స్వయంభూః) స్వయంభువు, (ఖాని) నేత్రాదీంద్రియములను (పరాంచి) పరములును-బాహ్యములును అగు రూపాదుల నర్చించునవిగా-అంచించునవిగా, బహిర్ముఖములుగా (అంచుగతి పూజనయోః అను ధాతువు), (వ్యతృణత్) సృష్టించెను. (తస్మాత్) ఆ కారణముచే మనుష్యుడు, (పరాఙ్) బాహ్యవిషయములనే, (పశ్యతి) కాంచుచున్నాడు. (అంతరాత్మన్) అంతరాత్మవైపుకు-అంతర్యామియగు పరమాత్మవైపుకు, (న) చూడజాలకున్నాడు. (ఆవృత్తచక్షుః) ధ్యాననిష్ఠుడై కన్నులు మూసుకొన్న-అంతర్దృష్టికల, (కశ్చిత్ ధీరః) ఒకానొక ధీరుడు, (అమృతత్వమ్) మోక్షమును, (ఇచ్ఛన్) కోరుచు, (ప్రత్యగాత్మానం) అంతఃకరణములో వ్యాప్తుడగు పరమాత్మను; (ఐక్షత్) ధ్యానదృష్టిచే గాంచగలుగుచున్నాడు.

నేత్రశ్రోత్రాదీంద్రియములు రూపశబ్దాది విషయముల వైపుకు పరుగులిడును. అది వాని స్వభావము. ఆత్మ మనస్సుతో కూడి ఇంద్రియములతో సంబంధముంచినప్పుడే ఆయా విషయముల జ్ఞానము లభించుచున్నది. ముముక్షువు ఇంద్రియముల యీ వ్యాపారమును నిరోధించి అంతర్దృష్టి చేసుకొనవలయును. అప్పుడతని బుద్ధి మెఱుగెక్కును. అంతర్దృష్టిగల ధీరుడే పరమాత్మను సందర్శించగలడు.

ఈ ప్రకరణమంతా జీవేశ్వరుల భేదము వర్ణించబడినది. మాయావాదులు అహంబ్రహ్మాస్మియని గ్రహించినప్పుడు బ్రహ్మరూపమును పొందునని అర్థము చేసుకొనెదరు. ఇది వారి దుస్సాహసము. సమంజసము కాని విషయమిది. ౭౨

"ధీరాధీరులకుండు అంతరము వివరించుచున్నాడు."

73. పరాచః కామా ననుయన్తి బాలాస్తే మృత్యోర్యన్తి వితతస్య
పాశమ్ । అథ ధీరా అమృతత్వం విదిత్వా ధ్రువ మధ్రువేష్విహ న ప్రార్థయన్తే ॥ ౨. ౧. ౨. ॥

౭౩. పరాచః, కామాన్, అనుయన్తి, బాలాః, మృత్యోః, యన్తి, వితతస్య, పాశమ్, అథ, ధీరాః, అమృతత్వం, విదిత్వా, ధ్రువం, అధ్రువేషు, ఇహ, న, ప్రార్థయన్తే, ॥ ౭౩ ॥

౭౩. (యే బాలాః) అజ్ఞానులగు ఏబాలురు, (పరాచః) బాహ్యవస్తువుసకు సంబంధించిన, (కామాన్) విషయభోగ సంకల్పముల వెంట, (అనుయన్తి) పరుగులిడుచున్నారో, (తే) వారు, (వితతస్య) ప్రాణులన్నిటిలో వ్యాపించియున్న, (మృత్యోః) మృత్యువుయొక్క, (పాశమ్) బంధనహేతువగు పాశమును, (యన్తి) పొందుచున్నారు. (అథ) తర్వాత, (ధీరాః) ధీరులును విషయభోగోపరతులును అగు విద్వాంసులు, (ధ్రువమ్) ధ్రువమగు, (అమృతత్వమ్) ముక్తి సుఖమును, (విదిత్వా) ఎరిగినవారై, (అధ్రువేషు) ధ్రువములు కానటువంటి సాంసారిక భోగ్యవస్తువులందు, (ధ్రువమ్) ధ్రువత్వమును, (నప్రార్థయంతే) భావించరు, వాంఛించరు, యాచించరు.

విషయసుఖములందు మునిగియున్నవారు మోక్షసుఖమును గ్రహించజాలక పోవుటచే మూర్ఖులతో సమానులు. వారు నిరతము దుఃఖమయమగు జననమరణ బంధములందే తగులుకొని యుందురు. విద్వాంసులైన ధీరుడు మోక్షానందమును స్థాలీపులాక న్యాయముగ గ్రహించి క్షణిక విషయ సుఖములను వాంఛించడు. ౭౩

"జీవాత్మను వర్ణించుచున్నాడు."

74. యేన రూపం రసం గన్ధం శబ్దాన్ స్పర్శాంశ్చ మైథునాన్ ।
ఏతేనైవ విజానాతి కిమత్ర పరిశిష్యతే । ఏతద్వై తత్ ॥ ౨. ౧. ౩

౭౪. యేన, రూపం, రసం, గంధం, శబ్దాన్, స్పర్శాన్, చ, మైథునాన్, ఏతేన, ఏవ, విజానాతి, కిమ్, అత్ర, పరిశిష్యతే, ఏతత్, వై, తత్, ॥ ౭౪ ॥

౭౪. (యేన ఏతేన ఏవ) ఏ యీయాత్మ యుండుటవలన దాని ప్రేరణ మానవుడు, (శబ్దాన్) శబ్దములను, (రూపం) రూపమును, (రసమ్) రసమును, (

ధమ్) గంధమును, (చ) మరియు, (మైథునాన్) మైథున జన్యసుఖములను, (విజానాతి) ఎరుగగలుగుచున్నాడో, అది శరీరమునుండి నిష్క్రమించిన తర్వాత, (కిమత్ర శిష్యతే) ఇక్కడ-ఈదేహమున మిగులున దేయున్నది ? పరశేషమేముండును ? ఏమియునుండదు. అంతయు దాని ప్రేరణముచేతనే జరుగబడును. (ఏతత్) ఇదియే (వై) నిశ్చయముగ, (తత్) నీవడిగినవిషయము. దేవతలు సందేహించినదియునిదియే.

నేత్రము రూపమును గ్రహించును. అది ఆత్మమనస్సంయోగములేనిచో భగవన్నిర్మిత సూర్యప్రకాశము లేనిచో ఏమియు గ్రహించనేరదు. అటులనే ఆత్మ పరమాత్మ లుండుటవలననే ఇంద్రియములు ఆయా వ్యాపారములందు ప్రవృత్తము లగుచున్నవి. అందు ఆత్మ శరీరమును విడచిన తర్వాత జరుగునదేమియు నుండదు. పరమాత్మ నిర్లిప్తుడు, సర్వవ్యాపకుడు. అతనికి ఆత్మ కార్యములతో సంబంధముండదు. పుణ్యపాపములొనర్చుటకు నొనర్చకపోవుటకు ఆత్మ స్వతంత్రము. అయినను పరమాత్మగాని పరమాత్మ సృష్టిగాని లేనిచో ఆత్మ ఏమియు చేయజాలదు. అతని సత్తాలేనిచో జీవాత్మకుపయోగపడు వస్తువొక్కటియును లేదు, అతను నిమిత్తమాత్రుడు. ఈమంత్రములో మరణించిన తర్వాత కూడ ఉండునది కావున ఆత్మ 'సత్' అనియు, సుఖదుఃఖాదుల ననుభవించునది కావున 'చిత్' అనియు గుర్తించ బడినది. ౭౪

---

"పరమాత్మను వర్ణించు చున్నాడు."

75. స్వప్నాంతం జాగరితాంతం చోభౌ యేనానుపశ్యతి ।
మహాన్తం విభుమాత్మానం మత్వా ధీరో న శోచతి ॥౨.౧.౪.॥

౭౫. స్వప్నాన్తం, జాగరితాన్తం, చ, ఉభౌ, యేన, అను పశ్యతి, మహాన్తం, విభుం, ఆత్మానం, మత్వా, ధీరః, న, శోచతి ॥

౭౫. (స్వప్నాంతం) స్వప్నసమాప్తి (జాగరణము-ఉదయము) (చ) మరియు, (జాగరితాంతమ్) జాగరణ సమాప్తి (స్వప్నము-రాత్రి), (ఉభౌ) ఈ రెంటిని, (ఈ రెండువేళల) (యేన) ఆత్మజ్ఞానముతో పాటు, (అనుపశ్యతి) ఎవడు అనుభవమునందు పరమాత్మ జ్ఞానముకూడ గ్రహించుచున్నాడో, (ధీరః) ఆధీరుడు, (ఆత్మానమ్) ఈశ్వరుని, (మహాంతమ్) సర్వోత్కృష్టునిగ, (విభుమ్) వ్యాపకునిగ, (మత్వా) ఎరిగి, (న శోచతి) శోకవ్యాకులుడుగాడు.

("స్వప్నఃఅంతో నిష్కర్షః తత్త్వం యస్య తత్ స్వప్నాంతం జగత్" నగా జడజగత్తు, ఇటులనే జాగరితాంత మనగా ప్రాణిజగత్తు; ఈరెంటిని,

యేన-పరమేశ్వరునితోపాటు, ధీరః-ఏ ధీరుడు, అనుపశ్యతి-సాక్షాత్కరించు చున్నాడో, నిర్లిప్తుడై వ్యవహరించుచున్నాడో, అతనికి శోకమెక్కడిది? అని కొందరి యన్వయము.)

స్వప్న జాగ్రదవస్థలయందు పరమాత్మని ధ్యానించు ధ్యానతత్పరుని దరికి దుఃస్వప్నములు గాని దుఃఖములు గాని చేరవు. పరమాత్మ సర్వవ్యాపకుడని భావించువాడెన్నడును శోకాకులుడు కాజాలడు. అతడు దుఃఖదములగు అకృత్యములను- కుకృత్యములను ఆచరించడు. మనస్సులో కూడ భావించడు. త్యాగభావముతో సృష్టియందు విచరించును. అతనికి శోకమెటుల ప్రాప్తించును?

మాయావాదులు విపశ్చిత్పాదాదుల కూలముగ విభుశబ్దమునకు అనేకరూపములు ధరించువాడనియు, అటులనే ఆత్మానం-అనకు తాను గ్రహించిన వ్రతం అనియు అర్థమొనర్చెదరు. విభుశబ్దము జీవాత్మను తెలుపదు. దానికి విశేష్యము పరమాత్మయే యగును కావున ఆత్మశబ్దమున కిచ్చట ఈశ్వరుడనియే అర్థమునర్చుట సంగతి. ౭౫

“ పరమాత్మ జ్ఞానముచే గలుగు ఫలమును చెప్పుచున్నారు. ”

76. య ఇమం మధ్వదం వేద ఆత్మానం జీవ మన్తికాత్ ।
ఈశానం భూత భవ్యస్య న తతో విజుగుప్సతే ।
ఏతద్వై తత్ ॥ ౨. ౧. ౫ ॥

౭౬. యః, ఇమం, మధ్వదం, వేద, ఆత్మానం, జీవం, అన్తికాత్, ఈశానం, భూత భవ్యస్య, న, తతః, విజుగుప్సతే, ఏతద్, వై, తత్ ॥

౭౬. (యః) ఎవడైతే, (మధ్వదమ్) మధురఫలముల భోక్తయు, (జీవమ్) ప్రాణధారకమును అగు, (ఇమమ్ ఆత్మానమ్) ఈజీవాత్మను, (వేద) ఎరుగు చున్నాడో, (అంతికాత్) చాలాదగ్గరగా నుండి, (భూతభవ్యస్య) భూతమును భవిష్యత్తును అయిన ఈజగత్తంతటికి, (ఈశానమ్) అధిష్ఠాతయగు పరమాత్మను ఎరుగునో అతడు, (తతః) ఆ ఎరుకవలన, (న విజుగుప్సతే) దూషితుడు-గాడు, గ్లాని నిందలను పొందడు. (ఏతత్ వై తత్) నీవడిగిన తత్త్వము-అతని జ్ఞానఫలము ఇదియే.

(మధ్వదమ్-కర్మఫలముల ననుభవింపజేయువానిని, జీవమ్ అంతికాత్-జీవాత్మకు సమీపమునసుండు, ఆత్మానం-పరమాత్మను అనియు నర్థము చేయవచ్చును.)

జీవుడు కర్మఫలములను అనుభవించును. అనుభవింపజేయు నియంత పరమాత్మ. ఈవిషయమును ఎరిగినజ్ఞాని దుష్కృత్యముల నెప్పుడాచరించడు. దుఃఖములకు లోనుగాడు. గ్లానిని పొందడు.

ఇందాత్మ పరమాత్మల రెంటికిని భేదము ప్రతిపాదించబడినది. అభేదము చెప్పబడియుండలేదు. జీవబ్రహ్మలకు భేదమును సూచించుటకై అంతికాత్, భూతభవ్యస్య ఈశానః అను శబ్దములు వాడబడినవి. ఈశబ్దముల గూఢార్థము స్వామి స్వామ్యభావమును మననమొనర్చుచో నద్వైతభావము విశ్వసించబడదు. ౭౬

"ప్రకారాంతరముగ పరమాత్మను వర్ణించు చున్నాడు."

77· యః పూర్వం తపసో జాత మద్భ్యః పూర్వ మజాయతః ।
గుహాం ప్రవిశ్య తిష్ఠంతం యో భూతేభి ర్వ్యపశ్యత ।
ఏతద్వైయ తత్ ॥ ౨. ౧. ౬. ॥

౭౭. యః, పూర్వం, తపసః జాతం, అద్భ్యః, పూర్వం, అజాయత, గుహాం, ప్రవిశ్య, తిష్ఠన్తం, యః, భూతేభిః, వ్యపశ్యత ఏతత్, వై, తత్ ॥౭౭॥

౭౭. (యః) ఏముముక్షువు (జీవాత్మ), (అద్భ్యః) ప్రకృతియొక్క ప్రథమ వికారభావముకంటె-("ఆపోవై ప్రాణాః" అని శతపథము నందుండుటచే) ప్రాణములకంటె, కార్యరూపములోనున్న పంచభూతములకంటె, (పూర్వమ్) పూర్వము, (అజాయత) ప్రకటితుడై-విద్యమానుడై మరియు, (తపసః) తేజఃస్వరూప ప్రకాశముకంటె, జ్ఞానవంతుడగు జీవాత్మయొక్క శరీరభావముకంటె, చరాచర జగచ్చేష్టకంటె (పూర్వమ్) ముందు, (జాతమ్) వర్తమానుడైయున్న పరమేశ్వరుని, (వ్యపశ్యత) విశేషముగ చూచుచున్నాడో, మరియు (యః) ఏ ముముక్షువు [ జీవాత్మ ] (గుహాం) హృదయగృహాలో-బుద్ధిలో, (ప్రవిశ్య) ప్రవేశించి తిష్ఠంతమ్) స్థితుడైన పరమాత్ముని, (భూతేభిః) పంచభూతమయ శరీరాదులందు వ్యాప్తుడై [ తిష్ఠంతమ్ ] ఉన్నవానిని, (వ్యపశ్యత) వివేచన మొనర్చి ధ్యానించుచున్నాడో, (ఏతత్ వై తత్) ఇదియే నీవడిగిన బ్రహ్మ. విద్వాంసులెరిగిన బ్రహ్మ మిదియే.

సృష్టికి పూర్వము మహాప్రళయమందు అగమ్యమగు ఘోరాంధకారముండును. పరమాత్మ సృష్టించవలయునని ఈక్షించినప్పుడు ప్రకాశము-ఆకాశము

ఉద్భవించును. ప్రాణాదులు లేక పోయినను జీవాత్మ విస్మరణము పొందును. ఈశ్వరుడు ముందే యుండెను. సృష్టి జరిగిన తర్వాత అంతర్యామిగా ప్రకటితుడై యున్నాడు. ఇదియే విద్వాంసులెరిగిన తత్త్వము. అంతః కరణములో నిస్థితిని గమనించవలయును. ౭౭

"పరమాత్మప్రాప్తి కర్తమైన బుద్ధి దేవతారూపమని చెప్పుచున్నాడు."

78. యా ప్రాణేన సంభవ త్యదితి ర్దేవతామయీ । గుహాం ప్రవిశ్య తిష్ఠంతీం యా భూతేభి ర్వ్యజాయత । ఏతద్వైతత్ ॥ ౨.౧.౭.॥

౭౮. యా, ప్రాణేన, సంభవతి, అదితిః, దేవతామయీ, గుహాం, ప్రవిశ్య, తిష్ఠన్తీం, యా, భూతేభిః, వ్యజాయత, ఏతత్, వై, తత్, ॥౭౮॥

౭౮, 'యా' ఏది గలదో, 'దేవతా మయీ' దేవతామయమును-ప్రకాశయుక్తమును, 'అదితిః' అఖండితమును-అవిద్యను నాశనమొనర్చునదియు-శ్రద్ధారూపమును నగు సూక్ష్మబుద్ధి, 'ప్రాణేన' ప్రాణాయామముచే, 'సంభవతి' కలుగుచున్నదో-ప్రకటితమగుచున్నదో, 'యా' ఏబుద్ధి, 'భూతేభిః' భౌతిక శరీరముతో పాటు, 'వ్యజాయత' ప్రకటితమగుచున్నదో, 'గుహాం' అంతఃకరణమను గుహలో, 'ప్రవిశ్య' ప్రవేశించి, 'తిష్ఠంతీమ్' ఏది ఉండుచున్నదో దానిని విద్వాంసుడు సేవించును, 'ఏతత్ వై తత్' అదియే బ్రహ్మజ్ఞానమును సాధించు బుద్ధియగును.

ప్రాణాయామములవలన ఇంద్రియముల దోషములు నశించును, భస్మమై పోవును. దీనివలన సత్త్వగుణ విశిష్టమైన సూక్ష్మబుద్ధి జనించును. అంతఃకరణస్థమయిన బుద్ధిని ఇటుల సంస్కరించుటకు ప్రయత్నించు విద్వాంసుడే పరబ్రహ్మను ఎరుగగలడు. ౭౮

"సోపమానముగ సర్వవ్యాపక పరమాత్మను ఉపాసించువిధిని బోధించుచున్నాడు."

79 అరణ్యో ర్నిహితో జాతవేదా గర్భ ఇవ సుభృతో గర్భిణీభిః ।
దివే దివ ఈడ్యో జాగృవద్భి ర్హవిష్మద్భి ర్మనుష్యేభి రగ్నిః ।
ఏతద్వై తత్ ॥ ౨. ౧. ౮. ॥

౭౯. అరణ్యోః, నిహితః, జాతవేదాః, గర్భః, ఇవ, సుభృతః, గర్భిణీభిః, దివే, దివే, ఈడ్యః, జాగృవద్భిః, మనుష్యేభిః, అగ్నిః, ఏతద్, వై, తత్, ॥౭౯॥

౭౯. 'అరణ్యోః' రెండుకొయ్యలలో, 'నిహితః' దాగియున్న, 'జాతవేదాః' అగ్నివలె (లుప్తోపమాలంకారము), 'గర్భిణీభిః' గర్భవతులచే, 'సుభృతః' చక్కగాధరించబడిన, 'గర్భః ఇవ' గర్భమువలె, 'జాగృవద్భిః' వైదిక కర్మలందు జాగరణము వహించు జ్ఞానులు, సత్వగుణస్థితులు, 'హవిష్మద్భిః' ధ్యానభావనా తత్పరులు-కర్మకాండపరులునగు, 'మనుష్యేభిః' మనుష్యులచేత, 'దివే దివే' ప్రతిదినము వేదమంత్రములద్వారా, 'అగ్నిః' ప్రకాశస్వరూపుడగు పరబ్రహ్మ, 'ఈడ్యః' స్తవనీయుడైయున్నాడు. 'ఏతత్' ఇదియే నీవడిగిన పరతత్వము. ఇతడే నీవు తెలుసుకొనదగిన బ్రహ్మ.

అగ్ని జాతవేద శబ్దముల రెంటికి భౌతికాగ్ని-పరమాత్మయని రెండర్థములు గలవు. కావున అరణ్యోః నిహితః అగ్నిః అని అన్వయించినప్పుడు జాతవేదాః వేదము లెవనినుండి యుత్పన్నములైనవో ఆ పరమాత్మ అని అర్థమునర్పవలెను.

ఉత్తరారణి అధరారణి రెంటి సమిధలయందగ్ని వ్యాపించియుండినను మథించనిదే ప్రకటితము కాజాలదు. అటేవిధముగ అంతఃకరణములో వ్యాప్తుడైయున్న పరమేశ్వరుడు యోగాభ్యాసముచే వెలుగుచూసినవాడు స్త్రీలు కంటితో చూడకపోయినను గర్భాశయములోని గర్భమును గ్రహించి దాని రక్షణకై తగిన ప్రయత్నము లొనర్చుదురు. అటులనే ధ్యానతత్పరులు హృదయస్థిత పరమాత్మను గ్రహించి స్మరించుచుండవలయును. ఈమంత్రము సామవేదములోను, కొద్ది పాఠభేదముతో ఋగ్వేదములోను వచ్చినది. ౭౯

"సూర్యాది దేవతలందరు ఆతనిలోనే ఉన్నారని వక్కాణించుచున్నారు."

౮౦. యతశ్చోదేతి సూర్యోఽస్తం యత్ర చ గచ్ఛతి । తం దేవాః సర్వే అర్పితాస్తదు నాత్యేతి కశ్చన । ఏతద్వై తత్ ॥ ౨. ౧. ౯. ॥

౮౦. యతః, చ, ఉదేతి, సూర్యః, అస్తం, యత్ర, చ, గచ్ఛతి, తం, దేవాః, సర్వే, అర్పితాః తత్, ఉ, న, అత్యేతి, కశ్చన, ఏతత్, వై, తత్ ॥౮౦॥

౮౦. 'సూర్యః' సూర్యుడు, 'యతః' ఎవరిచ్చిన ప్రకాశమువలన, ఎవరి నియంత్రణమువలన, ఎక్కడినుండి, 'ఉదేతి' ఉదయించుచున్నాడో, 'యత్ర చ' ప్రళయసమయమున ఎవనియందు, ఎక్కడ, 'అస్తం గచ్ఛతి' అస్తమించుచున్నాడో,

'తమ్' అతనినే, 'సర్వేదేవాః' అగ్న్యాదిదేవతలందరును, 'అర్పితాః' ఆశ్రితులై అర్పింపబడి యున్నారు, 'ఉ' నిశ్చయముగ, 'తత్' ఆబ్రహ్మను, 'కశ్చన' ఎవరును, 'న అత్యేతి' ఉల్లంఘించజాలరు. 'ఏతత్ వై తత్' నీవడిగిన పరబ్రహ్మమిదియే.

సూర్యాది లోకముల సృష్టి, నియంత, బ్రహ్మయే. అతని యాశ్రయము వలననే జడచేతనములన్నియు నియమబద్ధములై చరించుచున్నవి. ఆ బ్రహ్మనే నీవు తెలుసుకొనవలసి యున్నది. పాదోఽస్య విశ్వాభూతాని త్రిపాదస్యామృతం దివి. యజు 21. 3 అని యనినట్లు చరాచర జగత్తంతయు అతనిలో నేకదేశీయము అతనియెదుట అతిస్వల్పము. ౮౦

"బ్రహ్మను గురించి నానాత్వమును నిషేధించు చున్నాడు."

81. యదేవేహ తదముత్ర యదముత్ర తదన్విహ ।
మృత్యోః స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి॥
॥ ౨. ౧. ౧౦. ॥

౮౧. యత్, ఏవ, ఇహ, తత్, అముత్ర యత్, అముత్ర, తత్, అను, ఇహ, మృత్యోః, సః, మృత్యుం, ఆప్నోతి, యః ఇహ, నానా, ఇవ, పశ్యతి ॥౮౧॥

౮౧. 'యద్' ఏబ్రహ్మ, 'ఏవ ఇహ' ఈలోకమున మనకర్మల నియంతయై సమస్తమున కాధారభూతుడై ఉన్నాడో, 'తత్' ఆబ్రహ్మ, 'అముత్ర' జన్మాంతరమునందును పరలోకమునందును నియంతయైయున్నాడు. 'యత్' ఎవడు, 'అముత్ర' జన్మాంతరమున సహకారియో, 'తత్' అతనే, 'అనుఇహ' ఇక్కడను అనుకూలుడే. 'యః' ఎవడు, 'ఇహ' ఈబ్రహ్మ విషయమున-ఈలోకమున, 'నానా ఇవ' భిన్నభావముగ, 'పశ్యతి' చూచుచున్నాడో, 'సః' వాడు, 'మృత్యోః' మృత్యువు తర్వాత, 'మృత్యుమ్' మృత్యువును-అనేక జన్మలను, 'ఆప్నోతి' పొందుచున్నాడు.

నానాత్వము జడపదార్థముల ధర్మము. కాని ఆనానాత్వముగనున్న జడపదార్థము లన్నిటిలో ఏకరసముగ పరమాత్మ వ్యాపించియున్నాడు. అయినను అతనియందు నానాత్వము లేదు. అటులెవరైనా భావించుచో మోక్షము లభించదు. బ్రహ్మ ఈయాలోకము లన్నిటిలో ఒక్కడే. లోకము భిన్నమైనను

౭౮. 'అరణ్యోః' రెండుకొయ్యలలో, 'నిహితః' దాగియున్న, 'జాత వేదాః' అగ్నివలె (లుప్తోపమాలంకారము), 'గర్భిణీభిః' గర్భవతులచే, 'సుభృతః' చక్కగాధరించబడిన, 'గర్భః ఇవ' గర్భమువలె, 'జాగృవద్భిః' వైదిక కర్మలందు జాగరణము వహించు జ్ఞానులు, సత్వగుణస్థితులు, 'హవిష్మద్భిః' ధ్యానభావనా తత్పరులు-కర్మకాండపరులునగు,'మనుష్యేభిః' మనుష్యులచేత,'దివే దివే' ప్రతిదినము వేదమంత్రములద్వారా, 'అగ్నిః' ప్రకాశస్వరూపుడగు పరబ్రహ్మ, 'ఈడ్యః' స్తవనీయుడైయున్నాడు. 'ఏతత్' ఇదియే నీవడిగిన పరతత్వము. ఇదియే నీవు తెలుసుకొనదగిన బ్రహ్మ.

అగ్ని జాతవేద శబ్దముల రెంటికి భౌతికాగ్ని-పరమాత్మయని రెండర్థములు గలవు. కావున అరణ్యోః నిహితః అగ్నిః అని అన్వయించినప్పుడు జాతవేదా వేదము లెవనినుండి యుత్పన్నములైనవో ఆ పరమాత్మ అని అర్థము నర్పవలెను.

ఉత్తరారణి అధరారణి రెంటి సమిధలయందగ్ని వ్యాపించియుండినను మథించనిదే ప్రకటితము కాజాలదు. అదేవిధముగ అంతఃకరణములో వ్యాప్తుడైయున్న పరమేశ్వరుడు యోగాభ్యాసముచే తెలియబడినవాడు స్త్రీలు కంటితో చూడకపోయినను గర్భాశయములోని గర్భమును గ్రహించి దాని రక్షణకై తగిన ప్రయత్నము లొనర్చుదురు. అట్లులనే ధ్యానతత్పరులు హృదయస్థిత పరమాత్మను గ్రహించి స్మరించుచుండవలయును. ఈమంత్రము సామవేదములోను, కొద్ది పాఠభేదముతో ఋగ్వేదములోను వచ్చినది. ౭౮

"సూర్యాది దేవతలందరు ఆతనిలోనే ఉన్నారని వక్కాణించుచున్నారు."

౦. యతశ్చోదేతి సూర్యోఽస్తం యత్రచ గచ్ఛతి। తం దేవాః సర్వే అర్పితాస్తదు నాత్యేతి కశ్చన। ఏతద్వై తత్ ॥ ౨. ౧. ౯. ॥

౮౦. యతః, చ, ఉదేతి, సూర్యః, అస్తం, యత్ర, చ, గచ్ఛతి, తం, దేవాః, సర్వే, అర్పితాః తత్, ఉ, న, అత్యేతి, కశ్చన, ఏతత్, వై, తత్ ॥౮౦॥

౮౦. 'సూర్యః' సూర్యుడు, 'యతః' ఎవరిచ్చిన ప్రకాశమువలన, ఎవరి మంత్రణమువలన, ఎక్కడినుండి, 'ఉదేతి' ఉదయించుచున్నాడో, 'యత్ర చ' ప్రళయసమయమున ఎవనియందు,ఎక్కడ, 'అస్తం గచ్ఛతి' అస్తమించుచున్నాడో,

అతనియందు భేదమేమియులేదు. అతను శుద్ధుడు. తద్వ్యతిరేకముగ అతను శరీరమును ధరించి అవస్థాభేదముచే భిన్నరూపములు గలవాడగుచున్నాడని భావించువాడు మృత్యువువాత బడుచుండును. జననమరణములనుండి ముక్తుడు కాజాలడు. మోక్షము పొందజాలడు.

ఇందు 'ఇవ' శబ్దప్రయోగమువలన ఉపాధిభేదముచే గల్పింపబడ్డ భేదమును కూడ బ్రహ్మయందేనని భావించువాడు అవిద్యలో మునిగి యున్నాడని ధ్వనించుచున్నది. కావున ఆత్మ పరమాత్మలకు అభిన్నత్వ మారోపింపబడు మాయావాద మంతవ్యము నిరసన మొనర్చబడుచున్నది. ౮౧

“ ఏకత్వమును దర్శించు విధానమును చెప్పుచున్నాడు.”

82. మనసైవేదమాప్తవ్యం నేహ నానాస్తి కించన । మృత్యోః స మృత్యుం గచ్ఛతి య ఇహ నానేవ పశ్యతి ॥ ౨. ౧. ౧౧. ॥

౮౨. మనసా, ఏవ, ఇదమ్, ఆప్తవ్యమ్, న, ఇహ, నానా, అస్తి, కించన, మృత్యోః, సః, మృత్యుమ్, గచ్ఛతి, యః, ఇహ, నానా, ఇవ, పశ్యతి ॥౮౨॥

౮౨. 'ఇదమ్' ఈబ్రహ్మ, 'మనసా ఏవ' శుద్ధమనస్సు చేతనే, సూక్ష్మబుద్ధిచేతనే, 'ఆప్తవ్యమ్' పొందదగినవాడు, 'ఇహ' ఈ (బ్రహ్మ)జ్ఞానవిషయములో, 'కించన' ఏమాత్రమును, 'నానా' భిన్నభిన్నభావములు, 'నాస్తి' లేవు. 'యః' ఎవడు, 'ఇహ' ఈ (బ్రహ్మ) విషయమున, 'నానా ఇవ' అనేకమువలె, 'పశ్యతి' చూచునో, 'సః' వాడు వరుసగా, 'మృత్యోః మృత్యుం' మృత్యువు తరువాత మృత్యువును, 'గచ్ఛతి' పొందుచున్నాడు.

ఇచ్చట మనశ్శబ్దార్థము సంకల్ప వికల్పాత్మక మైనదని కాదు, బుద్ధి యని గ్రంథకర్తయొక్క యాశయము. బ్రహ్మను తెలుసుకొనుటకు బుద్ధియే ఏకమాత్ర సాధనము. అటులకాకుండ అనేక సాధనము లున్నవనిగాని-బ్రహ్మ యనేకవిధములుగా నున్నాడనిగాని భావించువాడెన్నడు తత్త్వమును ఎరుగజాలడు. అతను జననమరణ చక్రములోనే తిరుగాడుచుండును. మోక్షమును పొందజాలడు, మనస్సుచే నెఱుగదగినవాడని చెప్పబడుటచే జీవబ్రహ్మల భేదము స్పష్టపరచ బడుచున్నది. మాయావాదులు బ్రహ్మకంటె ఈజగత్తు భిన్నమైనదికాదు. కనుక వీని నన్నిటిని నానాత్వముగ-బ్రహ్మకు భిన్నముగ భావించువాడు తరించజాలడనిఅన్వయ

మొనరించెదను. 'భూతభవ్యస్య ఈశానః' అని చెప్పబడుటచే 'ఈశ-ఈశితవ్యభావము, నియమ్య నియామకత్వ భావము' భేదములోనే యుండును కాని అభేదములో నుండజాలవని నాచే గ్రహింపవలయును. రా౨

---

"పరమాత్మ జీవుని హృదయములో వ్యాపించియున్నాడు."

83. అంగుష్ఠ మాత్రః పురుషో మధ్య ఆత్మని తిష్ఠతి । ఈశానో భూత భవ్యస్య న తతో విజుగుప్సతే । ఏతద్వై తత్ ॥ ౨. ౧. ౧౨ ॥

రా౩. అంగుష్ఠమాత్రః, పురుషః మధ్యే, ఆత్మని, తిష్ఠతి, ఈశానః, భూత భవ్యస్య, న, తతః విజుగుప్సతే, ఏతత్, వై, తత్ ॥రా౩॥

రా౩. (అంగుష్ఠమాత్రః) బొటనవ్రేలంత పరిమాణముగల హృదయములో (లింగశరీరములో జీవుడుండు చోట) స్థితుడగు, (పురుషః) శరీరమున వ్యాపించియున్న పరమాత్ముడు (ఆత్మని మధ్యే) ※ శరీరమధ్యమున, (తిష్ఠతి) విరాజమానుడై యున్నాడు. [ 'పురుషః' బ్రహ్మాండమంతయు వ్యాపించియున్న పరమాత్మ, (ఆత్మనిమధ్యే) జీవాత్మమధ్యమున, (అంగుష్ఠమాత్రః) జీవాత్మ యుండుచోటనే గమ్యమానుడగుటచే బ్రహ్మయు అంగుష్ఠమాత్రుడై, (తిష్ఠతి) విరాజిల్లుచున్నాడు] అతను (భూతభవ్యస్య) భూతభవిష్యత్తులలో కలుగు పదార్థములన్నిటికి, (ఈశానః) అధిపతి, (తతః) ఇటుల గ్రహించిన తర్వాత, అతనికనుకూలాచరణ మొనర్చువాడు, (న విజుగుప్సతే) గ్లాని పొందడు. (ఏతత్ వై తత్) నీవడిగిన బ్రహ్మ విషయమిదియే.

నిర్మలాంతః కరణమందు పరమాత్మను తెలుసుకొన వలయునని పదేపదే ఉపదేశించబడినది. అతనే భూతభవిష్యత్కాలములందు సర్వానున కీశుడు. అతను అంతర్యామియై శుభకార్యారంభ సమయములందుత్సాహము, అశుభకార్యారంభమున భయసంకోచాదులను కలిగించుచున్నాడు. అతనిని గుర్తించి చరించు వాడెన్నడును గ్లానిని పొందడు. దుఃఖాకులుడు కాజాలడు. సర్వదా ఆనందమగ్నుడుగా నుండును. నచికేతుడు జిజ్ఞాస యొనర్చిన బ్రహ్మతత్త్వమిదియే. రా౩

---

※ శంకరభాష్యమున శరీరమని యర్థమొనర్చబడినది.

"పరమాత్మ స్వరూపము నిరుపాధికమని చెప్పుచున్నాడు."

84. అంగుష్ఠమాత్రః పురుషో జ్యోతిరివాధూమకః । ఈశానో భూత
భవ్యస్య స ఏవాద్య స ఉ శ్వః । ఏతద్వై తత్ ॥ ౨. ౧. ౧౩ ॥

౮౪ అంగుష్ఠమాత్రః, పురుషః, జ్యోతిః, ఇవ, అధూమకః, ఈశానః భూతభవ్యస్య, సః, ఏవ, అద్య, సః, ఉ, శ్వః, ఏతత్, వై, తత్ ॥౮౪॥

౮౪. 'అంగుష్ఠమాత్రః' అంగుష్ఠమాత్రమగు హృదయాకాశమున పొందదగిన, 'పురుషః' బ్రహ్మ, 'అధూమకః' పొగలేని నిర్మలమగు, 'జ్యోతిః ఇవ' జ్యోతివలె జ్ఞానస్వరూపుడు, 'భూతభవ్యస్య' భూతభవిష్యత్తులకు, 'ఈశానః' స్వామి, 'సః ఏవ అద్య' అతడే నేడందరికి అధ్యక్షుడు, సాక్షాత్కరణీయుడు. 'సః ఉ శ్వః' వాడే రేపును ఉండును. 'ఏతత్ వై తత్' నీవడిగిన బ్రహ్మయే ఇతడు. ఇదియే మర్మము.

లోకములో రాజులు స్థిరముగా శాసనారూఢులు కాజాలరు. వారితరులచే నోడింపబడినప్పుడును, లోకాంతర గతులైనప్పుడును మారుచుందురు. కాని పరమాత్మ అటులగాదు. అంతకంటె గొప్పవాడులేడు. అతని యధికారమును లాగుకొను సమర్థుడింకొకడులేడు. ఆతను ఎల్లప్పుడు ఏకరసమై, భూతభవ్యస్య ఈశానుడై, సర్వజగన్నియంతయై ఒక్కడే యలరారుచుండును. అధూమకః జ్యోతిరివయనుటచే పరమాత్మ ఏవిధముగను సోపాధికుడు కాజాలడని మాయావాదులు మనన మొనర్చి గ్రహించవలయును. ౮౪

"నిత్య శుద్ధ బుద్ధముక్త స్వరూపుడగు పరమాత్మయే ఉపాస్యుడు."

85. యథోదకం దుర్గే వృష్టం పర్వతేషు విధావతి । ఏవం ధర్మాన్
పృథక్ పశ్యం స్తానేవాను విధావతి ॥ ౨. ౧. ౧౪. ॥

౮౫. యథా, ఉదకమ్, దుర్గే, వృష్టమ్, పర్వతేషు, విధావతి, ఏవం, ధర్మాన్, పృథక్, పశ్యన్, ఏవ, అనువిధావతి ॥౮౫॥

౮౫. 'యథా' ఎటుల, 'పర్వతేషు' విషమప్రదేశములందు, 'వృష్టమ్' వర్షించిన, 'ఉదకమ్' నీరు, 'దుర్గే' దుర్గమీయములగు నిమ్నప్రదేశములలో, 'విధావతి' పరుగులిడునో, 'ఏవం' ఈవిధముగానే పురుషుడు, 'ధర్మాన్' గుణములను గుణి (ద్రవ్యముల) కంటె, 'పృథక్' వేరుగా, 'పశ్యన్' చూచువాడు–ఈశ్వ

రుని చూడనివాడగుటచే, (తాన్ ఏవ) ఆధర్మ [గుణ] ములనే, (అను విధావతి) అనుసరించి పరుగిడుచున్నాడు. [(దుర్గే) విషమస్థానములందు. (పర్వతేషు) నిమ్న స్థానములందనియు కొందరు అర్థమొనర్చెదరు.]

గుణముల వెంటాడువాడు గుణిని గ్రహించజాలడు. ఈశ్వరవిషయమున నానాత్వవాదము భావించువాడు పర్వత వృష్టివలె చెల్లాచెదరై ప్రవహించును. గుణి గుణములకు సమవాయ సంబంధము. గుణమును గమనించిన తర్వాత గుణిని యెరుగకపోవుట ఆశ్చర్యము. గుణముల ననుసరించువాడు సంసార చక్రములోబడి తిరుగాడుచుండును గాని మోక్షమును పొందజాలడు. గుణములతోపాటు గుణిని కూడ గ్రహించవలయును. ౧౪

---

౧౫. యథోదకం శుద్ధే శుద్ధ మాసిక్తం తాదృగేవ భవతి ।
ఏవం మునేర్విజానత ఆత్మా భవతి గౌతమ ॥ ౨. ౧. ౧౫ ॥

**౧౫. యథా, ఉదకమ్, శుద్ధే, శుద్ధమ్, ఆసిక్తమ్, తాదృక్, ఏవ, భవతి, ఏవం, మునేః, విజానతః, ఆత్మా, భవతి, గౌతమ ॥౧౫॥**

౧౫. (గౌతమ) గోతమ వంశోత్పన్నుడవైన నచికేతా ! (యథా) ఎటులైతే, (శుద్ధే) శుద్ధ ప్రదేశమందు, (ఆసిక్తమ్) బాగుగా తడుపబడిన, (శుద్ధమ్ ఉదకమ్) పరిశుద్ధమైన జలము, [(శుద్ధే) శుద్ధజలమందు, (ఆసిక్తం) పోయబడిన, (శుద్ధం) శుద్ధ జలము అనియు అర్థమొనర్చవచ్చును.] (తాదృక్ ఏవ) అమాదిరిగానే, (భవతి) ఉండుచున్నదో, (ఏవమ్) ఇదేవిధముగ, (విజానతః) విజ్ఞానవంతుడును, (మునేః) అల్పభాషియు, మననశీలుడును అగు మునియొక్క, (ఆత్మా) ఆత్మయు, శుద్ధమైనదిగ-పవిత్రమైనదిగ (భవతి) అగుచున్నది.

పవిత్రమైన జలము పరిశుద్ధ పాత్రలందుంచబడిన చెడిపోకుండుటయేగాక ఎక్కువగా శోభించును. తత్తదాకారమునను గోచరించును. మురికి పాత్రలందు పోయబడిన నీరు చెడిపోవును. ఇటులనే దివ్య పరమాత్మను ఉపాసించు ఆత్మ దివ్యగుణములచే ప్రకాశించును. ఈశ్వరస్తుతి ప్రార్థనా-ఉపాసనలయొక్క ఫలితము తానును ఆ పవిత్రగుణముల ధారణమొనర్చుటయే అని మహర్షి దయానంద సరస్వతి చెప్పెను. ఉపాసకుడు ఉపాస్యుని పవిత్రగుణములను ధరించవలయును, అప్పుడే ఉపాసన సఫలమైనదగును. ఆత్మకు కర్మలంటవు అని భావించి అపవి

త్రాంతః కరణములో మునుగుచు నుండిన ఆత్మ పరిశుద్ధమయ్యును- నిర్మలమయ్యును అపవిత్రజలములో మునిగిన పరిశుద్ధవస్తువు అశుద్ధ మగునటుల మలయుక్త మగునని జిజ్ఞాసువులు గ్రహించవలయును. రా॥

## ఇతి ద్వితీయాధ్యాయే ప్రథమావల్లీ.

### ( ఆదితః చతుర్థవల్లి )

కృష్ణామండలాంతర్గత ముదునూరు నికాయులైన శ్రీ అన్నే పున్నమ్మ
నాగయ్య దంపతుల జ్యేష్ఠ కుమారుడగు కేశవార్య శాస్త్రిచే వ్రాయబడిన
కఠోపనిషదార్యభాష్యములో చతుర్థవల్లి సమాప్తము.

# —: అథ ద్వితీయాధ్యాయే ద్వితీయా వల్లీ :—

"బంధనమును-బంధన నివృత్తిని వర్ణించుచున్నాడు"

87. పురమేకాదశద్వార మజస్యా వక్రచేతసః । అనుష్ఠాయ న శోచతి విముక్తశ్చ విముచ్యతే । ఏతద్వై తత్ ॥ 2. 2. 1 ॥

రా౯. పురమ్, ఏకాదశద్వారమ్, అజస్య, అవక్రచేతసః, అనుష్ఠాయ, శోచతి, విముక్తః, చ, విముచ్యతే, ఏతత్, వై, తత్ ॥ రా౯ ॥

రా౯. (అవక్రచేతసః) వంకరయు కుటిలమునునగు మనస్సు లేనిదియు. సరళచిత్తము గలదియు, వికారరహితమును నగు చేతనస్వరూపమైన, (అజస్య) పుట్టుకలేనిదగు జీవాత్మయొక్క, (ఏకాదశద్వారమ్) పదునొకండు ద్వారములు దశేంద్రియములు, మనస్సు కార్యసాధకములగుటచే ద్వారములు, లేక రెండుకళ్ళు, రెండు చెవులు, రెండు ముక్కులు. నోరు, నాభి, గుదము, లింగము, బ్రహ్మరంధ్ర మను ఏకాదశద్వారములు [ స్త్రీలకు జననేంద్రియ ద్వారమొకటి, యెక్కువగా నుండును. ] గలిగియున్న, (పురమ్) పట్టణమును-శరీరమును, (అనుష్ఠాయ) అ... మని భావించి వర్ణాశ్రమధర్మములను నియమముగ సేవించి, (న శోచతి) శోకిం చడు. (విముక్తశ్చ) మూడుఋణములనుండి తత్త్వజ్ఞానము ద్వారా ముక్తు (విముచ్యతే) శరీర బంధనమునుండి విడిపోవుచున్నాడు. (ఏతత్ వై తత్) ఇ... బ్రహ్మజ్ఞానమునకు ఫలము.

ఈశరీరము పదునొకండు ద్వారములు గల పట్టణము. స్త్రీల జననేం ద్రియమునందు రెండు ద్వారములుండును. ఒకటి శిశువు నిష్క్రమించునది, రెండ మూత్రము వెడలునది. ఇందు పదునొకంటిని పేర్కొనుట సామాన్య కథన... భావించవలయును. ఇందు జీవుడు బంధించబడి యుండుట మహదాశ్చర్య... జీవాత్మ ఇందుండియు బ్రహ్మజ్ఞానముచే విముక్తునితో సమానముగ నుండును. పోయినను మోక్షమునుపొంది జననమరణ బంధనములనుండి విముక్తి పొం... అందులకై మనోబుద్ధి చిత్తములు సరళముగ-పవిత్రముగ-శుద్ధములు గనుండవలయు బ్రహ్మజ్ఞానమువలన కలుగు ఫలమిదియే.

జీవుడు నిత్యముక్తుడయ్యు భ్రమచే బంధనములో జిక్కుకొనుచు... జ్ఞనియు బ్రహ్మయను జ్ఞానము కలుగుచో ముక్తిపొందిన వాడగుచున్నాడని

యాావాదుల కథనము. వైదిక సిద్ధాంత మందటులకాదు. ముక్తి నిత్యప్రాప్తి
ను. జ్ఞానానుష్ఠానములవలన లభించు అవస్థావిశేషమే ముక్తి. ౨౨

" జీవమేయే యోనులందు జన్మించునో విశదీకరించుచున్నాడు. "

హగ్ంసః శుచిషద్ వసురన్తరిక్ష సద్ధోతా వేదిషదతిథి ర్దురోణసత్ ।
నృషద్ వరసదృతసద్ వ్యోమసదబ్జా గోజా ఋతజా అద్రిజా
ఋతం బృహత్ ॥ ౨. ౨. ౨ ॥

౨౨. హంసః, శుచిషత్, వసుః, అన్తరిక్షసత్, హోతా, వేదిషత్, అతిథిః
ణసత్, నృషద్, వరసద్, ఋతసద్, వ్యోమసద్, అబ్జాః, గోజాః ఋతజాః,
జాః, ఋతం, బృహత్ ॥ ౨౨ ॥

౨౨. జీవాత్మ 'హంసః' అవిద్యను హననమొనర్చునది. ( హంతి శరీ
శరీరాంతరం గచ్ఛతీతి హంసః ) ఒకశరీరమునుండి మరొకశరీరమునకు పోవు
కావున జీవాత్మ హంస, 'శుచిషత్' పవిత్రములగు యోనులందు, స్థలములందు,
ాత్మనియందు స్థితుడు. 'వసుః' మనుష్యాది యోనులందు వసించువాడు,
రిక్షసత్' హృదయమను అంతరిక్షమునందుండువాడు, ముక్తుడై అంతరిక్షము
విహరించువాడు, 'హోతా' యోగాగ్నిని సేవించువాడును, 'వేదిషత్' శరీర
నగుటచే పృథ్వియందుండువాడు ( వేదములో 'ఇయం వేదిః' అని పృథివి
ులో వేది శబ్దము వాడబడినది. ) 'అతిథిః' ఏశరీరములోను స్థిరముగా నుం
డు, రాకపోకలకు తిథినిర్ణయము లేనివాడు, 'దురోణసత్' దురోణమునందు
శమమగు శరీరరూప కుట్యాదులందుండువాడు, 'నృషత్' మానవశరీరముల
ఇ మొనర్చువాడును, 'వరసత్' శ్రేష్ఠశరీరములందుండు వాడు, 'ఋతసత్'
ాదులందు-సత్యనియమము లందుండువాడు, 'వ్యోమసత్' సూక్ష్మశరీరధారియై
శమునందుండువాడు, 'అబ్జాః' జలచరములందుండువాడు. 'గోజాః' వృక్ష
ములందు-పృథ్వియందుండువాడు, 'ఋతజాః' ఉదకజుడు, స్వాభావికావ
-నియమములందు-సత్యమునందు స్థితుడైయుండువాడు, 'అద్రిజాః' పర్వతీయ
వుల రూపములో నుండువాడు, 'ఋతమ్' సత్యస్వరూపుడు, సచ్చిద్రూపుడు,
స్వరూపముచే ఏకరసముగా నుండువాడు, 'బృహత్' గంభీరవిచారముగల
, అచేతన పదార్థములలో గొప్పవాడును అయియున్నాడు.

శుచిషత్ కావున హంసయనియు, అంతరిక్షసత్ అగుటచే వసువనియు వేదిషత్ అగుటచే హోతయనియు, దురోణసత్ అగుటచే అతిథియనియు కొందరి యన్వయము.

జీవాత్మ తాను చేసిన కర్మలననుసరించి స్థలచర, వాయుచర, జలచర యోనులందు జన్మపొందును. జన్మపొందువరకు ఆకాశములోను-వనస్పత్యాదులను ఆశ్రయించియు నుండును. ఈ జీవమును హంస పరమాత్మ బ్రహ్మలు పాలునీలవలె కలిసి యుండగా బ్రహ్మను విడదీసి గ్రహించును కనుక పరమహంస అనబడును.

ఇది జీవాత్మ వర్ణనము కావున దీనిని బ్రహ్మపరముగా అర్థమొనర్చుట సంగతముగాదు. జీవముండు శరీరరూప పురము మొదటి శ్లోకములో వర్ణించబడి యున్నది. ఇందు జీవాత్మ శరీరముకంటె భిన్నమైనదని నిరూపించబడినది.

హంసః శుచిషత్, వసుః అంతరిక్షసత్, హోతా వేదిషత్, అతిథిః దురోణసత్, అను నాలుగు వాక్యాంశములను నృషత్, వరసత్, ఋతసత్, వ్యోమసత్ అను నాలుగింటితో అన్వయమొనరించి క్రమోత్తర శ్రేష్ఠమగు ఆశ్రమవ్యవస్థను స్వీకరించవచ్చును. ఇందు త్రిగుణోత్తరము క్రమవికాసము గోచరమగును. నృషత్ నరదేహము తర్వాత వరసత్ వరదేహము, ఆతర్వాత ఋతసత్, దానితర్వాత వ్యోమసత్ వ్యోమదేహములో ఆత్మ వసించును.

హంసః శుచిషత్తు అయినవాడే నృసత్తు కాగలడు. అంతకంటె హీనులగుచో పశుతుల్యులే. ఇదియే బ్రహ్మచర్యావస్థ.

వసుః అంతరిక్షసత్తు అయినవాడే వరసత్తు అగును. అతను వసించుటయేగాక వసింపజేయును. ఇది గృహాశ్రమావస్థ.

హోతా వేదిషత్తుయే ఋతసత్తు అగును. ఈమూడవస్థితిలో లౌకికవస్తువులను త్యజించి ఋతమునే-బ్రహ్మమునే ఆశ్రయించును, ఇది వానప్రస్థావస్థ.

అతిథిః దురోణసత్తుయే వ్యోమసత్తగును. అందరికంటె మిన్నయై మెలగును. ఇదియే సంన్యాసావస్థ.

ఈమంత్రము యజుర్వేదములో నిటులనే యున్నది. మహర్షి దయానందులు 12వ అధ్యాయపు 14వ మంత్రమగు దీనికిటుల భాష్యమొనరించెను.

"ఆత్మ పరమాత్మల లక్షణముల జెప్పుచున్నాడు."

ఓ ప్రజాపురుషులారా! మీరు :—

హంసః-దుష్టకర్మహన్తా, (దుష్కర్మల నాశకుడు.) శుచిషత్ శుచిషు పవిత్రేషు వ్యవహారేషు వర్తమానః (పవిత్రవ్యవహారములలో వ్యవహరించువాడు.) వసుః సజ్జనేషు నివస్తా తేషాం నివాసయితా వా. (సజ్జనులలో నివసించువాడు లేక సజ్జనులను నివసింపజేయువాడు.) అన్తరిక్షసత్ యో ధర్మావకాశే సీదతి. (ధర్మపు అవకాశములో స్థితుడు) హోతా సత్యస్య గ్రహీతా గ్రాహయితా వా (సత్యమును గ్రహించువాడును-గ్రహింపజేయువాడును.) వేదిషత్ యో వేద్యాం గత్యాం యజ్ఞశాలాయాం వా సీదతి, (సమస్త పృథివిమీద లేక యజ్ఞవేదియందు స్థితుడును.) అతిథిః అవిద్యమానా తిథిర్యస్య స రాజ్యరక్షణాయ యథాసమయం భ్రమణకర్తా, (రాజ్యరక్షణకై యథోచిత సమయములందు భ్రమణమొనర్చువాడును.) దురోణసత్-యో దురోణే సర్వర్తు సుఖప్రాపకే గృహే సీదతి సః (అన్నిఋతువులలో సుఖమొసగు నాకాశములో వ్యాప్తుడు. లేక గృహములో నుండువాడు.) నృషత్ యో నాయకేషు సీదతి సః (సేనాది నాయకుల కధిష్ఠాత) వరసత్ య ఉత్తమేషు విద్వత్సు సీదతి (ఉత్తమవిద్వాంసుల యాజ్ఞలో స్థితుడు) ఋతసత్ య ఋతే సత్యే సంస్థితః (సత్యాచరణములందారూఢుడు) వ్యోమసత్ యో వ్యోమవద్ వ్యాపకే పరమేశ్వరే సీదతి. (ఆకాశమువలె సర్వవ్యాపకుడగు ఈశ్వరుని యందు స్థితుడు.) అబ్జాః యో అపః ప్రాణాన్ జనయతి సః (ప్రాణములను ప్రకటింపజేయువాడు.) గోజాః యో గావ ఇంద్రియాణి పశూన్ వా జనయతి. (ఇంద్రియములను లేక పశువులను ప్రసిద్ధియొనర్చువాడు) ఋతజాః యః ఋతం సత్యం జ్ఞానం జనయతి సః (సత్యవిజ్ఞానము నుత్పన్నమునర్చువాడు.) అద్రిజాః యోఽద్రీన్ మేఘాన్ జనయతి (మేఘముల వర్షింపజేయు విద్వాంసుడు.) ఋతమ్ సత్యమ్ (సత్యస్వరూపుడు.) బృహత్ మహత్ అనంత బ్రహ్మను, జీవమును ఎరిగినవాడు)ను అగు పురుషుని సభకు స్వామిగా-రాజుగా చేసి నిరంతరము ఆనందములో నుందురుగాక!

అన్వయము :—హే ప్రజాజనా యూయం యో హంసః శుచిసద్ వసురంతరిక్ష సద్ధోతా వేదిషదతిథి ర్దురోణసన్నృషద్వర సదృతసద్ వ్యోమ సదబ్జా గోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్ బ్రహ్మ జీవశ్చాస్తి. యస్తం జానీయాత్ తం సభాధీశం రాజానం కృత్వా సతత మానందత.

భావార్థము :—య ఈశ్వర వత్ప్రజాః పాలయితుం సుఖయితుం శక్నుయాత్ స ఏవ రాజా భవితుం యోగ్యః స్యాన్న రాజ్ఞా వినా ప్రజాః సుఖనో్య భవితు మర్హన్తి. (ఈశ్వరుని తో సమానముగ ప్రజలను పాలించుటకు సుఖమునగూర్చుటకు సమర్థుడగు పురుషుడే రాజగుటకు యోగ్యుడు. ఇటువంటి రాజు లేనందు ప్రజలకు సుఖము లభించజాలదు.)

మహర్షి దయానందుడు వేదములోని ప్రకరణము ననుసరించి ఇటుల యర్థమొనరించెను. దీనికి ఆత్మ పరమాత్మల పరముగా అర్థమొనర్చ వచ్చునుకాని ఉపనిషత్తులోని ప్రకరణము ననుసరించి జీవాత్మ పరముగనే వ్యాఖ్యానించుట సమంజసము. ౨౨

(ఇచ్చట మహర్షి దయానందుల భాష్యములోని హిందీకిఅనువాదమొనర్చబడినది. సంస్కృతము అటులనే ఉంచబడినది. ఈవిధముగ అచిరకాలములో వారి యజుర్వేదభాష్యము ఆంధ్రీకరించబడి ప్రకటించుటకు తగు ఏర్పాటులు జరుగుచున్నవి.)

"శరీరములో నుండు జీవాత్మయొక్క స్థితిని వర్ణించుచున్నాడు."

89. ఊర్ధ్వం ప్రాణమున్నయ త్యపానం ప్రత్యగస్యతి । మధ్యే వామన మాసీనం విశ్వే దేవా ఉపాసతే ॥ ౨. ౨. 3 ॥

ప.పా. ఊర్ధ్వమ్, ప్రాణమ్, ఉన్నయతి, అపానమ్, ప్రత్యక్, అస్యతి మధ్యే, వామనమ్, ఆసీనమ్, విశ్వే, దేవాః, ఉపాసతే ॥ ౯౯ ॥

ప.పా. (ప్రాణమ్) ప్రాణవాయువును, (ఊర్ధ్వం) పై బ్రహ్మాండమునకు, (ఉన్నయతి) ఆకర్షణమొనర్చుచున్నది. (అపానమ్) గుదనుగుండ నడచువాయువును, (ప్రత్యక్) పైదానికి వ్యతిరేకముగా కడుపులోనికి, (అస్యతి) విసరివేయుచున్నది. (మధ్యే) నాభి కంఠముల మధ్య (ఆసీనమ్) స్థితమైన, (వామనమ్) ప్రశస్తమైనదియు, పరిచ్ఛిన్నమును, సేవనీయుడును అయిన జీవాత్మను, (విశ్వే దేవాః) సర్వేంద్రియములు, (ఉపాసతే) సేవించుచున్నవి.

ప్రాణ-అపాన-ఉదాన-వ్యాన-సమాన-నాగ-కూర్మ-కృకల-దేవదత్త-ధనంజయములను దశవిధవాయువుల ద్వారా జీవాత్మ ఆయాయింద్రియములచే నాయాపనులు చేయును. అది శరీరములో నొకేచోటనే ఉండి యన్నియింద్రియ

ములతో బనిచేయించును. అదిలేనిచో నేపనియు జరుగదు. వామనశబ్దము జీవాత్మ పరిచ్ఛిన్నమని సూచించుచున్నది కావున ఆత్మ విభువు కాజాలదు.

'ప్రాణము' రేచకము, 'అపానము' పూరకము, 'సమానము' శరీరమంతటికి రసమును అందజేయునది. 'ఉదానము' కంఠమునుండి అన్నపానీయముల నాకర్షించునది. 'వ్యానము' రక్తసంచారమొనరింపజేయునది. 'నాగము' అనిశ్చితములగు వాంతి విరేచనాదుల నొనర్చునది. 'కూర్మము' కనురెప్ప వేయించునది. 'కృకలము' ఆకలిదప్పులను గలిగించునది. 'దేవదత్తము' ఆవులింతలకు కారణమైనది. 'ధనంజయము' మూర్ఛ, స్ఫురహితప్పుట, గురుపెట్టుట మొదలగువానికి కారణము.

నాగ కూర్మ కృకర దేవదత్త ధనంజయ రూపాః పంచవాయవః। ఏతేషాం కర్మాణి చ యథాక్రమం ఉదగారోన్మీలన క్షుధాజనన విజృంభన మోహరూపాణి ॥ సంగీతదర్పణ, అధ్యా ౧. శ్లో ౪౩. ॥

---

" జీవాత్మయొక్క ఉత్క్రాంతిని వర్ణించుచున్నాడు. "

అస్య విస్రంస మానస్య శరీరస్థస్య దేహినః। దేహా ద్విముచ్య మానస్య కిమత్ర పరిశిష్యతే। ఏత ద్వై తత్ ॥ ౨. ౨. ౪. ॥

౯౦. అస్య, విస్రంస మానస్య, శరీరస్థస్య, దేహినః, దేహాద్, విముచ్య మానస్య, కిమ్, అత్ర, పరిశిష్యతే, ఏతద్, వై, తత్ ॥ ౯౦॥

౯౦. (అస్య శరీరస్థస్య) వామనరూపముగ శరీరములోనున్న, (దేహాత్) శరీరములో నుండగోరక దేహమునుండి, (విస్రంసమానస్య) వేరగుచున్నవాడును, (విముచ్య మానస్య) ముక్తుడును అగు, (అస్య దేహినః) ఈ ఆత్మకు, (అత్ర) ఈ శరీరములో, (కిమ్) ఏ చిహ్నము, (పరిశిష్యతే) శేషించి యుండుచున్నది? ఏగుర్తును విపోయిన తర్వాత శరీరములో నుండదు. (ఏతత్ వై తత్) నీవుకోరిన జ్ఞానము తత్త్వవిషయము ఇదియే.

జీవాత్మ శరీరములో నుండగా చేయు క్రియలను పైమంత్రములో వర్ణించెను. ఆక్రియలే కర్తయగు జీవాత్మను సూచించును, జీవాత్మ శరీరము వదలిన తర్వాత దాని గుర్తులుగాని క్రియలుగాని శరీరములో ఉండవు. చనిపోయిన తర్వాత జీవాత్మమాత్రము శరీరములో నుండదు. ఇందు జీవాత్మయొక్క

ఉత్క్రాంతి వర్ణించబడుటచే జీవుడు అణువనియు విభువు కాదనియు స్పష్టమగు చున్నది. విభువునకు ఉత్క్రాంతి జరుగనే జరుగనేరదు. ౯౦

"వైభావమునే స్పష్టపరచుచున్నాడు."

91. న ప్రాణేన నాపానేన మర్త్యో జీవతి కశ్చన । ఇతరేణ తు
జీవన్తి యస్మిన్నేతా వుపాశ్రితౌ ॥ ౨. ౨. ౫. ॥

౯౧. న, ప్రాణేన, న, అపానేన, మర్త్యః, జీవతి, కశ్చన, ఇతరేణ, తు। జీవంతి, యస్మిన్, ఏతౌ, ఉపాశ్రితౌ ॥ ౯౧ ॥

౯౧. (కశ్చన మర్త్యః) ఏమనుజుడు, (ప్రాణేన) ప్రాణముతో, (న) జీవించడు, (అపానేన న జీవతి) అపానముచేతను జీవించడు. (యస్మిన్) [అంతరాత్మని] ఏ అంతరాత్మయందు, (ఏతౌ) ఈ ప్రాణాపానములు, (ఉపాశ్రితౌ) ఉపాశ్రయించి యున్నవో, (ఇతరేణ) ఇతరమగు నాయాత్మవలన, (జీవంతి) జీవించుచున్నారు.

శరీరమునకున్న చలనశక్తి ప్రాణాపానములే యని కొందరు భావించెదరు. శరీరశాస్త్రజ్ఞులు గూడ హృదయము ఆగినచో మరణించెదరని చెప్పెదరు గుండెల కిరుప్రక్కలనున్న కండరములు ముడుచుకొనుచు, తెరచుకొనుచు నుండుటచే నూపిరితిత్తులలోనికి గాలి వచ్చుచు పోవుచు నుండునని ప్రవచించెదరు, కాని ఈ మంత్రములో వీనిమీద జీవితమాధారపడి యుండలేదనియు, ఈ రెండు క్రియలును ఇంకొకదానిమీద ఆధారపడి యున్నవనియు, అదియే ఆత్మయనియు పేర్కొనబడినది. ౯౧

"జీవబ్రహ్మలను ప్రకారాంతరముగ ప్రకాశపరచుచున్నాడు."

92. హన్త! త ఇదం ప్రవక్ష్యామి గుహ్యం బ్రహ్మ సనాతనమ్ ।
యథా చ మరణం ప్రాప్య ఆత్మా భవతి గౌతమ ॥ ౨. ౨. ౬.

౯౨. హన్త, తే, ఇదమ్, ప్రవక్ష్యామి, గుహ్యమ్, బ్రహ్మ, సనాతనమ్ యథా, చ, మరణం, ప్రాప్య, ఆత్మా, భవతి, గౌతమ ॥ ౯౨ ॥

౯౨. 'గౌతమ' గోతమ కులోద్భవా! 'హంత' అబ్బాయీ! 'తే' నీకై, 'ఇదమ్ సనాతనమ్' ఈ సనాతనమును, 'గుహ్యమ్' గుహ్యమైనదియు

ఏకాంతమునం దుపదేశించ తగినదనియు నగు, 'బ్రహ్మ' బ్రహ్మను, 'ప్రవక్ష్యామి' ప్రవచించెదను. 'చ' మరియు, మరణమ్' మరణమును, 'ప్రాప్య' పొంది శరీరము నుండి శరీరాంతరమునకు పోవు, 'ఆత్మా' ఆత్మ, 'యథా భవతి' ఎటులుండునో చెప్పెదను వినుము.

నచికేతసుడు ఆత్మ పరమాత్మల రెంటిని గురించి ప్రశ్నించి యుండెను. ఆరెంటిని తెలుసుకొననిదే సందేహనివృత్తి కాజాలదు. కావున ఇంత వ్యాఖ్యాన మొనర్చిన తర్వాత నచికేతసుడడిగిన బ్రహ్మనుగురించియు జీవమును గురించియు చెప్పుచున్నానని యముడారంభించెను. ఆత్మతత్త్వము-ఆత్మవిద్యయెరుగని వానికిది గుహ్యము. బ్రహ్మ జననమరణములు లేనివాడు. జీవమునకు జననమరణములున్నవి. ఇదియే ఆత్మ పరమాత్మలకున్న ముఖ్యభేదము. పండితపామరులు గ్రహించవలసిన మూలభేదమిందు ప్రస్తావించబడినది. ౯౨

---

"మరణానంతరము జీవాత్మయొక్క గతిని విశదీకరించుచున్నాడు."

93. యోని మన్యే ప్ర పద్యంతే శరీరత్వాయ దేహినః । స్థాణు
మన్యేఽను సంయంతి యథాకర్మ యథాశ్రుతమ్ ॥ ౨. ౨. ౭. ॥

౯3. యోనిమ్, అన్యే, ప్రపద్యన్తే, శరీరత్వాయ, దేహినః, స్థాణుమ్, అన్యే, అనుసంయంతి, యథాకర్మ, యథాశ్రుతమ్ ॥ ౯3 ॥

౯3. 'అన్యే' కొన్ని, 'దేహినః' ఆత్మలు, 'యథాకర్మ' అవి చేసుకొన్నకర్మల ననుసరించి, 'యథాశ్రుతమ్' పొందిన శాస్త్రజ్ఞానము ననుసరించి, 'శరీరత్వాయ' మనుష్యాది ప్రాణుల శరీరమును ధారణమొనర్చుటకై అండజ జరాయుజాది యోనులను, 'ప్రపద్యంతే' పొందుచున్నవి. 'అన్యే' అంతకంటె నికృష్టమైన కొన్ని ఆత్మలు, 'స్థాణుం' జడములగు వృక్షాది స్థావర యోనులను, 'అను సంయంతి' మరణాంతరమున అనేకసారులు వరుసగ పొందుచున్నవి.

దీనివలన యాత్మ పురాణముల కథల ననుసరించి యమలోకమో స్వర్గలోకమో వెళ్లునని తలచుట సత్యదూరమనియు, ఆ భావము ననుసరించి మృతకశ్రాద్ధ మొనర్చుటయు వివేకదూరమనియు స్పష్టమగుచున్నది. ఇది ఆధ్యాత్మిక గ్రంథము కావున ఆత్మవిషయమున ఇదియే ప్రామాణికము. పురాణములు మాత్రము ప్రామాణికములు గాజాలవు. ౯3

"జీవాత్మయొక్క నియంతయగు బ్రహ్మను వర్ణించుచున్నాడు."

94. య ఏష సుప్తేషు జాగర్తి కామం కామం పురుషో నిర్మిమాణః ।
తదేవ శుక్రం తద్బ్రహ్మ తదేవామృతముచ్యతే । తస్మిం ల్లోకాః
శ్రితాః సర్వే తదు నాత్యేతి కశ్చన ఏతద్వై తత్ ॥ ౨. ౨. ౮. ॥

౯౪. యః, ఏషః సుప్తేషు, జాగర్తి, కామం కామమ్, పురుషః, నిర్మిమాణః, తత్, ఏవ, శుక్రం, తత్, బ్రహ్మ, తత్, ఏవ, అమృతమ్, ఉచ్యతే, తస్మిన్, లోకాః శ్రితాః, సర్వే, తత్, ఉ, న, అత్యేతి, కశ్చన, ఏతత్, వై, తత్ ॥ ౯౪ ॥

౯౪. 'యః ఏషః పురుషః' బ్రహ్మాండశాయి యగు ఏ యీపురుషుడు, 'కామం కామం' మాటి మాటికి-యథేచ్ఛగా కామనానుసారముగా నభీష్టసృష్టిని, 'నిర్మిమాణః' బ్రహ్మాండములోని పదార్థములను సృష్టించుచు, 'సుప్తేషు' ప్రళయా దాలస్యములందు జిక్కుకొన్న యజ్ఞానావృత జీవులలో, 'జాగర్తి' మేలుకొను చున్నాడో, 'తత్ ఏవ' అతనే, 'శుక్రమ్' శుద్ధుడు, 'తత్ బ్రహ్మ' అతడే పెద్ద, 'తత్ ఏవ అమృతమ్' అతడే అనుయుడు అని, 'ఉచ్యతే' చెప్పబడుచున్నాడు. 'తస్మిన్' ఆబ్రహ్మలో, 'సర్వేలోకాః' పృథివ్యాది లోకములు, 'స్థి (శ్రి) తాః' స్థిర (ఆశ్రిత) ములై యున్నవి. 'తత్ ఉ' అతనిని నిశ్చయముగ, 'కశ్చన' ఎవ డును, 'న అత్యేతి' అతిక్రమించజాలడు. 'ఏ తత్ వై తత్' నీవడిగిన బ్రహ్మయే యితడు.

ఈశ్వరుడనంతుడు. జీవుల కర్మల ననుసరించి యనేక యోనులు సృజింప బడును. అతనియందు సృజించు శక్తియున్నది. కావున ప్రతి సృష్టిని నతనే రచిం చును. ఇది యతని స్వభావము. బ్రహ్మాండమంతయు నతనిలోనే యిమిడియున్నది. అతను మాతానుందు లిప్తుడుకాడు. అతనిని నెవరును లంఘించజాలరు. అతను శుభ్రుడు, శుద్ధుడు, బ్రహ్మ, అమరుడు. ప్రాణులన్నిటికి సుషుప్తిని కలిగింపజేసి యానంద మనుభవింపజేయుచున్న దయామయుడు. ౯౪

"బ్రహ్మ వ్యాపకత్వమును సోపమానముగ వివరించుచున్నాడు."

95. అగ్నిర్యథైకో భువనం ప్రవిష్టో రూపం రూపం ప్రతిరూపోబభూవ ।
ఏకస్తథా సర్వభూతాంతరాత్మా రూపం రూపంప్రతిరూపో బహిశ్చ॥

౯౫. అగ్నిః, యథా, ఏకః, భువనం, ప్రవిష్టః, రూపం, రూపం, ప్రతిరూపః, బభూవ, ఏకః, తథా, సర్వభూతాంతరాత్మ, రూపం, రూపం, ప్రతిరూపః, బహిః, చ ॥ ౯౫ ॥ (౨. ౨. ౯)

౯౫. (యథా) ఏవిధముగ, (ఏషః అగ్నిః) విద్యుత్తురూపమగు నీయగ్ని, (భువనమ్) లోకములో, (ప్రవిష్టః) ప్రవేశించి (రూపం రూపం) వస్తురూపము లన్నింటిలో, (ప్రతిరూపః) ప్రతిరూపమై వ్యక్తపరచునదిగా, (బభూవ) ఉండునో, (తథా) అదేవిధముగ, (ఏకః సర్వ భూతాంతరాత్మ) సమస్త జడచేతనములకు అంతరాత్మగానున్న పరమాత్మ, (రూపం రూపం) రూపముగల ప్రతి ప్రదార్థము నందు, (ప్రతిరూపః) ప్రతిరూపమై వ్యక్తమొనర్చువాడై గోచరించుచున్నాడు. (చ) మరియు, (బహిః) ఆయావస్తువులకు బయటకూడ- విడిగా వ్యాపించి యున్నాడు.

పరమాత్మ యందరిలోపల బయట సర్వత్ర వ్యాపించియున్నాడు. ఇం దుల కగ్ని యుపమానముగ చెప్పబడినది. రూపగుణము అగ్నిది. రూపముగల ప్రతివస్తువు నందగ్ని దాగియున్నది. దానికి వానియందు ప్రత్యేక రూపములేదు. అతిసూక్ష్మముగా నుండి ప్రత్యేకముగా గుర్తించ వీలులేకుండును, దాని యుష్ణదాహకత్వ గుణములు అన్నిటిలో ప్రకాశమానములు కావు. అటులనే ఈశ్వరుడును నిరాకారుడై వ్యాపించియున్నాడు. ౯౫

"ఇంకొక దృష్టాంతముతో దానిని బలపరచుచున్నాడు."

96. వాయుర్యథైకో భువనం ప్రవిష్టో రూపం రూపం ప్రతిరూపో
బభూవ । ఏకస్తథా సర్వభూతాంతరాత్మా రూపం రూపం
ప్రతిరూపో బహిశ్చ ॥ ౨. ౨. ౧౦. ॥

౯౬. వాయుః, యథా, ఏకః, భువనమ్, ప్రవిష్టః, రూపం రూపం, ప్రతిరూపః, బభూవ, ఏకః, తథా, సర్వభూతాన్తరాత్మా, రూపం రూపం, ప్రతిరూపః, బహిః, చ, ॥ ౯౬ ॥

౯౬. (యథా) ఏవిధముగా, (ఏకః వాయుః) ఒకే వాయువు, (భువనం ప్రవిష్టః) లోకములో ప్రవేశించినదై, (రూపం రూపం ప్రతిరూపః) ఆయా రూపముల ననుసరించి తత్తదాకారముగ, (బభూవ) అయ్యెనో, (తథా) ఆవిధముగనే,

(ఏకః సర్వభూతాంతరాత్మా) సర్వభూతాంతరాత్మయగు పరమాత్మ, (రూపం రూపం ప్రతిరూపః) ప్రతిరూపమునందు గోచరించుచు, (బహిః) బాహ్యమున గూడ సూత్రాత్మగా వ్యాపించియున్నాడు.

ఈశ్వరుడు సర్వవ్యాపకుడు. నిరాకారమైన వాయువు లోకమంతట వ్యాపించియున్నది. అటులనే పరమాత్మయు నంతట వ్యాపించియున్నాడు.

ఈరెండు శ్లోకములు జీవబ్రహ్మల కభేదము తెలియజేయుచున్నవని కొందరు భ్రమించుచున్నారు. ఈదృష్టాంతములు-ఉపమానముల యభిప్రాయమదికాదు. లేనిచో ముందుశ్లోకములో సూర్యుని ఉపమానమిచ్చి పరమాత్మ నిర్మలుడని చెప్పి యుండడు. ౯౬

"సర్వవ్యాపకుడయ్యు పరమాత్మ నిర్లిప్తుడని నిరూపించుచున్నాడు."

97. సూర్యో యథా సర్వలోకస్య చక్షుర్న లిప్యతే చాక్షుషై ర్బాహ్యదోషైః। ఏకస్తథా సర్వభూతాంతరాత్మా న లిప్యతే లోకదుఃఖేన బాహ్యః ॥ ౨. ౨. ౧౧. ॥

౯౭. సూర్యః, యథా, సర్వలోకస్య, చక్షుః, న, లిప్యతే, చాక్షుషైః, బాహ్యదోషైః, ఏకః, తథా, సర్వభూతాన్తరాత్మా, న, లిప్యతే, లోకదుఃఖేన, బాహ్యః॥౯౭॥

౯౭. (యథా) ఏవిధముగా, (సర్వలోకస్య) సంసారమంతటికి, (చక్షుః) చూచుటకు సాధనమగు, (సూర్యః) సూర్యుడు, (చాక్షుషైః) చక్షుస్సంబంధములగు, (బాహ్యదోషైః) బాహ్యదోషములచే, (న లిప్యతే) లిప్తుడుకాడు. (తథా) ఆవిధముగానే, సర్వభూతాంతరాత్మ, (ఏకః) ఒక్కడు, (బాహ్యః) వ్యాప్యవస్తువుల కంటనివాడై-బాహ్యుడై, (లోకదుఃఖేన) లౌకికదుఃఖములచే, (న లిప్యతే) లిప్యమానుడుగాడు.

కర్మలాచరించునది జీవుడు. వాని ఫలితములగు సుఖదుఃఖములను అనుభవించునది జీవుడు. ఈశ్వరుడు సర్వాంతర్యామియై అన్నిజీవములలో నున్నను అవిచేయు కర్మలకుగాని, పొందుసుఖ దుఃఖములకు గాని కర్తయు భర్తయుగాడు. అతడు సాక్షిమాత్రుడు. కర్మఫలముల ననుభవింపజేయును గాని యనుభవించువాడు కాడు. అతడు నిర్వికారుడు, నిర్లిప్తుడు. సూర్యునివలె స్వాభావికశక్తిచే సర్వజీవుల కృత్యములను ప్రకాశింపజేయుచు జీవుల శుభాశుభ కర్మలతో సంబద్ధుడు కాడు.

జీవమునకు భిన్నమైనవాడు. బ్రహ్మ జీవభావము కాజాలదనియు, వేరనియు ఈమంత్రము వలన తెలియుచున్నది.

95, 96 మంత్రములలో ఈశ్వరుని సర్వవ్యాపకత్వ బోధనమొనర్చబడినదే కాని సర్వరూపబోధనము కాదని సూర్యుని దృష్టాంతములచే స్పష్టమగుచున్నది. ౯౭

---

"పరమాత్మ దర్శనముచే నిరంతర సుఖప్రాప్తి కలుగుననుచున్నాడు."

98. ఏకో వశీ సర్వభూతాంతరాత్మా ఏకం రూపం బహుధా యః కరోతి।
తమాత్మస్థం యేఽనుపశ్యన్తి ధీరాస్తేషాం సుఖం శాశ్వతం
నేతరేషామ్ ॥ ౨. ౨. ౧౨. ॥

ప. ఏకః, వశీ, సర్వభూతాంతరాత్మా, ఏకమ్, రూపమ్, బహుధా, యః, కరోతి, తమ్, ఆత్మస్థమ్, యే, అనుపశ్యన్తి, ధీరాః, తేషాం, సుఖమ్, శాశ్వతమ్, న, ఇతరేషామ్ ॥ ప ॥

ప. 'సర్వభూతాంతరాత్మా' సర్వాంతర్యామి యగు పరబ్రహ్మ, 'ఏకః' ఒక్కడు, 'వశీ' స్థావరజంగమము లన్నిటిని వశమందుంచువాడు. 'యః' ఎవడు, 'ఏకమ్ రూపమ్' ప్రళయమందు భేదజ్ఞానశూన్యముగ నుండి యొకేరూపముగ గోచరించు ప్రకృతియను కారణమును, 'బహుధా' అనేక కార్యరూపములుగ, 'కరోతి' చేయుచున్నాడో, 'ఆత్మస్థమ్' జీవాత్మలోనున్న, 'తమ్' అతనిని 'యే ధీరాః' ధ్యానశీలురగు ధీరపండితులు, 'అనుపశ్యంతి' గురూపదేశానంతరము చూడగలుగుచున్నారు. 'తేషాం' అటువంటివారికే, 'శాశ్వతమ్' శాశ్వతమైన, 'సుఖమ్' సుఖము, 'న ఇతరేషాం' ఇతరులకు లేదు.

ప్రకృతిని దేవుడు కార్యరూపముగ చేయుచున్నాడని చెప్పబడుటచే అతను కర్తృ-నిమిత్త-కారణము అగును కాని మాయావాదులు భావించునటుల అభిన్న నిమిత్తోపాదాన కారణము మాత్రము కాజాలడు. గుళ్లలో తీర్థాలలో నున్న దేవుని పూజించువారికి శాశ్వతసుఖము చేకూరదనియు ఆత్మలోనున్న దేవుని తెలుసుకొనువారికే చేకూరుననియు నొక్కి వక్కాణింప బడుటచే విగ్రహారాధనాదుల వలన ఆత్మోన్నతి జరుగదని తెలియుచున్నది. జీవుడానంద స్వరూపుడు కాడు. సచ్చిత్స్వరూపుడు. సచ్చిదానంద స్వరూపుడగు పరమాత్మ జ్ఞానముచే

శాశ్వతసుఖము ఆత్మకు లభించగలదు. ఉపాస్య-ఉపాసక భేదముచే జీవబ్రహ్మలు వేరనియు సూచితమగుచున్నది. ౯౭

"చిత్తు అచిత్తులకంటె బ్రహ్మము భిన్నమని ప్రతిపాదించు చున్నాడు."

99. నిత్యో (1) నిత్యానాం చేతనశ్చేతనానా మేకో బహూనాం యో
విదధాతి కామాన్ । తమాత్మస్థం యేఽను పశ్యన్తి ధీరాస్తేషాం
శాన్తిః శాశ్వతీ నేతరేషామ్ ॥ ౨. ౨. ౧౩ ॥

౯౯, నిత్యః, నిత్యానామ్, చేతనః, చేతనానామ్, ఏకః, బహూనామ్, యః, విదధాతి, కామాన్, తమ్, ఆత్మస్థమ్, యే, అనుపశ్యన్తి, ధీరాః, తేషామ్, శాన్తిః, శాశ్వతీ, న, ఇతరేషామ్ ॥ ౯౯ ॥

౯౯. (నిత్యానామ్) నిత్యములందు, (నిత్యః) నిత్యుడు [ పాఠా :- అనిత్యానాం-అనిత్యములందు నిత్యుడు ] (చేతనానాం) చేతనములందు, (చేతనః) చేతనస్వరూపుడు, లేక చేతనములకు చేతన మిచ్చువాడు. (బహూనామ్) అనేకములో (ఏకః) ఒక్కడు, (యః) ఎవడు, (కామాన్) జీవులకై కామములను-కర్మఫలములను, (విదధాతి) సమకూర్చుచున్నాడో, (తం ఆత్మస్థమ్) ఆత్మస్థితమగు ఆ పరమాత్మను, (యే ధీరాః) ఏధీరులు, (అనుపశ్యంతి) విన్నదానివలె మనన మొనర్చి చూచుచున్నారో, (తేషామ్) వారికి, (శాశ్వతీ శాంతిః) శాశ్వతమైన శాంతికలుగును. (న ఇతరేషామ్) ఇతరులకు కలుగదు.

పరమాత్మ యనిత్యమగు కార్యరూప జడ జగత్తుకంటెను, నిత్యమగు కారణరూప ప్రకృతికంటెను, చైతన్యరూపమగు జీవాత్మలకంటెను భిన్నుడు. ధీరులుతప్ప ఇతరులు ప్రకృతి-జీవ-పరమాత్మలకున్న వైధర్మ్యమును గ్రహింపజాలరు. వానికున్న సాధర్మ్య వైధర్మ్యముల నెరిగి పరమాత్మను గ్రహించినవాడే సుఖమును పొందగలడు. ఈ రెండు మంత్రములలో సగుణోపాసన, 1-3-15 లో నిర్గుణోపాసన ప్రతిపాదించబడినది. ఉపాస్య ఉపాసక భేదమిందును ప్రదర్శించబడినది. ౯౯

"నచికేతసుడు అనిర్దేశ్యుని గురించి తన సందేహమును, వినిపించు చున్నాడు."

100· తదే తదితి మన్యంతేఽనిర్దేశ్యం పరమం సుఖమ్ । కథం ను తద్విజానీయాం కిము భాతి విభాతివా ॥ ౨. ౨. ౧౪. ॥

౧౦౦. తత్, ఏతత్, ఇతి, మన్యన్తే, అనిర్దేశ్యమ్, పరమమ్, సుఖమ్, కథం, ను, తద్, విజానీయామ్, కిం, ఉ, భాతి, విభాతి, వా ॥ ౧౦౦ ॥

౧౦౦. నచికేతసుడు :- (పరమమ్ సుఖమ్) సర్వోత్తమ సుఖస్వరూప బ్రహ్మ, (తత్ ఏతత్) అది ఇది యని,(అనిర్దేశ్యమ్) నిర్దేశించుటకు వీలుకానివాడు అని, (మన్యంతే) మీబోటి విద్వాంసులందరు భావించుచున్నారు. (తత్) అది, (కిమ్ ఉ భాతి) స్వస్వరూపమున విరాజమానమై ప్రకాశించుచున్నదా? ప్రకాశమునకు హేతుభూత మగుచున్నదా? (వా) లేక, (విభాతి) ప్రకాశింపజేయు వస్తువా? (కథం ను) ఎటుల, విజానీయామ్) నే నెరుగగలను?

బ్రహ్మసంబంధమైన యుపదేశము విన్నతర్వాత నచికేతసునికి ఇది యది యని నిర్దేశించుటకు బ్రహ్మ వీలుగా లేనప్పుడు తెలుసుకొనుట గాని ఒప్పుకొనుట గాని ఎటుల యని? సందేహము తట్టినది. కావున మరల ప్రశ్నించెను.

కొందరు దీనిని యముని కథనముగానే భావించిరి. ౧౦౦

"స్వయంప్రకాశుడగు నతనియెదుట సూర్యాది జ్యోతిర్గ్రహములు ప్రతిభా హీనములని నుడువుచున్నాడు."

101· న తత్ర సూర్యో భాతి న చంద్ర తారకం నేమా విద్యుతో భాతి కుతోఽయమగ్నిః । తమేవ భాన్త మనుభాతి సర్వం తస్యభాసా సర్వమిదం విభాతి ॥ ౨. ౨. ౧౫. ॥

౧౦౧. న, తత్ర, సూర్యః, భాతి, న, చంద్ర తారకమ్, న, ఇమాః, విద్యుతః, భాన్తి, కుతః, అయమ్, అగ్నిః, తమ్, ఏవ, భాన్తమ్, అనుభాతి, సర్వమ్, తస్య, భాసా, సర్వమ్, ఇదమ్, విభాతి ॥ ౧౦౧ ॥

౧౦౧. 'తత్ర' ఆబ్రహ్మలో, 'సూర్యః' సూర్యుడు, 'న భాతి' ప్రకాశించదు. 'న చంద్రతారకం' చంద్రుడుకాని నక్షత్రములుగాని ప్రకాశించవు.

‘ఇమాః విద్యుతః’ ఈ విద్యుత్తులును, ‘న భాంతి’ భాసిల్లవు. ‘అయం అగ్నిః’ ఇక ఈ భౌతికాగ్ని, ‘కుతః’ ఎంతటిది? ‘తమేవ భాంతమ్’ స్వయంప్రకాశమైన యతనినే యనుసరించి, ‘సర్వమ్’ సర్వము, ‘అనుభాతి’ అనుభాసించును. ‘తస్య భాసా’ అతని దీప్తివలన, ‘ఇదమ్ సర్వమ్’ ఈసర్వము, ‘విభాతి’ ప్రకాశించుచున్నది.

బ్రహ్మ స్వయంప్రకాశుడు, అతనియెదుట సూర్య చంద్ర తారాగణములు తేజోహీనములు. అతని ప్రకాశముచేతనే యివన్నియు ప్రకాశితములు. అతనిచే నివ్వబడిన ప్రకాశముగల సూర్యాదుల ప్రకాశముచే నతనిని ఎటులగాంచగలము? ప్రకాశములు ఆత్మలో చొరజాలవు. వాని సహాయము భౌతిక ద్రవ్యముల గాంచుటకగును. పరమాత్మ దర్శనము లభించు నాత్మయందవి నిరుపయోగములు. నిత్యములలో నిత్యుడై, చేతనములలో చేతనుడై యన్నిటికి ప్రకాశకుడై బ్రహ్మ స్వస్వరూపముచే సదా విరాజమానుడై యున్నాడు. ౧౦౧

## ఇతి ద్వితీయాధ్యాయే ద్వితీయావల్లీ (పంచమ వల్లి)

కృష్ణామండలాంతర్గత ముదునూరు నికాయులైన శ్రీ అన్నే పున్నమ్మ
నాగయ్య దంపతుల జ్యేష్ఠ కుమారుడగు కేశవార్య శాస్త్రిచే వ్రాయబడిన
కఠోపనిషదార్యభాష్యములో పంచమ వల్లి సమాప్తము.

# అథ ద్వితీయాధ్యాయే తృతీయా వల్లీ

" ఈశ్వరుడు నిమిత్త కారణమని చెప్పుచున్నాడు."

102. ఊర్ధ్వమూలో౽వాక్శాఖ ఏషో౽శ్వత్థః సనాతనః తదేవ శుక్రం తద్బ్రహ్మ తదేవామృత ముచ్యతే। తస్మింల్లోకాః శ్రితాః సర్వే తదు నాత్యేతి కశ్చన। ఏతద్వై తత్ ॥ ౨. ౩ ౧. ॥

౧౦౨. ఊర్ధ్వ మూలః, అవాక్శాఖః, ఏషః, అశ్వత్థః, సనాతనః, తద్, ఏవ, శుక్రమ్, తద్, బ్రహ్మ, తద్, ఏవ, అమృతమ్, ఉచ్యతే, తస్మిన్, లోకాః, శ్రితాః, సర్వే. తత్, ఉ, న, అత్యేతి, కశ్చన, ఏతత్, వై, తత్ ॥ ౧౦౨ ॥

౧౧౨. 'ఊర్ధ్వ మూలః' వేళ్లుపైకి కలిగిన, 'అవాక్ శాఖః' కొమ్మలు క్రిందను ఉన్న, 'ఏషః' ఈప్రత్యక్ష మనుష్య శరీరము, 'సనాతనః' సనాతనమైనది. 'అశ్వత్థః' రేపటి స్థితియందు సందేహము కలది, రేపటి కుండనిది, నశ్వరమైనది. దీని స్రష్టయగు పరమాత్మ యటులగాదు. 'తద్ ఏవ' అతడే, 'శుక్రమ్' శుద్ధుడు-నిష్కళంకుడు-నిర్మలుడు అయియున్నాడు. 'తత్ ఉ బ్రహ్మ' అతనే బ్రహ్మ-పెద్ద, 'తత్ ఏవ అమృతమ్' అతనే అమృతము-అవినాశి యని, 'ఉచ్యతే' చెప్పబడుచున్నాడు. 'తస్మిన్' ఆ బ్రహ్మలో, 'సర్వేలోకాః' సమస్త లోకములు, 'ఆశ్రితాః' ఆశ్రయించియున్నవి. 'తత్' ఆబ్రహ్మను, 'కశ్చన' ఎవరును, 'న అత్యేతి' ఉల్లంఘించరు. 'ఏతత్ వై తత్' అతనే నీవడిగిన బ్రహ్మ. ఇది సత్య సిద్ధాంతము.

(న శ్వః స్థాతీతి అశ్వత్థః) రేపటివరకు నిలువనిది-ఉండనిది యశ్వత్థము-అనిత్యము అను నీ సంసార మహీరుహము, (సనాతనః) ప్రవాహ రూపముగ ననాదియై యున్నది. ఇటువంటి వృక్ష మెవని యాధారముమీద నిలబడియున్నదో యాబ్రహ్మ శుక్రము, అమృతము అనియు నర్థమొనర్చవచ్చును.

వృక్షమున కాహారమును గ్రహించు వ్రేళ్లు క్రింద భూమిలో నుండును. కొమ్మలు పైకియుండును. కాని శరీరమను వృక్షమున కాహారమును తీసుకొను సాధనమగు నోరు పైన తలలోనుండుటచే నూర్ధ్వమూలమనియు, గొమ్మలనుబోలు చేతులు, కాళ్లు క్రిందివైపున కుండుటచే నవాక్శాఖమనియు శ్లేషార్థముగల అశ్వత్థ

వాచ్యముతో పోల్చబడినది. శీర్షాసన సమయమున శరీరరూప వృక్షమును గ్రహించవచ్చును.

శరీరరూప వృక్షము స్వరూపముతో ననిత్యమైనను సృష్టిప్రవాహ రూపమున నిత్యమైయున్నది. ఈ విలక్షణ కార్యమును విరచించు విధాత యిందే యిమిడియున్నాడు. ౧౦౨

"బ్రహ్మజ్ఞానముచే నమృతపదము ప్రాప్తించునని చెప్పుచున్నాడు."

103 యదిదం కిఞ్చ జగత్సర్వం ప్రాణ ఏజతి నిఃసృతమ్ ।
మహద్భయం వజ్రముద్యతం య ఏతద్విదు
రమృతాస్తే భవన్తి ॥ ౨. ౩. ౨. ॥

౧౦౩. యత్, ఇదమ్, కిమ్, చ, జగత్, సర్వమ్, ప్రాణే, ఏజతి, నిఃసృతమ్, మహద్భయమ్, వజ్రమ్, ఉద్యతమ్, యే, ఏతత్, విదుః, అమృతాః, తే, భవన్తి ॥ ౧౦౩ ॥

౧౦౩. (నిఃసృతమ్) వెలువడిన-ఉత్పన్నమైన. (యత్ ఇదమ్ కిం చ జగత్ సర్వమ్) ఈ కనబడుచున్న జగత్తంతయు, (ప్రాణే) ప్రాణులకు ప్రాణరూపముగనున్న పరమాత్మయందు, (ఏజతి) చేష్టచేయుచున్నది-స్వకర్మలందు ప్రవృత్తమగుచున్నది. ఆపరమాత్మ, (మహద్భయమ్) వివేకులకు భయముగొల్పువాడు, (వజ్రమ్) వజ్రమువలె పీడను-బాధను కలిగించువాడు, (ఉద్యతమ్) జన్మమరణరూపపరివృత్తికి హేతువును నగు, (ఏతత్) ఈ రహస్యమును, (యే) ఎవరు, (విదుః) ఎరుగుదురో, (తే) వారు, (అమృతాః) ముక్తులు, (భవంతి) అగుదురు.

ప్రాణాయ నమో యస్య సర్వమిదం వశే (11-4-1) అను యథర్వవేద వచనానుసారము, భూరిలి వై ప్రాణః అను వైదిక ప్రమాణమునుబట్టి ప్రాణమన ఈశ్వరుడు. దురాచారులైన పురుషులకు; ఉద్యతమ్ వజ్రమ్=చేత ధరించబడిన శస్త్రమువలె, మహద్భయమ్=గొప్పభయంకరుడు. అతనియందు వృద్ధిజెందుచున్న యీ జగత్తంతయు నతనినుండియే, నిఃసృతమ్=ఉత్పన్నమై యున్నది. అతనిని తెలుసుకొనియే మోక్షము పొందగలడు. (ఉద్యతం వజ్రమ్-రూపకాలంకారము.)

ఈశ్వరుడు ప్రాణమువలె ప్రియమయినవాడు. అందరికి కర్మఫలములను అనుభవింప జేయువాడు. కావున దుష్కర్మల ఫలమగు దుఃఖమును కూడ అతనే

కల్పించును. ఈ భావమెరిగిన వివేకులు-దుష్కర్ములు ఇరువురుకూడ యతనికి భయపడుచుందురు. అప్పుడే దుష్కర్మలను వదలి మంచికర్మలను చేయుదురు. అటుల ఈశ్వరుని కర్మఫల ప్రదాతగను-సృష్టికర్తగను భావించు జ్ఞాని ముక్తుడు-కాగలడు.

కంటిలోబడ్డ నలుసు ఎంతయో బాధపెట్టును. అదియే దేహమువిూద పడిన బాధ యేమియు నుండదు. అదేవిధముగా సాంసారికములగు అత్యల్ప దుఃఖములను జూచి వివేకవంతుడగు పురుషుడు మిక్కుటముగ వ్యథజెందును. వైరాగ్యమును పొందును. ౧౦౩.

"పరమాత్ముని భయంకర స్వరూపమును వర్ణించుచున్నాడు."

104. భయాదస్యాగ్నిస్తపతి భయాత్తపతి సూర్యః । భయాదిన్ద్రశ్చ
వాయుశ్చ మృత్యుర్ధావతి పఞ్చమః ॥ ౨. ౩. ౩. ॥

౧౦౪. భయాత్, అస్య, అగ్నిః, తపతి, భయాత్, తపతి, సూర్యః, భయాత్, ఇన్ద్రః, చ, వాయుః చ, మృత్యుః, ధావతి, పఞ్చమః ॥ ౧౦౪ ॥

౧౦౪. (అస్య) ఈబ్రహ్మయొక్క, (భయాత్) భయమువలన, (అగ్నిః) అగ్ని (తపతి) మండుచున్నది, (భయాత్ సూర్యః తపతి) భయమువలన సూర్యుడు తపన మొనర్చుచున్నాడు. (భయాత్ చ) ఆతని భయమువలననే, (ఇంద్రః) విద్యుత్తు మెరయుచున్నది. (వాయుః) వాయువు వీచుచున్నది. (పంచమః మృత్యుః) ఐదవదగు మృత్యువుకూడా, (ధావతి) ఇటునటు పరుగిడి ప్రాణులను చంపుచున్నది.

సూర్యుడు, అగ్ని, వాయువు, మొదలైనవన్నీ పరమాత్ముని నియమముల నుల్లంఘించ జాలవు. రాజుగారి యాజ్ఞను రాజపురుషులెంత భయముతో పాలించెదరో యంతకంటె నెక్కువగా పరమాత్ముని నియమములు పాలించబడుచున్నవి. సూర్యోదయాలిందు కుదాహరణములు. ఇంతయేల సర్వప్రాణులకు భయంకరమైన మృత్యువుకూడ ఆతని భయముచేతనే సంచరించును. భగవంతుడెవ్వని మృత్యువు నచ్చగించడో వానికి దూరముగానే మృత్యువు పారిపోవును. అతనిని సమీపించ జాలదు. ౧౦౪

"బ్రహ్మ జ్ఞానులకు నుత్తమ జ్ఞానము లభించునని చెప్పుచున్నాడు."

105- ఇహ చేదశకద్ బోద్ధుం ప్రాక్ శరీరస్య విస్రసః । తతః సర్గేషు లోకేషు శరీరత్వాయ కల్పతే ॥ ౨ ౩, ౪ ॥

౧౦౫. ఇహ, చేత్, అశకత్, బోద్ధుమ్, ప్రాక్, శరీరస్య, విస్రసః, తతః, సర్గేషు, లోకేషు, శరీరత్వాయ, కల్పతే ॥ ౧౦౫ ॥

౧౦౫. (శరీరస్య) శరీరము (విస్రసః) విధ్వంసమగుటకు, (ప్రాక్) పూర్వము, (ఇహ) ఈజన్మలో-ఈలోకములో, (బోద్ధుమ్) ఆపరమాత్మను ఎరుగుటకు, (అశకత్ చేత్) శక్తిగలవాడగుచో [మంచిది. ఎరుగనిచో] (తతః) ఆ యజ్ఞానమువలన, (సర్గేషు లోకేషు శరీరత్వాయ) రెండవసారి రచించబడు పృథివ్యాదులందు, భిన్నభిన్న శరీర గ్రహణార్థము, (కల్పతే) సంసిద్ధుడైయుండుచున్నాడు.

ఇక్కడ. "మంచిది ఎరుగనిచో" అను శబ్దముల నధ్యాహారముగ తీసుకొనకుండుచో నుత్తరార్థమున కర్థమిట్లుండును. "తతః=అజ్ఞానమువలన సర్గేషు లోకేషు=సృష్ట్యాదిలో రచించబడు నమైథున సృష్టిలో, శరీరత్వాయ=మానవ శరీర గ్రహణార్థము, కల్పతే=సమర్థుడగుచున్నాడు."

అద్వైతవాదము ముక్తినుండి పునరావృత్తిని స్వీకరించదు. వేదమటులెఱ చెప్పుటలేదు. ముక్తికాలము ముగిసిన తర్వాత ముక్తాత్మ యమైథున సృష్టిలో జన్మించి మరల తరించుననియు జీవుడు-దేవుడు ఎన్నడు ఒకరు కారనియు, ఎంత పరమపదము పొందినను జీవుడు బ్రహ్మలో నైక్యము చెందడనియు వైదిక సాహిత్యము చెప్పుచున్నది. అద్వైతులు బ్రహ్మజ్ఞానులు కానివారు బ్రహ్మలు కాజాలరు. వారికి పునర్జన్మ లభించునను స్వసిద్ధాంత పోషణ వ్యామోహముచే 'మంచిది, ఎరుగనిచో' అనుశబ్దములను అధ్యాహారముగ తీసుకొని సంతుష్టులయ్యెదరు. వైదికులు అట్లు గాదు. మోక్షకాలము చాలా పెద్దదికనుక అంతకాలమువరకే జననమరణములు లేకుండ యుండుననియు, తర్వాత మోక్షమునుండి తిరిగి రావలసియే యుండుననియు నుడివెదరు. కావున వారికి రెండర్థములు ఇష్టాపత్తులే. ౧౦౫

"ఆత్మదర్శన క్రమములను వివరించుచున్నాడు."

106. యథాదర్శే తథాత్మని యథా స్వప్నే తథా పితృలోకే ।
యథాప్సు పరీవ దదృశే తథా గంధర్వలోకే చాయా తపయో
రివ బ్రహ్మలోకే ॥ ౨. ౩. ౫ ॥

౧౦౬. యథా, ఆదర్శే, తథా, ఆత్మని, యథా, స్వప్నే, తథా, పితృలోకే, యథా, అప్సు, పరి, ఇవ, దదృశే, తథా. గన్ధర్వలోకే, ఛాయాతపయోః, ఇవ, బ్రహ్మలోకే ॥ ౧౦౬ ॥

౧౦౬. (ఆత్మని) శుద్ధమనస్సు గలవారి మనోవృత్తిలో-నిర్మల బుద్ధి యందు ధ్యానయోగముచే నాత్మ (యథా, ఆదర్శే) ఎటుల అద్దములో కనబడునో, అటుల కనబడును. (పితృలోకే) కర్మిష్ఠులగు పితరులనుండి పొందిన యుపదేశము వలన-బద్ధధ్యానము ద్వారా యాత్మ, (యథా స్వప్నే) స్వప్నములో జాగరిత సంస్కారములవలన పదార్థములతో సంబంధము లేకుండగనే ఎటుల కనబడునో, (తథా) అటులనే గోచరించును. (గంధర్వలోకే) గాయకులద్వారా పొందిన ధ్యానముచే నాత్మ, (యథా అప్సు తథా పరీవ దదృశే) నీటిలో శరీరము అస్పష్టముగ కనబడునటుల, ఆభాసప్రాయముగ ప్రతీతమగును. (ఛాయాతపయోః ఇవ) నీడ-ఎండలవలె, (బ్రహ్మలోకే) బ్రహ్మాండపు మూర్ధమున-మస్తకములో-బ్రహ్మజ్ఞానుల యవస్థలో, నిర్వికల్ప సమాధిద్వారా బుద్ధికి పురుషునకునున్న స్పష్ట భేదము గాంచనగును.

అద్దములో ప్రతిబింబమును చూచుచున్నాము. కలలో వస్తువులను విచిత్రరూపములో గాంచుచున్నాము. నీటిలోనున్న పదార్థములను అస్పష్టముగ నవలోకించుచున్నాము. అటులనే ఇతరసాధనముల ద్వారా ఆత్మ స్పష్టముగ తెలుసుకొనబడ జాలదు. ఆత్మ పరమాత్మలు కలిసి మెలసి యున్నవి. వేర్వేరు వస్తువులైనను రెంటికి స్థానాంతరముండదు. వ్యాప్యవ్యాపకులుగా కలిసి మెలసి యున్నవి. జ్ఞానము వలననే-సమాధిద్వారానే వాని యదార్థరూపమును తెలుసు కొనగలము. ౧౦౬

“ ఇంద్రియముల స్వరూపమును ఎరిగిన ధీరుడు శోకించడు.”

**107.** ఇన్ద్రియాణాం పృథగ్భావ ముదయాస్త మయౌ చ యత్ ।
పృథగుత్పద్య మానానాం మత్వా ధీరో న శోచతి ॥అ. ౩. ౬.॥

౧౦౭. ఇన్ద్రియాణామ్, పృథక్, భావమ్, ఉదయాస్తమయౌ, చ, యత్, పృథక్, ఉత్పద్యమానానామ్, మత్వా, ధీరః, న, శోచతి ॥ ౧౦౭ ॥

౧౦౭. (పృథగుత్పద్యమానానామ్) వేరువేరు తత్వముల నుండి పుట్టుచున్న, (ఇంద్రియాణామ్) ఇంద్రియములయొక్క, (పృథగ్భావమ్) ఆత్మకు భిన్నత్వము, (చ) మరియు, (యత్) ఏదైతే, (ఉదయాస్తమయౌ) ఉత్పత్తిప్రళయములు-జాగ్రదవస్థలో నుత్పత్తి-నిద్రావస్థలో ప్రళయము మొ॥ ఇంద్రియ ధర్మములు చైతన్యశక్తికంటె, (పృథక్) వేరని, (మత్వా) తలచి, (ధీరః) ధీరుడు, (న శోచతి) శోకించడు.

ఇంద్రియములు బహిర్ముఖములు. వానిని ననుసరించితే వానిద్వారా వాని విషయములగు రూప రస గంధాదులనే పొందును. పరమాత్మ చింతనగలవాడు ఇంద్రియములు నశ్వరములని- వానిద్వారా పొందబడు సుఖములు క్షణికములని భావించును. అటువంటి ధీరుడు శోకించడు. ఇంద్రియములతో పరమాత్మ సంయుక్తుడుగాడు. జీవునకు సంబంధముండును. కావున శరీరేంద్రియములకంటె ఆత్మ పరమాత్మలు భిన్నులని చెప్పబడినది. ౧౦౭

రెండు మంత్రములచే బరమాత్ముని సూక్ష్మత్వమును వర్ణించుచున్నాడు,”

**108** ఇన్ద్రియేభ్యః పరం మనో మనసః సత్త్వ ముత్తమమ్ । సత్త్వాదధి
మహానాత్మా మహతోఽవ్యక్త ముత్తమమ్ ॥ అ. ౩. ౮. ॥

౧౦౮. ఇన్ద్రియేభ్యః, పరం, మనః, మనసః, సత్త్వమ్, ఉత్తమమ్, సత్త్వాత్, అధి, మహాన్, ఆత్మా, మహతః, అవ్యక్తమ్, ఉత్తమమ్ ॥ ౧౦౮ ॥

౧౦౮. ‘ఇంద్రియేభ్యః’ ఇంద్రియములకంటె-వాని యర్థములంటె, ‘మనః’ మనస్సు, ‘పరమ్’ సూక్ష్మమైనది, ‘మనసః’ మనస్సుకంటె, ‘సత్త్వమ్’ సత్త్వగుణ విశిష్టమగు బుద్ధి, సమిష్టిలో అహంకారవికారము, ‘ఉత్తమమ్’ శ్రేష్ఠమైనది. ‘సత్త్వాత్’ బుద్ధికంటె, ‘అధి’ గొప్పది-సూక్ష్మము అయినది. ‘మహాన్ ఆత్మా’ మహత్తత్త్వము, వ్యష్టిలో చిత్తము, సమిష్టిలో మహత్తత్త్వము. ‘మహతః’ మహత్తత్త్వము

కంటె, 'అవ్యక్తమ్' అవ్యాకృతి-ప్రకృతియను పేరులుగల ప్రకటితముగాని కార ణము; వ్యష్టిలో నహంకారము-సమిష్టిలో ప్రకృతి, 'ఉత్తమమ్' సూక్ష్మమయినది-నిర్మలమయినది.

మనుష్యుడు తన ధ్యేయమగు బ్రహ్మను ప్రత్యక్షమొనర్చుకొనుటకై యింద్రియ విషయములను వదలి యంతర్ముఖుడు కావలయును. అందుకై క్రమక్రమముగా నంతః కరణాది తత్వములు వర్ణించబడినవి. ౧౦౮.

'' మరల పరమాత్ముని సూక్ష్మత్వమును చెప్పుచున్నాడు.

109. అవ్యక్తాత్తు పరః పురుషో వ్యాపకోఽలిఙ్గ ఏవచ । యం జ్ఞాత్వా ముచ్యతే జన్తు రమృతత్వం చ గచ్ఛతి ॥ అ. 3. ౮. ॥

౧౦౯. అవ్యక్తాత్, తు, పరః, పురుషః, వ్యాపకః, అలిఙ్గః, ఏవ, చ, యం, జ్ఞాత్వా, ముచ్యతే, జన్తుః, అమృతత్వమ్, చ, గచ్ఛతి ॥ ౧౦౯ ॥

౧౦౯. 'అవ్యక్తాత్ తు' ఉపాదానకారణమగు ప్రకృతికంటె నిశ్చయముగ, 'పురుషః' పరమాత్మ, 'వ్యాపకః' వ్యాపకుడు, 'చ' మరియు, 'అలింగః' లింగరహితుడు, 'పరః' సూక్ష్ముడు-శుద్ధుడు, 'ఏవ' అయియున్నాడు. 'యం' ఎవనిని, 'జ్ఞాత్వా' ఎరిగి, 'జంతుః' (జీవము) మనుష్యుడు, 'ముచ్యతే' అవిద్యాది దుఃఖముల నుండి విడివడి, 'అమృతత్వమ్' అమరత్వమును-మోక్షమును, 'గచ్ఛతి' పొందుచున్నాడు.

మూడవ వల్లిలో చెప్పిన భావములను పరమాత్మ స్వరూపము అతి సూక్ష్మమగుటచే విశేష వివరణార్థమని మరల నిచ్చట యుల్లేఖించెను. ౧౦౯

" పరమాత్మ జ్ఞానమే ముక్తికి సాధనమని చెప్పుచున్నాడు."

110. న సంవృశే తిష్ఠతి రూపమస్య న చక్షుషా పశ్యతి కశ్చనైనమ్ ।
హృదా మనీషా మనసాభి క్ ప్తో య ఏతద్విదుర మృతాస్తే
భవన్తి ॥ అ. 3. 9. ॥

న, సంవృశే, తిష్ఠతి, రూపం, అస్య, న, చక్షుషా, పశ్యతి, కశ్చన, ఏనమ్, హృదా, మనీషా, మనసా, అభిక్ళ్ప్తః, యే, ఏతత్, విదుః, అమృతాః, తే, భవన్తి ॥

౧౧౦. (సందృశే) ఎదుట [illegible], ([illegible]) [illegible] రూపమెద్దియును, (న తిష్ఠతి) లేదు. (ఏనమ్) ఇతనిని. (కశ్చన) ఎవడును. (చక్షుషా,) చక్షురాదీంద్రియములతో, (న పశ్యతి) చూడజాలడు ([illegible]) [illegible] యస్థమగు, (మనీషా) మనస్సుయొక్క సంకల్ప [illegible] బుద్ధియొక్క, (మనసా) మనన సాధనములతో, ([illegible]) [illegible] వ్యాపించి యున్న పరమాత్మ గ్రహింపబడుచున్నాడు. (యే) ఎవ్వరైతే, (ఏతత్ విదుః) ఈ పరమాత్మను ఎరుగుదురో, (తే) వారు, (అమృతాః భవంతి) జనన మరణములనుండి ముక్తులగుదురు. ౧౧౦

" ముక్తి స్వరూపమును ముచ్చటించుచున్నాడు. "

111. యదా పఞ్చావ తిష్ఠన్తే జ్ఞానాని మనసా సహ । బుద్ధిశ్చ న
విచేష్టతి తామాహుః పరమాం గతిమ్ ॥ ౨. ౩. ౧౦. ॥

౧౧౧. యదా, పఞ్చ, అవతిష్ఠన్తే, జ్ఞానాని, మనసా, సహ, బుద్ధిః, చ, న, విచేష్టతి, తామ్, ఆహుః, పరమామ్, గతిమ్ ॥ ౧౧౧ ॥

౧౧౧. "యదా" ఎప్పుడైతే, "పంచజ్ఞానాని" పంచజ్ఞానేంద్రియములు "మనసాసహ" మనస్సుతో సహా, "అవతిష్ఠంతే" చంచలము లేకుండా స్థిరముగా నుండుచున్నవో, "చ" మరియు, "బుద్ధిః" స్వవ్యాపారములలో నుండు బుద్ధియు, "న విచేష్టతే" విరుద్ధ చేష్టలు చేయదో, "తామ్" ఆయవస్థను విద్వాంసులు, "పరమాం గతిం ఆహుః" జీవన్ముక్తదశయని చెప్పుదురు. ౧౧౧

" యోగావస్థను వర్ణించుచున్నాడు. "

112. తాం యోగమితి మన్యన్తే స్థిరా మిన్ద్రియ ధారణామ్ ।
అప్రమత్త స్తదా భవతి యోగో హి ప్రభవాప్యయౌ ॥ ౨. ౩. ౧౧

౧౧౨. తామ్, యోగమ్, ఇతి, మన్యన్తే, స్థిరామ్, ఇన్ద్రియధారణామ్, అప్రమత్తః, తదా, భవతి, యోగః హి, ప్రభవాప్యయౌ ॥ ౧౧౨ ॥

౧౧౨. "తాం స్థిరాం ఇంద్రియ ధారణమ్" అటువంటి స్థిరమైన, అభ్యంతరేంద్రియమగు బుద్ధియొక్క ధారణమును, "యోగమ్ ఇతి" యోగసిద్ధియని

'మన్యంతే' తలచుచున్నారు. 'తదా' అప్పుడు యోగి, 'అప్రమత్తః భవతి' ప్రమాదరహితుడగు చున్నాడు. 'హి' ఏలయనగా, 'యోగః' యోగమే, 'ప్రభవాప్యయౌ' సద్గుణోత్పత్తి, దుష్టసంస్కారముల నాశనము జరుపును. ౧౧౨

---

" రెంటు మంత్రములచే యోగగమ్యుడగు పరమాత్మను నిరూపించుచున్నాడు."

113. నైవవాచా న మనసా ప్రాప్తుం శక్యో న చక్షుషా । అస్తీతి బ్రువతోఽన్యత్ర కథం తదుపలభ్యతే ॥ ౨. 3 ౧౨. ॥

౧౧౩. న, ఏవ, వాచా. న, మనసా, ప్రాప్తుమ్, శక్యః, న, చక్షుషా, అస్తి ఇతి, బ్రువతః, అన్యత్ర, కథమ్, తత్, ఉపలభ్యతే ॥ ౧౧౩ ॥

౧౧౩. (న ఏవ వాచా ప్రాప్తుం శక్యః) వాణితోనైతే పొందవీలు లేనివాడు, (న మనసా) మనస్సుతో పొందశక్యము కానివాడు. (న చక్షుషా) కంటితోను గ్రహించుటకు వీలు కానివాడు. అటులైనప్పుడు, (అస్తీతి బ్రువతః) కేవలము ఉన్నాడని చెప్పుటకంటె, (తత్ అన్యత్ర) ఇంకొక విధముగ, (కథమ్ ఉపలభ్యతే) అనిర్వాచ్యుడైన అతను ఎటుల లభించగలడు ?

పరమాత్మ యింద్రియములచే గ్రహించబడు శబ్దాది విషయములలో నొకటి కాకుండుటచే నింద్రియ గోచరుడు కాడు. సాంసారిక వస్తువులలో న్యూనాధిక భావములు కనబడుచున్నవి. ఈ హెచ్చుతగ్గులకు సమాప్తి-అవధి ఒకటి యుండి తీరవలయును. అదియే పరబ్రహ్మమని యాస్తికుల కథనము. సృష్టి వైచిత్ర్యమును, రచనాచాతుర్యమును వీక్షించి జగత్కర్త ఈశ్వరుడున్నాడని మనస్సులో నిశ్చయించుకొనవలసినదే కాని మాటలతో చిత్రించుటకు శక్యము కాదు. (ఇది నచికేతుని వాక్యమని యొకరన్వయించిరి. ) ౧౧౩

---

114. అస్తీత్యేవోపలబ్ధవ్య స్తత్త్వ భావేన చోభయోః । అస్తీత్యేవోపలబ్ధస్య తత్త్వ భావః ప్రసీదతి ॥ ౨. 3. ౧3. ॥

౧౧౪. అస్తి, ఇతి, ఏవ, ఉపలబ్ధవ్యః, తత్త్వభావేన, చ, ఉభయోః, అస్తి, ఇతి, ఏవ, ఉపలబ్ధస్య, తత్త్వభావః, ప్రసీదతి ॥ ౧౧౪ ॥

౧౧౪. 'ఉభయోః' ఉన్నది-లేదు అను రెండింటిలో, 'తత్త్వభావేన' ఆకాశాది పంచతత్త్వ సంబంధములైన కార్యములతో, 'చ' మరియు, సూక్ష్మబుద్ధి

తోను, 'అస్తి ఇతి ఏవ ఉపలబ్ధవ్యః' కనబడని నియంత-పరమాత్మ ఉన్నాడనియే ఉపలబ్ధ మొనర్చవలయును. లేనిచో ఏనియంత లేకుండగనే పంచతత్త్వములు నియమపూర్వకముగ నెటులుండగలుగును ? 'అస్తి ఇతి ఏవ ఉపలబ్ధస్య' ఉన్నాడనే నమ్మకముతో నుపలబ్ధ మొనర్చు మనుష్యుని, 'తత్త్వభావః' శరీరేంద్రియాత్మల సముదాయము, 'ప్రసీదతి' ప్రసన్నమగుచున్నది. ఆనందమును అనుభవించును.

('ఉభయోః' పరమాత్మను ఒప్పుకొను వారేగాని ఒప్పుకొనని వారేగాని ఇద్దరకి, 'తత్త్వభావేన' వాస్తవముగా, 'అస్తి ఇతి ఏవ ఉపలబ్ధవ్యః' ఉన్నాడు అనియే ఆపరమాత్మ ఉపలబ్ధ మొనరించ తగినవాడు. ఏలయనగా, 'అస్తి ఇతి ఏవ ఉపలబ్ధస్య' ఉన్నాడని నిశ్చయముగా నుపలబ్ధ మొనర్చువాని యొక్క తత్త్వభావము, సత్యజిజ్ఞాస, 'ప్రసీదతి' వికసితమగుచున్నది. అనియు అన్వయించవచ్చును.) ౧౧౪

---

"పరమాత్మ సాక్షాత్కారముచే గలుగు ఫలమును చెప్పుచున్నారు."

115· యదా సర్వే ప్రముచ్యన్తే కామా యేఽస్య హృది శ్రితాః ।
అథ మర్త్యోఽమృతో భవత్యత్ర బ్రహ్మ సమశ్నుతే ॥౨.౩.౧౪।

౧౧౫. యదా, సర్వే, ప్రముచ్యన్తే, కామాః, యే, అస్య, హృది, శ్రితాః, అథ, మర్త్యః, అమృతః, భవతి, అత్ర, బ్రహ్మ, సమశ్నుతే ॥ ౧౧౫ ॥

౧౧౫. (హృది శ్రితాః యే కామాః సర్వే) హృదయ [అంతఃకరణ]మునందు ఆశ్రితములైయున్న కామవాసనలన్నియు, (ప్రముచ్యంతే) వైరాగ్యముచే దూరములెప్పుడగునో, (అథ) అప్పుడే-ఆవెనువెంటనే, (మర్త్యః అమృతః భవతి) మనుష్యుడు ముక్తుడగుచున్నాడు. (అత్ర బ్రహ్మ సమశ్నుతే) ఈ ముక్తిదశలో బ్రహ్మానందమును అనుభవించుచున్నాడు.

చిత్తవృత్తులు-కామవాసనలు నశించినచో నిష్కాముడగుచున్నాడు. అప్పుడతను మృత్యుబంధనముల నుండి ముక్తుడై యీశ్వరుని పొందగలుగుచున్నాడు. ౧౧౫

"శాస్త్రముయొక్క యంతిమ ప్రయోజనమును సూచించుచున్నాడు."

116. యదా సర్వే ప్రభిద్యన్తే హృదయస్యేహ గ్రన్థయః । అథ
మర్త్యోఽమృతో భవత్యేతావద్ధ్యను (1) శాసనమ్ ॥ ౨. 3. ౧౫.

౧౧౬. యదా, సర్వే, ప్రభిద్యన్తే, హృదయస్య, ఇహ, గ్రన్థయః, అథ, మర్త్యః, అమృతః, భవతి, ఏతావత్, హి, అనుశాసనమ్ ॥ (1. పదమనుశాసనమ్)

౧౧౬. 'యదా ఇహ హృదయస్య సర్వే గ్రంథయః ప్రభిద్యంతే' ఎప్పుడైతే ఈలోకములో హృదయముయొక్క అశేష వాసనాది రూపములగు గ్రంథులు-ముడులు ఛిన్నభిన్నములై విడిపోవునో, 'అథ మర్త్యః అమృతః భవతి' అప్పుడే మనుష్యుడు అమృతు (ముక్తు) డగుచున్నాడు. 'ఏతావత్ హి అనుశాసనమ్' ఇంతమాత్రమే అనుగత శిక్షణము-పరంపరముగా వచ్చినశాసనము-శాస్త్రము యొక్క శిక్ష-ఉపదేశము.

శాస్త్రముపదేశించున దింతమాత్రమే. జిజ్ఞాసువు ఈశ్వరుని పొందుటకై పురుషార్థమొనర్పవలయును. విశేషజ్ఞుల సహాయము పొంది జిజ్ఞాసువు ఈశ్వర సమాప్తికై ప్రయత్నించవలయును, అభ్యసించవలయును, ఉపాయమాలోచించవలయును. శాస్త్రమింతకంటె మించి చెప్పునది లేదనేభావముతో 'ఏతావత్ హ్యనుశాసనమ్' అని చెప్పబడినది.

బాల్య కౌమార యౌవన వార్ధక్యదశలను భావించుట, కుంటి, గ్రుడ్డి, చెవిటి; స్త్రీ పురుష నపుంసకములు అని భావించుట; ఈ కార్యము నేరవేరినది; ఆ కార్యము కావలసియున్నది; ఒకరిని చంపెదను, ఇంకొకరిని కొట్టెదను మొదలుగాగల దలపులే గ్రంథులు. ఈ ముడులు విడిపోయినతప్ప పరిశుద్ధజ్ఞానము లభించదు. ౧౧౬

"జీవముయొక్క ఉత్క్రాంతిని వర్ణించుచున్నాడు."

17. శతం చైకా చ హృదయస్య నాడ్యస్తాసాం మూర్ధానమభి
నిఃసృతైకా । తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి విష్వఙ్ఙన్యా
ఉత్క్రమణే (1) భవతి ॥ ౨. 3. ౧౬. ॥

౧౧౬. శతమ్, చ, ఏకా, చ, హృదయస్య, నాడ్యః, తాసామ్, మూర్ధానమ్, అభినిఃసృతా, ఏకా, తయా, ఊర్ధ్వమ్, ఆయన్, అమృతత్వమ్, ఏతి, విష్వఙ్ అన్యాః, ఉత్క్రమణే, భవతి (I. పా॥ భవన్తి)

౧౧౬. 'హృదయస్య శతంచ ఏకా చ నాడ్యః' హృదయములో నూటఒక్క నాడులున్నవి. 'తాసాం ఏకా మూర్ధానమ్ అభి నిఃసృతా' అందులో సుషుమ్నయనునది యొకటి. బ్రహ్మరంధ్రమునకు వెళ్ళినది. 'తయా' ఆనాడి ద్వారా, 'ఊర్ధ్వమ్' బ్రహ్మరంధ్రముద్వారా పైకి, 'ఆయన్' ప్రయాణమొనర్చి-శరీరమును వదలిపెట్టిన జీవాత్మ, 'అమృతత్వమ్ ఏతి' ముక్తిని పొందుచున్నది. 'అన్యాః' ఆనాడి తప్ప మిగతా ౧౦౦ నాడులు, 'ఉత్క్రమణే' విపరీత ఫలము లిచ్చునవియు. 'విష్వఙ్' అనేకరకముల శరీరధారణకు హేతువులును, 'భవంతి' అగుచున్నవి.

జ్ఞానముతోబాటు కర్మయును కలిగియుండినచో బ్రహ్మపదము లభించును. యోగనిష్ఠులు కాని సామాన్యపురుషులు బ్రహ్మరంధ్రమునుండి ప్రాణమును వదల జాలరు. కావున ముందునుండియే యోగానుష్ఠాన మొనర్చవలయును. సామాన్య జనుల జీవాత్మ యితరరంధ్రముల నుండి నిష్క్రమించును. వారికది బంధనహేతు వగుచున్నది. భోగవిలాసములలో జీవితమును నష్టమొనర్చినవారికి నాత్మ యొక్క పదను, ఆత్మయొక్క ఉత్క్రమణ మొనర్చునది గమనించు జాలరు. కావున వారు మరణానన్తరమును ముక్తిని పొందజాలకపోవుటచే నీమంత్రోక్తరహస్యము వలన లాభమేమియు పొందజాలరు.

మాయావాదులు 'అహం బ్రహ్మాస్మి' యను జ్ఞానముపొందినచో ముక్తి లభించునని భావించుదురు. కాని యీమంత్రములో బ్రహ్మరంధ్రము ద్వారా ప్రాణమును వదలు యోగసిద్ధ పురుషుడే ముక్తి గాంచగలుగునని స్థిరీక రించబడినది. యోగానుష్ఠాన మొనర్చి సిద్ధుడు కాజాలనిచో 'అహం బ్రహ్మాస్మి' భావము ( సత్యమే కానిండు అసత్యమే కానిండు ) నిరుపయోగమని ( మాత్రము ) మాయావాదులు గ్రహించవలసి యున్నది. ౧౧౬

పంచకోశములకు ఆత్మ భిన్నమైనదని సూచించుటకుగాను శరీరము ముంజగడ్డితో నుపమించబడినది. బ్రహ్మ యవిద్యా ప్రభావముచే పరిచ్ఛిన్నస్వరూపుడై జీవాత్మగా-అంగుష్ఠమాత్రుడుగా మారుచున్నాడనియు, పుడకను విడదీయుట బ్రహ్మను తెలుసుకొనుటయే యనియు మాయావాదులు వాదించెదరు. నిజానికి వారిదృష్టిలో జగన్మిథ్యయనుటచే శరీరమూ లేదు. బ్రహ్మయే జీవమయ్యెననుటచే జీవమూలేదు. ఇక ముంజగడ్డి యుపమానము సరిపోవుటకు రెండువస్తువు లెక్కడయుండును ? ఇది యుపసంహారము మిథ్యా భూత వ్యవహారముతో నిచట పనిలేదు. కావున మాయావాద కల్పన మసంగతము.

జీవున కత్యంత ప్రియమైనది శరీరము. ఇందు జన్మజన్మాంతరముల నుండి అనాదికాలమునుండి సుఖము లనుభవించుచు వచ్చినది. కావున దీనియందు దానికి రాగమున్నది. దీనిని సామాన్యముగ వదలగోరదు. తప్పనిసరిగ వదలిపెట్ట వలసివచ్చిన చాలా ఖేదపడును. ఇదియే గ్రంథి. కావున యోగి స్వేచ్ఛగా మరణమును ప్రేమించవలయును. శరీరధారణమన్న యేవగింపు జనించవలెను. కనుకనే ముంజగడ్డితో పోల్చబడినది. ౧౧౮

'నచికేతసుని కథను ఉపసంహారమొనర్చుచు ఫలశ్రుతిని పేర్కొనుచున్నాడు.'

119. మృత్యుప్రోక్తాం నచికేతోఽథ లబ్ధ్వా విద్యామేతాం యోగ విధించ కృత్స్నం। బ్రహ్మ ప్రాప్తో విరజోఽభూద్వి మృత్యు రన్యోఽప్యేవం యో విదధ్యాత్మమేవ ॥ ౨. ౩. ౧౮. ॥

౧౧౯. మృత్యుప్రోక్తామ్, నచికేతః; అథ, లబ్ధ్వా, విద్యామ్, ఏతామ్, యోగవిధిమ్, చ, కృత్స్నమ్, బ్రహ్మప్రాప్తః, విరజః అభూత్, వి మృత్యుః అన్యః, అపి, ఏవమ్, యః విత్, అధ్యాత్మమ్, ఏవ ॥ ౧౧౯ ॥

౧౧౯. 'అథ మృత్యుప్రోక్తామ్' ఆలంకారికముగ మృత్యువుచే చెప్ప బడినది-బోధించబడినది- యమాచార్యుడు చెప్పినది. 'ఏతాం విద్యాం' ఈ బ్రహ్మ విద్యను, 'చ కృత్స్నమ్ యోగవిధిమ్' మరియు సంపూర్ణమైన యోగవిధానాన్ని, 'నచికేతః' నచికేతసుడు, 'లబ్ధ్వా' గురువునుండి పొంది, 'బ్రహ్మప్రాప్తః' బ్రహ్మను పొందినవాడై, 'విరజః' విరక్తుడును, రజోగుణ దోషరహితుడును, 'విమృత్యుః' విముక్తుడును, మృత్యుభయ రహితుడును, 'అభూత్' అయ్యెను. 'అన్యః అపి

యః, ఇతరులు కూడ యెవరైన, 'ఏవం విత్' ఈవిధముగ నెరిగినవాడైతే, 'అధ్యాత్మ మేవ' అధ్యాత్మవిద్యనే పొంది విముక్తులగుదురు. ("అన్యః అపి యః అధ్యాత్మం ఏవం విత్ ఏవ' ఇతరుడు కూడ ఎవడైనా అధ్యాత్మ విద్యను ఈవిధముగా ఎరిగియున్నటులయిన నిశ్చయముగ అతను మోక్షమును పొందును.)

ఇందు "బ్రహ్మ ప్రాప్తః" అని చెప్పబడియుండుటచే బ్రహ్మ వేరనియు, బ్రహ్మను పొందినవాడు వేరనియు, గోచరముగుచున్నది. కనుక జీవమెన్నటికి బ్రహ్మ కాజాలదని యుపనిషత్కారుని మంతవ్యము. బ్రహ్మయొక్క గుణములను ధరించుటయే బ్రహ్మభావమును పొందుట యగునుగాని బ్రహ్మయగుట మాత్రము కాదు. బ్రహ్మయే యగునని యుపనిషత్కారుని యభిమతమగుచో నటులనే 'బ్రహ్మైవ భవతి' బ్రహ్మయే యగునని ప్రయోగించి యుండెడివాడు. 'బ్రహ్మ ప్రాప్తః' అని వాడియుండెడివాడుకాదు.

కొందరీకథను ఆలంకారికమనియు, కొందరు జరిగినదనియు భావింతురు. పాఠకులు తమ మననశక్తి ననుసరించి యుభయవిధముల జ్ఞానమును పొందవచ్చును. సర్వజన సుగ్రాహ్యమైనది కథాపద్ధతియే. ౧౧౯

ఇతి ద్వితీయాధ్యాయే తృతీయావల్లీ. (షష్ఠీవల్లీ)
సమాప్తా యజుర్వేదీయేయ ముపనిషత్.

ఉపనిషత్తుయొక్క శ్రవణాంతమున గురుశిష్యు లిరువురు పరమాత్మని నుపాసించుచు శాంతిపాఠ మొనర్చెదరు.

ఓం సహనా వవతు—సహనౌ భునక్తు
సహవీర్యం కరవావహై
తేజస్వి నా వధీత మస్తు
మా విద్విషా వహై ॥
ఓం శాంతిః శాంతిః శాంతిః

కృష్ణామండలాంతర్గత మునునూరు గ్రామవాసి యగు అన్నె చలమన్నగారి జ్యేష్ఠపుత్రుడగు నాగయ్యగారికి జ్యేష్ఠ తనూజుడగు కేశవార్య శాస్త్రిచే రచించబడిన కఠోపనిషదార్యభాష్యము సమాప్తము.

ఓమ్

# ఆధ్యాత్మిక ప్రశ్నోత్తరి

(కఠోపనిషదార్య భాష్యము నందాయా తావులందు కలుగు సందేహములు – వానికి సమాధానములు.)

ప్ర:- దానములలో గోదానము సర్వశ్రేష్ఠమని భావించబడగా నచికేతసుడు పాపమని భావించి దెందులకు?

ఉ:- కారణమచ్చటనే చెప్పబడినది. పాలిచ్చి లాభము చేకూర్చుచున్నంతవరకు పాలించి, స్వార్థమునకుపయోగపడనంతటి ముసలివై పోయినప్పుడు దానము పేరుతో పరులకంటగట్టుట కృతఘ్నత క్రిందకు వచ్చును.

ప్ర:- కృతఘ్నత పాపమా?

ఉ:- కృతఘ్నత పెద్దపాపము. ఉపకారమునకు ప్రత్యుపకారముకూడ జరుగక పోవుటయేగాక అపకారమే జరుగుచో తాము ఉపకార మొనర్చిన ఇటువంటి పాటులకే గురియగుదు మేమో యని ప్రజలు ఉపకార మొనర్చరు, ఉపకారమనిన భయ పడుదురు. ఇటుల కృతఘ్నత ఉపకారము చేయనీయక, పరోపకార కార్యముల పట్ల ఉదాసీనతను, విముఖత్వమును కలిగించుచున్నది కావున మహా పాపకార్యమగుచున్నది.

ప్ర:- మనుష్యులను దానమొనర్చుట సభ్యతయా లేక ధర్మమా?

ఉ:- తండ్రికి కలుగబోవు అనర్థముల నూహించి పితృభక్తుడైన నచికేతసుడు పనికిరాని వస్తువులతో పాటు తానును దానమివ్వబడుచో తండ్రికి కలుగు దోషము పరిహరింపబడునని యూహించి యటులొనర్చెను. మనుష్యుని జడవస్తువువలె దానమిచ్చుట పొసగదు. కావున తండ్రియు విద్యావిజ్ఞాన సంపాదనార్థము గురువునకర్పించుటయే సంగతముగ భావించి మృత్యువన శ్లేష శబ్దమును వాడి ఆచార్యున కప్పగించెను. ఇది ధర్మమని భావించబడు దానము క్రిందకు రాదు.

ప్ర:- తండ్రి కఠినముగ శిక్షించినను నచికేతసుడు యమునితో మొదటి వరము శాన్త సంకల్పః॥ ౧.౧.౧౦. అని యెందులకు కోరెను?

ఉ:- నచికేతసుడు పితృభక్తి పరాయణుడు. కావున శాన్తశాంతి పొందగోరి

సర్వజిద్యజ్ఞ మాచరించిన తండ్రి కింకా క్రోధము పశమించక పోవుట శ్రేయము కాదని భావించి ముందు వరము నే అటుల కోరెను. దీని వలన నచికేతుని యుదాత్త పితృభక్తి పరాయణత కనబడు చున్నది.

ప్ర:- మహాత్ముడని యెవరి నందురు?

ఉ:- ఇది బుద్ధి వ్యవహారము మీద నాధారపడియున్నది. పరిచ్ఛిన్నమగు జీవాత్మ మహాత్ముడు కాజాలడు. కాని ప్రాకృత వస్తువుల మీద బుద్ధి యుంచక పరమాత్ముని యందుంచి తదనుగుణముగ వ్యవహరించు వాని గుణములు మహాంతము లగుటచే నతడు మహాత్ముడన బడును.

ప్ర:- అవిద్యవలన దుఃఖము లెటుల కలుగును?

ఉ:- అవిద్యవలన రాగద్వేష ములందు ప్రవృత్తి జనించును. ప్రవృత్తిచే పుణ్య పాపకర్మ లాచరించగా వాని సంస్కారము లంటు కొనును. వానివలన మహాదుఃఖములగు జన్మమరణములు సంభవించును.

ప్ర:- సాంసారిక వస్తువులను బుద్ధిమంతుడు బ్రహ్మజ్ఞాన ప్రాప్తిక ప్రతిబంధకములని యెందులకు భావించును?

ఉ:- సాంసారిక పదార్థములు శరీరమున కుపయోగించునవే కాని నేరుగా ఆత్మ కుపయోగ పడునవి గావు. ఆత్మ సంసర్గము లేని పుసి, గులిమి, మలము, ఉమ్మి, చీమిడి మొదలైనవన్నియు శరీరజన్యములయ్యును దుర్గంధయుతములును, అపవిత్రములునై యుండుచున్నవి. కావున బుద్ధిమంతుడు సాంసారిక పదార్థములను హేయములుగ దలచును.

ప్ర:- పాపమేర్పడు పరిస్థితులెవ్వి?

ఉ:- 1. పరమాత్ముడు ఉన్నాడనే నమ్మకము లేకుండుట. 2. పరమాత్ముడు సర్వవ్యాపకుడు కాడని భావించుట, అతడు పరిచ్ఛిన్నుడు, ఏకదేశీయుడు అను నిశ్చయము కలిగియుండుట. 3. పాపములాచరించినను వానినుండి రక్షించు శక్తి యొకటి యున్నదని నమ్మక మేర్పడుట. ఈ మూడు పరిస్థితులలో పాప ప్రీతి జనించును. పాపకార్యములొనర్చును.

ప్ర:- అనిత్య ద్రవ్యములతో యముడు నిత్యమును నెటుల పొందగలిగెను?

ఉ:- ధనాదుల వలన పరమాత్మ లభించదు. కావున వానియందు తగుల్కొనక [illegible] సదుపయోగమొనర్చుచో సత్ఫలితము కలుగును. దీనివలన అంతః

కరణము దూషితము గాకపోవుటయే గాక ఇంద్రియములు వశము నందుండును. యముడటులొసర్చి జితేంద్రియుడై బ్రహ్మజ్ఞాన ప్రాప్తి కర్హుడయ్యెను.

ప్ర:- విభుమాత్మానం మత్వా ధీరో న శోచతి (౨-౧-౪) ఎటుల?

ఉ:- లోకములో నేరములు, తప్పులు చేసి దుఃఖములనుభవించుచున్నారు. పట్టుబడినను తప్పించుకొనుటకు రాజ పురుషాదులకు గడ్డి తినిపింప ప్రయత్నించుదురు, కాని పరమాత్మ సర్వవ్యాపకుడగుటచే నతని కళ్ళలో నెవరును దుమ్ము కొట్టజాలరు. సర్వజ్ఞుడగుటచే సరిగా కర్మల ననుసరించి సుఖ దుఃఖముల ననుభవింపజేయును. ఈ దండన విధానమును అర్థం చేసుకొన్న ధీరుడు శోకముల పొందే కార్యముల నెందుకొనర్చును? అసలు ఆ పరిస్థితినే తెచ్చిపెట్టుకొనడు గదా!

ప్ర:- ఉక్త్వా శ్రుత్వా చ మేధావీ బ్రహ్మలోకే మహీయతే యగుచో నితర సాధనముతో పనియేమి?

ఉ:- ఉపనిషత్కారుడు మేధావియను శబ్దమును వాడి సమాధాన మొసగియే యున్నాడు. జ్ఞానము లేకుండగను, మనోమాలిన్యములు మాసిపోకుండగను మేధాబుద్ధి యేర్పడదు. మేధాబుద్ధి కలవానికి విజ్ఞాన మొకటియే గావలసి యుండును. ఈ కథను వినిన తర్వాత నదియు లభించును. కావున మేధాబుద్ధి కలవాడీ కథను వినినను చెప్పినను బ్రహ్మలోకమును పొందుట కర్హుడే యగును.

ప్ర:- ప్రాణముల నాపినంత మాత్రమున నింద్రియములు వశము లెట్లగును?

ఉ:- ఇంద్రియములు మనస్సున కాధీనములు, మనస్సు వాని నే కార్యములందు వినియోగించునో దానినే చేయును, రుధిర సంచారముచే మనస్సు గతి యొనర్చును, రక్త సంచారము లేకున్నచో మనస్సు పని చేయదు. ప్రాణములు కూడ స్తంభించును. ప్రాణము గతి యొనర్చనిచో శరీరమునందే చేష్టయు కనిపించదు.

ప్ర:- కొందరు గురువులు సిద్ధయోగులని చెప్పబడుదురు. వారిని గురించి మీ అభిప్రాయమేమిటి?

ఉ:- ఆసనాదులు దొమ్మరియాటలని [illegible] యమనియమాలు గ్రంథస్థము [illegible] గానీ [illegible], ప్రాణాయామ [illegible] యోగ [illegible]

ద్వారానో ఉపదేశాదుల ద్వారానో ప్రఖ్యాతి సంపాదించవచ్చును. నిజానికి అష్టవిధైశ్వర్యములను త్యజించనివాడు - స్త్రైణుడై సంచరించువాడు-పరిగ్రహమును త్యజించని వాడు, నిత్యము సినిమాలకై అహర్రహాలాడువాడు యోగి ఎటులగును? జితేంద్రియుడెటులగును? అతనికేసిద్ధి సిద్ధించును? కావున గురువుకు తగ్గ శిష్యులు శిష్యులకు తగ్గ గురువులు జతయగుచో బూటకపు ప్రచారమునకు - మహాత్మ్యమునకు అంతు యుండదుగదా?

ప్ర:- శ్రేయః ప్రేయో మార్గము లెటులుండును?

ఉ:- ముందు కష్టముగానుండి సుఖమైన ఫలితమిచ్చునది శ్రేయము. ధాన్యము విత్తి వ్యయప్రయాసలకోర్చుచో పండి పండల రెట్లు వృద్ధియగును. శ్రేయమిటులుండును. ఆధాన్యమునే యాహారమున కుపయోగించుచో మలముగా తయారై నశించుచున్నది. ఇటులనే ఆరంభమునందు సుఖప్రదముగ గోచరించి చివరకు వినాశనముగ పరిణమించునది ప్రేయో మార్గము.

ప్ర:- లోకము విషయ వాంఛలందెందుకు ప్రవృత్తమగుచున్నది?

ఉ:- దుస్సంగతి వలనను, జ్ఞానము తక్కువగా నుండుట వలనను, ఆత్మబలము లేకుండుట వలనను పరమాత్మయందు దృఢమైన జ్ఞానము విశ్వాసము కలుగదు. కావున భౌతిక విషయములు సుఖకరములుగా కనబడుచుండుటచే నావైపునకే మొగ్గును. పరాచః కామాననుయంతి బాలాః ౨.౧.౨. అని యుపనిషత్కారుడు చెప్పియే యుండెను.

పూర్వము జనకాది మహారాజు లైశ్వర్యవంతులయ్యును జ్ఞానులని ప్రసిద్ధి కెక్కిరిగదా?

ఉ:- విత్తైషణ వేరు, విత్తవంతుడగుట వేరు. ధనముండుట బ్రహ్మజ్ఞానమునకు ప్రతిబంధకముగాదు, ధనము భోగానుసారము విరక్తునకైనను లభించును. కావున ధనవాంఛ - విత్తైషణ బ్రహ్మజ్ఞాన ప్రతిబంధకమగును, అయినను వైరాగ్యమునకు ప్రాప్తవిత్తమడ్డురాదు, కనుకనే జనకాదులు విదేహులనబడునంత జ్ఞానులైరి.

ప్ర:- మనువు యస్తర్కేణానుసంధత్తే స ధర్మం వేద నేతరః అని చెప్పగా యముడు నైషా తర్కేణ మతిరాపనేయా యని విపరీతముగ నుడివెను?

మనువు ధర్మము - కర్తవ్యమును గురించి చెప్పెను. యముడు విజ్ఞానమును గురించి వివరించెను. కావున రెండును అవిరోధములే.

ప్ర:- ఋషులలో మతభేద ముండదా?

ఉ:- ఉండదు. ఉండినచో వారు ఋషులు గాజాలరు. స్థిరబుద్ధిలేని వారు, సత్యము పలుకనివారు ఋషులెటు లగుదురు? కావున ఋషులనబడు వారిలో మతభేదముండదు.

ప్ర:- దీనిని గుహ్యమ్ (71-42) అని యెందులకనబడెను?

ఉ:- మూర్ఖుడీ జ్ఞానమహిమను గ్రహించజాలడు. కావున అతనికి దీనివలన హితమేమియు చేకూరదు. అతనికిది గుహ్యమే ఇప్పటి వేదాంతులు బ్రహ్మను ఎరుగకుండగనే బ్రహ్మజ్ఞానోపదేశమొనర్చెదరు. శిష్యులనుండి దమ్మిడీలతోసహా ధనమును స్వీకరించుదురు. ధర్మము పేర నిష్ఠ మొచ్చి నటుల ధర్మ విరుద్ధముగ నాచరింతురు గృహస్థులకు జగన్మిథ్య యని యుపదేశ మిచ్చెదరు. తాము బైరాగులు సన్యాసులు అయియుండియు పీఠాధిపతులు మఠాధిపతులునునై గ్రామాధిపతులుగను జమీందారులుగను నుండుచున్నారు. కావున అటువంటి మూర్ఖునకీ శాస్త్రము గుహ్యముగ నుండవలసినదే

ప్ర:- ఇది సనాతనమై యుండియు గుహ్యమెట్లు?

ఉ:- జీవాత్మ స్వరూపమును నేటివారే చనిపోయిన తర్వాత యేమగునో ఎరుగ గలరు జీవాత్మ ద్రవ్యమా? గుణమా? సంయోగజమా? అజమా? జ్ఞానమా? జ్ఞానియా? నిత్యమా? అనిత్యమా? స్వాభావికముగ ముక్తమా? బద్ధమా? అను ప్రశ్నలందేమియు నెరుగని వానికీవిద్య గుహ్యమే కదా!

ప్ర:- శ్రావయేద్ బ్రహ్మ సంసది ౧ 3. ౧౨. అని యెందుకు చెప్పబడెను?

ఉ:- నేటి బాధ గురువులైన బోధగురువులు దీనిని గుహ్యమను వంకతో చాటుగా మూర్ఖుల చెవులలో నుపదేశించి ప్రతిష్ఠను పొందుచున్నారు. జ్ఞానుల సభలో నుపదేశించిన వారి బండారము బయటపడును. లోకజ్ఞాన మెరుగని యమాయకుని చేతిలో చెల్లని రూపాయి పెట్టి చెల్లినటుల చేయవచ్చును, కాని ఎరిగిన వానిని మరపించలేరుగదా! అటులనే జ్ఞానుల సమాజములో నుపదేశించ బడినప్పుడే దాని మహిమ - సత్యము బయటపడును. కావున నిది మూర్ఖులకే గుహ్యము, జ్ఞానులకైతే బహిరంగమేనని యుపనిషత్కారుడు వచించెను.

ప్ర:- ఉపాదేయ మన నేమి?

ఉ:- దోషములను తొలగించి లోటులను పూర్తిజేయు వస్తువులు ఉపాదేయములగును. జీవాత్మలో అల్పజ్ఞత, ఆనందాభావములున్నవి. వీనిని పూర్తి చేయునది పరమాత్మ యొక్కడే. అతను సర్వజ్ఞుడు, ఆనంద స్వరూపుడు. అతని నుపాసించియే జీవాత్మ యదార్థ జ్ఞానము, ఆనందమును పొందును. కనుక జీవాత్మ కుపాదేయము పరమాత్మ.

ప్ర:- హేయమని దేని నందురు?

ఉ:- దోషములను కలిగింపజేయుటచే ద్వేషించ తగినది హేయము. ప్రాకృతిక పదార్థములు అల్పజ్ఞతను - అశాంతిని పెంచునేగాని శమింపజేయజాలవు కనుక ప్రకృత్యుపాసనచే అజ్ఞానవృద్ధి, ఆనందాభావము సంభవించును. జీవాత్మకిది హేయము. దీనిని అనివార్యముగ త్యజించవలయును.

ప్ర:- ఉపేక్ష్య మనగ నెయ్యది?

ఉ:- ఉపాదేయ హేయములకు భిన్నముగ నుండునవి ఉపేక్ష్యములు. బ్రహ్మ విద్యా విషయమున మానవున కితర జీవులుపేక్షణీయములు. శరీరయాత్ర కుపయోగపడినను ఆధ్యాత్మిక జ్ఞానమున కుపకరించవు.

ప్ర:- భక్తులు పరమాత్మను దర్శించజాలరా?

ఉ:- చర్మ చక్షువులచే నెన్నడు దర్శించుట సంభవించదు. జ్ఞానోపార్జనము వలన మనస్సును శుద్ధమొనర్చుకొని, అహంకారావరణమును తొలగించిన వాడే బ్రహ్మను ఎరుగ గలుగును. జ్ఞానశూన్యమగు మూఢ భక్తి వలన పరమాత్మను నెరుగుట యసంభవము.

కలలో కనబడెనని ముఖాముఖిగ మాటలాడెనని చెప్పుదురే! అదంతయు నబద్ధమేనా?

ఇదంతయు నసంభవము. గంజాయి మత్తులో ప్రేలుపలుకులు. పరమాత్మ సర్వవ్యాపకుడు. ఆత్మయతని దర్శనము తానున్నచోటున అనగా తనలోనే గాంచవలయును గాని యన్యత్ర కాంచనేరదు. కావున పై మాటలు మంతవ్యములు గావు.

ప్ర:- సర్వభూతాంతరాత్మను పరిగ్రహించ లేని కారణ మేమిటి?

ఉ:- అత్యంత సమీప వస్తువు గోచరమగుటకు ౧. అద్దము ౨. వెలుతురు 3. అద్దము శుద్ధముగానుండుట, ౪. అద్దము కదలకుండుట. ౫. వస్తువునకు అద్దమునకు మధ్యనేమియు అడ్డులేకుండుట

అను నైను కారణములుండవలయును. ఇచ్చట ౧. మనస్సు అను దర్పణము. ౨. వేదజ్ఞానము అను ప్రకాశము. ౩. అంతఃకరణశుద్ధి. ౪. మనోనిశ్చలత్వము. ౫. అజ్ఞానావరణము లేకుండుట; ఇవన్నియు ఉండి ఆశ్రమములను క్రమముగా సేవించుట వలనగాని అభ్యాస వైరాగ్యముల వలనగాని బ్రహ్మజ్ఞానము లభించును.

ప్ర:- మరణించుటకు ముందే యీ శరీరములో బ్రహ్మజ్ఞానము పొందవలయు ననుటలో విశేషమేమిటి?

ఉ:- అన్ని జన్మలలో మానవ జన్మ శ్రేష్ఠమైనది. మోక్షప్రాప్తికిది యంతిమ సోపానము. ఇందు మేల్కొననిచో నధఃపతనమే. ప్రకృతి ఆత్మకెప్పుడు సహకారి కాజాలదు. ప్రకృతి స్థూలము ఆత్మసూక్ష్మము కావున ప్రకృతి యందు తగుల్కొనకూడదు. పరమాత్మయే గమ్యము. కనుక మరణించుటకు ముందే గ్రహించుచో నేదైనా కర్తవ్య మాచరింపగలడు.

ప్ర:- మృత్యువన ద్వేషమెందులకు ?

ఉ:- అనుభవించని వస్తువులందు ప్రేమగాని ద్వేషముగాని జనించదు. ఆత్మమృత్యువును ద్వేషించుచున్నదనగా నంతకు పూర్వము దానిని భోగించి యుండవలయును. అజ్ఞాని లీభావమును స్వీకరించరు. కావున వారు బాహ్య వస్తువులందు చిక్కుకొనడి మాటిమాటికి మృత్యువు వాతబడెదరు. కాని ఆత్మ జ్ఞానాభిలాషి మృత్యువును ద్వేషించును. దానిని తరించ దలచును.

ప్ర:- బ్రహ్మజ్ఞానము పొందుటచే మృత్యు ముఖమునుండి విముక్తులెటు లగుదురు?

ఉ:- మృత్యుభయము లేకుండుటయే మృత్యుముఖమునుండి విముక్తులగుట. అవిద్యచే శరీరమునే ఆత్మగా భావించువారు మృత్యువనిన భయపడెదరు. మృత్యువు శరీర ధర్మముగాని ఆత్మ ధర్మము కాదు. ఆత్మనిత్యము, అమరము. ఇటు లాత్మ తత్వమును నెరిగిన వానికి భయముండదు కదా! బ్రహ్మజ్ఞానమునకు ముందే ఆత్మజ్ఞానము కలుగవలసి యుండును.

ప్ర:- స్వర్గప్రాప్తి కర్మఫలము కదా! అయితే అది క్షీణించును. ఇక అమృతత్వ ప్రాప్తి యెటుల చేకూరును?

ఉ:- నిజమే క్షీణించును. సాధారణముగ నెక్కువ కాలముండు దానిని "అమరము" "అమృతము" అని అందురు. ఈ దృష్టితో దీర్ఘ కాలమనుభ

వించెదరనే భావముతో "అమృతత్వం భజన్తే" అని చెప్పబడినది.

ప్ర:- పునరావృత్తి (పునర్జన్మ) యగుచో ముక్తి మహాత్మ్యమేమున్నది?

ఉ:- ముక్తి యనగా విడుదల - ముందు బద్ధుడై యుండినచే ముక్తి సంభవము. అదే విధముగ బద్ధుడెవడగును? ముక్తుడేకదా! కావున ముక్తి బంధములు రెండును సాపేక్షికములు. అట్లుగాక ముక్తుడుబద్ధుడు కాడనియే భావించుచో బంధమును స్వాభావికమని స్వీకరించవలసియుండును. అప్పుడు ముక్తి ప్రసక్తియే యుండదు. ఇటుల శబ్దములే పునరావర్తన సిద్ధాంతమును బలపరుచు చున్నవి.

ప్ర:- ముక్తి అమృతత్వమని యేల చెప్పబడెను?

ఉ:- జీవాత్మకు సంభవించు నవస్థలు రెండే ఒకదాని యంతము మృత్యువు అనగా జన్మ; రెండవదాని యంతము జన్మ అనగా మృత్యువు. జన్మ మరణములిటుల సాపేక్షికములు సుఖానుభవమునందు శరీరము సాధనము. దానియంతము మృత్యువు. మృతశబ్దమునకు వ్యతిరేకము అమృతము అనగా జన్మ. ముక్తిలో మృత్యువును పొందు శరీరముండదు శరీరము లేకుండగనే ఆనందమనుభవించును. దానికి అంతము జన్మయే - అమృతమే కాని మృత్యువుకాదు. కావున ముక్తి తర్వాత జన్మ లభించునని తెలియుచున్నది. ఛాందోగ్యోపనిషత్తులో "న చ పునరావర్తతే" అను వాక్యపు శంకరభాష్యము మీద స్వామి ఆనందగిరిటీక వ్రాయుచు నీ కల్పములో తిరిగిరాడు అని వ్రాసెను. అనగా రెండవ కల్పములో జనించుననియే వారి మంతవ్యము.

పరమ పదము పొందిన జీవునకు బ్రహ్మకు భేదమేమైనా నుండునా? అప్పుడు జీవము జీవమే. దాని యల్పజ్ఞత దూరము గాదు.

జీవుల యల్పజ్ఞత్వ మెందులకు నశించదు?

జీవుడు పరిచ్ఛిన్నుడు. పరిచ్ఛిన్నుని గుణములనంతము లెటులగును? భూమి కంటె సూర్యుడు 13లక్షల పెద్దవాడయ్యును రాత్రులందు ప్రకాశమును నివ్వజాలడు. అతని శక్తి పరిమితము. అగ్నిసంయోగముచే లోహమెట్టులైనడి ప్రకాశకత్వ దాహకత్వగుణముల పొందిన పొందకున్నను గాని తన భార గుణమును వీడి యగ్నివలె భారరహితము కాజాలదు కదా! అటులనే జీవాత్మ యొక్క అల్పజ్ఞత నశించదు.

ప్ర:- క్షురస్య ధారా నిశితా దురత్యయా దుర్గం పథః ౧. ౩. ౧౪. యగుచో దానిని కాంక్షించుటెందులకు?

ఉ:- పొట్టకూటికై కూలివాడేదినమున కాదినమే శ్రమ పడుచున్నాడు. రైతు ఇంకా కొంతపాటుపడి ఎక్కువ కాలమున కొకసారియే తగినంత భత్యము కూడబెట్టుకొనుచున్నాడు. ఇటులనే కష్టసాధ్యమగు నీమార్గమున నడచుటచే (432 కోట్ల వర్ష పరిమితిగలది సృష్టి అంతయే ప్రళయము, ఈరెండు ఒక బ్రహ్మదినము, ఆ లెక్క ప్రకారము కల్పము అనగా ౧౦౦ వర్షములు, 432 కోట్లు X2X360X100=311040000000000 మానవ వర్షములగును.) కల్ప పర్యంతము జీవాత్మ మోక్షానందమనుభవించును. ఆకలి దప్పికలుండవు. ఇది సామాన్యమా?

ప్ర:- పంచకోశములన నెవ్వి?

ఉ:- ౧ అన్నమయ కోశము. త్వక్కు మొదలుకొని యస్థిపర్యంతమునున్న పృథివీమయ సముదాయము.

౨. ప్రాణమయకోశము. ప్రాణాపానోదాన వ్యాన సమానాదులు అను వాయువుల సముదాయము.

౩. మనోమయకోశము:- మనస్సు, అహంకారము, వాక్పాణి పాద పాయూపస్థములను పంచ కర్మేంద్రియముల సముదాయము.

౪. విజ్ఞానమయ కోశము:- బుద్ధి, చిత్తము, పంచజ్ఞానేంద్రియములసమూహము. జీవము దీనిచే జ్ఞానాది వ్యవహారము లొనర్చును.

౫. ఆనందమయకోశము:- ప్రీతి, ప్రసన్నత, న్యూనాధికానందము లుండును. దీనికాధారము కారణ రూప ప్రకృతి.

ఈ కోశములగలననే జీవము జ్ఞాన కర్మోపాసనల ననుష్టించును.

ప్ర:- సర్వవ్యాపకుడగుటచే పరమాత్మ లోపల బయట నుండగ లోపలనే చూడవలయునని యుపదేశమెందుల కివ్వబడినది?

ఉ:- బయట ప్రకృతిలో పరమాత్మ వ్యాపించి యున్నాడు. ప్రకృతి స్థూలము కావున స్థూలమే ముందు గ్రహించబడును. నువ్వులలో నూనె వ్యాపించి యున్నను నూనెను మాడలేము నువ్వులనే చూచుదుము. అటులనే ఆత్మ కంటె ప్రకృతి స్థూలమైనది. కావున జీవములో ప్రకృతి యుండజాలదు. జీవములో బ్రహ్మయే వ్యాపించి యుండును. కావున సాధకు డాత్మలోపల నీక్షించుచో బ్రహ్మను గాంచ గలుగును గాని బయట గాంచ జాలడు.

సుషుప్తి సమాధి మోక్షేషు బ్రహ్మరూపతా యని కపిలుడు బాహ్య జగత్తుతో సంబంధమును వదలిన పరిస్థితులగు సుషుప్తి - సమాధి - మోక్షములందే బ్రహ్మరూపమును గాంచ గలుగునని చెప్పియుండెను. ఇందు సుషుప్తి దృష్టాంతము, సమాధి సాధనము, ముక్తి సాధ్యమని గ్రహింపవలయును.

సుషుప్తి యందు బాహ్య వస్తువులతో సంబంధముండదు. ఇంద్రియములు పని చేయవు. నిద్రలేచిన తర్వాత ఆనందముగా - హాయిగా నిద్రపోయితినని భావించును. కారణమేమిటి? ఇంద్రియములు బాహ్యవస్తువులతో సంబంధముంచక పోవుటయే కదా! ఈ రహస్యమును తెలుసుకొన్న జ్ఞాని సుషుప్తి చెందకయే ఇంద్రియములను బాహ్య ప్రవృత్తుల నుండి నివృత్తి మొనర్చుకొన ప్రయత్నించును. అదియే సమాధి. సతతము సమాధిని అభ్యసించు చుండుటచే మోక్షము లభించును.

ప్ర:- పరమాత్మ జీవాత్మలోనే కనబడున దెటుల? అంతట నిండి యుండినప్పుడు ప్రకృతిలో కూడ గాంచవచ్చును గదా? అట్లు గాంచుటకు వీలులేనిచో ఉన్నాడనుటకు ప్రమాణమేమి?

స:- ప్రకృతిలో నియమ బద్ధముగ సంయోగ వియోగములు జరుగుచుండుటయే పరమాత్మ యున్నాడనుటకు ప్రమాణము. సంయోగ విభాగములు పరస్పర విరుద్ధ కార్యములు. కావున నివి రెండు దేనికి స్వాభావికములు కాజాలవు. ఇవి నైమిత్తికములు. పరమాణువులను పట్టుకొను సూక్ష్మసాధనములేదు. కావున వానిలో గతి కలిగించు శక్తి లోపలనే ఉండి తీరాలి. అందు ప్రాణముండే అవకాశము లేదు కావున గతి జరుగుచున్నదనుట కను వీలులేదు. ఆకర్షణ వికర్షణములు కూడ పరస్పర విరుద్ధములు కావున వాని వలనను గతి సంభవించదు. కావున వానిలో గతి సర్వాంతర్యామి యగు పరమాత్ముని వలననే కలుగుచున్నదని భావించవలయును.

ప్రకృతి మలిన వస్తువు, కనుక దానియందు బరమాత్మ ప్రకాశించదు. దర్పణము కాజాలదు. సూర్యుని ప్రతిబింబము భూమి మీద పడినా [illegible]న [illegible]చుచున్నదా? అటులనే పరమాత్ముని [illegible]ము ప్రకృతిలో గా[illegible]దు. అ[illegible]నే కాగ[illegible]దు.

ప్ర:- జగత్తుకు పరమాత్మ గతి కల్పి[illegible]న్నాడని భావించుటెటుల?

ఉ:- శరీరమునందు కూడ గతి కలుగునది ఆత్మవలననే కాని యది గోచరమ
గునా ? అటులనే పరమాత్మయు సూక్ష్ముడగుటచే సర్వాంతర్యామియై
ప్రకృతి యందు గతి కలిగించు చున్నాడు.

ప్ర:- శరీరములో గతి రుధిరసంచారము వలనను, సంసారములో గతి ఆకర్షణ
వికర్షణ శక్తి వలనను కలుగుచున్నవని యాధునికులను చున్నారే?

ఉ:- వారి యూహ ఏకదేశము. గతి యనునది 1. చేయుట 2. చేయక
పోవుట 3. విరుద్ధముగ నొనర్చుట అని త్రి విధముగా నుండును. రక్త
సంచారముచే నివియన్నియు కలుగవు. సంసారముతోగూడ సృష్టి
స్థితి ప్రళయములను త్రివిధగతులున్నవి. అవి యాకర్షణ వికర్షణములచే
గలుగజాలవు. ఇవన్నియు నియమకర్త యొకడుండి జరుపునప్పుడే జరుగ
గలవు. అతనే ఈశ్వరుడు. కావున పై గతులు ఆత్మ పరమాత్మల వలననే
గలుగుచున్నవను సిద్ధాంతము స్వీకార్యము.

ప్ర:- పరమాత్మ వలననే విద్యుత్తు, మృత్యువు నడుచుచున్నవా ?

ఉ:- ఇంజనీయరు విద్యుత్తు నుత్పన్న మొనర్చి సంచార మొనరించుచున్నాడు.
కాని యతను కూడ పరమాత్మ యే యేవస్తువులలో విద్యుత్తు నుంచెనో వాని
నుండియే సంగ్రహించి వాని ద్వారానే సంచార మొనరించగలుగుచు
న్నాడు. మృత్యువును కర్మవిపాకము కానిదే - పరమాత్ముని నియంత్ర
ణము లేనిదే జరుగదు. ఆకస్మికముగ జనులు మరణించుచున్నను, యుద్ధా
దులందు మరణించుటకు బలవత్తరమగు కారణములు కనిపించు చుండినను
మరణించకుండ నుండుటయు గమనించుచున్నాము. ఇదియంతయు నతని
యేర్పాటు ప్రకారమే జరుగుచున్నదని బ్రహ్మవేత్తల మంతవ్యము.

ప్ర:- ఏక రసముగా నుండుటనగా నేమి ?

ఉ:- ఆత్మ పరమాత్మలు స్వస్వవిషయమున ఏక రసములుగా వికార రహితము
లుగా నుండును వికారములారు విధములు:- 1. ఉత్పత్తి 2. సత్తా 3. విప
రిణామము-ఆకారపరివర్తనము, 4. వృద్ధి 5. అపక్షయము 6. వినాశము.
ఈవికారములేవియు నారెంటియందుండక పోవుటయే ఏకరసముగ
నుండుట. జీవ బ్రహ్మలు వేనికి నుపాదాన కారణములు గావు. వానికి
నుపాదానకారణములు కూడ లేవు. కావున వానిలో సంయోగ వియోగ
ములు జరుగవు. ఉత్పత్తి మొ॥ షడ్వికారములు వాని యందు ప్రవర్తిం
చవు.

ప్ర:- శరీరనాశనము తర్వాత బ్రహ్మయే యుండునని చాలా మంది యందురే ?

ఉ:- నశ్వరమగు ప్రతి పదార్థము నశించిన తర్వాత బ్రహ్మయే శేషించును. ఉత్పన్నమైనది వినాశము చెంది తీరును. జీవ బ్రహ్మలు రెండు నిత్యములు. రెండు శరీరము నశించిన తర్వాత ఉండును. కేవలము బ్రహ్మయే మిగులునన్నట. జీవముండ దనుట పొసగదు.

ప్ర:- అతని నియమముల నెవరు ఉల్లంఘించ జాలరని ఉపనిషత్కారుడు చెప్పెను గదా ! లోకములో నెందరో ఉల్లంఘించి పాపకార్యము లొనరించుచున్నారు గదా !

ఉ:- పరమాత్ముని నియమములు, పరమాత్ముని ఆదేశములు రెండు భిన్నములు. కంటితో చూచుట, చెవితో వినుట; ముక్కుతో వాసన చూచుట అగ్నిజ్వాల పైకెగయుట, శీతకాలమున రాత్రులు పెద్దవగుట మొదలైనవి పరమాత్ముని నియమములు. వీనిని ఎవరు మార్చలేరు. ఆదేశములు ఉల్లంఘించ బడవచ్చును. దానికి గాను శిక్షయు లభించును. ఆదేశాలను పాటించుటకు, పాటించక పోవుటకు జీవము స్వతంత్రము. ఆదేశాన్నను సరించి నడిచిన సుఖమును విరుద్ధాచరణ మొనర్చిన దుఃఖమును పొందును. ఇందాత్మకు స్వతంత్రమున్నది.

ప్ర:- పరమాత్మ ఆదేశాలను పాలించుట కెందులకు వివశ మొనర్చడు?

ఉ:- ఆదేశములను పాటించినను పాటించక పోయినను హాని లాభములు జీవాత్మకే సంభవించును. కావున ఈశ్వరుడు జీవాత్మను వివశ మొనర్చడు. కర్మ లొనర్చుటయందు జీవులన్నియు స్వతంత్రములు వానికి స్వతంత్రముండగా ఒత్తిడి చేయుట అన్యాయమగును.

"రూపం రూపం ప్రతి రూపో బభూవ" అయి యుండి గ్నానుకూడ యున్నాడని ఎటుల భావింపవలెను ?

పరమాత్మ కేవలము బ్రహ్మండము లోపలనే యుండుచు అన్నిటి కంటె "మహాన్" కాజాలడు. వ్యాప్య వ్యాపకము లందు వ్యాపక మెప్పుడు వ్యాప్యమును అతిక్రమించియే యుండును. అగ్ని యినుములోను ఉన్నది. దానికి బయటను ఉన్నది వాయువును అంతియే. ఆట్లేన బ్రహ్మ వానివలె ప్రతిరూపుడై యున్నాడే గాని ఆరూపమునే జెంది

యుండలేదు. ఆరూపమును జెందియుండలేదను భావము దృష్టాంతములు బలపరచుటయే గాక ''బహిశ్చ'' శబ్దము కూడ ప్రత్యేకముగ బలపరచుచున్నది. పరమాత్మ సూక్ష్ముడగుటచే నన్నిటిలో సర్వభూతాంతరాత్మగను, ''మహాన్'' అగుటచే అన్నిటికి బయటను వ్యాపించి యున్నాడు.

బహిశ్చ శబ్దప్రయోగముచే నాత్మకంటె పరమాత్మభిన్నుడని స్పష్టమగుచున్నది. పిపీలికాది గజ పర్యంతము సమస్త ప్రాణులందు ఆత్మ జనించును. శరీరాకారమును బట్టి ఆత్మయందే మార్పును కలుగదు. కనుక ఆత్మను గురించి వేదములో వర్ణించుచు రూపం ప్రతిరూపో బభూవ ఋ॥6.47.18. అని చెప్పబడినది. ఆత్మ శరీరమునకు బయట నుండదు. కావున బహిశ్చ శబ్ద ప్రయోగము వలన నిచట పరమాత్మ విషయమని గ్రహించవలయును.

ప్ర:- పరమాత్మ కార్యజగత్తునకు నుపాదాన కారణము గాదా?

ఉ:- అన్యత్ర కృతాకృతాత్ ౧.౨.౧౪. అని కృతము కార్యరూప జగత్తు, అకృతము కారణరూప ప్రకృతి, రెంటికి భిన్నముగా చెప్పబడి యుండుటచే నుపాదానకారణము కాజాలదు. ఉపాదానకారణ గుణములు (మట్టివి కుండలో కనబడునటుల) కార్యములో కనబడవలెను. అటుల లేదు కావున పరమాత్మ యకృతముగ పరిగణించ బడలేదు.

ప్ర:- పరమాత్మను ఎరిగినంత మాత్రముచే దుఃఖశోకములు దూరములెటులగును?

ఉ:- పరమాత్మనెరిగినవారు మృత్యువు పరమాత్ముని యాధీనములో నున్నదని గట్టిగా నమ్మెదరు. న్యాయము, దయ తప్పదనియు గ్రహించెదరు. ఇక వారెందులకు దుఃఖించెదరు? శోకించెదరు? దయ, న్యాయము రెండు మంచివే గాని చెడ్డవి గావు.

ఈ విషయమున పాఠకుల యుపయోగార్థమై మహర్షి దయానందుల వారి మంతవ్యమును ఉదహరించుచున్నాను.

ప్ర:- పరమేశ్వరుడు దయాళువును, న్యాయకారియును అగునా? కాదా?

ఉ:- అవును.

ప్ర:- ఈ రెండు గుణములు పరస్పర విరుద్ధములు. న్యాయము చేసెనేని దయయు, దయజూపెనేని న్యాయమును దప్పిపోవును. ఏల యనగా గర్మల ననుసరించి ఎక్కువ దక్కువలు లేక సుఖదుఃఖముల నిచ్చుట న్యాయము, అపరాధిని దండించక వదలి పెట్టుట దయ యనబడును.

ఉ:- న్యాయమునకును దయకును నామమాత్రమే భేదము. ఏల యనగా న్యాయముచే సిద్ధమగు ప్రయోజనమే దయ చేతను సిద్ధమగుచున్నది. మనుష్యుడు అపరాధమును చేయుటను వదలి దుఃఖమును బొందకుండవలయు ననుటయే కద దండించుట వలన కలుగు ప్రయోజనము. కాబట్టి యితరులను దుఃఖము నుండి వదలించుటయే దయ. న్యాయమునకు మీరు చేసిన యర్థము సరియే కాని యపరాధిని దండింపకుండిన దయ నాశనమయిపోవును. ఒక అపరాధియగు బందిపోటు దొంగను వదలిపెట్టుట యనగా వేలకొలది ధర్మాత్ములకు దుఃఖము కలిగించుటయై యున్నది. ఒకనిని వదలుట వేలకొలది జనులకు దుఃఖమును గలిగించుట నది యెట్లు దయ కాగలదు? ఆ దొంగను జంపుటవలన వేలకొలది మనుష్యులపై దయ ప్రకాశపరుచుట యగుచున్నది. ఇదియే దయ.

। । । ।

ఈశ్వరుని యొక్క సంపూర్ణమగు దయను జూడుడు. అతను సమస్త జీవులయొక్క ప్రయోజనము సఫలమగుటకు జగత్తునందు సకల పదార్థములను సృజించి దానము చేసి యున్నాడు. దీనికంటె గొప్పదయ మఱియేమి యుండును? ఇక న్యాయము యొక్క ఫలమో ప్రత్యక్షముగా జూచుచున్నాము. ఎక్కువ తక్కువలగు సుఖ దుఃఖముల వ్యవస్థయే న్యాయము యొక్క బలమును ప్రకాశపఱచుచున్నది. దయ న్యాయములందు భేదమేమనగా:- మనస్సులో నందఱికి సుఖము కలుగ వలయుననియు దుఃఖము దూరము కావలయునని గోరి పని చేయుట దయ. బాహ్యచేష్టల చేత అనగా బంధన ఛేదనాదుల చేత దగినట్లు దండించుట న్యాయము. అందఱిని పాపములనుండియు దుఃఖములనుండియు దూరము చేయవలయు ననుటయే యీ రెంటి యొక్క ప్రయోజనము. (ద్వితీయ ముద్రణము సప్తమసముల్లాసము. 233-234 పుటలు.)

ప్ర:- పొగడిన పరమాత్మ యుబ్బిపోవునా?

ఉ:- స్తుతియన నిచ్చకము లాడుటకాదు. ఇంద్రుడవని పొగడుట కాదు. గుణములు ఉన్నవి యున్నట్లు తెలిసికొని చెప్పుట స్తుతి. గుణములను ఎరిగిన గుణియందు ప్రీతి జనించును. పరమాత్ముని జ్ఞానము కలుగుట, అతని యందు ప్రీతి జనించుటయే స్తుతి యొక్క ఫలితము.

ప్ర:- ప్రార్థన యెందుకు చేయవలయును? కోరిన కోరిక పరమాత్మ నెరవేర్చునా? అట్లుకానిచో ప్రార్థన నిష్ఫలము-నిరర్థకము గదా?

ఉ:- ప్రార్థనకు మూడు ఫలితములున్నవి. 1. అభిమానము నశించుట. 2. ఇష్టము గురుతించుట. 3. ఇష్ట ప్రాప్తికి సాధన మూహించుట. ఈ మూడు ప్రయోజనములుండగా ప్రార్థన నిష్ప్రయోజన మెట్లగును?

ప్ర:- ప్రార్థించుటచే నభిమాన మెటుల నశించును?

ఉ:- ప్రార్థన యనగా యాచించుట. కట్టిగా వస్తువు లభించునదియై యుండినచో నెవరు ప్రార్థించరు. అభీప్సిత వస్తువు లభించుట తన సామర్థ్యమునకు మించినదని గ్రహించిననాడే యాచించ సంకల్పించును. తన సామర్థ్యమును గురుతించిన తర్వాత యభిమాన మెటులుండును?

ప్ర:- ఉపాసనా ఫలమేమిటి?

ఉ:- లోకమెవరి గుణముల బొందగోరిన వారిని నుపాసించును. చల్లదనము గోరువారు చల్లని నీటిని, వేడిమిని కోరువారు అగ్నిని నుపాసించెదరు. ఉపాసనా శబ్దమునకు దగ్గర కూర్చుండుట యని యర్థము. దగ్గరనున్న వాని గుణములు సంపర్కముచే నంటుకొనును. ఆనంద స్వరూపుడగు పరమాత్ముని యానందగుణమును పొందుటకు నతనిని నుపాసించవలయు

# పరిశిష్టము 1.

## -: ఉపనిషద్విచారధార :-

ఉప,ని అను రెండుపసర్గలతో కూడిన ‹‹షదౢ విశరణ అనుధాతువునకు కృదంత ప్రత్యయమగు క్విప్ చేర్చబడగా ‹‹ శబ్దమేర్పడుచున్నది.

‹‹సర్వేఽర్థా ఉపనిషీదంత్యస్యామిత్యు పనిషత్ " అ మిడి యుండుటచే నుపనిషత్తనబడుచున్నది. సదౢ ధాత్వర్థము అవసాదనములు. ఉపనిషచ్ఛబ్ద వాచ్యమగు విద్యను బ్రహ్మ వి విద్యను గ్రహించిన వానిని దుఃఖోత్పాదకములగు వాసనలు స చును కావున విశరణార్థమును, ఈ విద్య నాశ్రయించిరే బ్రహ్మను పొందగలుగుదురు గావున గత్యర్థమును, జన్మ జన్మ సంచితములైన వాసనలను నిర్మూలించునదీ విద్యయే కావున సార్థకములగుచున్నవి. (ఉపసామీప్యేన, నితరాం సీదం పరం బ్రహ్మ యాయా విద్యయా సా ఉపనిషద్) ముముక్షువు భగవత్సన్నిధిని సమీపించుటచే నుపనిషచ్ఛబ్దము యౌగికమై య విద్యయందే రూఢియైపోయినటుల గోచరించుచున్నది.

కౌటిల్యుని యర్థశాస్త్రములో 14వ అధికరణమునకు ఔప అందు పరఘాత ప్రయోగమను అధ్యాయములో శత్రువులను ప్రయోగములు, కొన్ని చూర్ణములు-ధూమములు చెప్పబడినవి. మను అర్థములో ప్రయోగించబడినది. ఈ కఠోపనిషత్తుయు దీని మయుడను వాస్తుపురుషునిచే రచింపబడిన సూర్య సిద్ధాంత జ్యోతిష గ్రంథమందు గోల నిర్మాణమును నిరూపించు జ్యోతి మున్నది.

## -: దశోపనిషత్తులు :-

ఈశ, కేన, కఠ, ప్రశ్న, ముండక, మాండూక్య, తైత్తి ఛాందోగ్య, బృహదారణ్యకములని యుపనిషత్తులు పది. శ్వేతా ఏకాదశోపనిషత్తులని కొందరు, మైత్ర్యుపనిషత్తుతో ద్వాదశ

ప్రామాణికములుగా స్వీకరించెదరు. లెక్కకు నూటికి మించియే యున్నవి. అల్లోపనిషత్తు పేరితో నరబ్బీ, ఫారసీ శబ్దముల సమ్మిశ్రణముచే నొకటి యల్లాను స్తుతించునది ప్రచలితమైనదని మహర్షి దయానందులు సత్యార్థ ప్రకాశములో నుల్లేఖించి యుండిరి. ఇటులనే సంప్రదాయములు పెరిగిన కొలది యుపనిషత్తుల సంఖ్యయు పెరుగుచునే పోయినది. అయినను సర్వసంప్రదాయముల వారు దశోపనిషత్తులను కండ్ల కద్దుకొనెదరు.

—: ఉపనిషత్క్రమము :—

మొదటిది ఈశోపనిషత్తు. ఇది శుక్ల యజుర్వేదములోని యంతిమాధ్యాయము, ఇందు పరమాత్మ నిరూపించబడెను.

కేనశబ్దముతో నారంభించబడుటచే కేనోపనిషత్తు పేరితో ప్రఖ్యాతిచెందినది రెండవదగు నుపనిషత్తు:- ఇందు పరమాత్ముని యుపాసన యతని స్వరూపభూత జ్ఞానము వలననే జరుగును గాని జడపదార్థముల పూజచే గలుగబోదని విపులీకరించబడెను. కఠోపనిషత్తు మూడవది. ఇందు వైదిక కర్మల ప్రాముఖ్యము, జీవేశ్వరుల భిన్నత్వము ప్రతిపాదించబడినది.

ప్రథమమునదగు నీశోపనిషత్తులో విరోధాభాసాలంకారము వాడబడినది. రెండవదగు కేనోపనిషత్తులో కథారూపములో సాలంకారికముగ విషయము బోధించబడినది. కఠోపనిషత్తునందు గురుశిష్యుల ప్రశ్నోత్తర రూపము స్పష్టముగ నున్నది. దీని తర్వాతివి యగు ప్రశ్నోపనిషదాదులందు ప్రత్యక్ష సంభాషణములు, ఇతివృత్తములు స్పష్టముగ వ్రాయబడినవి. ఇతివృత్తములతో నిండియున్న తర్వాత యుపనిషత్తుల రచనా శైలికిది మార్గదర్శకమైనది. కేనోపనిషత్తు కథ లౌకిక పురుషులను వర్ణించదు భౌతిక శక్తులను వర్ణించును. ప్రశ్నోత్తరము లే గురుశిష్యుల మధ్య నేకాలమున నడచియుండెనో యగమ్యము. కాని కఠమునందు యమ నచికేతసుల సంవాదము స్పష్టముగా స్ఫురించును.

ఆయా కాలములలోని కవులు క్రొత్తపంథాను త్రొక్కి తమముందు వారికి దారిజూపిరి. ఎఱ్ఱాప్రెగ్గడ ప్రబంధములకు బునాది వేసెను. తిక్కన తెలుగు తేటను నీటు దిద్దెను, పురాణముల అనువాద యుగమునుండి స్వతంత్ర ప్రబంధ రచన మొనర్చి యొకరు నూతన మార్గము త్రొక్కగా నింకొకరు శ్లేషకావ్యములకు దారితీసిరి. ఇటులనే ఈ యుపనిషత్కారుడు మిగతా యుపనిషత్కారు

లకు మార్గదర్శకుడయ్యెను.

-: కఠోపనిషత్తు :-

కఠర్షిచే చెప్పబడిన కఠ బ్రాహ్మణములోనిది. బ్రాహ్మణ గ్రంథము పూర్తిగా లభించుటలేదు. కేవలముపనిషద్భాగమే ప్రాప్తము. ముముక్షువుల కిది దృఢ వైరాగ్యమును కలిగించును. ఆత్మజ్ఞానము యొక్క సర్వశ్రేష్ఠత్వ మిందు నిరూపించబడినది.

ఇందు రెండధ్యాయములు అధ్యాయమునకు మూడేసి వల్లుల చొప్పున నారు వల్లు లున్నవి. ఇవి కథకులకు-ఐతిహాసికులకు కథా రూపముగను, విచార శీలురకు మనీషులకు రూపకముగను గోచరించును. కావున వ్యాఖ్యాతలు పలు తావులందు భ్రాంతిలో బడి సత్యమునకు దూరమైరనుట సత్యేతరముకాజాలదు.

-: ఆఖ్యానము :-

శ్రోతలకు - పాఠకులకునిది యుత్సాహము కలిగించును. విషయము సరళముగా బోధపడును. కావున దీనినే పలువు రనుసరించిరి. వాజశ్రవసుని కుమారుడు నచికేతసుడు. ఔద్దాలకి, ఆరుణి, గౌతమ శబ్దములు వాజశ్రవసునికి వాడబడినవి. నచికేతునకు గౌతమ శబ్దము పర్యాయ వాచకముగ వాడబడినది. అతడు తండ్రి పనుపున యముని దగ్గరకు వెళ్లెను. యమునికి అంతక, మృత్యు, వైవస్వత శబ్దములు పర్యాయ వాచకములుగా వాడబడినవి. ఇక వారిరువురకు జరిగిన సంభాషణయే యీ యుపనిషత్తు.

వాజశ్రవుని కుమారుడు వాజశ్రవసుడు, అతని పుత్రుడు నచికేతసుడు. తండ్రి నచికేతసుని మృత్యువున కిచ్చెదనని యనగా పుత్రుడు యముని దగ్గరకు వెళ్లుట, మూడు రాత్రులక్కడ నిరాహారుడై యుండుట, యముడతనికి మూడు వరము లిచ్చుట, యజ్ఞమొనర్చుట, దక్షిణల నిచ్చుట స్వర్గాది విషయములు ప్రశ్నించుట, సమాధానము లివ్వబడుట, ఇవన్నియు కథగా తలచువారికి తోడ్పడుచున్నవి. ఆలంకారికమని భావించువారి సందర్భములను సమన్వయ పరచవలెను.

-: కథా పక్షములో యముడు :-

కథా పక్షము వారికి సమన్వయ పరచవలసిన భారమెక్కువగ నున్నది

యముడన ప్రేతాధి పతిగా చెప్పబడ్డ పౌరాణిక యముడని కొందరు, బ్రహ్మ విద్య నెరిగిన యాచార్యుడని మరి కొందరు భావించుచున్నారు. ముందు పౌరాణిక యముని గురించి విచారించుదము.

## యముడెవరు?

అంతక, మృత్యు వైవస్వత శబ్దము లిందు యమునకు పర్యాయ వాచకములుగా వాడబడినవి. ఆధునిక కోశమగు సమగ్రమునందు యముని నామములలో మృత్యు శబ్దము లేకుండుట గమనార్హము. పౌరాణిక యముడు దక్షిణ దిగధీశుడు, మహిష వాహనుడు, రవి కుమారుడు, పాశహస్తుడు, కాలుడు, జీవాత్మ యొక్క పాపవిచారముల విచారించి దానికి స్వర్గ నరకముల ప్రాప్తింపజేయువాడని భావించబడుచున్నాడు. పురాణములందు నసంబద్ధ ప్రలాపములు మెండుగా నున్నవి. అందు కొన్ని కథలను ఆలంకారికములుగా నన్వయ మొనర్చుకొన్నచో వాని తథ్యము కొంత గోచరింపగలదు. అన్యథా యవి సత్యదూరములు. పై జెప్పబడిన యముని విషయము గూడనింతియే.

యముడను లోకాధిపతి యుండినచో నొకచోట స్థిరముగా నుండవలె యునుగదా! అయితే నచికేతసుడు వెళ్లినప్పుడింటి వద్ద లేకున్నాడేమి? రాజ్యము భూములు, ఏనుగులు, మత్త కాశినులను నచికేతసున కిచ్చెదనని యెటులనెను? ఈ ప్రసంగములో నరక శబ్దము వాడ బడలేదు. మృతాత్మలకు కర్మజ్ఞానముల బట్టి జన్మ లభించునని 98 మంత్రమునందు చెప్పబడగా స్వర్గనరకము లనబడు లోకములందెటులుంచును? కాలుడు మొదలగు యముని మిగతా నామములనిందు పేర్కొనబడలేదు. కావున నితడు పౌరాణిక యముడు కాదని తోచుచున్నది.

## శబ్దార్థ సంబంధము

ఆయా శబ్దములకు - ఆయా యర్థములకు అవినాభావ సంబంధమున్నది. కాళిదాస మహాకవియు పార్వతీ పరమేశ్వరులను శబ్దార్థములతో బోల్చియుండెను. అయితే యమ శబ్దమునకు పౌరాణిక యముడనే అర్థమెప్పటినుండి కలిగియుండ వచ్చును? శబ్దములన్నియు యౌగికములు, పౌరాణిక శబ్దములు లాక్షణికములు, రూఢి శబ్దములు. పౌరాణిక యుగములోనే యమ శబ్దమటుల వాడబడియుండ వలెను. వర్తమాన సృష్టి 197,29,49,055 సంవత్సరముల నాటిదని. ‘ సప్తమే

వైవస్వత మన్వంతరే అష్టా వింశతి తమే కలియుగే" యను సంకల్ప వాక్యము వలన రూఢిగా తెలియుచున్నది. ఇంతకాలపు చరిత్ర సురక్షితముగా నుండ గలుగుట యసంభవము. సంవత్సరమున కొక పుటగా గాకపోయిను ఒక పంక్తిగా నైనా వ్రాయుచో గ్రంథాకారము ఊహకందరు కదా! కావున సమయమును నిర్ణయించ జాలకపోయినను పౌరాణిక యముడు పురాణములతోనే వచ్చెను గాని ప్రాచీన వైదిక కాలములో లేడని చెప్పవచ్చును.

## : యౌగికార్థము :—

70, 92 మంత్రములలో నిది సనాతనమని చెప్పబడి యుండుటచే వాఖ్యాన పక్షము బలహీనము చున్నది. ఇది అతి ప్రాచీనమైనదని తెలియుచున్నది కావున యౌగికార్థమునే విచారింపవలసి యున్నది. "యమయతి వ్యవస్థా యతి ధర్మాధర్మం యః స యమః" ధర్మాధర్మముల వ్యవస్థాపన మొనరించువాడు యముడు. లోకములను - ధర్మమును నియమము నందుంచగలిగిన బృహచ్ఛక్తి పరేశుడొక్కడే. అతడు ననాదిగ సృష్టికర్త అతని యాజ్ఞలేనిదే మృత్యువు కూడ సంభవించదు. జీవులకన్నిటికి కర్మఫలములను భోగింపజేయు దట్టి. కావున అతను యముడు. అతని చేతనే సమస్తలోకములు ప్రళయ సమయమున నుపసంహరింపబడును కావున యతను మృత్యువు మాగడుడు. అతను దుర్మార్గులను శిక్షించి దుర్మార్గులను అంతమొందించును. అతనిని తెలుసుకొనుటవలనను, అతని జ్ఞానమగు వేదములవలనను అజ్ఞాన మ తరించును. కనుక అతను అంతకుడు. పరిజ్ఞాన స్వరూపుడు - ప్రకాశవంతుడు కావున నతడు వివస్వంతుడు - వైవస్వతుడు. ఈ యర్థములతో బాటు కొన్ని భావములను - ధర్మములను కల్పన మొనర్చి పౌరాణిక యముని సృష్టించిరి. ఆత్మకు పరమాత్మ నుండి కలుగు జ్ఞానము - హెచ్చరికలు ఇటుల కథా రూపములో వర్ణింపబడినవని కొందరి మతము.

## : గ్రంథస్థ యమ శబ్ద ప్రయోగము ;

"ఈ యౌగికార్థముల ననుసరించియే ఇవన్నియు అన్వాఖ్యానము కూడ అనయించును. ఉపదేశించి ప్రజలను ధర్మాధర్మములందు ప్రవృత్త మొనరించుచున్న ఉపదేశములను కేంద్రబిందువగు మృత్యు రహస్యమును తెలుసుకొన్న వాడై మృత్యువు పేరుతో నందరిని హెచ్చరించు చుండుటచే మృత్యువని యాప్తజనసా

మను కలవాడగుచున్నాడు. శిష్యులను దండించుటచే నేడును గురువు పిల్లలకు యముడు - మృత్యు సమానుడే కదా! అజ్ఞానమును దూరమొనర్చి నిశ్చిత సిద్ధాంత మును స్థిరీకరింప జేయుటచే నంతకుడని యము వ్యవహరింపబడ తగినవాడు. ఇటుల ఈ గ్రంథము నందాచార్యుడే యముడని తార్కిక కథకులు గ్రహించుచున్నారు.

-: పితా పుత్రులు :-

వాజశ్రవుని కుమారుడు వాజశ్రవసుడని యిరు శబ్దములు అన్వర్థనామము లుగా గ్రహించబడినవి. భారతాది గ్రంథములలో నుద్దాలకుడని చెప్పబడియుండు టచే సార్థమున తద్ధిత ప్రత్యయము రాగా పరిశిష్ట సార్థమున ప్రాజ్ఞ అయినటుల ఉద్దాలక శబ్దమే ఔద్దాలకి యైనది. అరుణుని యపత్యము ఆరుణి యగును. ఉద్దాలకుని యపత్యము ఔద్దాలకి యనియు, అరుణుని గోత్రాపత్యము ఆరుణి యనియు నటులే విధముగ వ్యాఖ్యానించవచ్చును. 10వ మంత్రములో గౌతమ గోతమ యని పాఠాంతరములున్నవి. ఔద్దాలకి తండ్రి వాజశ్రవుడనునది అన్వ ర్థనామము, వాజశ్రవుని తండ్రి ఉద్దాలకుడు తండ్రిగాజాలడు. ఏలయన భారత ములో ఉద్దాలక నామమే వచ్చినది కావున సార్థమున తద్ధితమని చెప్పవలయును. అరుణుని తండ్రిగా భావించవలయును. గౌతమ శబ్దమునకు గోతము వంశీకుడ నియు గోతమ పాఠాంతరము స్వీకరించుచో వాజశ్రవసునికి పర్యాయ వాచక మనియు గ్రహించవలసియుండును. 8 6. 92 మంత్రములలో నచికేతసునికి మారుగా గౌతమ శబ్దము వాడబడినది. ఇరుతావుల తు పితా పుత్రులకొకే శబ్ద ముండుటచే నిరువురను గోతమ వంశజులని భావించుటయే సమంజసము.

కథా భాగము ప్రథమ వల్లిలోనే నడచినది. అదియు అతుకుల బొంతగా నున్నది. ఊహించవలసిన భాగమే యెక్కువ. ఒక పరంపరగా అటు లూహించుచు వచ్చిరి. శ్రోతల మనస్సును పట్టుటకై ఆరంభము నందుపయోగ కరముగా కూడ నున్నది. వృద్ధావస్థలో వైరాగ్యోదయమైన తర్వాత వాజశ్రవ సుడు యజ్ఞ మొనరించెను కదా! అయితే కొడుకు నన్నెవరికిచ్చెదవని ప్రశ్నించి నంత మాత్రమున తండ్రికింత కోపము రావలయునా? అందులో కన్నకొడు కును మృత్యువున కిచ్చెదననునా? అంత యపరాధమతడేమి యొనర్చెను? మరల తండ్రి తనమాటకు పరితాపమెందుకుపడెను? కోపపడనిచో నచికేతసుడు యము నితో తండ్రిని గురించి వరమెందులకు కోరియుండ వచ్చును? నచికేతసుడను పేరు శరీరమునది, అది మృత్యువున కెటుల యివ్వబడును? ఆత్మకు పేరు లింగము

శ్మశాన వైరాగ్యము జగత్ప్రసిద్ధియే కదా ! సాక్షాత్తుగా మృత్యువే అతనికి ఉపదే శించుచున్నటుల పొడగట్టును.

స్వామి బ్రహ్మముని యను పరివ్రాజకోత్తములును, స్వామి వేదానందులను వేదతీర్థులును తమ తమ వ్యాఖ్యానములందు విపులీకరించిన దానిని గూడ యథాశక్తి యథామతి విచారశీలుర యుపయోగార్థ మిచ్చుట పొందుపరచుచున్నాను.

నచికేతసుడనగా జీవాత్మ. ఆత్మ జ్ఞాన స్వరూపుడు, చైతన్యుడు. నిఘం టువులో చికేతతిర్గతి కర్మా అనియున్నది. నఞ్ పూర్వక చికేతధాతువునకు అసున్ అను ఛాందసప్రత్యయము రాగా నచికేతస్ శబ్దము సాధువగును. గతి యన చలనము పరిణామము, అదిలేనివాడు నచికేతసుడు. శరీరము నశించును. కాని అందలి జీవాత్మ విపర్యయము జెందదు. అదియే నచికేతసము. లక్ష్యము నందిసు మంతయు సందేహముంచని దృఢమతియు నచికేతసుడనబడును. ...నిమిత్తములో ప్రలోభనముల నెన్నిటిని చూపినను తృతీయ వరమును విరమించని నచికేతసుని ధీర త్వము శ్లాఘనీయమైనది. లక్ష్యమునుండి చ్యుతుడు కాకపోవుటయే గాక సంది యము కూడ జెందలేదు. కుమార శబ్దమునకు కుత్సితమారమ్ - దేని మరణమసంభ వమో అది కుమారమని యర్థముండుటచే జీవాత్మకు విశేషణమగుచున్నది. అతిథి శబ్దముగూడ యాత్మకే చెల్లును

జీవాత్మకు తండ్రి ప్రాణము. తండ్రి వలన పుత్రుడు అభివ్యక్తుడు-ప్రకటితమగును. కావున ప్రాణము జీవాత్మకు తండ్రిగా రూపక మొనర్చబడినది. చనిపోవుసమయ మున ప్రాణము నాసికాజిహ్వాదీంద్రియ సంపత్సర్వస్వమును త్యాగమొనర్చును. అందు కొడుకు రూపముగా నున్న జీవాత్మయు గలదు. చనిపోవునపుడు ప్రాణము వలననే జీవాత్మ యింకాయున్నదని గ్రహింపబడును. ప్రశ్నోపనిషత్తు నందిద్రి యములకు ప్రాణమునకు జరిగిన సంభాషణలో ప్రాణమును; 'పితాత్వం మాతరిశ్వ నః, (ప్రశ్న 2. 11 )అని తండ్రిగా చెప్పబడెను.

యజుర్వేద భాష్యములో మహర్షి దయానందులు మాతరిశ్వ శబ్దమునకు ఆత్మయని అర్థమొనర్చెను. అథర్వవేదములో ప్రాణః ప్రజా అనవస్తే పితా 11-4-10. ప్రాణము పిత యని చెప్ప బడెను.కావున జీవాత్మకు తండ్రియగు ప్రాణము వాజశ్రవసాది శబ్దములచే వ్యవహరించబడినది. వాని అర్థము లిటులుండును.

వా...ము-అన్నము, శ్రవము-ధనముగా గలది, అన్నమయకోశము, ధనముగాగల

ప్రాణము వాజశ్రవము. అతిశయేన గచ్ఛతీతి గోతమః, స్వార్థేఽణి గౌతమః ప్రాణః - నిరంతరము నడచుటచే గోతముడు - గౌతముడు. ఆత్మ ప్రాణముల రెంటికిది అన్వయించును. ఋక్ గతౌ ధాతువు నుండి ఆరుణి శబ్దము పుట్టుచున్నది.

ఆరవతే సమన్తాత్ గచ్ఛతి శరీరే ఆరుణిః ప్రాణః శరీరమునందంతట వ్యాపించి పొందియుండుటచే ప్రాణమును ఆరుణియందురు. ఉద్దాలకేతి ఉచ్చాలయతి సంసారస్థాన్ పదార్థాన్ ఉద్దాలకో వాయుస్తస్య పుత్రః ఔద్దాలకిః ప్రాణః లోకములోని పదార్థములను ఎగురగొట్టునది వాయువు. దాని పుత్రుడు ప్రాణము.

మృత్యుర్నామ మారణ మొనర్చువాడు, మారకుడు. తండ్రి మృత్యువున కిచ్చెదనని యనినప్పుడు యమునికి నాతో నేమి పనియున్నదని నచికేతసు డాలోచించి యుండుటచే మృత్యు శబ్దార్థమునందే యమ శబ్దము వాడబడినదని నిర్ణయించు కొనుటకు సందేహింప నవసరములేదు. మిగతా శబ్దములకు లోగడనే వ్యాఖ్యాన మొనరించితిమి. ఈ యుపనిషత్తులో మృత్యు శబ్దమిటుల ప్రయోగించ బడినది:-

మృత్యుర్ధావతి పంచమః (104) మృత్యుర్యస్యోపసేచనం (54) మృత్యోః స మృత్యుం గచ్ఛతి (82) మృత్యోః స మృత్యుమాప్నోతి (81) స మృత్యుపాశాన్ పురతః ప్రణోద్య (18) తన్మృత్యుముఖాత్ప్రముచ్యతే (69) మొదలగు చోటులందు అన్యపురుషగా మృత్యువు పేర్కొనబడినది. ఈ వాక్యములు మృత్యువు చెప్పినవే. ఆలిండియా రేడియోలో వార్తలు చదువుచు, చదివే వ్యక్తి తనపేరు తానే ఉచ్చరించుకొని ప్రథమ పురుష క్రియను వాడును. అటులనే మృత్యువు తన పేరు తానే చెప్పినటుల కథా రచనయు జరిగినది.

మృత్యవే త్వా దదామీతి. (4 మం॥) యనుటచే మృత్యువునకే ఇవ్వబడెననియు, పునః పునర్వశమాపద్యతే మే (35 మం॥) యని తాను మృత్యువునని స్వయముగా నిర్దేశించుటచేతను, మృత్యోః ప్రవరేవాహా తుష్టః (15 మం॥) అని యనుటచేతను సంభాషణలో మాటలాడు వ్యక్తి మృత్యువేయనియు నాచికేత ముపాఖ్యానం మృత్యుప్రోక్తం (70) మృత్యుప్రోక్తామ్.....విద్యా మేతాం (119) అనియుండుటచే ఉపదేశకర్త మృత్యువనియు స్పష్టమగుచున్నది. తాం దదృశివాన్మృత్యు ముఖాత్ ప్రముక్తమ్ (11) ప్రయోగము వలన వేరే ఇంకొక మృత్యువున్నదని భావించకూడదు. ఏలయన నచికేతసుడు ఆయా సందర్భములలో గౌతమో మాభిమృత్యో (10) మృత్యో ప్రబ్రూహి (13) మృత్యో

యున్న సువిజ్ఞేయ మార్థ (22) 'మృత్యో' యత్వాంపశాయే మహతిబ్రూహి (29), అని సంబోధించి యుండెను. మృత్యుశబ్ద ప్రయోగ బాహుళ్యము వలన మృత్యువు నుండియే సుసంస్కృతాత్మ పొందు జ్ఞానమిటుల వర్ణించబడినదని నిశ్చితముగా భావించవచ్చును.

మృత్యువు బలీయమైనది. దానికి రాజూ పేదా, పండితుడూ-పామరుడూ, బాలుడూ-వృద్ధుడూ, అందరూ ఆహుతి కావలసినదే. కావున మృత్యురీశే ద్విపదాం మృత్యురీశే చతుష్పదామ్ (అథ. 8. 2. 23.) ద్విపాచ్చతుష్పాత్తుల నన్నిటిని శాసించునది మృత్యువే యని చెప్పబడినది. ఆచార్యో మృత్యుః (అథ 11. 5. 15. అని మృత్యువు ఆచార్యునిగా గ్రహించబడినది. నిర్వాచన భూతా త్పురుషం యమాయ (అథ. 6. 133. 3.) అని యమశబ్దము ఈభావములోనే వాడబడినది.

అథర్వవేదములో "మృత్యోరహం బ్రహ్మచారీ య దస్మి (6. 133. 3) నేను మృత్యువునకు బ్రహ్మచారిని అని యుండుటచేతను, ఓం "ప్రాణానాం గ్రంథిరసి మా విస్రసః అంతక! ఇదం తే పరిదదామి అముమ్" (మంత్రబ్రా. 1-6-20) నీవు ప్రాణముల గ్రంథివి. శిథిలత్వము చెందకుము. అంతకా! బాలకుని నీకర్పించుచున్నాను అని ఆచార్యుడు బ్రహ్మచారి కుడిభుజముమీద తన కుడిచేతిని నుంచి యనును. అంతకుడన మృత్యువు. మృత్యు రహస్యమును తెలుసుకొనుమని ఆచార్యుని భావముగా వ్యక్తమగు చుండుటచేతను పై సమన్వయము సమంజసముగా నున్నది

యజుర్వేదీయ సర్వానుక్రమణికలో ఇషేత్వాది ఖం బ్రహ్మాంతం వివస్వాన్ అపశ్యత్ అనగా యజుర్వేదమంతయు వివస్వంతుడను ఋషి పరిశీలించినాడని-స్వాధ్యాయ మొనరించినాడని ఉన్నది. కావున యజుర్వేదీయమగు నీ యుపనిష ద్రహస్యము కూడ వివస్వంతుని వ్యాఖ్యానముగా భావించవచ్చును. వివస్వంతునినే వైవస్వతుడు అని వ్యవహరించవచ్చును.

ఇటుల ఇందు వాడిన మృత్యు-యమ-వైవస్వత-అంతక శబ్దములను గురువు పరముగానూ, మృత్యువు పరముగానూ, పరాత్పరుని పరముగానో వ్యాఖ్యానించుకొని ఈ పనిషత్తును మనన మొనర్చ వలసియున్నది. విచారశీలురు మనీషులు ఆయా స్థానములందు మృత్యుశబ్దమునకు ఈశ్వరుడని-మృత్యువు అని రెండర్థములు స్వీకరించుచూ అలంకారిక పక్షములో చక్కని సమన్వయము గ్రహించగలరు. విశుద్ధంతయు సహితమగు యోగుల అంతర్వాణి-ఆత్మజ్ఞానమని బోధపడును.

కనుకనే దీని గ్రంథకర్త ఎవరైనది-ఎప్పటివాడైనది అనూహ్యముగా నున్నదని భావించవచ్చును. బహుశా ఈభావముచేతనే కాబోలు పాణిని అష్టాధ్యాయిలో కఠర్షిచే చెప్పబడినదానిని చదువు వారిని కూడ కఠ చరకాల్లుక్ (అష్టా 4,3.107) అని కఠులనియే చెప్పెను. ఇది సనాతనమగు (కఠ 70,) టచే ఆయన కాలములోనే దీని గ్రంథకర్త నిశ్చయింప బడజాలక పోవుటయు, దానిని చదువు వారందరు అదేనామముచే ప్రసిద్ధులగు చుండుటయు గాంచి ఇది కఠప్రోక్తమే అయినను అధ్యేతలు కూడ కఠులనియే నిర్వచింపబడెను.

జీవాత్మ పృథివ్యంతరిక్ష ద్యుస్థానములలో గడచుటయే మూడు రాత్రుళ్లుండుట, ఉపనయన సంస్కారములో ఆచార్యుడు శిష్యుని మూడు రాత్రుల్లు గర్భమునందుంచుకొనునట (ఆచార్య ఉపనయమానో బ్రహ్మచారిణం కృణుతే గర్భమంతః। తం "రాత్రీ స్తిస్ర" ఉదరే బిభర్తి తం జాతం ద్రష్టుమభి సంయంతి దేవాః అథ. 11. 5. 3.) యమేనా వాయునా (ఋక్) అను వేద ప్రయోగముచే యమశబ్దమునకు వాయువు అను అర్థమున్నది, కనుక ఆఖ్యానార్థములో జిజ్ఞాసువు గురువుగారివద్దనో, లేక ఆలంకారికార్థములో మృతాత్మ వాయువులోనో మూడు దినములుండుట సమంజసముగ గోచరించుచున్నది. వివస్వంతుడన సూర్యుడు. కావున వైవస్వత శబ్దము వాయువు అర్థమును గోచరింపజేయగలదు.

నచికేతసు డడిగినది యజ్ఞాగ్ని కాదనియు యోగాగ్నియనియు, అనిత్య వస్తువులను కాష్ఠములుగా నొనర్చి కాల్చి నాచికేతమను ఆత్మస్వరూపాగ్ని వృద్ధి జేయబడినదని కొందరి మంతవ్యము. భగవద్గీతలో జ్ఞానాగ్ని సర్వకర్మాణి భస్మ సాత్కురుతే అని చెప్పబడియుండెను. స్వర్గ్యమగు నగ్నిని నచికేతసుడు యాచించెను. కాని ఆ అగ్ని 'అనంతలోకాప్తి మథో...త్వమేతన్నిహితం గుహాయామ్ (14) అని చెప్పబడుటచే హృదయ కుహరములో నుండునది జ్ఞానాగ్నియే యనియు లోకాది శబ్దమునకు లోక = రాగద్వేషాది సాంసారిక భావములను, అత్తి = తిను నది-నశింపజేయునది యని యర్థముచేయవచ్చుననియు, విద్యామేతాం యోగవిధిమ్ (119) అని స్పష్టముగా గ్రంథకర్తయే పేర్కొని యుండుటచేత, ఇచ్చట యోగాగ్నియే అభిప్రేతమనియు ఆలంకారికులు సమన్వయ మొనర్చెదరు.

మృత్యువు నుండి మానవుడు గొప్పశిక్షను పొందుచున్నాడు. బుద్ధ మహాత్ముడు మృత్యువు నుండియే వైరాగ్యమును పొందెను. మహర్షి దయానందుడు

చెల్లెలియొక్కయు, పినతండ్రియొక్కయు మృత్యువును జూచి గృహత్యాగ మొనర్చెను. మహర్షి దయానందుని సహలోకగమనమును సూచించి గురుదత్త విద్యార్థి ఎం. ఎ., నాస్తిక ప్రవరుడు ఆస్తికుడైనాడు. ఇంకా ఎందరో అధర్మాత్ములు పాపాత్ములు మృత్యువును జూచి సత్ప్రవర్తనులైరి. పెద్దపెద్దవారి మృత్యు సమాచారములను గాని ఆకస్మిక దుర్ఘటనల వలన జరిగే మృత్యువార్తలను గాని విని నప్పుడు 'అపి సర్వం జీవితమల్పమేవ' (26) 'జీవిష్యామో యావదీశిష్యసి త్వమ్' (27) అని నచికేతుడే కాదు అందరూ అనెదరు. వారికా సమయమున జీవనమందె నిస్పృహా జనించును. వైరాగ్య తరంగములలో నోలలాడుదురు. మృత్యువనిన మానవులకే కాదు పశుపక్షులకు కూడ భయమే. దానిముందందరు వినయము చూపవలసినదే.

మృత్యురహస్యమును ఎరుగనివాడు ధీరుడు కాజాలడు. అతడు అధ్యాత్మోపదేశము పొందుటకు, ఇచ్చుటకు అర్హుడు గాజాలడు. ధనైషణ-లోకైషణ, పుత్రైషణ నశించవు. నచికేతుడంతటి ధీరుడని బుజువైన తర్వాతనే యముడుపదేశించ సమకట్టెను. 'వక్తా చాస్య త్వాదృగన్యో న' (22) అను నచికేతుని యభ్యర్థనము వలనను, 'కస్తం మదామదం దేవం మదన్యో జ్ఞాతుమర్హతి' (50) అను యముని కథనమువలనను యముని అధికారము కనబడుచున్నది. 'నైతాం సృంకాం విత్తమయీ మవాప్తః' (32) 'విద్యాభీప్సినం నచికేతసం మన్యే' 'న త్వా-కామా బహవో లోలుపంత' (33) 'సత్యధృతిర్బతాసి త్వాదృఙ్నో భూయాన్నచికేతః ప్రష్టా' (38) ధీరో నచికేతః (40) వివృతం సద్మ నచికేతసం మన్యే (42) హంత త ఇదం ప్రవక్ష్యామి గుహ్యం బ్రహ్మ సనాతనమ్ (92) అను వాక్యములవలన శిష్యుని యోగ్యత-అధికారము విదితమగుచున్నది.

అధికారి-అనధికారి పరీక్షకై యముడెటువంటి ప్రయత్నము లొనర్చియుండెనో ప్రథమ వల్లియందే గాంచవచ్చును. ఆసందర్భమును-ప్రలోభనములను జ్ఞాపకముంచుకొని ప్రతిజిజ్ఞాసువు తానెంతవరకీ విద్యను పొందుట కధికారియో ఆత్మ నిరీక్షణ చేసుకొనవలసి యుండును.

ఆత్మస్థం యేఽనుపశ్యన్తి ధీరాః
తేషాం శాన్తిః శాశ్వతీ
నేతరేషామ్. 5. 14.

ఓం.

# పరిశిష్టము II.

# ఉపనిషత్తుల మూలము

స్మృతులను, మిగతా ధర్మగ్రంథములను ఎరుగకపోయినను భగవద్గీతను పారాయణ మొనర్చువారు చాలామంది యుందురు. పేరైతే వినని వారు లేనేలేరు. ఆగీత యుపనిషత్తుల సారమని ' సర్వోపనిషదో గావో దోగ్ధా గోపాల నందనః ' అను శ్లోకముచే కీర్తించబడుచున్నది. ఇటుల గీతా ప్రామాణ్యమునకై యది యుపనిషత్సారమని చెప్పవలసి వచ్చినది. బహుశా కఠోపనిషత్తుయే గీతకు మూలమై యుండవచ్చును. అర్జున నచికేతసుల కిరువురకు మృత్యువు వలన కలిగిన సందేహమే తీర్చబడినది. న జాయతే మ్రియతే మొ॥ మంత్రములను గీత దీనినుండియే గ్రహించినది. గీతలోని స్థితప్రజ్ఞుడు ఇందలి ధీరుని ననుకరించును.

ఉపనిషత్తులకు కూడా మూలమొకటి యుండెనా లేదా ? అవి స్వతఃప్రమాణములా, పరతః ప్రమాణములా ? వానికేదైనా మూలమున్నచో నదియేది ? అను సందేహము ప్రతివానికి పొడమును. ఈ సంశయ నివారణమునకై యీ పరిశిష్టమునం దుపనిషత్తులకు మూలము వేదములు-వేదశాఖలు అని నిరూపించబడును.

యోగ దర్శన కారుడు ' స పూర్వేషామపి గురుః కాలేనానవచ్ఛేదాత్ ' ( సమాధి. 29 ) అని అందరికి ఆదిగురువు పరమాత్మయే యని సూచించియుండెను. ఆ పరమాత్ముని జ్ఞానము-ఉపదేశము వేదము. వేదము సమస్త ధర్మగ్రంథములకు మూలము. కనుకనే మనువు ధర్మం జిజ్ఞాస మానానాం ప్రమాణం పరమం శ్రుతిః (2-13) వేదోఽఖిలో ధర్మమూలమ్ (మను. 2-5) అని వేదముల సర్వమాన్యతను శ్రేష్ఠత్వమును ప్రకటించి యుండెను. వేదవిరుద్ధ మెయ్యదియు ప్రామాణికము గాజాలదు. ఉపనిషత్తులేమి, స్మృతులేమి వేదములకు విరుద్ధము కాకుండ నుండు నంతవరకే ప్రామాణికములు. ఇంతియగాక ' నాస్తికో వేదనిందకః ' (2-11) వేదవిరుద్ధవాది నాస్తికుడని నిర్ణయమొనరించబడెను. ఈమూల సిద్ధాంతములను స్వీకరించువారికి నాయీ వ్రాత ఉపయోగించగలదు. శ్రుతి పేరుతో దేనినో ఉదహరించువారికిది కటువుగా తోచవచ్చును. ఆయినను జిజ్ఞాసువు విచారించి సత్యమార్గమును చేపట్టునను సత్సంకల్పముతో వ్రాయుచున్నాను.

## —: మూలము—వేదము. :—

కొన్ని గ్రంథములకు మూలము భారతమో, రామాయణమో, భాగవతమో, పురాణములో అయియుండుట కద్దు. కాని దశోపనిషత్తులకు మూలము వేదము. మూలవేద మంత్రములకు ఋషులు వ్యాఖ్యలు వ్రాసియుండిరి. వానిని బ్రాహ్మణములని, ఆరణ్యకములని, వ్యవహరించిరి. ఐతరేయము, ఛాందోగ్యము, బృహదారణ్యకము లాదులు అటువంటివే. కఠోపనిషత్తుకూడ కఠబ్రాహ్మణములోనిదే. కఠబ్రాహ్మణము యజుర్వేదశాఖ. ఈశోపనిషత్తు యజుర్వేదములోని యంతిమాధ్యాయము. కొన్ని యుపనిషత్తుల సమాప్తమున నవి యే వేదములశాఖకు చెందినవో వ్రాయబడియుండును. నిర్ణయసాగర ప్రెస్ బొంబాయినుండి వెలువడిన కఠోపనిషత్తున కంతమున 'ఇతి యజుర్వేదీయ కఠోపనిషత్సమాప్తా' అని యున్నది. మనకు లభించుచున్న బ్రాహ్మణాదులు యజ్ఞ-కర్మపరముగా నున్నవి. ఉపనిషత్తులు ముఖ్యముగా ఆధ్యాత్మిక పరముగనున్నవి. కనుక బ్రాహ్మణములు మొదటినుండియు రెండు మార్గములుగా నున్నవనియు, ఆధ్యాత్మిక బ్రాహ్మణములందు కేవలము ఉపనిషద్భాగములే మిగిలియున్నవనియు నూహించవలసి వచ్చుచున్నది.

ఉపనిషత్తు లాయా వేదములకు చెందిన శాఖాంతర్గతములైనను, అనేకులు ఉపనిషత్తులనే వేదములని విశ్వసించువారున్నారు. దీనినే సాకుగా తీసుకొని స్వర్గీయ జి. యస్. బి. సరస్వతీ సాములవారు వేదాధికారముగల కులముల నిర్ణయవిషయమున వజ్రసూచికోపనిషత్తు వాక్యము నుదహరించి సామవేదములోనిదని యనిరట. అందుకు ప్రతికక్షులును పెదవి మెదల్పలేదని అస్మద్గురువర్యులగు పూజ్యపాద శ్రీ పాలడగు శేషాచలాచార్యులుగారు వినిపించుచుండేవారు.

షుమారు 90 సంవత్సరములకు పూర్వము (1869 క్రీ. శ.) జరిగిన మహర్షి దయానందులవారి కాశీశాస్త్రార్థములో విశుద్ధానంద, బాలశాస్త్రి మొ॥ పండితోత్తములు గృహ్యసూత్రములను, ఉపనిషత్తులను వేదములని ఆగ్రహపూర్వకముగ పేర్కొనియుండిరి. ఇక సామాన్యుల దేమున్నది? (కాశీశాస్త్రార్థ వృత్తాంతము కాశీశాస్త్రార్థమను పేర ఒక పుస్తకము వెలువడియున్నది. శ్రీ వీరాస్వామిరెడ్డిగారు సాలెంపాడు పి. ఓ., బోధనుదగ్గర, నిజామాబాదుజిల్లా నుండి పోస్టేజికై 0-2-0 పంపి ఉచితముగా పొందవచ్చును.)

మూలసంహితలు తప్ప నితరములు వేదములుగావు. బ్రహ్మ మొదలు జైమిని మహర్షి పర్యంతి మటులనే స్వీకరించి యుండిరి. వైదిక సాహిత్య మారంభించి ప్రబంధ సాహిత్యమునకు నాలుగు మూల సంహితలు స్వతః ప్రమాణములుగా ప్రస్తుతించ బడినవి. శ్రుతినిగమాగమ శబ్దములు మూల సంహితా భాగమునకే ఉపయోగించబడినవి. కాని ఆది శంకరపాదులు మాత్రము పౌరుషేయములగు నుపనిషద్వాక్యముల నుదహరించి అవి అపౌరుషేయములను భావముతో ఇతి శ్రుతేఃయని వానికి తోక తగిలించుటకు వెనుకంజవేయలేదు. శంకరులు వేదములను మథించలేదు. ఉపనిషత్తులు-గీత-బ్రహ్మసూత్రములే వారికి ముఖ్యములు. వారి దృష్టిలో శ్రుతి ఉపనిషత్తు, స్మృతిగీత కనుకనే వారు చేపట్టిన వాదము అవైదిక మగుటచే సత్యము కాజాలకున్నది.

మహర్షి దయానందులు ఉవ్వట సాయణాది భాష్యకర్తల వేదభాష్యములోని తప్పులను సప్రమాణికముగ నిరూపించి వేదభాష్యమును వ్రాసిరి. సంస్కృత హిందీ భాషలలో వ్రాయబడిన వారి 'ఋగ్వేదాది భాష్యభూమిక' అను ఉద్గ్రంథము అందరకు పఠనయోగ్యము. అందు వేదధర్మాదులను గురించియు, సాయణాదుల భాష్యముల సమాలోచనయు, సవిస్తారముగ చర్చించబడినవి. దీనిని తెలుగులో శ్రీ ఎల్లంరాజు నారాయణభట్టుగారనువదించిరి. శంకరాదుల సిద్ధాంతము అవైదికమని నిరూపించినది ప్రప్రథమము మహర్షి దయానందులే.

బ్రాహ్మణాది గ్రంథములు వేదమంత్రముల నుదహరించి వాని వాని యర్థములను తెలుపు వ్యాఖ్యాన గ్రంథములు. బ్రహ్మ యనగా వేదము. దాని వాఖ్యానము బ్రాహ్మణము. అది ఎటుల వేదమగును? ఉపనిషత్తులలో గురుశిష్యుల ప్రశ్నోత్తరములు-యాజ్ఞవల్క్య జనకాదుల యితి వృత్తములు గలవు. అవి అనాదీయము లెటులగును? అపౌరుషేయములని భావించుటెటుల? ఆయా కథలు వారు జన్మించిన తర్వాతనే రచింప నీలుడును గాని మున్ముందు వ్రాయబడజాలవు గదా? కావున ఉపనిషత్తు శ్రుతి కాజాలదు. స్వయముగా నీయుపనిషత్తుయే 'సర్వే వేదా యత్పదమామనంతి' (44) యని సమస్త వేదము లేపదమును స్వీకరించినవో దానిని చెప్పుచున్నానని యనుటచే నిది వేదము కాదనియు, వేదవ్యాఖ్యానమనియు తెలియుచున్నది.

బైబిలు శాస్త్ర శ్రేణియు నిటులనే ఉండును. పెద్ద పెద్ద డిగ్రీలు పొందిన క్రైస్తవ విద్వాంసులు కూడ ఆదాం హవ్వలనుండి క్రీస్తు తర్వాత వారగు పౌలు

పేతురు మొ॥ వారి వరకు గతించిన వారి జీవిత చరిత్రములను, వారివారి యాచా
రానాచార వర్ణనలను, వారి యుత్తరములను కలిపి బైబిలు అను పేరుతో పవిత్ర
గ్రంథమనియు: దేవుని పుస్తకమనియు, పైపెచ్చు సత్యవేదమనియు భావించు
దురు. వీరందరిని మేలుకొలిపి మహర్షి దయానందులు సత్యమగు వేదమార్గమును
జూపిరి.

శంకరుల సిద్ధాంతము ఆయన తర్వాతవచ్చిన సంప్రదాయ కర్తలచే ఖండించ
బడినది. శంకరుడు "అహంబ్రహ్మాస్మి" యను ఉపనిషద్వాక్యమును మూల
సిద్ధాంతముగ పెట్టుకొని సంప్రదాయమును సృజించగా రామానుజాచార్యులు
ఇంకొకయడుగు ముందుకువేసి 'అతప్త తనూర్నతదామో అశ్నుతే' ( ఋ. 9.
83. 1) యను వేదవాక్యమును చేపట్టి యొడలు కాల్చుకొను స్వసిద్ధాంతమును
స్థిరీకరించెను. ఇతనుకూడ వేదముల తథ్యార్థమును గ్రహించలేకపోయెను. సాయణ
శంకర రామానుజాదులు తాము పెడమార్గమునుపట్టి ఇతరులను కూడ పట్టించిరి.
మహర్షి దయానందులటులగాదు. ఆయన వైదికసాహిత్య మంతటిని కూలంకష
ముగ పర్యాలోకించి త్రికాలాబాధితములగు సత్యసిద్ధాంతములనే వ్యక్తపరచి
యుండెను. మరుగుపడిన వైదికమార్గమును మరల చూపించిన యశస్సు మహర్షి
దయానందులకే దక్కుచున్నది. జిజ్ఞాసువులు హిందీలో నున్న ఆర్యసమాజ.సాహిత్య
మును స్వాధ్యాయ మొనర్చుచో తథ్యమును గ్రహించగలరు.

ఒకప్పుడు మూల సంహితా భాగమే యీశ్వరీయ జ్ఞానముగా భావించ
బడినది. ఇంకొక యుగములో బ్రాహ్మణాది గ్రంథములు వేదములుగా వ్యవహ
రించబడినవి. అతర్వాత యింకను అంధవిశ్వాసము—అజ్ఞానము ప్రబలగా సం
స్కృత వాక్యమే వేదవాక్యముగా విలసిల్లినది. 'స్త్రీ శూద్రౌ నాధీయతామ్'
మొదలైన వాక్యములచివర 'ఇతిశ్రుతేః' అని చేర్చిన సరిపోవుచుండెడిది. ఆసం
స్కారమహిమ ఉచ్చవర్ణము వారమని భావించుకొను బ్రాహ్మణులలో నేటి
కిని ప్రతిబింబించుచునే యున్నది. ఉపనిషత్తులు వేదములట. వానిని బ్రాహ్మణే
తరులు చదువకూడదట, వినకూడదట. శంకరాచార్యులుకూడ వేదాంతదర్శన
భాష్యములో ఏస్మృతులలోను గోచరించని ఆదేశమును వేదోచ్చారణ మొనర్చిన
శూద్రుని జిహ్వ ఛేదించమనియు, వినిన చెవులలో సీసము కరగించి పోయుమని
యు విధించెను. ఆయని, తలపులో ఉపనిషత్తులే శ్రుతులుగదా! ఈ భావములు
భారతీయ సభ్యతా సంస్కృతుల కెంతయో కళంకమాపాదింప జేయుచున్నవి.

వేదమే స్వయముగ 'యథేమాం వాచం కళ్యాణీ మావదాని జనేభ్యః' (యజు 22-6) అందరు వేదము చదువుడని చెప్పుచుండగా 'ఉతత్వః పశ్యన్న దదర్శ' (ఋక్ 10-71-4) అని కన్ను, చెవి, నోరు కలిగిన ప్రతివ్యక్తి వేదమును చదివి తీరవలయుననియు అటులొనర్చకపోవుచో ఆయింద్రియములుండియు లేనట్లు గానే భావించవలయుననియు ఆదేశించుచుండగ వేదపఠనమును నిరోధించుట శాస్త్రీయమగునా? ఇటువంటి వాదమే శ్రీ దుగ్గిరాల రాఘవచంద్రయ్య బి. ఎ. గారి (విజయవాడ) పట్ల జైలులో జరుగుటయు, మహర్షి యనబడు శ్రీ బులుసు సాంబమూర్తిగారును ఆవైదిక పక్షమును బలపరచుటయు, తత్ఫలితముగ శ్రీ రాఘవచంద్రయ్యగారు స్వాధ్యాయమొనర్చి 'అష్టాదశ మహాపాపి యగు బ్రాహ్మణుని నిరాకరించవలయును.' 'నల్లనికుక్క తెల్లనగునా?' అను గద్యపద్య గ్రంథములనురచించి సచ్ఛాస్త్రులగుటయు ఆంధ్ర పాఠకలోకమునకు విదితమేగదా! వారి సత్యాన్వేషణ ప్రశంసనీయమైనదియే కాని వారును వేదములను తగురీతిగా గ్రహించజాలనందులకు మేము విచారపడుచున్నాము. విజయవాడలో స్వర్గీయ చయనులుగారి అనుచర బృందము కమ్మవారు, కాపులు, రెడ్లు, వైశ్యులు ద్విజులు కారనియుఉపనిషద్గోష్ఠిలో వారు చేరగూడదని విశ్వసించునది నేటికిని ఉన్నది.

ఈ దశాబ్దములోనే కాశీ హిందూ విశ్వవిద్యాలయపు వేదవిభాగ పండితులు ఆ యూనివర్శిటీలోనే ప్రొఫెసరైన స్వర్గీయ మహేశప్రసాదు మౌల్వీగారి కుమార్తెకు వేదపాఠము చెప్పమనియు, వేదశాఖలో చేర్చుకోజాలమనియు నిరాకరించిరి. కీ. శే. పం. మదనమోహన మాలవ్యాగారు కూడ ఈవిషయములో ఏమియు జోక్యము కలిగించుకొన-జాలకపోయిరి. యూనివర్శిటీలలోగూడ స్త్రీలు శూద్రులు సస్వర వేదపాఠము నేర్వకూడదను వారికి పెత్తనముండుట, పౌరాణిక భావములను ప్రజలలో వ్యాపింపజేసి కులభేదముల కల్పించు పండితబృందము ప్రజాతంత్ర భారతవర్షము నందెంకను అవైదికముగ వ్యవహరించుట గర్హ్యము.

పాఠకులారా! విషయము వైపుకు మరలుదు. ఉపనిషత్తులన్నియు గాక కొన్నియే ఆయా వేదీయములని వ్రాయబడుటకు, ఎక్కువ వాటికి వ్రాయబడకుండుటకు కారణమేమిటో ఊహ్యము. కఠమైతే యజుర్వేదీయమని పేర్కొనబడినది.

యజుర్వేదము యజ్ఞకాండ మయమని పలువురు భావించెదరు. అయినను ఈశాద్యుపనిషత్తులు యజుర్వేదమునకే చెందియుండుటచే-ఒకప్పుడు వేదములకు కర్మకాండ పరముగను, ఉపాసనాజ్ఞాన కాండల పరముగను శాఖలు వెలసి

యుండవచ్చును. కావుననే వేదము కొన్ని శాఖలు ఉపాసనాకాండమున ఉపనిషత్తుల పేరుతో లభించుచున్నవి. ఒకరు మరొకదానిని స్పర్శించకనే తమ తమ విషయములను బలపరచుకొనినటుల గోచరమగుచున్నది. కనుకనే ఉవ్వటాది భాష్యకర్తలు కర్మకాండవాదుల ననుసరించి యజ్ఞార్థములతోను, అపార్థములతోను వేద భాష్యములను నింపివేసిరి.

ఈశోపనిషత్తు పూర్తిగా యజుర్వేదపు అంతిమాధ్యాయమైయున్నది. అది ఉపనిషత్తుల కన్నిటికి మకుటాయమానముగ నున్నది. ప్రస్తుత కఠోపనిషత్తు అందులోని యొక మంత్రపువ్యాఖ్యగా భావించబడుచున్నది. ఆమంత్రమిది:-

మం॥ వాయురనిల మమృత మథేదం భస్మాంతగ్ం శరీరం।
ఓమ్ క్రతోస్మర క్లిబేస్మర కృతగ్ంస్మర ॥ 40-17. ॥

(వాయుః) బాహ్యవాయువు, (అనిలమ్) అంతరిక వాయువును-ప్రాణశక్తిని-హృదయస్థిత జీవనశక్తిని ధారణమొనర్చుచున్నది. ఇది (అమృతమ్) మరణధర్మరహితమైన-అమరజీవాత్మను ధారణమొనర్చుచున్నది. (అథ) ఇటుల సంఘటిత వ్యవస్థనుండి యేర్పడిన విఘటితమగుచో, (శరీరమ్) శరీరము, (భస్మాంతం) భస్మమగుటయే - నాశనమగుటయే యంతముగలది, అనగా నశ్వరమైనదగును (క్రతో) కావున క్రియాశీలుడవు, ప్రతిజ్ఞావంతుడవు అగు ఓజీవుడా! (ఓంస్మర) ఓంకారమును స్మరించుము. (క్లిబేస్మర) స్వసామర్థ్యమునకై స్మరించుము (కృతం స్మర) కర్తవ్యకర్మను స్మరించుము.

బాహ్యవాయువు స్తంభించినను మృత్యువు సంభవించును. ఆకస్మిక దుర్ఘటనల వలన ప్రాణము- హృదయస్థిత జీవనశక్తి నశించినను మృత్యువు కలుగును యోగాభ్యాసాదులచే సిద్ధుడైన యోగి శరీరాదులను రోసి ఆత్మవియోగ మొనర్చవచ్చును, కావున వాయు-అనిల-అమృతము లసంఘటనము మీదనే జీవన మాధారపడియున్నదని బోధించబడినది.

యముడు మూడువరములిచ్చినటులనే 'వాయుః, అనిలమ్, అమృతమ్' అను మూడు పదములిం దుదహరించబడినవి. 'కృతం, క్లిబే, ఓం' అను స్మరణీయ విషయములు మూడు ఇందు పేర్కొనబడినవి. ప్రాణము తండ్రియనియు, ఆత్మ కుమారుడనియు ఆలంకారిక వాదములో వాజశ్రవస నచికేతస శబ్దముల కన్వయ మొనర్చియుంటిమి. మృత్యువు సమీపించినప్పుడు ఇంద్రియములన్నియు శిథిలము

'మహతః పరంధ్రువం నిచాయ్య తన్మృత్యు ముఖా త్ప్రముచ్యతే' ( 69 ) అని కఠమనుకరించినది.

"హిరణ్మయేన పాత్రేణ సత్యస్యాపిహితం ముఖమ్" (యజు. 40-15) అను మంత్రాశయము ప్రకారము నచికేతసుడు కాంతాకనకాధికారాది లోభనముల ద్వారా పరీక్షించబడెను. నచికేతసుడు గూడ 'తత్ త్వం పూషన్నపావృణు సత్య ధర్మాయ దృష్టయే' యను ఉత్తరార్థమును చరితార్థమొనర్చెను. యజుర్వేదములోని 'అసుర్యా నామ తే లోకా అంధేన తమసావృతాః' (40-3) అనుదాని ననుసరించుచు నిందును 'అనందా నామ తే లోకాః' ( 3 ) అని వర్ణించబడినది. 'నైనద్దేవా ఆప్నువన్' ( 40-3 ) అను మంత్రభావమును 'పరాంచి ఖాని' ( కఠ. 72 ) మంత్రము వ్యక్తపరచు చున్నది. 'తతో న విజుగుప్సతి' ( 40-6 ) 'కో మోహః కః శోకః' ( 40-7 ) 'విద్యయాఽమృత మశ్నుతే' మొ॥ యజుర్వేద వాక్యాశయముల ననుకరించు వాక్యములెన్నియో నిందు ఆయా స్థానములందు ప్రయుక్తములైనవి. 'సుఖరథమ్' ( ఋ. 5. 30-1 ) 'ప్రాతా రథో' ( ఋ. 2-18-5 ) 'సమింద్ర రథే' ( ఋక్. 10-59-10 ) 'నవం రథమ చక్రం' ( 10-135-4 ) అని పలుతావులందు వాడబడిన శరీరరథమిందు 'ఆత్మానం రథినం విద్ధి' ( 57, 58 ) అను మంత్రములలో రూపకముచే సులభగ్రాహ్యముగ చిత్రించబడినది.

ప్రభువును సంకేతమొనర్చుచు నందరు అతని శాసనానువర్తులు కావలయునని ప్రబోధమొనర్చిన హితోపదేశముతో నీప్రకరణమును ముగించెదను.

ఇహ చేదశకద్ బోద్ధుం ప్రాక్ శరీరస్య విస్రసః ।
తతః సర్గేషు లోకేషు శరీరత్వాయ కల్పతే ॥ ( కఠ 2-3-4 )

ఈ మానవజన్మలోనే బ్రహ్మజ్ఞాన మహిమను గుర్తించిన మోక్షప్రాప్తి కవకాశమున్నది. ఈవిషయమున తలవకార ఋషి వాక్యమును పాఠకులు స్మరణకు తెచ్చుకొందురుగాక!

'ఇహ చేదవేదథ సత్యమస్తి న చేదిహావేదీన్మహతీ వినష్టిః ।

ఈ జన్మలో బ్రహ్మవిద్యారహస్యమును ఎరిగినచో మంచిది, లేనిచో 'మహతీ వినష్టి' సంభవించును సుమా!

ఓం

## పరిశిష్టము. III.

# జీవేశ్వరుల భిన్నత్వము

వైదికమగు నీ కఠోపనిషత్తు నందు జీవేశ్వరుల భిన్నత్వము ప్రతిపాదించబడినది. పాఠకులు ఆయా తావులందు గమనించగలరు. అయినను అనేకులు బ్రహ్మను జగత్తుకు అభిన్న నిమిత్తోపాదాన కారణముగ భావింతురు. వారితమ భావము ననుసరించి ఈయుపనిషత్తుకు ఇతర యుపనిషత్తులకు వ్యాఖ్యాన మొనర్చిరి. అది సత్య సిద్ధాంతము కాదు. కావున దాని పుష్టికై అనేక విచిత్ర కల్పనలొనర్చిరి. మూల శబ్దములకు భిన్నమైన అర్థములొనర్చిరి. స్పష్టముగ భిన్నత్వము ప్రతిపాదించిన చోటులందు స్వమంతవ్యానుకూలముగ వ్యాఖ్యానించుటకు విశ్వప్రయత్నములొనర్చిరి. వారి కల్పనలు అభూతపూర్వములు. వివేకశీలురగు పాఠకులు ఆయా తావులందు ఇరువురి వ్యాఖ్యానముల దిలకించి గ్రంథస్థాశయమునకు ఏవ్యాఖ్య సూటిగా సమన్వయము కాగలదో గ్రహించవచ్చును. అభిన్నత్వము ప్రతిపాదించు శుద్ధ వేదమంత్రమొకటియు లభించదు. శ్రుతి పేరుతో నుపనిషత్తులను, స్మృతి పేరుతో భగవద్గీతను శంకరులుదహరించి యుండిరి. పైపెచ్చు వారు తమ వేదాంత దర్శనమందు శ్రుతిని వినిన శూద్రుని కర్ణకుహరములందు త్రపుజతువులను కరగించిపోయవలయుననియు, ఉచ్చరించినచో జిహ్వాఛేదన మొనరించవలయుననియు శాసించిరి. వారివాక్యములనే వేదవాక్యములుగా భావించువారికి–అంతకుమించిన శబ్దప్రమాణము లేనేలేదని విశ్వసించు శంకర భక్తులకు ఇతరప్రమాణములు నచ్చకపోవచ్చును ఉపనిషత్తులు ఉపాంగమైన వేదాంత దర్శనమునకు సంబంధించినవిగా గణించబడుచున్నవి. వేదముల అంతము వేదాంతము. అంతమనగా నిష్ఠ – సిద్ధాంతము. వేదములలో సారభూతముగ గోచరమగు బ్రహ్మవిద్య యొక్క–టె. యుపనిషత్తులందు వివేచించబడినది. కావున వేదాంత శబ్దముచే నుపనిషత్తులు గ్రాహ్యములగుచున్నవి. ఈ కారణముచేతనే ఉపనిషచ్ఛబ్దము బ్రహ్మవిద్యయందే రూఢమైపోయెను. అటులగాక వేదముల అంతముఇది. దీనికిమించిన వేదము లేదుఅని యనుకొనువారికి వైదిక ప్రమాణములు నచ్చకపోవచ్చును. అయినను జిజ్ఞాసువుల ప్రయోజనార్థము కొంత చర్చించెదను.

హిరణ్య గర్భశబ్ద మొకదానిని వీరుపయోగించెదరు. పౌరాణిక సాహిత్యములో హిరణ్యమన బంగారము. కావున కడుపు బంగారు బొక్కసము చేసిన మేటియను కథను కల్పించిరి. యజుర్వేదములో హిరణ్యగర్భః సమవర్తతాగ్రే (13-4.) అను మంత్రమున్నది. శత పథ బ్రాహ్మణములో దీనికి వ్యాఖ్యానమొనర్చుచు తేజోవై హిరణ్యం అని నిర్వచించెను. తేజోలోకములు సూర్యచంద్ర నక్షత్రాదులు అనంతుడగు విశ్వేశుని ఉదరములోనే ఇమిడియుండుటచే హిరణ్య గర్భ శబ్దము పరమాత్మకు జెందును. జ్యోతిర్గ్రహములకు గర్భము-ఉత్పత్తి స్థానమనియు ఒకయర్థమున్నది. ఈ మంత్రములోనే భూతస్య జాతః పతి రేక ఆసీత్ అని యున్నది. కఠములోకూడ ఈశానో భూతభవ్యస్య, (83,84) రెండుసార్లుచ్చరించబడి ఈశాన-ఈశితవ్యభావముచే బ్రహ్మయొక్క అభిన్న నిమిత్తోపాదాన కారణము త్రోసివేయబడినది.

ముండకోపనిషత్తునందు చెప్పబడిన ఋగ్వేద మంత్రము నొకదానిని జిజ్ఞాసువుల మననార్థముదహరించు చున్నాను.

ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిష స్వజాతే।
తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్య నశ్నన్నన్యో అభిచాక శీతి ॥ 1-164-20,

ద్వా = జీవబ్రహ్మ లిరువురు, సుపర్ణా = చేతన పాలనత్వాది గుణములు గలవారు, సయుజా = వ్యాప్య వ్యాపక భావములచే సంయుక్తులు, సఖాయా = పరస్పర మైత్రి గలవారైయున్నారు. సమానం = అటులనే రెంటితో సమానము వృక్షమ్ = అనాది మూలరూప కారణయుక్తమును శాఖారూప కార్యయుక్తము అగు వృక్షమున్నది. తయోః అన్యః = ఈజీవబ్రహ్మలలో నొకరగు జీవుడు పిప్పలం = వృక్షరూప సంసారమందలి పాపపుణ్య రూపఫలమును- స్వాదుఅత్తి = బాగుగా చవిచూచుచున్నాడు. అన్యః = రెండవవాడగు పరమాత్మ, అనశ్నన్ = కర్మఫలములకు కట్టువడక-అనుభవించక, అభిచాకశీతి = నాలుగు వైపులందనగా లోపల వెలుపల సర్వత్ర ప్రకాశమానుడగుచున్నాడు.

ఇది ఒక పొడుపుకథ. ఒకచెట్టు, దానిమీద రెండుపక్షులు అనా
నుండి సమానముగా ఉండుచున్నవి. అందొకటి దాని ఫలముల నారగి
తోపాదుల ననుభవించును. రెండవది తినదు. సాక్షిరూపముగా
డును. ఆరెండు సుపర్ణములు, సయుజములు, సఖులు. ఈ కట్టు
ప్రకృతి, జీవము, బ్రహ్మ.

పరమాత్మ లోకములను సృజించి రక్షించుచుండగా జీవుడు సంతానమునుగని పోషించుచున్నాడు. కావున ఇద్దరు సుపర్ణులు. బ్రహ్మ సర్వవ్యాపకుడు, అపరిచ్ఛిన్నుడు, విభువు. జీవము పరిచ్ఛిన్నము, అణువు అయినను జీవమెచ్చటకు వెళ్లినను పరమాత్మ లేనిచోటులేదు. కావున జీవమేస్థితిలోను పరమాత్మను వీడక అంటుకొనియే యుండును, కనుక ఆ రెండు సయుజములు. పరమాత్మ జీవునకు సఖుడు. జీవాత్మయొక్క యభివృద్ధికొరకే సృష్టిని సృజించి కర్మక్షేత్రమును చూపించుచున్నాడు. ఇక వారిరువురికున్న భేదమొక్కటియే. ఒకడు భోక్త, రెండవవాడు సాక్షి. ఒకడు కర్మలిప్తుడు రెండవవాడు అలిప్తుడు. వీనితోపాటు అట్లు నివసించు చెట్టుకూడ అనాది కాలమునుండియే యున్నది.

ఇంకొక కట్టుకథ:- బాలాదేక మణీయస్కముతైకం నేవ దృశ్యతే తతః పరిష్వజీయసీ దేవతా సా మమప్రియా ॥ అథ 10-8-25 ॥ వెంట్రుకకంటె సూక్ష్మతరమైనదొకటి. ఇంకొకటి అసలేకనబడదు. ఈ రెండిటికంటె సూక్ష్మమై వీనియందు వ్యాపకమైయున్న దేవత ఇంకొకటి. నాకు ఆదేవతయే అత్యంతప్రియమైనది. పాఠకులారా! ఈ కథను విప్పుదురా? ప్రకృతి, జీవుడు, ఈశ్వరుడే సుమా!

ఈ మంత్రములందు త్రైతవాదము చక్కగ నిరూపించబడినది. ఇంకను వేదప్రమాణములెన్నియో గలవు. 'ఈశావాస్య మిదం సర్వం జగత్' (యజు 40-1) జగత్తంతయు ఈశునిచే వ్యాపించబడియున్నది. అనగా జగత్తు వ్యాప్యము, ఈశుడు వ్యాపకుడు. తేనత్యక్తేన భుంజీథ, త్యక్తభావముతో భుజింపుమను విధి విధానముచే ఈశునకు భిన్నమైన జీవము గోచరమగుచున్నది. యాథా తథ్యతోఽర్థాన్ వ్యదధా చ్ఛాశ్వతీభ్యః సమాభ్యః (40-9) శాశ్వతములును, తోడుగా నున్నవియు నగు జీవముల కొరకు యథాతథ్యముగ - ఉన్నదున్నట్లుగ అర్థములను నిర్మాణమొనరించు చున్నాడు. దీనివలన నిర్మించు కర్త వేరనియు, ఎవరికొరకు విరచించబడుచున్నదో ఆజీవులు భిన్నులనియు, అనాదులనియు వ్యక్తమగుచున్నది.

ఏవిధమగు ప్రయాసలేకుండగనే త్రైతవాదార్థము ద్యోతకమగు వేదమంత్రము లెన్నియోగలవు. అద్వైతవాదమటుల కాదు. దానికంతయు కల్పన - ఊహలే ఆధారములు. అహం బ్రహ్మాస్మి, తత్త్వమసి యను మూడుకు మూడే శబ్దములున్న వాక్యములు వారికి మహావాక్యములు!

సామాన్యకవి వ్రాసిన పద్యమునందు శ్లేషయున్నదేమో నని రసికులు తడిమి చూచెదరు. వ్యంగ్యమేమున్నది? ధ్వని యేమిటి? అని దూరాలోచనకు దిగు

దురు. వ్యంజనా? లక్షణా? యని విమర్శించుకొందురు. కాని ఆదిగురువు అగు పరమాత్మని కావ్యములో శ్లేషయుండినను ముట్టక పెడదారిత్రొక్కుట సమంజసము కాదు. వివేచనాశీలురకు వేదములందెన్నియో శ్లేషాలంకారములు లభించగలవు. అందు ద్వాసుపర్ణా యనునదొకటి. కఠోపనిషత్తు నందును కథారూపముగను - రూపకాలంకారముగను గోచరింపజేయు శ్లేషయున్నది. ఉపనిషత్కారుని సిద్ధాంతయుక్త శబ్దచమత్కృతి 'అయం లోకోనాస్తి పర ఇతి మానీ' (కఠ 1-2-6) అను కథనములో గమనించుడు. ధర్మమన కేవలము పరలోకమునకు సంబంధించినదియు కాదు, కేవలమిహలోకమునకు సంబంధించినదియు గాదు. రెండు లోకములలో అభ్యుదయ నిశ్శ్రేయసముల సిద్ధింపజేయునదియే ధర్మమని వైశేషికకారుని మంతవ్యమును స్మరించుచు, ఈమంత్రభాగమును అయంలోకః నాస్తి-పరః ఇతి అనియు, అయం లోకః - నాస్తి పరః ఇతి యనియు అన్వయమొనర్చుకొనినచో సిద్ధాంతము తేలికగా వ్యక్తము కాగలదు. అయంలోకః నాస్తి (జగన్మిథ్యా) పరః ఇతి (బ్రహ్మ సత్యమ్) అను అన్వయముచే అద్వైత వాదనిరసనము పొడచూపగలదు. ఇటుల అద్వైతవాదులకు మోక్షములభించదని గ్రహించవచ్చును.

అద్వైత శబ్దమునకు కూడ వీరు సరియైన అర్థము గ్రహించుచున్నటుల గోచరించుటలేదు. సజాతీయ-విజాతీయ-స్వగతావయవ భేదములేని వాడద్వైతుడు. బ్రహ్మకు సాటిగా వేరొక సజాతీయ బ్రహ్మలేడు. విజాతీయములైన జీవులందును బ్రహ్మతో తులదూగు జీవములేదు. బ్రహ్మ అనంతుడు, సర్వవ్యాపకుడు, విభువు కావున అతనియందు ఇది కాలు, ఇది చేయి అను స్వగతావయ భేదమును లేదు. కావున అతడద్వైతుడు. ఈ శబ్దమువలన అతడొక్కడే యని స్ఫురించును గాని అతనికి భిన్నముగా నున్నదంతయు మిథ్య, మాయ యను అర్థమెటుల స్ఫురించుచున్నదో గోచరముకాజాలదు.

సచ్చిదానంద స్వరూప శబ్దముగూడ త్రైతవాదమునే బలపరచుచున్నది. సత్-చిత్-ఆనందస్వరూపుడు. జీవము, ఈశ్వరుడు, ప్రకృతి మూడును 'సత్' స్వరూపములే 'చిత్' శబ్దప్రయోగముచే ప్రకృతి చేతనము కాదు, గనుక అది త్యజించబడుటచే జీవేశ్వరులు గ్రహించబడుచున్నారు. ఆనందస్వరూప శబ్దగ్రహణముచే జీవుడును విడిపోవుచున్నాడు. పరమాత్మ యొక్కడే గ్రహింపబడుచున్నాడు. అవ్యాప్య-అతివ్యాప్య-అసంభవాది దోషములనుండి ముక్తమొనర్చి ప్రకృతి జీవులకు భిన్నమైన పరమాత్మ గ్రహించబడుటకే సచ్చిదానంద స్వరూప

నామము పరబ్రహ్మకై ప్రయోగించబడుచున్నది.

కఠోపనిషత్తులో పలుతావులందీ త్రైత భావము ప్రకటించబడినది. ఇందు ఆత్మశబ్ద ప్రయోగమును గమనించుచో పాఠకులు తథ్యమును నిర్ణయించుకొనగలరు. ఆత్మశబ్ద మనేకార్థములలో వాడబడినది.

జ్ఞానే ఆత్మని (67) జ్ఞానము; మహతి ఆత్మని (67) మహత్తత్వము; శాంతే ఆత్మని (67) పరమాత్మ; మర్త్యే ఆత్మని, (83) శరీరము; ఆత్మానం రథినం విద్ధి (57) మరణం ప్రాప్య ఆత్మా భవతి (92) తమాత్మస్థం యేఽనుపశ్యంతి (98. 99.) జీవాత్మ; యథాదర్శే తథాత్మని (106) బుద్ధి మొ॥ చోటులలో నిటుల ఆయా అర్థములందు ప్రయోగించబడినది. మహీయానాత్మా (49) మహాన్తం విభు మాత్మానం మత్వా ధీరో న శోచతి (51; 75) అను చోటులందు పరమాత్మ యర్థమునందును ఉపయోగించబడినది.

అనుప్రవిష్టం (41) ఛాయా తపౌ (55) అను ప్రయోగములు భిన్నత్వమును సూచించుచున్నవి. జీవాత్మను అణువనియు, పరమాత్మను విభువనియు నిందు వర్ణించెను. మహతో మహీయానాత్మాఽస్య జంతోర్నిహితో గుహాయామ్ (49) ఆత్మలో నిహితుడైయున్న పరమాత్మయని భిన్నత్వము ప్రతిపాదించ బడినది. తమాత్మస్థం యేఽను పశ్యన్తి (98, 99) ఆత్మ పరమాత్మల భిన్నత్వమును గాంచిన ధీరులకే శాశ్వత సుఖము లభించునని ముక్తకంఠముగ చెప్పెను. "మహాన్తం-విభుం" గా తలచు ధీరుడే శోకించడని నిస్సంశయముగ నొక్కి-చెప్పబడినది.

వేదము ఒక వైపున 'బాలాదేకమణీయస్కం' వంట్రుకకంటె సూక్ష్మాతి సూక్ష్మమని జీవుని నిర్దేశించు చుండగను 'ఉభ ఆ పప్రౌ రోదసీ' (ఋక్ 4-16-5) పరమాత్మ ఉభయలోకములందు నిండి పరిపూర్ణుడై వ్యాపించి యుండుటయే గాక 'తదంతరస్య సర్వస్య తదు సర్వస్యాస్య బాహ్యతః' (యజు 40-5) అతను అందరిలోపలయే గాక సమస్త సృష్టికి వెలుపలకూడ నున్నాడని చెప్పుచుండగను, ఏకస్తథా సర్వభూతాంతరాత్మా రూపం రూపం ప్రతిరూపో బహిశ్చ యని పంచమ వల్లిలో అంతః-బహిః యని పదేపదే నొక్కి వచ్చరించుచుండగను జీవేశ్వరుల యభిన్నత్వము వేదప్రతిపాదితము గాని వేదానుకూలము గాని ఎటుల కాగలుగును? జిజ్ఞాసువులు వేదములను స్వాధ్యాయ మొనర్చి సత్యము నుగ్రహించెదరు గాక!

ఇంతమాత్రము చే పాఠకులు ఉపనిషత్కారుని మంతవ్యమును తథ్యరూపములో గ్రహించగలరను భావముతో నీ ప్రకరణమును ముగించుచున్నాను.

# పరిశిష్టము 4.

## మోక్షము—పునరావృత్తి

ఆత్మ అనాదియా, సాదియా? జన్మమరణము లనంతములా సాంతములా? మోక్షమునుండి పునరావృత్తి యున్నదా లేదా? మోక్షములో జీవుడు బ్రహ్మలో లీనుడగునా? వేరుగా నుండునా? మొదలగు ప్రశ్నలనేకములు జిజ్ఞాసువునకు కల్గుచుండును. విద్యాధికులు — విద్యాహీనులు స్వర్గమోక్షముల ఆశచే చావబోయేటప్పుడైనా యేగురువుదగ్గరనో ఉపదేశముపొంద సిద్ధపడెదరు. పాపభీతి లేకున్నను చేసినపాపముల—దుష్కర్మల ఫలితముల నుండి తప్పించుకొనుటకు వారు తహతహలాడుదురు. లోకములో డబ్బుకు కక్కుర్తిపడి అసంభవమును సంభవముగాచేయు అధికారులను వారెరుగుదురు. అటులనే గురువులను మోక్షమిచ్చుటకు భగవంతుని ఏజంట్లు అని వారూహించెదరు కాబోలు! తీర్థయాత్ర వారి పాపములను నిర్మూలించునని దురాశ! ఒకరూపాయి సంపాదించుటకంటె పాపములను పోగొట్టుకొనుట-పుణ్యము సంపాదించుట-స్వర్గము పొందుట మోక్షము చూరగొనుట అతిసులభమని వారి పేరాశ. వారికి లోకములో అతిచౌకవస్తువు మోక్షము. ఇంటిలో కూర్చొని రామనామస్మరణ యొనర్చిన చాలును. గంగానది పేరెత్తిన చాలును. ఎన్నిమంచి కార్యములొనర్చినను నిష్ఫలమే, యేసునందు విశ్వాసముంచినగాని తరించరని ద్వీపాంతగమునుండి దిగుమతియైన వాదమింకొకటి. రోజుకొక వాదము ప్రవర్తిల్లి అరచేతి వైకుంఠమును చూపుచున్నది. కావున వేదానుమోదితమైన మోక్షమును గురించి కొద్దిగా ముచ్చటించుట యోగ్యమని భావించుచున్నాము.

మహర్షి దయానందులు సత్యార్థప్రకాశము నందీవిషయముల నిటుల వివరించిరి.

ప్ర:- జీవుడు ముక్తిని బొంది మరల జన్మమరణ రూప దుఃఖ మందునెవ్వడేని వచ్చునా? రాడా? ఏలయన......దేనినుండి నివృత్తులై మరల సంసారమందెన్నటికి రారో యదేముక్తియని విదితమగుచున్నది.

ఉ:- ఇది సరికాదు. ఏలయనగా వేదమందిది నిషేధింపబడియున్నది. చూడుడు:

> కస్యనూనం కతమస్యామృతానాం మనామహే చారు దేవస్యనామ॥
> కోనోమహ్యా అదితయే పునర్దాత్ పితరం చ దృశేయం మాతరం చ ॥౧॥
> అగ్నేర్వయం ప్రథమస్యామృతానాం మనామహే చారుదేవస్యనామ॥

సనో మహ్యా అదితయే పునర్దాత్ పితరం చ దృశేయం మాతరం చ
॥ ౨॥ (ఋక్ 1. 24

ఇదానీమివ సర్వత్ర నాత్యంతోచ్ఛేదః ॥ సాంఖ్య 1. 159. (3)

ప్ర:- మనమెవని నామమును పవిత్రమని తెలియవలయును? సదా నాశరహిత పదార్థములందు బ్రివర్తమానుడై యుండు ప్రకాశ స్వరూపుడగు దేవుడును ముక్తి సుఖము ననుభవింపజేసి మరల నీ సంసారమందు జన్మమిచ్చి మాకు తల్లి దండ్రుల దర్శనము జేయించువాడును ఎవ్వడు? ॥౧॥

ఉ:- మనలను ముక్తియందు నానందమనుభవింపజేసి పృథివి మీద మరల తలిదండ్రుల సంబంధమందు జన్మమిచ్చి తలిదండ్రుల దర్శనము జేయించు పరమాత్మయే ముక్తి వ్యవస్థను చేయుచు నందఱికి స్వామియైయున్నాడు. మనమా స్వప్రకాశ స్వరూపుడును, అనాదియు, సదాముక్తుడు నగు పరమాత్మయొక్క నామమునే పవిత్రమని తెలియవలయును. ॥౨॥ ఈ సమయమందెట్లు బంధముక్త జీవులున్నారో యట్లే సర్వదాయుండురు. బంధమోక్షములకెన్నడు నత్యంత విచ్ఛేదము గలుగదు. కాని బంధమోక్షములు సదాయుండవు. ॥౩॥

ప్ర:- ముక్తినుండి జీవుడు మరల వచ్చునేని యతడెంతసమయము వరకు ముక్తియందుండును?

ఉ:- తే బ్రహ్మలోకే హ పరాంతకాలే పరామృతాః పరిముచ్యంతి సర్వే॥ (ముండ 2.6.) ఆ ముక్త జీవులు ముక్తిని బొంది బ్రహ్మయందానందమును బరాంత కాలము వరకనుభవించి మహాకల్పమునకు బిమ్మట ముక్తి సుఖమును వదలి మరల సంసారమందు వచ్చుచున్నారు. నలుబదిమూడు లక్షల ఇరువది వేల వర్షములకొక చతుర్యుగము అట్టి రెండువేల చతుర్యుగములకొక యహోరాత్రము, అట్టి ముప్పది యహోరాత్రములకొక మాసము అట్టి పండ్రెండు మాసములకొక వర్షము, అట్టి నూరు వర్షములకొక పరాంతకాలము. దీనిని గణితరీతిని చక్కగా దెలిసికొనుడు ఇంత సమయము ముక్తియందు సుఖమనుభవించుటకు గలదు.

ప్ర:- పునః జన్మమరణములందెన్నడును రారని సమస్త సంసారులును, గ్రంథకారులును అభిప్రాయపడుచున్నారు గదా!

ఉ:- ఇది యెన్నటికి గాజాలదు. యేలయనగా జీవుని యొక్క సామర్థ్యమును, శరీరాది పదార్థములు సాధనములును పరిమితములు కాన వాని ఫలమనంత

నెట్లు కాగలడు? ఆనంద మనుభవించు అసీమ సామర్థ్యము గర్మయు సాధనము ను జీవునందు లేవు. కాబట్టి యనంత సుఖమనుభవింపజాలడు. ఎవరి సాధనములనిత్యములో వారి ఫల మెన్నటికిని నిత్యము కానేరదు. ఇక ముక్తి నుండి ఎవడును దిగి యీ సంసారమునకు రాడేని సంసారము ఉచ్ఛేదమై పోవును. అనగా జీవులు నిశ్శేషులైపోవలసి వచ్చును.

ప్ర:- పరమేశ్వరుడెట్లు నిత్యముక్తుడును పూర్ణసుఖియో అట్లే జీవుడును నిత్యముక్తుడును సుఖియు నగుచేని దోషమేమియు రాజాలదు.

**ఉ:-** పరమేశ్వరుడు అనంతస్వరూపుడు, అనంత సామర్థ్యయుక్తుడు, అనంత గుణకర్మ స్వభావములు కలవాడు. కాబట్టి యతడెన్నడును అవిద్యయందును దుఃఖబంధనము లందును బడజాలడు. జీవుడు ముక్తిని బొంది శుద్ధ స్వరూపుడైనను అల్పజ్ఞుడును పరిమిత గుణకర్మ స్వభావములు కలవాడు నయి యుండును. పరమేశ్వరుని వంటి వాడెన్నడు గాడు.

ప్ర:- అట్లైన ముక్తి జన్మమరణముల వంటిదే. కాబట్టి ముక్తికొఱకు శ్రమపడుట వ్యర్థము?

**ఉ:-** ముక్తి జన్మమరణముల వంటిది కాదు. ఏలయన ముప్పదియారు వేల పర్యాయముల యుత్పత్తి ప్రళయముల కెంత సమయము పట్టునో యంత సమయము వఱకు దుఃఖము నుండి విడివిడి ముక్తిని బొందిన జీవులు ఆనందమనుభవించుట సామాన్యమా? నేడు తినుచు త్రాగుచు నున్నారు. మరల రేపు క్షుద కలుగ నున్నది గద! ఇక దానికొఱకేల నుపాయము చేయుచున్నారు? ఆకలి, దప్పి, ధనము, రాజ్యము, ప్రతిష్ఠ, స్త్రీ, సంతానము మొదలగు వాని కొఱకు నుపాయము చేయుట యావశ్యక మయినపుడు, ముక్తికొఱకు పాటుపడుట యావశ్యక మేలగాదు? మృతి నొందుట నిశ్చయమైయున్నను జీవించుటకు నుపాయము చేయు నట్లే ముక్తినుండి మరల జన్మమందు రావలసియున్నప్పటికిని తత్ప్రయత్న మావశ్యక మనుట స్పష్టము. (సత్యార్థప్రకాశము ౯మ సముల్లాసము)

ఇంకను వేదప్రమాణముల పరికించుడు.

ఓం యే యజ్ఞేన దక్షిణయా సమక్తా ఇన్ద్రస్య సఖ్యమమృతత్వ మానశ॥ తేభ్యో భద్ర మఙ్గిరసో వో అస్తు ప్రతిగృభ్ణీత మానవం సుమేధసః॥ ఋక్ 10.62-1.

యే—ఏమహాత్ములు, యజ్ఞేన—దేవపూజ, విద్వత్సంగతి—దానాదులద్వారా, దక్షిణయా—కర్మ కుశలతచే, సమక్తా—నేర్పరులై యున్నారో వారు, ఇంద్రస్య-పర

ఐశ్వర్యయుక్తుడగు భగవంతుని, అమృతత్వం సఖ్యం-అమృతత్వమును పొందనమును-సఖ్యభావమును, ఆనశే-పొందిరి, అటువంటి సుమే: సంపన్నులగు, అంగిరసః-జ్ఞానులారా! మానవం-మనుష్య సంబంధి మును, ప్రతిగృభ్ణీత-తిరిగివచ్చి మరల గ్రహించండి. తేభ్యోవః-అటువ భద్రం-శుభము, అస్తు-అగుగాక!

దీని తర్వాత మంత్రములో య ఉదాజన్ పితరో గోమయా శ్లేష వాక్యము వచ్చినది. ఉదాజన్ - 1. ఉత్తమరీతితో ప్రాప్త వె 2. బొత్తిగా దరికిరానీయకుండ త్యజించుట; గోమయ _ 1. వాణీమయూ వము. పార్థివైశ్వర్యములందు తగుల్కొనక వాణీమయ జ్ఞానైశ్వర్యము: పితరులు (వేదవేత్తలు) మోక్షాధికారులుగా భావించబడిరి. నచికేతసున యించుచున్నది.

ఈ సూక్తము లోని నాలుగు మంత్రములలో ప్రతిదాని చివర మానవం సుమేధసః అనుపాఠమే వచ్చినది. ఒకదానిలో వో భద్రం అ దానిలో దీర్ఘాయుత్వమస్తు, మూడవదానిలో సుప్రజాస్త్వమస్తు, నా సుబ్రహ్మణ్యమస్తు అనియు ఆశీర్వదించబడినది. ఇటుల వేదములందు నుండి పునరావృత్తి వర్ణించబడియుండగా తిరిగిరానేరాదని భావించుటె:

ఈ సందర్భములో పునరావృత్తి లేనేలేదని భావించు నవీన వేదాం శంకరపాదుల సంప్రదాయులు గమనించుటకొరకు శబ్ద ప్రమాణమునిచ్చి మును పూర్తిచేయుదును. ఛాందోగ్యోపనిషత్తునందు 'స ఏతాన్ బ్రహ్మ త్యేష దేవపథో బ్రహ్మపథ ఏతేన ప్రతిపద్యమానా ఇమం మానవ నావర్తన్తే నావర్తన్తే (4. 15. 6.) జ్ఞాని పరమాత్మను పొంది మన్వంతర చక్రములోనికి తిరిగిరాడు, తిరిగిరాడు అని చెప్పబడెను. శంకరులీ మం ఏతేన ప్రతిపద్యమానా గచ్ఛన్తో బ్రహ్మమం మానవం మను సంబంధిన సృష్టి లక్షణమావర్తం నావర్తన్తే అని భాష్యమొనర్చెను ఇందు మానవం ఆవర్తం' అనుభాగమునకు 'మను సంబంధి' అని అంటీఅంటు భాష్యమొనర్చి వదలివేసిరి కాని వారి ప్రముఖ శిష్యులైన ఆనందగిరి స్వామి వ్యాఖ్యానమొనర్చుచు 'ఇమమితి విశేషణాద నావృత్తి రస్మిన్ కల్పే, కల్ప తు ఆవృత్తిరితి సూచ్యతే॥' అని ఈ కల్పములో-మన్వంతరములో మోక్ష దిన ఆత్మ తిరిగి రాదు కాని కల్పాంతరమున తిరిగి వచ్చునని సూచితమగ

అని పునరావృత్తిని స్వీకరించెను. ఈవిషయమందు ద్వైతులును పునరావృత్తిని స్వీకరించవలసినదే గదా! ఈశ్వరీయజ్ఞానమగు వేదమందు శ్రద్ధగల జిజ్ఞాసువులీ ప్రసంగమును మననమొనర్చి ఆయాగ్రంథములలోని మోక్ష సంబంధ ప్రసంగములను కడుజాగరూకతతో విచారించుకొనెదరుగాక యని విన్నవించుచున్నాను.

తతః సర్గేషు లోకేషు శరీరత్వాయ కల్పతే (కఠ. 2. 3. 4.)

మోక్షముపొంది మరల అమైథున సృష్టిలో జనించు భాగ్యమును పొందును, అనుకతవాక్య సత్యమును గుర్తించెదరు గాక!

మోక్ష సాధనములను గురించి మహర్షి దయానంద విరచిత సత్యార్థ ప్రకాశములోని నవమ సముల్లాసము తిలకించుడని ముముక్షువులకు విన్నవించుచున్నాను.

# పరిశిష్టము 5.

## సావిత్రి-సత్యవంతుడు

కఠోపనిషత్తులోని యముని గురించి ఇంతగా చర్చించి పౌరాణిక యముని నిరాకరించితిమి. భాగవతాది పురాణములలో చెప్పబడ్డ యముడే లేడని భావించుచో సావిత్రి కథను ఎటుల సమన్వయము చేయవలయును? సావిత్రియును నచికేతునివలె మూడు దినములుపవసించినది. సావిత్రికిని యముడు మూడు వరములిచ్చెను. నచికేతసునికి కొసరుగా 'నాచికేత' మని యగ్నికి పేరుపెట్టిన వరమిచ్చెను. సావిత్రికి కొసరుగా పతిప్రాణముల నిచ్చెను. యమ సావిత్రి సంభాషణముల్తోచి పుచ్చినచో సావిత్రి కథకు పాతివ్రత్యమునకు ప్రాముఖ్యముండదు గదా! కావున ఈ యముని సమన్వయము పరచనిదే జిజ్ఞాసువునకు శాంతి లభించదు.

కఠోపనిషత్తు నందు వైదికాదర్శముల నిరూపించుచు పురుషుల కాదర్శముగ నచికేతసు డెన్నుకొనబడెను. అటులనే స్త్రీల కాదర్శముగ సావిత్రీపాత్ర సృజింపబడినది. వైదిక వివాహ సంస్కారములో పాణిగ్రహణ లాజహోమ శిలారోహణ సప్తపది ధ్రువారుంధతీ దర్శనాదులందు పడతిచేయు ప్రతిజ్ఞలను సావిత్రి

జీవనములో - ఆచరణలో మనము గాంచగలము. ఇరు తావులందు యముని భాగము అలంకారికముగ చేర్చబడినదని ఊహించ వచ్చును.

కథయన్న బాల్యమునుండియే మానవునకిష్టము. కనుక కొంత జరిగిన కొంత జరగనిదానిని సమకూర్చి ఆఖ్యానము లల్లబడినవి. కావుననే మీమాంసాకారుడు 'అసద్వృత్తాంత మాఖ్యానమ్' అని నిర్వచించెను. అసత్ అనగా జరగనిది, సత్యము-శాశ్వతము కానిదియని రెండర్థములున్నవి. ఆఖ్యానము లన్నియు నశ్వరములైన శరీరములకే చెల్లునవి కావున శాశ్వత వృత్తములు కాజాలవు. నిరుక్తములో కూడ 'ఋషేః దృష్టార్థస్య ప్రీతిర్భవతి ఆఖ్యాన సంయుక్తా' అని చెప్పబడినది. ఆఖ్యానములద్వారా వైదిక సిద్ధాంతముల బోధపరచుటయు జరుగుచుండెడిది. రచనా శైలిని బట్టి అలంకారికముగ నక్కడక్కడ కొంతభాగము చేర్చబడుచుండెడిదని భావించవచ్చును.

మహాభారతములోని ప్రసంగమును బట్టి సావిత్రి కథ యెందుకు సృజించబడినదో, దాని ఫలమేమిటో తెలియుచున్నది. ద్రౌపదితో పాండవు లరణ్యవాస మొనర్చుచున్నారు. వారి వెంటనున్న ద్రౌపదికి ఆత్మీయులను చేకూర్చుటకై ధర్మరాజు 'పతిభక్తి తాత్పర్యంబున నఖిల గుణంబులకొప్ప శుభంబు లొందిన పుణ్యవతి చరిత్రంబు వినవలతుం జెప్పవేయని' అడుగగా మార్కండేయుడీ ఇతిహాసమును చెప్పియుండెను. కథను ముగించి:-

ఆ పతివ్రతయట్లు యీ యాజ్ఞసేని పరమకళ్యాణి ధర్మసంభావనీయ॥
యధిప మిమ్మును నీ యఖిలాన్వయంబు నుద్ధరించు మహాభాగ్యయుక్తిఁ జేసి॥

యని శ్రవణఫలమును వినిపించెను. కనుక సావిత్రికథ స్త్రీల కాదర్శముగ నుండు నటుల సృజించబడినదనుటలో సందేహము లేదు.

అయినను ఒకవిషయము గమనించవలసి యున్నది. స్త్రీకి పతిభక్తి తప్ప నితరకర్తవ్యములేదని ఈ కథలో సూచితమగుచున్నది. కఠములో "పురమేకాదశ ద్వారం" (87) అనియనుటచే ద్వాదశగ్రంథులుగల స్త్రీకి ఇతర విజ్ఞానము నందధికారము లేదను ప్రతిధ్వని కలుగుచున్నది. నచికేతసుడు అవివాహితుడు, కాని సావిత్రి వివాహితగ నొనర్చబడినది. ఇచ్చటను అంగుష్ఠమాత్ర పరిమిత జీవుడని పేర్కొనబడినది కాని కఠమువలె ఆత్మజ్ఞానోపదేశ ప్రసంగములేదు. అనుశాసనము లేదు. సావిత్రి యముని మాటిమాటికి పతిప్రాణములనే యాచించి
గాని పునర్జన్మాదుల గురించి ప్రస్తావించనే లేదు. స్త్రీలకు ఆత్మజ్ఞానము

పొందవలసియున్నను పరపురుషులద్వారా పొందకూడదు. పతిద్వారానే పొందకలయును. కనుక యమునితో ఆబిడ అటుల ప్రసంగించి యుండక పోవచ్చునా? ఇక్కడి సత్యాసత్య నిర్ణయము సమాలోచకుల మీదనే వదలివేయుట సమంజసమని విరమించుచున్నాను.

## ఉపనిషద్రచనాకాలము

ఈకాలములో నేదైనా ప్రాచీన గ్రంథమును ప్రకటించుచు దాని గ్రంథకర్తను గురించి అతని కాలమును గురించి ముచ్చటించకపోవుచో నొప్పుతనమేమియు భావించబడదు. ఈ వ్యామోహముచే సృష్ట్యాదిలో భగవదుపదిష్టములైన వేదములను పౌరుషేయములుగా భావించి ఏదియో కాలనిర్ణయమొనర్చు పండితమ్మన్యులెందరో గలరు. ఇక పౌరుషేయములగు ఉపనిషదాదులకు వేరుగా చెప్పవలయునా? కఠోపనిషత్తు కఠుడను ఋషి రచించెనని చెప్పబడుచున్నది. ఇందలి నచికేతసాదులను వ్యక్తులుగా భావించినచో కఠునికి పూర్వమే వారు గతించియుందురు.

కఠుడే కాలము వాడో ఇంతవరకు నిర్ణయము జరుగలేదు. ప్రాచీన గ్రంథములో ఈతని గురించి వివరించబడలేదు. శబ్దశాస్త్రములో నితని పేర ఇతని గ్రంథములు పదేపదే ఉదహరించబడినవి. పాణిని మహర్షి తన అష్టాధ్యాయి యందు దేవసుమ్నయోర్యజుషి కాఠకే (7. 4. 38.) అను సూత్రములో యజుర్వేదమునకు చెందిన కఠశాఖయందలి ప్రయోగమును నిర్దేశించి యుండెను. దీనిని బట్టి బహ్వృచులకు వేరుగా నొక కఠశాఖయున్నటుల వైయాకరణులూహించెదరు. కఠోపనిషత్తు మాత్రము యజుర్వేదీయ శాఖాంతర్గతమని పేర్కొనియుంటిమి. అనువాదే చరణానామ్ (2. 4. 3) అను సూత్రమున కుదాహరణముగ 'ఉదగాత్కాఠకలాపమ్' అని మహాభాష్యకారాదు లుదహరించి యున్నారు. తేనప్రోక్తమ్ (4.3. 101) అనుసూత్రమునకు భాష్యమొనరించుచు గ్రామేగ్రామే కాలాపకం కాఠకం చ ప్రోచ్యతే అని ఉదహరించెను. దీనిని బట్టి భాష్యకారుని కాలమునాటికే కఠశాఖ ఊరూర పఠనమొనర్చబడుచు బహుళవ్యాప్తిని చెందినటుల స్పష్టమగుచున్నది. కలాపివైశంపాయనాన్తేవాసిభ్యశ్చ (4. 3. 104) సూత్రభాష్యములో వైశంపాయనాంతేవాసీ కఠః కఠాంతేవాసీ ఖాడాయనః; వైశంపాయనాంతేవాసీ కలాపీ అని పతంజలి ఉదహరించెను. ఇంతమాత్రముచే నాతని కాలము నిర్ణయించుట సుకరము కాకున్నది. పాణినియే స్వయముగా తన సూత్రములందు కఠచరకాల్లుక్ (4. 3. 107) కఠచరక ఋషుల ప్రోక్తము నధీత మొనర్చు వారును

కఠచరకులనియే వ్యవహరించబడెదరని నిర్వచించియుండెను. కావున కఠుడు భాష్యకారుడగు పతంజలి సమకాలికులు కారని తెలియుచున్నది. పాణిని కాలమునకే కఠశాఖ కఠఋషి మిక్కిలి ప్రసిద్ధిగాంచి యుండెనని తెలియుచున్నది.

వేదములందలి యేశబ్దములనో పట్టుకొని అవి క్రీస్తు కింతకాలము పూర్వపు వనియు ఆతర్వాత వైదిక వాఙ్మయము ఏదో కాలములో రచించబడినదనియు, క్రీస్తు నందలి అభిమానముచేత, బైబిలుమీద మమకారముచేత, అనంతమగు కాలములో కాలమాన మెరుగని అడవిజాతులవారి బైబిలు గ్రంథముతోను, మనుష్యనితోను ముడిపెట్టే పాశ్చాత్య విద్వాంసులు; వారి మన్ననలకు పాల్పడి పదవులు డిగ్రీలు పొందాలనే పిచ్చికల భారతీయ విద్వాంసులు పతంజలి కాలము నిర్ణయించి వైశంపాయనుడు భారత కర్తయగు వ్యాసుని శిష్యుడనియు, అతని శిష్యుడు కఠుడు, కావున కఠుని కాలము భారతానంతరమై యుండవచ్చునని తేలికగా ప్రకటించవచ్చును.

కాని కఠుడు పతంజలికి సమకాలికుడు కాడని చెప్పియుంటిమి. ఇంకను పూర్వాపరముల విచారించి అపౌరుషేయములు వేదములని భావించు ఆర్యవిద్వాంసు లింత తేలికగా కఠుని సమయమును గురించి చెప్పజాలరు. నిత్యము చెప్పుకొను సంకల్పగణనానుసారము ఈసృష్టి జరిగి 197 కోట్ల 29 లక్షల 49 వేల 56 సంవత్సరములు గతించినవి వేదోత్పత్తియు ఆనాటిదే. నిముషనిముషములను గణించి కలుపుచు నింతవరకు పెంచుచు వచ్చిన జ్యోతిష్కుల గణనను త్రోసిపుచ్చి ఇంత దీర్ఘకాలము ఎదుట త్రుటికాలమంతగా కూడ పోల్చజాలని 5000 సంవత్సరముల కిట్టేవల వైదిక సాహిత్య రచన యొనర్చబడినదను నంతగా దిగజారజాలరు.

భాష్యకారుడైన పతంజలి యోగదర్శనమును, వైద్యగ్రంథమును నిర్మించెనని చెప్పుదురు. కనుకనే ఆయోగిపుంగవుడు ఆత్మిక-కాయిక వాచిక పరిశుద్ధులకై జ్ఞానత్రియమును ప్రసాదించెనని ప్రశస్తి శ్లోకమొకటి ప్రసిద్ధిజెందియున్నది. యోగదర్శనము మీద మహాభారత కర్తయైన వ్యాసుడు భాష్యము వ్రాసియుండెను. ఆ వ్యాసుని శిష్యుడు వైశంపాయనుడు, అతని శిష్యుడు కఠుడు. ఈ కఠుడు పతంజలికి సమకాలికుడెటులగును? అతడు గ్రంథముల రచించుట, అవి ప్రసిద్ధికెక్కుట, వానిని గురించి పతంజలి తన భాష్యములో పేర్కొనుట క్రమానుగతము కాజాలదు. ఇంతియగాక పాణిని నాటికే కఠుడే గాదు, కఠ గ్రంథములు, వాని యధ్యే ప్రసిద్ధికెక్కియుండిరి. కఠుని కాలము మహాభారతమునకు ఎంతయో పూర్వ

పుని అయి యుండవలెను. ఇంతియగాక కఠప్రోక్తమైన నచికేతో పాఖ్యానము మహాభారతమునందున్నది. కనుక కఠుని కాలము గాని, నచికేతసుని కాలము గాని నిర్ణయ మొనర్చుట దుస్తరము. స్వయముగ గ్రంథకర్తయే "నాచికేతము పాఖ్యానం మృత్యుప్రోక్తం సనాతనమ్" (70) అని దీనిని సనాతనమని వ్యవహరించెను. గ్రంథారంభమున హ, వై అను అవ్యయముల నుపయోగించుటయే గాక "దదౌ" "ప్రతి అస" అను లిట్ లకారము (పరోక్షమగు భూతకాలము) ప్రయోగించి తానే కనని వినని వృత్తాంతమని ద్యోతమొనర్చెను. అయినను పరిశోధకులకు నాయీ భావము తోడుపడగలదని ఆశించుచున్నాను.

## శాంతిపాఠము

ఉపనిషత్తుల యాద్యంతములందు శాన్తిపాఠము పఠించబడును. భిన్నభిన్న శాన్తిపాఠములు వేఱువేఱు ఉపనిషత్తులకు నిర్ణయించబడినవి. ఈశ బృహదారణ్యకోపనిషత్తులకు "పూర్ణమదః" యనియు, కేన ఛాందోగ్యములకు "ఆప్యాయంతు మమాంగాని" యనియు, కఠోపనిషత్తుకు "సహనావవతు" అనియు, ప్రశ్న ముండక మాండూక్యములకు "భద్రం కర్ణేభిః" అనియు, తైత్తిరీయమునకు "శం నో మిత్రః" అనియు ఐతరేయమునకు "వాఙ్మేమనసి" అనియు పూర్వాంతిమ శాంతి పాఠమంత్రములున్నవి. ఇందుకొన్ని శుద్ధవేదమంత్రములు.

కఠోపనిషత్తు శాంతిపాఠమంత్రము "సహనావవతు" అనునది తైత్తిరీయోపనిషత్తులోనిది. తైత్తిరీయము ఉపనిషత్క్రమము ననుసరించి కఠము తర్వాతది. ఆయా యుపనిషన్నిర్మాణ కాలమును బట్టియే యుపనిషన్నామక్రమ మేర్పడినదని భావించుచో కఠోపనిషచ్ఛాంతి పాఠము తైత్తిరీయ మంత్రము కాజాలదు, అసంభవము. రచనా కాలముతో సంబంధము లేకుండ విషయక్రమము ననుసరించి నామక్రమ మేర్పచబడినదని భావించుచో, ఎవరు? ఎప్పుడు ఈక్రమనియామక మొనర్చియుందురో గదా! అసలు ఈ శాంతి పాఠపద్ధతి అధునాతనముగా నేర్పరుచబడి యుండునా? అయితే అటులొనర్చిన వారెవరు? ఎప్పటివారు? ఎందు కటుల నొనర్చిరి? మొదలైన విషయముల న్వేషించవలసియున్నది. లేదా ఈ మంత్రము కఠోపనిషత్తుకు పూర్వమున్న గ్రంథములలో నుండి యుండెనా? అగుచో ఆమూల గ్రంథమేది? గ్రంథకర్త యెవరు? మొదలగు జిజ్ఞాసలెన్నియో సమాధేయములైయున్నవి? దీనివలనను కాలనిర్ణయము అశక్యమే కదా! శాంతిపా

శమంత్రి ప్రతి పదార్థము.

నౌ-గురు శిష్యులగు మమ్ముల నిద్దఱను, సహ-కలిపి, అవతు-పరమేశ్వరుడు తృష్ణను విడిపించి తృప్తులనొనరించుగాక! నౌ-మాయిద్దఱిని, సహ-కలిపి, భునక్తు-పాలించుగాక! రక్షించుగాక! హే పరమాత్మన్! నీదయవల్ల మేమిరువురము, వీర్యమ్-బ్రహ్మవిద్యాభ్యాసముచే కలుగు సుఖదుఃఖాది ద్వంద్వముల సహనము మొ॥ సామర్థ్యములను, సహ-కలిసి, కరవావహై-సిద్ధింప జేసుకొందుముగాక! నౌ-మాయిద్దరి, అధీతమ్-అధ్యయనాధ్యాపనములు, తేజస్వి బ్రహ్మతేజస్సంపన్నములగు గాక! మేమిరువురము, మా విద్విషావహై-పరస్పర మెన్నడును ద్వేషింపకుందుము గాక! ఓమ్! హే భగవన్! మా ఆధ్యాత్మికాధిదైవికాధి భౌతికోపద్రవములు, మానసిక శాబ్దిక కాయిక దుఃఖములు శాంతించుగాక!

ఇందుద్వివచనమగు "నౌ" శబ్దము ప్రయోగించబడుటచే నీ ప్రార్థన గురు శిష్యులు, భార్యాభర్తలు, రాజు ప్రజ, మొ॥ వారిద్దరిద్దరు కలిసి దైవప్రార్థన జేసి శాంతి జపించవచ్చును. ఈ మంత్రము వేదభక్తుడగు మహర్షి దయానందుల నాకర్షించెను. ఆయన వేదభాష్య మొనర్చుచు భూమికగా ఋగ్వేదాదిభాష్యభూమికను రచించెను. అందారంభ మీ మంత్రముచే నొనర్చుచు అర్థమిటుల వ్రాసి యుండెను.

(సహనావ॥) హే! సర్వశక్తిమంతా! ఈశ్వరా! మీదయా రక్షణలచే మేము ఒకరినొకరు రక్షించుకొందుముగాక! (సహనౌభు॥) మేమందరము పరమ ప్రీతితో కలిసి సర్వోత్తమైశ్వర్యము-చక్రవర్తి రాజ్యము మొ॥ సాధనములచే తమ యనుగ్రహము వలన ఆనందమును సదా భోగించెదము గాక! (సహవీ॥) హే కృపానిధే! తమ సహాయముచే మేము ఒకరినొకరి సామర్థ్యమును పురుషార్థముద్వారా ఎల్లప్పు డభివృద్ధిపరచుకొందుము గాక! (తేజస్వి) ప్రకాశమయుడా! సర్వవిద్యా ప్రదాత! పరమేశ్వరా! మీ సామర్థ్యమువలననే మా అధ్యయనాధ్యాపనములు సంసారమున ప్రకాశము పొందును గాక! మా విద్య నిరతమభివృద్ధి చెందుచుండును గాక! (మా విద్విషా॥) హే ప్రీత్యుత్పాదకా! మేమెన్నడు పరస్పర విరోధమొనర్చక ఒకరికొకరము మిత్రులమనునైనటుల కృపాదృష్టి పరపుము. (ఓంశాన్తిః) ఓభగవంతుడా! తమదయచే మా తాపత్రయము (ఒకటి) ఆధ్యాత్మికము-జ్వరాది రోగములచే కలుగు శారీరక పీడ, (రెండవది) ఆధిభౌతికము-పరప్రాణులచే సంభవించు క్లేశము, (మూడవది) ఆధిదైవికము-చిత్తేంద్రియముల వికారముచేతను అశుద్ధి చాంచల్యముల వలనను కలుగు క్లేశము, ఈ మూడు తాపములను దయచేసి శాంతి మొసగ్చండి. నివారించండి. శమితోస్మ్.

# తప్పొప్పుల పట్టిక

| పేజి | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 22 | 9. | ర్వేదాంతర్గత | ర్వేదశాఖాంతర్గత |
| 23 | 13. | శబము చ్చ | శబ్దముచ్చ |
| 28 | 17. | తస్త్యై | తస్యై |
| 30 | 14. | స్వస్తి | స్వస్తి |
| 32 | 20. | రాత్రిళ్లు | రాత్రుళ్లు |
| 44 | 25. | మన్త్రైభిః | మన్త్రపూతాభిః |
| 52 | 20. | ఆవిద్యలో | అవిద్యలో |
| 53 | 12. | చిక్కునుకొ | చిక్కుకొను |
| 53 | 20. | పరఃఇతి | పరః ఇతి |
| 54 | 14. | నాస్త్వణీయా | నాస్త్యణీయా |
| 55 | 12. | సతధృతిః | సత్యధృతిః |
| 65 | 24. | మెత్తినప్పుడు | మెత్తినప్పుడు |
| 76 | 5. | యస్వవిజ్ఞాన | యస్త్వవిజ్ఞాన |
| 78 | 3. | పరాబుద్ధిః | పరాబుద్ధి |
| 80 | 8. | నియచ్ఛేత్తద్య చ్ఛేచ్ఛాంత | నియచ్ఛేత్తద్య చ్ఛేచ్ఛాన్త |
| 6 | 4. | కశ్చిద్దీరః | కశ్చిద్ధీరః |
| 0 | 9. | మహాయతః | మహాయత |
|  | 10. | ర్వ్యవశ్యత | ర్వ్యపశ్యత |
|  | 10. | పీతద్వైయ | పీతద్వే |
|  | 1. | కాదనియు | కాదనియు |
|  | 11. | యున్మవో | యున్నవో |
|  | 21. | భపతి | భవతి |

| పేజి | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 112 | 19. | భ్రాతికుతో | భ్రాన్తికుతో |
| 116 | 21. | సూర్యోదయాలిం | సూర్యోదయాదులిం |
| 119 | 3. | ధీరో | ధీరో |
| 120 | 8. | లిజ్ఞపీవ | లిజ్ఞపీవ |
| 124 | 23. | మభిజ్ఞ | మభి |
| 125 | 24. | విష వ్యాకి | విష్వగ్జనాకి |
| 28 | 3. | అధాత్మ | అధ్యాత్మ |
| 128 | 21. | వధిత | వధీత |

## -: పరిశిష్టము :-

| | | | |
|---|---|---|---|
| 13 | 9. | రూపం | రూపం రూపం |
| 21 | 13. | తండ్రిగాజాలడు | గాజాలడు |
| 43 | 11. | అల్పజ్ఞుడను | అల్పజ్ఞుడును |
| 44 | 1. | సఖ్యవ | సఖ్యమ్ |
| 44 | 27. | కలాఎంతరే | కల్పాంతరే |
| 46 | 23. | పురామేకా | పురమేక |
| 47 | 15. | శబశాస్త్రము | శబ్దశాస్త్రము |
| 49 | 6. | పుత్రిఆస | పుత్ర ఆస |
| 50 | 6. | సిదింప | సిద్ధింప |
| 50 | 25. | మిత్రులమనపై | మిత్రులపై మను |